Regd. No. M. 3938. ANDHRA PRABHA, MADRAS THE LARGEST CIRCULATED TELUGU DAILY

సంపుటి	సంచిక
14	123

4 పేజీలు వెల :: ఒక అణా

మద్రాసు: శుక్రవారం

25-5-1951

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

806972

ఋతుపవనం జాడలేదట

పూనా, మే 23— మామూలుగా మే 20 వ తేదీనాటికే అండమాన్ సముద్రాలను ఆక్రమించే ఋతుపవనం బయలుదేరిన జాడ ఇండియా సముద్ర ప్రాంతాలలో ఇప్పటికీ ఏమీ కనబడడంలేదని పూనాలోని కేంద్ర వాతావరణ కార్యాలయం ప్రకటించింది. అంటే ఈ ఋతుపవనం ఆలస్యంగా ప్రారంభం కావచ్చునన్న సూచనగా దీనిని భావించ కూడదని హెచ్చరించబడింది కూడా.

చైనా సమస్యా పరిష్కారం

అచిసన్ ఆశాభావం

వాషింగ్టన్, మే 23—కొరియా యుద్ధాన్ని గురించి చైనాతో రాయబారాలు జరిపి ఒక సంధిని కుదుర్చుకోవడం నేటికీ సాధ్యమనే ఆశాభావాన్ని అమెరికా విదేశాంగ మంత్రి మిస్టర్ డీన్ అచిసన్ ప్రకటించారు. మిస్టర్ డీన్ రస్క్ ప్రసంగంవల్ల చైనా పట్ల అమెరికా విధానాలలో మార్పు వచ్చినట్టు భావించరాదని, మిస్టర్ అచిసన్ పత్రికా విలేకరుల గోష్ఠిలో ప్రకటించారు.

స్విట్జర్లాండ్‌లో ఇండియా రాయబారి

న్యూఢిల్లీ, మే 23—ప్రస్తుతం బెల్జియంలో ఇండియా రాయబారిగా వున్న శ్రీ యస్. రాఘవన్ స్విట్జర్లాండ్‌లో ఇండియా రాయబారిగా నియమింపబడినట్టు ఇండియా విదేశాంగశాఖ నేడు ప్రకటించింది.

పర్షియన్ పెట్రోల్ వివాదంలో జోక్యానికి ఢిల్లీ వైముఖ్యం

మధ్యవర్తిత్వం చేయవలసిందిగా బ్రిటన్ కోరగా ఇండియా నిరాకరణ

("ఆంధ్రప్రభ" విలేకరి) న్యూఢిల్లీ, మే 23—

ఆంగ్లో-పర్షియన్ పెట్రోల్ వివాద పరిష్కారం సందర్భంలో బ్రిటన్ కోరినట్టు మధ్యవర్తిత్వం నెరపడానికి ఇండియా సమ్మతించగల అవకాశాలేమీ కానరావడంలేదని నేడిచ్చటి విశ్వసనీయవర్గాలద్వారా తెలుస్తున్నది. ఇతరుల వ్యవహారాలలో జోక్యం కలుగజేసుకోవడం ఇండియా ప్రభుత్వం అభిమతంకాదని ఢిల్లీ వర్గాలవారు పేర్కొంటున్నారు.

పర్షియాతో తనకు ఏర్పడిన పెట్రోల్ వివాదాన్ని పరిష్కరించే నిమిత్తం మధ్యవర్తిత్వం నెరపి, సహకరించవలసిందిగా బ్రిటిష్ ప్రభుత్వం ఢిల్లీలోని తన హైకమిషనర్ సర్ ఆర్చిబాల్డ్ నై ద్వారా ఇండియాను అభ్యర్థించినట్టు విశ్వసనీయంగా తెలియవచ్చిందని యునైటెడ్ ప్రెస్ ఆఫ్ అమెరికా వార్తా సంస్థ ప్రకటించింది.

పెట్రోలు వంటి తన నైసర్గిక వస్తు సంపదను ఇతర పరిశ్రమలను జాతీయం గావించుకోడానికి పర్షియాకు సంపూర్ణంగాగల హక్కును సవాలుచేసే ఉద్దేశం అమెరికాకు ఎంతమాత్రం లేదనీ, అయితే పర్షియా పెట్రోల్ విషయంలో బ్రిటన్ ప్రయోజనాలకు వ్యతిరేకంగా తనకుతానై ఏచర్యలు తీసుకొనబోదనే అమెరికా ప్రభుత్వం ఆశిస్తున్నదనీ అమెరికా విదేశాంగమంత్రి మిస్టర్ డీన్ అచిసన్ వాషింగ్టన్‌లో ఒక విలేకరుల గోష్ఠిలో పునరుద్ఘాటించారు.

బ్రిటన్, పర్షియాల రెండింటి శ్రేయోభివృద్ధిని కూడా కాంక్షిస్తున్నది గనకనే అమెరికా ఉభయ దేశాలకు కూడా తొందరపాటు తగదని సలహా యిస్తున్నదనీ, స్వాతంత్ర్య ప్రియ ప్రపంచంక్షేమం దృష్ట్యా ఈ పెట్రోల్ వివాదం రాయబారాలద్వారా సామరస్య పూర్వకంగా పరిష్కారం కావడం అత్యంత అవసరమని తెల్పుతూ, ఈ విషయమై అమెరికా విదేశాంగశాఖ చేసిన ప్రకటనపట్ల పర్షియా ప్రదర్శించిన వైఖరి తనకు ఆశ్చర్యం కలిగించిందని ఆయన పేర్కొన్నారు.

గిరిజాశంకర్ బాజ్‌పాయ్‌తో బ్రిటిష్ హైకమిషనర్ చర్చలు

న్యూఢిల్లీ మే 24—న్యూఢిల్లీలోని బ్రిటిష్ హైకమిషనర్ సర్ ఆర్చిబాల్డ్ నై నేడు ఇండియా విదేశాంగశాఖ సెక్రెటరీ-జనరల్ సర్ గిరిజాశంకర్ బాజ్‌పాయ్‌ని కలుసుకున్నారు.

సర్ ఆర్చిబాల్డ్ పర్షియన్ పెట్రోల్ సమస్యను గురించి సర్ గిరిజాశంకర్‌తో చర్చించారని తెలుస్తున్నది.

పర్షియా ప్రభుత్వానికి, ఆంగ్లో-ఇరానియన్ ఆయిల్ కంపెనీకి మధ్య ఏర్పడిన వివాద పరిష్కారంలో తోడ్పడవలసిందిగా బ్రిటన్ ఇండియాను అభ్యర్థించిందనీ, అది పాకిస్తాన్, ఇరాక్, ఫ్రాన్సు మున్నగు యితర దేశాలకు కూడా ఈ విధంగానే విజ్ఞప్తిచేసిందనీ నేడిచ్చటి విశ్వసనీయవర్గాలద్వారా తెలుస్తున్నది.

"రష్యా పర్షియాలో యుద్ధం ప్రారంభించవచ్చు"

జనరల్ బ్రాడ్లీ హెచ్చరిక

వాషింగ్టన్, మే 23—రష్యన్లు పర్షియాలో ప్రవేశించి మరొక దురాక్రమణ చర్యను ప్రారంభించగల "ప్రమాదం" కలదనీ, కొరియాయుద్ధంలో చిక్కుకొన్న అమెరికా ఆ దురాక్రమణను నిరోధించడం దుస్తరం కావచ్చుననీ అమెరికా యుద్ధతంత్ర కార్యాలయాధ్యక్షుడు జనరల్ ఓమర్ బ్రాడ్లీ నేడు మెకార్థర్ బర్తరఫ్‌పై సెనేట్ ఉపసంఘాలు జరుపుతున్న విచారణలో సాక్ష్యమిస్తూ హెచ్చరిక చేశారు.

చైనా నడిగడ్డపై కూడా దాడులు జరపాలంటూ జనరల్ మెకార్థర్ సూచించిన యుద్ధ తంత్రాన్ని వినియోగించడం వల్ల కొరియా యుద్ధానికి స్వస్తి జరగబోదు సరిగదా, అది తృతీయ ప్రపంచ యుద్ధానికి నియతం దారితీయవచ్చునని ఆయన పునరుద్ఘాటించారు కూడా.

దాదాపు 50 దేశాలకు ఆర్థిక, సైనిక సహాయం

కాంగ్రెస్‌కు ట్రూమన్ సిఫారసు

వాషింగ్టన్, మే 23—దాదాపు 50 దేశాలకు ఆర్థిక, సైనిక సహాయం చేయడానికి 850 కోట్ల డాలర్లను మంజూరు చేయవలసిందని ప్రెసిడెంట్ ట్రూమన్ రేపు శుక్రవారంనాడు కాంగ్రెస్‌ను కోర నున్నారు.

ఇందులో దాదాపు 620 కోట్ల డాలర్లు ఉత్తర అట్లాంటిక్, దూరప్రాచ్య దేశాలకోసం ప్రత్యేకించబడవచ్చునట.

ఈ నిధిలో కొంతభాగం మధ్య ప్రాచ్యంలో కొన్ని దేశాల ఆర్థిక పునర్నిర్మాణానికి ఉపయోగించ బడగలదట.

"ఏకాకి విధానం అనర్థకరం"

డెమోక్రాటిక్ పార్టీ అధ్యక్షునకు ప్రెసిడెంట్ ట్రూమన్ లేఖ

డెన్వర్ (కొలరెడో), మే 23—ప్రస్తుతం కొరియాలో జరుగుతున్న యుద్ధంకన్న విశేష ప్రాధాన్యం కల యుద్ధంలో అమెరికా ఎన్నడూ పాల్గొనలేదని ప్రెసిడెంట్ ట్రూమన్ డెమోక్రాటిక్ పార్టీ అధ్యక్షుడు విలియమ్ బాయిల్‌కు వ్రాసిన ఒక లేఖలో పేర్కొనుకున్నారు.

ఆ లేఖలో ప్రెసిడెంట్ ట్రూమన్ ఇంకా ఇలా పేర్కొన్నారు:—

"అమెరికా విదేశాంగ విధానం కేవలం రాజకీయ విషయంకాదు. అమెరికాకు, అమెరికన్ జీవనవ్యవస్థకు ఇది చావు బ్రతుకుల సమస్య. ప్రపంచ యుద్ధ నివారణకు ఇప్పటి విధానమే అవశ్యాలంబనీయమనే ఆశ కలుగుతున్నది. ఇతరులతో సంబంధబాంధవ్యాలు లేకుండా కేవలం ఏకాకి విధానాన్ని అవలంబించదలచుకుంటే మనం యుద్ధాన్ని చేతులారా కొని తెచ్చుకోవడమే కాగలదు."

ఫీల్డ్ మార్షల్-సిమ్

లండన్, మే 22—ఫీల్డ్ మార్షల్ సర్ విలియం స్లిమ్ మరో పెడాదిపాటు బ్రిటిష్ యుద్ధతంత్ర కార్యాలయాధ్యక్షునిగా పనిచేయగలడని నేడు ప్రకటించబడింది.

కాశ్మీర్ రాజ్యాంగపరిషత్తు

పాకిస్తాన్ జోక్యం కలిగించుకో జాలదని షేక్ అబ్దుల్లా ప్రకటన

శ్రీనగర్, మే 23—రాజ్యాంగపరిషత్తుద్వారా ప్రకటితమయ్యే 40 లక్షలమంది కాశ్మీర్ ప్రజల నిర్ణయాన్ని ప్రపంచంలోని ఏశక్తికూడా మార్చజాలదని కాశ్మీర్ ముఖ్యమంత్రి షేక్ అబ్దుల్లా నేడు ప్రకటించారు.

"పాకిస్తాన్, దాని మిత్రులు మనరాజ్యాంగ పరిషత్తును చూచి భయపడుతున్నారు. మన అభ్యుదయ పథంలో పాకిస్తానేకాదు, దాని మిత్రులెవ్వరుగాని అడ్డంగా నిలబడడాన్ని మనం సహించం" అని ఆయన ఉద్ఘాటించారు.

3½ లక్షల ఖరీదు వజ్రాల జప్తు

బొంబాయి, మే 23—సుమారు 3½ లక్షల రూపాయల ఖరీదైన 400 క్యారట్ల వజ్రాలను విమానంలో యూరప్‌నుంచి ఇక్కడ దిగిన ఒక యూరోపియన్ యాత్రికుని దగ్గర పట్టుకొన్నారు. ఆ యాత్రికుని కొన్నిగంటలు సోదాచేసిన మీద కష్టమ్సు అధికారులకు ఈ వజ్రాలు దొరికాయట

బ్రిటిష్ కంపెనీ ఆస్తిపాస్తుల స్వాధీనానికి పర్షియా సంసిద్ధత

రెండు రోజుల అజ్ఞాతవాసం అనంతరం మజ్లిసుకు ప్రధాని మొసాదిక్ పునరాగమనం

టెహరాన్, మే 23—

ఆంగ్లో-ఇరానియన్ ఆయిల్ కంపెనీకి చెందిన పెట్రోల్ గనులను, కర్మాగారాలను వెంటనే స్వాధీనం చేసుకొని, వాటిలో యథాప్రకారం పని కొనసాగింపజేయడానికి పర్షియా ప్రభుత్వం సిద్ధంగావున్నదని పర్షియన్ పెట్రోల్ బోర్డులో ఆర్థికశాఖ ప్రతినిధి కజేం హస్సేబీ విశదంచేసినట్టు నేటిరాత్రి "కైహాన్" పత్రిక ప్రకటించింది.

ఆయన ఇంకా క్రిందివిధంగా పేర్కొన్నాడు:

"పర్షియా అధిపత్యం క్రింద పని చేయడానికి బ్రిటిష్ కంపెనీ ఉద్యోగులు సమ్మతించినా, సమ్మతించకపోయినా ఈ కార్యక్రమం వెంటనే అమలు జరపబడుతుంది. బ్రిటిష్, అమెరికన్ ఉద్యోగుల సహకార నిరాకరణ ఫలితంగా మాకు చేతకాకపోయినట్టయితే కొన్ని గనులను మూసివేస్తాము అందువల్ల నష్టపడేది ముఖ్యంగా పాశ్చాత్యరాజ్యాలే.

"మా పెట్రోల్ పరిశ్రమలో పనిచేసే విదేశీయులు క్రమంగా పర్షియన్లను నియమించడమే మా అభిమతం."

పెట్రోల్ వివాదాన్ని తాను కోరినట్టు పరిష్కార్త తీర్పుకు ప్రతిపాదించడానికి పర్షియా పూర్తిగా నిరాకరించినట్టయితే బ్రిటన్ ప్రస్తుతం కంపెనీ కొలువులో వున్న 100 పెట్రోల్ వాహక నౌకలను ఉపసంహరించుకోవచ్చునని విశ్వసనీయవర్గాలవారు భావిస్తున్నారు.

పర్షియన్ పెట్రోల్ పరిశ్రమ జాతిపరం గావించబడినప్పటినుంచి కూడా దానికి బ్రిటిష్ కంపెనీ కర్మకర్తృ సంస్థగా పనిచేస్తున్నదనీ, పర్షియా ప్రభుత్వంతో సహకరించక పోయినట్టయితే కంపెనీ "స్వామిద్రోహం" నేరానికి గురిఅయి పర్షియన్ న్యాయస్థానంలో విచారించబడగలదనీ "కైహాన్" విలేకరి వేసిన ఒకప్రశ్నకు సమాధానంగా మిస్టర్ కజేం హస్సేబీ విశదంచేశారు.

అట్టి పరిస్థితిలో న్యాయస్థానం తీర్పుపై పర్షియా పేసిల సహాయంతో కంపెనీ ఆస్తిపాస్తులను స్వాధీనం చేసుకోవచ్చునని, దీనినిబట్టి పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

పెట్రోల్ పరిశ్రమకు ప్రధాన కేంద్రమైన ఖుజిస్తాన్ ప్రాంతంలోని పోలీసు ఉన్నతాధికారులందరు [illegible] చేయబడి, వారి స్థానే అధికారులు [illegible] మరికొన్ని [illegible] ప్రకటించింది.

దేశీయ [illegible] ఖుజిస్తాన్ రాష్ట్ర [illegible] గవర్నర్ [illegible] సమావేశపరచి, [illegible] తీసుకోవలసిన [illegible] గురించి రహస్య[illegible] వివరించినట్టు మరొక పత్రిక వ్రాసింది.

ప్రధాని మొసాదిక్ పునరాగమనం

రెండు రోజులపాటు అజ్ఞాతవాసంలో గడిపి, ప్రధాని మొసాదిక్ నేడు మజ్లిస్ (పార్లమెంటు) లోని తన బసకు తిరిగి వచ్చారు. దిట్టంగా రక్షణ బందోబస్తు చేయబడిన పార్లమెంటులోని తన బస నుంచి డాక్టర్ మొసాదిక్ సోమవారం ఉదయం ఎవరికీ తెలియకుండా వెళ్ళిపోయి ఇంతవరకు ఎక్కడ వున్నారో, ఎందుకు వెళ్ళారో చెప్పడానికి ఉప ప్రధాని డాక్టర్ హుస్సేన్ ఫతెమీ నిరాకరించాడు.

ఈ రెండురోజులు ప్రధాని టెహరాన్‌కు సమీపంలోవున్న వ్యగృహంలో గడిపివుంటాడని ఇక్కడ విశ్వసించబడుతున్నది

ప్రధాని రాజీనామా చేయడానికి సిద్ధంగా వున్నాడని వెలువడుతున్న వార్తలు అసంగతంగా వున్నవని ఉపప్రధాని ఖండించాడు.

రాయల్టీల చెల్లింపుకు కంపెనీ నిరాకరణ?

1948 వ సంవత్సరపు పెట్రోల్ ఒడంబడిక రీత్యా జూన్ నెలకు మే 31 వ తేదీని అద్వాన్సుగా పర్షియాప్రభుత్వానికి కటవలసిన రాయల్టీ మొత్తం 20 లక్షల పౌనులను చెల్లించడానికికూడా ఆంగ్లో-ఇరానియన్ ఆయిల్ కంపెనీ బహుశా నిరాకరించవచ్చునని లండన్‌లోని విశ్వసనీయవర్గాలద్వారా తెలుస్తున్నది.

కంపెనీ మే నెలకు రాయల్టీ చెల్లింపును నిలిపివేసిన సంగతి పాఠకులకు విదితమే

న్యాయశాస్త్రి సమస్యలపై సలహాలకై పర్షియా కృషి

పారిస్, మే 23—ఆంగ్లో-ఇరానియన్ ఆయిల్ కంపెనీతో తనకు ఏర్పడిన వివాదానికిసంబంధించిన కొన్ని అంశాలపై సలహా యివ్వవలసిందిగా పర్షియా ప్రభుత్వం తనను కోరిందని పారిస్ విశ్వవిద్యాలయం న్యాయశాస్త్రశాఖకు చెందిన ప్రొఫెసర్ గిల్బర్ట్ గిడెల్ నేడిక్కడ ధ్రువపరిచారు.

ప్రొఫెసర్ గిడెల్ రెండేళ్ళ క్రిందట పెట్రోల్ వ్యవహారాలలో పర్షియా ప్రభుత్వానికి న్యాయశాస్త్ర సంహాదారుగా మూడు మాసాల పాటు పర్షియాలో గడిపివచ్చారు.

బ్రిటిష్ కుటుంబాల ప్రయాణం

లండన్, మే 23—పర్షియాలోని పెట్రోల్ రేవు బం అబడాన్‌నుంచి బ్రిటిష్వ [illegible] ంబాలను స్వదేశానికి చేరుస్తున్న ఒక విమానం నేడు నికోసియా చేరింది.

అవసరమైతే పర్షియాలోని బ్రిటిష కుటుంబాలను విమానాలపై బ్రిటన్‌కు తరలించడానికి తగిన ఏర్పాటులను గురించి బ్రిటిష్ ఓవర్‌సీస్ ఎయిర్వేస్ కార్పొరేషన్‌వారు ప్రస్తుతం యోచిస్తున్నట్టు తెలుస్తున్నది.

పర్షియాలో బ్రిటిష్ ఆయిల్ కంపెనీ కొలువులో ప్రస్తుతం 1,700 మంది బ్రిటిష్ ఉద్యోగులు పని చేస్తున్నారు.

లండన్, మే 22—తమ దూరప్రాచ్య విధానంలో ఏమీ మార్పురాలేదని అమెరికా ప్రభుత్వం ప్రకటించినప్పటికీ డీన్ రస్క్ ప్రసంగంవల్ల అట్టి మార్పులు ద్యోతకమవుతున్నాయని భావిస్తున్న బ్రిటిష్ ప్రభుత్వం సందేహం ఏమీ తీరలేదని అభిజ్ఞవర్గాలవారు సూచిస్తున్నారు.

డీన్ రస్క్ ప్రసంగంలో ద్యోతకమైన దానిని బట్టి అమెరికా ప్రభుత్వం క్రమంగా మెకార్థర్ విధానాల వైపు మొగ్గుచూపుతున్నట్టు కనబడుతున్నదని బ్రిటిష్ ప్రభుత్వోద్యోగులు భావిస్తున్నారు.

ఎన్నికలలో పక్షపాతం చూపే ప్రభుత్వోద్యోగులకు శిక్షలు

—ప్రజాప్రాతినిధ్యం బిల్లుపై తిరిగి చర్చ

న్యూఢిల్లీ, మే 24—వచ్చే జనరల్ ఎన్నికలలో ఏదో ఒకపార్టీతరఫున ప్రచారంచేసే ప్రభుత్వోద్యోగులకు విధించదగిన శిక్షను మూడునెలల నుంచి ఆరునెలలవరకు పెంచుతూ ఇండియా న్యాయశాఖమంత్రి డాక్టర్ అంబేడ్కర్ తెచ్చిన సవరణ ఆమోదించ బడింది.

విజయం పొందిన అభ్యర్థిగాని, అతని ఏజంటుగాని, వారిద్దరి మద్దతుతోనే ఇతర్లుగాని వదదు గెలుపుకు అవినీతి పద్ధతులను ఉపయోగించినట్టు రుజువైతే అట్టి ఎన్నికను రద్దుచెయ్య వచ్చునని పండిట్ ఠాకూర్‌దాస్ భార్గవా ప్రతిపాదించిన మరొక సవరణ కూడా ఆమోదించబడింది.

ప్రజా ప్రాతినిధ్యపు బిల్లుపై చర్చ నేడు పార్లమెంటులో తిరిగి ప్రారంభించబడి, 30 నిమిషాలలో 30 క్లాజులు ఆమోదించబడ్డాయి. తక్కినవాటి విషయంలో సభ్యులు డాక్టర్ అంబేడ్కర్‌తో చర్చించే నిమిత్తం చర్చ వాయిదా వెయ్యబడింది.

పార్లమెంటులోని ప్రతి సభ్యుడు వచ్చే ఎన్నికలలో తానొక అభ్యర్థినని అనుకొని, తన గెలుపుకు ఎటువంటి బాధలేర్పడుతున్నాయా అనేదృష్టితోనే ఈ బిల్లునుపరిశీలిస్తున్నాడనీ, అందువల్ల చర్చ ఇంతమందంగా నడుస్తున్నదని డాక్టర్ అంబేడ్కర్ అన్నారు.

ఆ జాబితాలో మంత్రులను కూడ చేర్చారా? అని శ్రీ వి. ఎల్. పొండీ అడిగారు. "ప్రతి సభ్యుడు" అన్నప్పుడు అందులో మంత్రులుకూడ ఇమిడుంటారని వ్యాకరణ జ్ఞానం [illegible]

ఎన్నికల పిటీషన్ల విచారణ, పిటీషన్ల ఉపసంహరణ, విచారణ ఖర్చులకు సెక్యూరిటీ, ఎన్నికల నేరాలు మొదలైనవాటికి చెందిన క్లాజులు ఆమోదించబడ్డాయి. ఎటువంటి ఎన్నికల నేరాలు కాగలవో నిర్వచించడం వాయిదా వెయ్యబడింది. వివాదాల సందర్భంలో ఎన్నికల ట్రిబ్యునల్ తీర్పును ఖాయం చేసే అధికార సవరణ ఆమోదించబడింది.

ఎన్నికల సమావేశాలలో అల్లరిచేసే వాళ్ళకు రు 250 ల వరకు జరిమానా విధించే క్లాజు ఆమోదించబడింది. వోటింగు రహస్యంగా జరుగుతుంది దానికి విరుద్ధంగా వెళ్ళేవారికి మూడునెలలు ఖైదు, జరిమానాకూడ విధించబడవచ్చు.

ఎన్నికల రోజులలో పోలింగు కేంద్రాలదగ్గర ప్రచారం, అల్లరి కూడ నిషేధించబడ్డాయి. నినాదాలు చెయ్యడం, లౌడ్ స్పీకర్లను, మెగ్‌ఫోన్‌లను ఉపయోగించడం కూడ అల్లరిలోకే వస్తాయి. ఎవరైనా అటువంటి అల్లరిచేస్తున్నారని తాను నమ్మితే, అట్టివారిని అరెస్టుచెయ్యవలసిందిగా పోలీసు అధికారిని పోలింగ్ ఆఫీసరు కోరవచ్చు. అట్టివారికి మూడుమాసాల జైలు, జరిమానా కూడా విధించబడతాయి.

వియత్‌మిన్ సేనలపై ఫ్రెంచి విమానాల దాడి

సైగాన్, మే 23—సైగాన్‌కు పశ్చిమంగావున్న ప్లెయిన్ డెస్ జోన్స్ ప్రాంతంలో కేంద్రీకరించ బడివున్న వియత్‌మిన్ సైన్యాలపై ఫ్రెంచి విమానాలు బాంబులు వేసినవి.

కొచిన్ చైనాపై ముట్టడి జరపడం నిమిత్తమే ఈ సేనలు కేంద్రీకరించబడి వున్నవని ఇంతకు ముందు వచ్చిన వార్తలు తెలుపుతున్నవి.

ఇండో-చైనాలోని చేర్వేరు ప్రాంతాలలో నేడు జరిగిన యుద్ధచర్యలలో 90 మంది వియత్‌మిన్‌లు నిహతులైనారని, ముగ్గురు గాయపడ్డారని, 98మంది ఖైదీలుగా పట్టుపడ్డారని నేటి ఫ్రెంచి సైనిక ప్రధాన కార్యాలయ ప్రకటన తెలియజేస్తున్నది.

బడ్జెట్‌కు ఫ్రెంచిపార్లమెంటు ఆమోదం

పారిస్, మే 27—1951 సంవత్సరపు బడ్జెట్ బిల్లును ఫ్రెంచి పార్లమెంటు నేడు ఆమోదించింది

వచ్చే నెలలో ఎన్నికలకు పూర్వం ఫ్రెంచి పార్లమెంటు తీసుకొన్న తుది చర్య యిదే.

2,728 కోట్ల ఫ్రాంకుల మొత్తం వ్యయాన్ని ఆమోదించే ఈ బడ్జెట్‌కు అనుకూలంగా 243 మంది వ్యతిరేకంగా 202 మంది వోట్లు వేశారు.

ఇరాక్ పెట్రోల్ పరిశ్రమ జాతీయం చేయాలని

ఇస్తిక్‌లాల్‌పార్టీ నాయకుని సూచన

బాగ్దాద్, మే 23—ఇరాక్‌లో పెట్రోల్ పరిశ్రమను జాతీయం చేసేటంగాన్ని కూడా పార్లమెంటు ప్రస్తుత సమావేశం ఎజెండాలో చేర్చవలసిందని ఇరాక్ ఇస్తిక్‌లాల్‌పార్టీ ఉపనాయకుడు నేడు పార్లమెంటు దిగువసభ స్పీకరుకి ఒక విజ్ఞప్తి చేశారు.

పెట్రోల్ పరిశ్రమను ప్రస్తుతంలో జాతీయం చేయడానికి ఇరాక్ ప్రభుత్వం వ్యతిరేకంగా వున్నది.

అతివల ఆయుఃప్రమాణం

ఇండియాలో మగవారికన్న తక్కువట

న్యూఢిల్లీ, మే 23—సర్వసాధారణంగా అన్ని దేశాలలోను పురుషులకన్న స్త్రీలకే ఆయుర్దాయం ఎక్కువ. అయితే ఇది ఇండియాకు వర్తించదన్న సంగతి మిత్రరాజ్య సమితి పరిశీలనవల్ల బయటపడింది

మగవారందరికన్న ఈజిప్టు మహిళలు చాలా ఎక్కువకాలం జీవిస్తారట. ఆ తరువాత చెప్పుకోదగినవారు రష్యన్ రమణులు ఈ వరుసలో ఆ తరువాతవారు అమెరికన్ స్త్రీలు, ఆంగ్ల మహిళలు. భారతీయ నారీమణులు మాత్రం మగవారికన్నా సగటున 1.3 సంవత్సరాలు తక్కువకాలం బ్రతుకుతారట.

నైజాం ప్రభుత్వోద్యోగులపై సాయుధ కమ్యూనిస్టుల దాడి

డైనమైట్‌తో కారును పేల్చివేసి 7,000 రూపాయలు అపహరించిన వైనం

సికింద్రాబాదు, మే 24—మే 21 వ తేదీ వుదయం దిండినుంచి నల్లగొండకు జీపులో ప్రయాణం చేస్తున్న వ్యవసాయ శాఖాధికారులు ఆరుగురిపై సాయుధ కమ్యూనిస్టులు దాడిచేసి ప్రభుత్వం ధనం సుమారు ఏడువేల రూపాయలు అపహరించారు.

దుండగుల కాల్పుల ఫలితంగా ఇద్దరు అధికారులు గాయపడ్డట్టు అధికారవర్గాలద్వారా తెలుస్తున్నది రోడ్డుమీద ప్రేలుడుమందు పెట్టారనీ, జీపు అక్కడికి రాగానే దారుణధ్వనితో మందు పేలిందనీ, జీపు చైరు బద్దలైపోయినవనీ తెలుస్తున్నది. జీపు ఆగగానే అధికారులు కిందికి దిగగా వారిపై దుండగులు కాల్పులుచేశారట. దుండగులు అధికారులను చుట్టుముట్టి వారివద్దవున్న ప్రభుత్వ ధనాన్ని, యితర వస్తువులను అపహరించారు. పారిపోయే ముందు కమ్యూనిస్టులు డ్రైవర్‌ను, కొందరు అధికారులను గాయపరిచారు. కారును తగులబెట్టడానికి కూడా ప్రయత్నించారు.

బాన్, మే 22— యూరప్ కౌన్సిల్‌లో ప్రతిష్టంభన ఏర్పడడానికి బ్రిటనే కారణమని విమర్శిస్తూ యూరపియన్ అసెంబ్లీ అధ్యక్షుడు మిస్టర్ పాల్ హెన్రీ స్పాక్ నేడు ఒక సమావేశంలో ప్రసంగించారు.

గోవాలో అమెరికా సామ్రాజ్యవాదం

క్రమంగా చొచ్చుకు వస్తున్నదని ప్రజానాయకుని హెచ్చరిక

బొంబాయి, మే 23—అమెరికా సామ్రాజ్యవాదం గోవాలో ప్రచ్ఛన్నంగా పాకుతున్నదనీ, ప్రజలు మెలకువతో ప్రవర్తించాలని గోవా ప్రజా పార్టీ కార్యదర్శి మిస్టర్ జార్జివాజ్ నేడొక ప్రకటన చేశారు

పరస్పర రక్షణ సహాయ సంధిమేరకు పోర్చుగల్ అమెరికా ఆర్థిక సహాయం పొందుతున్నదనీ, గత జనవరి 5 వ తేదీన జరిగిన రహస్య సంధి మేరకు గోవా రక్షణకు అవసరమైన ఆయుధాలు మున్నగునవి పోర్చుగల్ దిగుమతి చేసుకొంటుందని ఆయన ప్రకటనలో వివరించారు.

నేపాల్‌లో జైలు సంస్కరణలు

2,800 మంది ఖైదీల విడుదల

ఖట్మండూ, మే 22—నేపాలీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన జైలు సంస్కరణల ఫలితంగా, దాదాపు 2,800 మంది ఖైదీలు- నేపాలీ జైళ్ళలో శిక్ష అనుభవిస్తున్న వారిలో నాలుగవవంతుమంది- విడుదల చెయ్యబడుతున్నారని హోంశాఖ నేడిక్కడ ప్రకటించింది.

"డాలర్లు విప్లవగమనాన్ని నిరోధించజాలవు"

అమెరికా సుప్రీంకోర్టు జడ్జి విలియమ్ డగ్లస్ వివరణ

చికాగో, మే 23—కమ్యూనిజం వ్యాప్తిని అరికట్టడానికి అమెరికా పెద్దఎత్తున పోరాటం సాగిస్తున్నా, అందుకు కారణభూతమైన అసలు కారణాలను తొలగించడానికి పూనుకోవడంలేదని అమెరికా సుప్రీంకోర్టు జడ్జి మిస్టర్ విలియమ్ డగ్లస్ "లో సీరియన్" పత్రికలో నేడు ఒక వ్యాసం వ్రాశాడు

ప్రపంచం నేడు విప్లవమధ్యంలో వున్నదని కేవలం డాలర్లను లెక్కలేకుండా గుప్పించడంవల్ల దానిని ఆపలేమనికూడా మిస్టర్ విలియమ్ అన్నారు

ఆసియా దేశాలలో [illegible] పర్యటన ముగించుకొని ఆయన ఇటీవలనే అమెరికా తిరిగి వచ్చారు.

బ్రిటిష్ రబ్బరు నౌక సింగపూర్‌కు పునరాగమనం

సింగపూర్, మే 23—[illegible] నాను 3700 టన్నుల మలయా రబ్బరును తీసుకువెడుతున్న నౌక "నాన్సీ మోలర్" నేటి మధ్యాహ్నం సింగపూర్‌కు తిరిగి వచ్చింది ఈ రబ్బరును ఏం చేయాలి? అన్న విషయం తేలేవరకు ఈ నౌక సింగపూర్‌లో బ్రిటిష రవాణాశాఖ ప్రతినిధి పర్యవేక్షణలో వుండగలదని తెలుస్తున్నది.

అమెరికా అప్పుగా గోధుమలు పంపితే— అప్పును ఆరేళ్ళలో తీర్చవలెనా?

వాషింగ్టన్, మే 24—ఇండియాలో క్షామనివారణకు ఇరవై లక్షల టన్నుల ధాన్యాన్ని అప్పుగా పంపించడానికి 19 కోట్ల డాలర్లను మంజూరు చేసే బిల్లుపై అమెరికా ప్రతినిధుల సభలో నేడు వోటింగ్ జరుగనున్నది.

ఈ బిల్లును సెనేట్ ఇదివరకే ఆమోదించిన సంగతి పాఠకులకు విదితమే

ఈ అప్పును ఇండియా 35 సంవత్సరాలలో తీర్చాలని, కొంత భాగం ఇందుకు బదులుగా యుద్ధావసర వస్తువులను ఎగుమతి చేయాలని ఈ బిల్లులో పేర్కొనబడింది.

ఈ బిల్లుపై చర్చ ప్రారంభమైన రెండవ రోజున ప్రభుత్వపు బిల్లు పై చర్చను అతికట్టడానికి ప్రయత్నించి వివాదాస్పదమైన మిస్టర్ కాక్స్ ప్రత్యామ్నాయంగా మరొక బిల్లును ప్రతిపాదించాడు

ఇండియా ఈ అప్పును ఆరుసంవత్సరాలలోనే తీర్చాలని, ఇందుకు మింజుమలె "మోనాజైట్" వగైరా యుద్ధావసర వస్తువులను అమెరికాకు ఇండియా పంపించాలని మిస్టర్ కాక్స్ బిల్లుసారాంశం

ఈ మిస్టర్ కాక్స్ ప్రతిపాదించిన ప్రత్యామ్నాయం బిల్లును ప్రభుత్వ ప్రతిపాదనను బలపరుస్తున్న డెమోక్రాటిక్ పార్టీ సభ్యులే గట్టిగా విమర్శించారు. ఇండియా మోనాజైట్ పంపకపోయినా అమెరికాకు ఎట్టినష్టం లేదని అమెరికాలోనే బోరెడంత దొరుకుతున్నదని వారు వాదించారు.

ఈ విధంగా వాదించినవారిలో మిస్టర్ మైక్ మేన్స్‌ఫీల్డ్, మిస్టర్ మెల్విన్ ప్రైస్ మిస్టర్ జేమ్స్ ఫలన్ (రిపబ్లికన్) మిస్టర్ ఛార్లెస్‌హావెలీ మిస్టర్ జాన్ మెకార్మిక్, మిస్టర్ క్లైడ్ డాయిల్, మిస్టర్ క్లిఫర్డ్ హోప్ ప్రభృతులు ప్రముఖులు

"మోనాజైట్‌కోసం పట్టుబట్టడంవల్ల ఇండియా అమెరికా స్నేహసంబంధాలు చెడిపోవచ్చునని, ఆరు సంవత్సరాలలో ఈ అప్పును ఇండియా తీర్చాలని పట్టుబట్టడంవల్ల ఇండియా ఆర్థిక వ్యవస్థ దెబ్బతినవచ్చునని వీరిలో కొందరు మిస్టర్ కాక్స్ బిల్లులోని క్లాజులను గట్టిగా విమర్శించారు

అనంతరం చర్చ మరునాటికి వాయిదాపడింది.

"బ్రిటన్ చైనాకు శత్రువు కాదు"

బ్రిటిష్ విదేశాంగశాఖ ప్రతినిధి వివరణ

లండన్, మే 23—"బ్రిటన్ చైనా ప్రజలకు శత్రువు" అని నవచైనా ప్రభుత్వంచేసిన ఆరోపణలు సత్యదూరములని బ్రిటిష్ విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు నేడు పేర్కొన్నారు.

చైనాకు పాశ్చాత్య రాజ్యాలు యుద్ధావసర వస్తువులను ఎగుమతి చేయరాదని మిత్రరాజ్య సమితి ఆమోదించిన తీర్మానాన్ని విమర్శిస్తూ చైనా విదేశాంగశాఖ ప్రకటించిన కరపత్రంలో బ్రిటన్ చైనా ప్రజలకు శత్రువు అని పేర్కొనబడినదట.

చైనాలో కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని బ్రిటన్ గుర్తించివుండటె అంశాన్ని ఈ ప్రతినిధి పేర్కొన్నాడు

సింగపూర్, మే 21—చైనీస్ లక్షాధికారి ఇమ్ టోక్ కమ్ నేటి ఉదయం కొందరు దౌర్జన్యవాదుల తుపాకితో కాల్చి చంపేశారు.

కాంగ్రెస్‌లో సమైక్యతా సాధనకు నెహ్రూ కృషి

న్యూఢిల్లీ, మే 23— ఇటీవల రద్దు చెయ్యబడిన డెమొక్రాటిక్ ఫ్రంట్‌లో ప్రముఖ సభ్యుడైన శ్రీ గోవింద సాహే నేడు ప్రధానితో 45 నిముషాల పేపు మాట్లాడిన తర్వాత, ఒక ప్రకటన చేస్తూ, చీలిక ఎక్కువైపోకుండా చూచి, కాంగ్రెసును కాపాడడానికి ప్రధాని నెహ్రూ శాయశక్తులా ప్రయత్నిస్తున్నాడని తనకు నమ్మకం కలిగినట్టు పేర్కొన్నారు.

ఈనాడు కాంగ్రెస్ నిర్జీవమైవున్నదని ఆయన విమర్శించారు. బిజ్‌నోర్ జిల్లాలోని దాదాపు 500 మంది ఇతర కాంగ్రెస్ కార్యకర్తలు జూన్ నాలవ తేదీన బిజ్‌నోర్‌లో సమావేశమౌతున్నారని, అనంతరం వారు ఒక్కుమ్మడిగా కాంగ్రెస్‌నుంచి వైదొలగగలరనికూడా ఆయన అన్నారు.

అమెరికన్ జెట్ వైమానికులు ఇద్దరి మరణం

వాషింగ్టన్, మే 23—అమెరికా జెట్ వైమానికనిపుణులైన లెఫ్టినెంట్ కర్నల్ వాల్టర్ పెలెంగర్, మిస్టర్ వెలాండ్ హాలెండ్ ఇద్దరూ ఒక విమాన ప్రమాదంలో మరణించారని అమెరికా ప్రభుత్వం ప్రకటించింది

గత శుక్రవారం మధ్యభారత్ పోలీసులు ఇండోర్‌కు 150 మైళ్ళలోని గుణ అనే పట్టణంవద్ద ఒక కారులో 33 శేర్ల నల్లమందును పట్టుకున్నారు

ఆంధ్ర క్రిష్టియన్ కాలేజి, గుంటూరు.

1951-52 సంవత్సరమునకు తిరిగి జూన్ 19, 1951 నూతన విద్యార్థులను తీసికొనుటకు ప్రారంభమగును. 21-6-51 నుండి బి. ఇ. డి. సీనియర్ క్లాసులకును, 25-6-51 నుండి జూనియర్ క్లాసులకును లెక్చర్లు ప్రారంభించబడును.

క్రొత్తగా చేరుటకు విద్యార్థులు మనియార్డరు ద్వారాగాని లేక పోస్టలుద్వారాగాని రిజిస్ట్రేషను ఫీజుగా రు. 2/- పంపించిన దరఖాస్తు ఫారములు, ప్రాస్పెక్టస్ పంపబడును.

బి. యస్. సి. క్లాసులకు శనివారము జూన్ 9-వ తారీఖులోగా దరఖాస్తుఫారములు తదితర డాక్యుమెంటులతో కలిసి దాఖలు చేసికోవలెను.

ఇంటర్మీడియేటు అండ్ బి. ఏ. క్లాసులకు నూతనంగా చేరగోరుచూ, వారియొక్క దరఖాస్తు ఫలితములను తెలిసికొనగోరువారు 9-6-51 లోగా ప్రిన్సిపాలుకు దరఖాస్తులను దాఖలా చేసికోవలెను.

తలిదండ్రులు కాలేజీకి రచిన తర్వాత ముఖాముఖిగా ప్రిన్సిపాలును కలిసికొని వార్వారి ఫలితాలను పొందవచ్చును.

తేదీ 19-5-51. } టి. యస్. పాలన్, ప్రిన్సిపాల్.

బంగారు, వెండి, వగైరా ఏలం నోటీసు

తిరుమల తిరుపతి దేవస్థానం.

తిరుమల తిరుపతి దేవస్థానములో 1951 సం॥ములో రాబడిన బంగారు వెండి, నగలు వగైరా వస్తువులు యీ దిగువ కనబరచిన వాటిని 1951-వ సం॥ జూన్ నెల 5-వ తేదీ మంగళవారం పగలు 2 ఘం॥ మొదలు నేతాజీ సుభాష్‌చంద్ర బోస్ రోడ్డులోనుండు మదరాస్ జ్యూయలర్స్ అండ్ డైమండు మర్చంట్సు అసోసియేషన్ హాలు (MADRAS JEWELLERS AND DIAMOND MERCHANTS ASSOCIATION HALL) లో ఆ దినమున్ను తరువాత యేలం పూర్తి అగునంతవరకు పగలు 12 గంటలకు ప్రారంభించి ఏలం వేయబడును. శిల్లికు పెలవురోజులలో ఏలం వుండదు. ఏలంలో సవాలు చేయకోరువారు ముందుగా రు. 200-0-0యులు ధరావత్తుకట్టి యేలంలో సవాలు చేయవలసినది. ఏలంఅయిన రెండురోజుల లోపలకోరినవారు పదరునవాలుమొత్తమును చెల్లించి లాట్లను పుచ్చుకొనవలయును. అట్లు వాయిదా లోపల తీసుకొననియెడల స॥ లాట్లను మరు యేలం వేయించి అందుచే దేవస్థానమునకు కలిగే నష్టమును క్రమప్రకారం అసల్ సవాలువారుని వద్ద నుంచి వసూలు చేయబడును.

(1) బంగారు దపా 1-కి 30 తులములవంతున
(2) బంగారు నాణ్యములు
(3) వెండి దపాకు 1000 తులముల వంతున
(4) వెండి రూపాయిలు వగైరాలు

తిరుపతి, 19-5-51. } సి. అన్నారావు, కమీషనరు.

1951 మే 25 శుక్రవారం

ఖరనామ సంవత్సర

వైశాఖ బహుళ పంచమి

పంచమి రా॥ 11-53 గంటలవరకు

ఉత్తరాషాఢ నక్షత్రం రా॥ 10-44 గంటలవరకు

వర్జ్యం: ఉ॥ 7-46 నుంచి 9-16 గంటలవరకు

ఆంధ్రప్రభ

1951 మే 25, శుక్రవారం

పెరటిలో పెన్నిధి

కృష్ణా, గోదావరులు ఆంధ్రులకు కామధేనువు, కల్పవృక్షాలు. ఆ నదీమతల్లులు చల్లగా చూస్తే ఆంధ్రభూమిలో అమృతం పండుతుంది. ఆంధ్రజాతి అష్టయిశ్వర్యాలు అనుభవిస్తుంది.

నూటికి పది పాళ్ళయినా ప్రజకు దక్కుదలకాకుండా సాగరం పాలవుతున్న కృష్ణా, గోదావరి నదీజలాలను భద్రపరచి, తెనుగుగడ్డను సస్యశ్యామలంగా, ధనధాన్య సమృద్ధంగా చేదామన్న ఉబలాటమే రామపాద సాగరం, కృష్ణా-పెన్నార్ ప్రాజెక్టుల నిర్మాణాన్ని ప్రేరేపించింది.

కాని, విశేష వ్యయప్రయాసల వల్లగాని వాటి నిర్మాణం సాధ్యం కాకపోవడంవల్లా, పది పదిహేను సంవత్సరాల అనంతరంగాని వాటి ఫలితాన్ని దేశం అనుభవించలేక పోవడంవల్లా, ప్రస్తుత దేశ పరిస్థితులలో ప్రభుత్వం అంతసే పెట్టుబడిని సంతరించలేకపోవడంవల్ల అవి రెండూ దీర్ఘకాల ప్రణాళికల కింద జమకట్టబడినవి.

1908 లో కలనల్ ఎల్లిస్, కలనల్ మల్లిన్స్ అనే ఇద్దరు గొప్ప ఇంజనీర్లు విజయవాడకు 40 మైళ్ళ ఎగువన్నూ, జగ్గయ్యపేటకు 5 మైళ్ళ సమీపంలోనూ ఉన్న పులి చింతల వద్ద కృష్ణానదికి ఒక రిజర్వాయరును ప్లానువేశారు.

ఇది మధ్యరకపు ప్రాజెక్టు ఐనప్పటికీ, పిట్టకొంచెం కూతఘనమూ అన్నట్లు, మద్రాస్, హైద్రాబాద్ ప్రాంతాలు రెండూ చేరి ఎంత లేదన్నా 16 లక్షల ఎకరాల కొత్త మాగాణికి నీరు సరఫరా చేస్తుంది. ఇందులో 9 లక్షల ఎకరాలు మొదటి పంటకూ, 7 లక్షల ఎకరాలు రెండవ పంటకూ సంబంధించింది. ఇదిగాక, ప్రస్తుతం కృష్ణా ఆయకట్టు కింద వుండే 10 లక్షల ఎకరాలకు ఏడాది పొడుగూతా ఎడతెగకుండా, సమృద్ధంగా నీటిని అందిస్తుంది.

దీనిని నిర్మించేందుకు మహా అయితే మూడు సంవత్సరాల కంటె ఎక్కువ పట్టదు. విశేషమేమిటంటే, ప్రాజెక్టు పూర్తిగాకముందే, నిర్మాణం ప్రారంభించింది లగాయితు మొదటి మూడేండ్లలోపల పదిలక్షలటన్నులు, అనంతరం మూడేండ్లలో 30 లక్షల టన్నులు, అటుతరువాత ఏడాదికి 12½ లక్ష టన్నులవంతున వరి ధాన్యం పండించ గలుగుతుంది.

ఇంత ధాన్యోత్పత్తి, ధనసంపత్తి వృద్ధిఅవడమే కాకుండా ఈ ప్రాజెక్టు ద్వారా ఒక లక్ష కిలోవాట్లు విద్యుచ్ఛక్తిని ఉత్పత్తిచేసి దేశవ్యాప్తంగా ఎన్నెన్నో పరిశ్రమలు నడుపుసేందుకు అవకాశం ఏర్పడుతుంది.

ఇన్ని సౌకర్యాలతో ఈ ప్రాజెక్టు నిర్మాణం మొత్తం 18 కోట్లు వ్యయంతో సాధ్యపడుతుంది.

ఈ ప్రాజెక్టువల్ల ప్రయోజనం పొందే స్థానిక ప్రజలనుంచి సునాయాసంగా రు 15 కోట్లు వసూలు చెయ్యవచ్చు కాబట్టి ప్రభుత్వానికి నష్టంలేదు. రు 18 కోట్ల పెట్టుబడితో ఏటేట రు 25 కోట్ల విలువగల వ్యవసాయ సంపదను వృద్ధిపొందించవచ్చు. ఇందువల్ల దేశం సంపన్నం కావడమే గాక మద్రాస్ రాష్ట్రంలో తిండికొరత శాశ్వతంగా తీరుతుంది.

సర్వం వాట్టిపోతున్న ఈ ఐశ్వర్యాన్ని ప్రభుత్వం దేశానికి ఎందుకు దక్కించరాదు? ప్రజల దారిద్ర్యాన్ని మారంగా ఎందుకు తరమరాదో?

కొరియా యుద్ధం:

అన్నిరంగాలలోను ఉత్తరాదివారి తిరోగతి

కాప్యంగ్‌లో మిత్రసేనల ప్రవేశం

టోకియో, మే 24—మొత్తం కొరియా యుద్ధరంగం పొడుగునా నేడు మిత్రరాజ్యసమితి సైన్యాలు ఉత్తరాది బలాలపై దాడులు జరుపుతూ, వాటిని వెన్నంటి తరుముతున్నవని అమెరికన్ అష్టమ సైన్యం సేనాని లెఫ్టినెంట్-జనరల్ వాన్‌ఫ్లీట్ నేడు ప్రకటించారు.

మిత్రసైన్యాల పురోగమనానికి హద్దులేమీ లేవని వివరిస్తూ, అవసరమైతే అవి ఉత్తరాది సేనలను తరుముతూ తిరిగి ఉత్తరకొరియాలో ప్రవేశించ వచ్చునని ఆయన సూచించారు కూడా.

అపారజనబలంతో మహోద్ధృతంగా ముట్టడి జరిపి మిత్రసైన్యాలను వ్యూహబంధంలో బిగించి నాశనం చేయడానికి యత్నించిన చైనీస్ సైన్యాలు, మిత్రబలాల శతఘ్నుల ధాటికి, విమానాలదాడులకు తాళలేక, 120 మైళ్ళ పొడవుగల మొత్తం కొరియా రంగమందంతటా చిందరవందరై గడచిన 24 గంటల నుంచి పూర్తిగా వెన్నిచ్చి పారిపోతున్నవట.

38 వ అక్షాంశరేఖవద్దనుంచి ఉత్తర కొరియాకు పోయేరోడ్డులు, రైలుమార్గాలు పారిపోతున్న ఉత్తరాది సైనిక నివహాలతో నిండివున్నవని ఒక అష్టమసైన్య ప్రతినిధి పేర్కొన్నారు.

ఇన్‌జే రంగంలో అమెరికన్ దక్షిణ కొరియన్ దళాలు అక్కడ మిగిలివున్న చైనీస్‌దళాలను అష్టకత్తెరవ్యూహంలో బిగించడానికి ప్రయత్నిస్తున్నవి.

చైనీస్ బలాలు హడావిడిగా, నిర్ణీత ప్రణాళికప్రకారం తిరోగమిస్తున్నందున ఉయిజంగ్‌బూ రంగంలో అవి మిత్రసేనలకు తారసిల్లలేదనీ, ఎట్టి ప్రతిఘటన లేకుండానే అమెరికన్ దళాలు సోల్‌కు 40 మైళ్ళలోవున్న కాప్యంగ్‌ను ఆక్రమించుకొన్నవనీ, చున్‌చాన్‌కు దక్షిణంగా మాత్రం చైనీస్ కొంచెం ఎదిరించడానికి ప్రయత్నించారనీ, తక్కిన రంగాలలో మిత్రసేనలు నిరాటంకంగా పురోగమిస్తున్నవనీ అష్టమసైన్య ప్రధాన కార్యాలయం నేడు ప్రకటించింది.

పార్లమెంట్ ప్రశ్నావళి

న్యూఢిల్లీ, మే 23—నిన్న, నేడు పార్లమెంటులో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రులు చెప్పిన సమాధానాలను సంగ్రహంగా కింద ప్రకటిస్తున్నాం. —ఎడిటర్

లేఖల సెన్సారు

హోంశాఖామంత్రి: ప్రభుత్వ అనుజ్ఞలేనిదే ఎవరి లేఖలను విప్పవద్దని సి. ఐ. డి శాఖకు హెచ్చరిక చేయబడింది. పోస్టల్ శాఖవారి అనుమతితో లేఖలను సి ఐ. డి. శాఖవారు విప్పారని ఒక ఆరోపణ వచ్చింది. కాని, విచారణలో అది ఋజువు కాలేదు.

జీతాలలో కోత

ఆర్థికశాఖామంత్రి: ప్రెసిడెంటు, స్పీకరు, మంత్రులు మొదలైన చట్టం నిర్వచించిన జీతాలు గలవారికే జీతాలకోతలోన్వయించిర్ణయించ బడింది. అట్టికోత నూటికి 10 నుంచి 15 వంతులు. తక్కిన ప్రభుత్వోద్యోగుల జీతాలలో తప్పనిసరి కోత అమలు జరుపబడుతుంది. నెలకు రు 3,000 లు 2,750 లకు మధ్య జీతాలుగలవారి జీతాలలో వారి జీతాలు 2,750 అయ్యేలాగుకోత జరుగుతుంది, రు 3,000 పైని గలవారి జీతాలలో రు 250 కోత, రు. 3,000 లకు పైబడిన మొత్తంలో నాలుగోవంతు కూడ కోత జరుగుతుంది.

గవర్నర్లకు సెలవులు

హోంశాఖామంత్రి: సెలవులపై వెళ్ళే గవర్నర్లకు జీతాలు ఇవ్వబడతాయి. అట్టి జీతాలు నెలకు రు 2,750 చొప్పున ఇవ్వబడతాయి.

ఇంటి నౌకరుగా ప్రభుత్వోద్యోగి

రక్షణశాఖా ఉపమంత్రి: రక్షణశాఖలో ఒక ఉద్యోగి ఒక ఉన్నతోద్యోగి ఇంటివద్ద నౌకరుగా పెట్టుకోబడ్డాడన్న ఆరోపణ విచారణలో వుంది. దాని సత్యాసత్యాలిప్పుడేమీ చెప్పలేం. ఆ ఉన్నతోద్యోగి 32 ఏళ్ళ సర్వీసుగల ఒక అండర్ సెక్రటరీ.

కృత్రిమపు బియ్యం

కమ్యూనికేషన్సు శాఖామంత్రి: కేంద్ర ఆహార పరిశోధక సంస్థ తయారుచేస్తున్న కృత్రిమపు బియ్యాన్ని ప్రజలకు ప్రసరింపచేసే విషయం గురించి ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

పారిశ్రామిక ఆర్థిక సహాయక సంస్థ

ఆర్థికశాఖామంత్రి: పారిశ్రామిక ఆర్థిక సహాయక సంస్థ ఇచ్చిన ఋణాలమీద 1949 జూన్ 30 తో అంతమైన సంవత్సరంలో రు 99,656 లు వడ్డీ వచ్చింది. 1950 జూన్ 30 తో అంతమైన ఏడాదిలో వచ్చిన వడ్డీ, తిరిగి చెల్లించబడిన అసలు కలిసి రు 13,50,245 లు.

కొవ్వలిగ్రామంలో 6,000 బస్తాల ధాన్యం సేకరణ

ఏలూరు, మే 21 గతవారంలో పశ్చిమ గోదావరి జిల్లా సప్లయి ఆఫీసర్ శ్రీ వి. వి. నారాయణరావు గారు ఏలూరు గ్రెయిన్ పర్చేసింగ్ తహసీల్దార్ శ్రీ యం కనకరాజుగారి సహాయంతోను, [illegible] సప్లయి ఆఫీసర్ల సహకారంతోను కొవ్వలిగ్రామంలో మొదటి పంట తాలూకు ధాన్యం 6,000 బస్తాలు సేకరించారు. కొవ్వలి గ్రామం ఏలూరుకు [illegible] మైళ్ళ దూరంలో వుంది. గ్రామంలో [illegible] సప్లయి ఆఫీసర్ ప్రతినిధి [illegible] సేకరించబడ్డ ధాన్యం ఏలూరు తాలూకా లోనే [illegible] బడుతుందట.

విషాదమరణం

పిఠాపురం, మే 21—మహాత్ముని ఆదేశాన సాగించబడిన ఉప్పుసత్యాగ్రహం, విదేశవస్తు బహిష్కారోద్యమాలలో [illegible] నిరంతరం గాంధీ నిర్మాణ కార్యక్రమాన్ని సిన్సియర్‌గా కొనసాగిస్తున్న శ్రీ కొత్త మాధవరావుగారు పిఠాపురం [illegible] రైలులో [illegible] ప్రాణాలు విడిచారు. వారికి భార్య, ఒక కుమార్తె గలరు.

"దేశాభివృద్ధిని సాధించగలిగిన సంస్థ కాంగ్రెసు ఒక్కటే"

విజయవాడ సభలో శ్రీ సంజీవరెడ్డిగారి అభిభాషణ

విజయవాడ, మే 24—దేశానికి స్వాతంత్ర్యం సాధించిన కాంగ్రెసు సంస్థ ఒక్కటే ప్రజల సమస్యలను పరిష్కరించి దేశాన్ని అభ్యుదయపథంలో నడిపించగలదని, ప్రజలందరు కాంగ్రెసు సంస్థనే బలపరచాలని ఇచ్చట జరిగిన ఒక బహిరంగసభలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నీలం సంజీవరెడ్డిగారు పేర్కొన్నారు.

శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు (యం. ఎల్. ఎ)గారు సభకు అధ్యక్షత వహించారు.

కాంగ్రెసు వాదులందరు విభేదాలను విస్మరించి ఏకం కావాలని కోరుతూ, శ్రీ టి. ప్రకాశం, ఆచార్య రంగాగార్లు, వారి అనుచరులు కాంగ్రెసు నుంచి నిర్గమించిన పిమ్మట ఆంధ్ర కాంగ్రెసులో విభేదాలు సమసిపోయినందుకు శ్రీ సంజీవరెడ్డిగారు హర్షం ప్రకటించారు.

కాళేశ్వరరావుగారు ఉపన్యసిస్తూ, కాంగ్రెసు నాయకత్వంక్రింద శ్రీ దాదాభాయి నౌరోజీ మొదలుకొని జరిగిన స్వాతంత్ర్య పోరాటంలోని వివిధ దశలను సమీక్షించారు.

దేశంలో ఇటీవలి సంఘటనలనుగురించి ప్రస్తావిస్తూ, సర్దార్ పటేల్ దేశానికి చేసిన సేవను శ్రీ కాళేశ్వరరావుగారు ప్రశంసించారు. పండిట్ నెహ్రూ కారుణ్యము, దూరదృష్టి, శాంతిప్రియత్వంగలిగి అంతర్జాతీయ ప్రఖ్యాతిగన్న నాయకుడని, ఆయన నాయకత్వంకింద మన భవిష్యత్తు ఉజ్వలంగా వుంటగలదని విశ్వసించవచ్చునని పేర్కొంటూ, జాతీయ, అంతర్జాతీయ విధానాలలో దేశభక్తి గల ప్రతి భారతీయుడు పండిట్ నెహ్రూను బలపరచాలని శ్రీ కాళేశ్వరరావుగారు ఉద్బోధించారు.

చేనేతవారి సత్యాగ్రహం

39 వ రోజు వివరాలు

మద్రాస్, మే 24—మద్రాస్ సెక్రటేరియట్ ముందు సత్యాగ్రహం చేయడానికై దాకలిపేట, మైలాపూర్, ట్రిప్లికేన్, సైదాపేట చేనేత సత్యాగ్రహ శిబిరములనుంచి నేడు 11 దళములుగా బయలుదేరిన 167 మంది చేనేతవారు వివిధ ప్రాంతాలలో అరెస్టు చేయబడ్డారు.

దాకలిపేట శిబిరమునుంచి శ్రీ కె. కాంతమ్మగారి నాయకత్వాన బయలుదేరిన స్త్రీ దళం (11 మంది) శ్రీ యన్. మునుస్వామిచెట్టిగారి నాయకత్వాన బయలుదేరిన పురుషులదళం (11 మంది) తిరువొత్తియూరు హైరోడ్డులోను, ఆరణి గంగన్న వీధిలోను అరెస్టుచేయబడినవి.

ట్రిప్లికేన్ సత్యాగ్రహ శిబిరంనుంచి బయలుదేరిన 35 మంది ముస్లిమ్ చేనేత సత్యాగ్రహులను దేవరాజమొదలివీధిలో పోలీసులు నిరోధించి అరెస్టు చేశారు.

సైదాపేట చేనేతవారు 15 మంది డైరెక్టర్ ఆఫ్ కంట్రోల్డు కమోడిటీస్ ఆఫీసుముందు సత్యాగ్రహం ప్రారంభించగా అరెస్టుకాబడ్డారు. మరి 19 మంది సెక్రటేరియట్‌వద్ద నినాదాలు చేస్తూవుండగా పోలీసులు అరెస్టుచేశారు.

సత్యాగ్రహులకు కొందరు పౌరులు భోజన సౌకర్యములు కలుగచేస్తూ, ఉద్యమానికి ధన సహాయము చేస్తూ, చేనేతవారి దుస్థితిపట్ల సానుభూతిని ప్రకటిస్తున్నట్లు తెలుస్తున్నది.

హిందీ ప్రచారకులకర్తవ్యం

శ్రీ మోటూరి సత్యనారాయణగారి ప్రసంగం

విద్యావనం, (పామర్రు) మే 20—పార్లమెంటు సభ్యులు, దక్షిణభారత హిందీ ప్రచారసభ ప్రధాన మంత్రి శ్రీ మోటూరి సత్యనారాయణగారు పత్నీ సమేతంగా నేటి ఉదయం ఇచ్చటికి వచ్చారు. ఈ సందర్భంలో హిందీ ప్రచార కళాశాల ఆవరణలో ప్రిన్సిపాల్ శ్రీ యలమంచిలి వెంకటేశ్వర రావుగారి అధ్యక్షతన సభ జరిగింది.

ఇక్కడ చదువుకున్న హిందీ విద్యార్థులందరు తాము పొందిన జ్ఞానమును పల్లెప్రజలలో వ్యాపింపజేయాలనీ, విద్యావనంలాంటి సంస్థలను స్థాపించి, గ్రామగ్రామాన విజ్ఞానజ్యోతులను వెలిగించటమే హిందీప్రచారకుల కర్తవ్యమనీ, విద్యార్థిజీవితములో పొందిన విజ్ఞానాన్ని సద్వినియోగం చేయాలనీ మోటూరు సత్యనారాయణగారు హిందీలో ఉపన్యసిస్తూ చెప్పారు.

ఆ తరువాత విద్యావనం వ్యవస్థాపకులు శ్రీ అడుసుమిల్లి వేణుగోపాలరావుగారు, అభ్యుదయ హోస్టల్ కార్యదర్శి శ్రీ గాదె రామిరెడ్డిగారు, స్థానిక రవీంద్రగ్రంథాలయ కార్యదర్శి శ్రీ గుండపనేని సీతారామారావుగారు తమతమ కార్యనివేదికలను చూపగా, శ్రీ సత్యనారాయణగారు వాటిని పరిశీలించి, ఇచ్చట జరుగుతున్న కార్యక్రమాలకు సంతోషం తెలియజేశారు.

బావిలో శవం

వెంకటగిరి, మే 19—ఈ వూరికి రెండుమైళ్ళ దూరంలో వున్న లాలాపేట గ్రామంలో ఒక బావిలో ఒక శవం పైకి తేలివున్నట్లు గిరోదురాగా [illegible] వారు అక్కడికి వెళ్ళి శవాన్ని పైకితీయించి పరీక్షకు పంపారు.

చనిపోయిన వ్యక్తి ఈ వూరిలో ప్రస్తుతం పని చేస్తున్న నర్సోజానికి సంబంధించిన గోవింద నాయర్‌గా గుర్తించబడ్డారు. పోలీసువారు దర్యాప్తు చేస్తున్నారు.

మైసూర్ అభివృద్ధి ప్రణాళికలు

బొంబాయి, మే 24—మైసూరు అభివృద్ధి ప్రణాళిక [illegible] 18 కోట్ల [illegible] ప్రణాళికల మొత్తం 48 కోట్ల [illegible] [illegible] మాటాడించారు.

1940 [illegible] జరిపిన [illegible] మే 21 వ తేదీన యావజ్జీవ కారాగారశిక్ష విధించారు.

విశాఖపట్నం చెయిర్మన్ పదవి

శ్రీ భానోజీరావుగారి ఎన్నిక

విశాఖపట్నం, మే 23—నేడు జరిగిన విశాఖపట్నం మున్సిపల్ కౌన్సిల్ ప్రత్యేకసమావేశంలో శ్రీ ఎ. వి. భానోజీరావుగారు చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు తమ చైర్మన్‌పదవికి రాజీనామా ఇచ్చినందున తిరిగి ఈ ఎన్నిక జరిగింది.

శ్రీ భానోజీరావుగారు లోగడ రెండుసార్లు విశాఖపట్నం మున్సిపల్ చైర్మన్‌గా పనిచేశారు. 1925 నుండి 1938 వ సంవత్సరంవరకు లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యులుగాకూడా పనిచేశారు.

విశాఖపట్నం రేవులో దిగుమతి కళాసుల సమ్మె

విశాఖపట్నం, మే 22—విశాఖపట్నం పోర్టులో పనిచేస్తున్న 1000 మంది పైగా స్టీవెడోరు కళాసులు సీమదులనుండి గోధుమలు దింపు సందర్భంలో ఎక్కువ కూలి కోరుతూ సమ్మె చేశారు. ఈ సందర్భంలో పోర్టు కళాసీల యూనియన్ ప్రెసిడెంటు శ్రీ వి. వి. నరసింగరావుగారు కళాసులు చేసిన సమ్మె అశాస్త్రీయమనీ, వారి కోర్కెలు సక్రమముగా యూనియన్‌ద్వారా తెలియజేయవలసి యుండునని వారికి నచ్చచెప్పి, మధ్యాహ్నం సమ్మె విరమింపజేశారు. తమవారి ఆమ్మ స్టీవెడోర్లతో సంప్రతించగా కళాసుల కోర్కెలను సానుభూతితో పరిశీలించగలమని వారు వాగ్దానం చేశారు.

చింతలపూడి పోస్టాఫీసు చోరీకేసు

ఆక్టింగ్ పోస్టుమాస్టర్ అరెస్టు

విద్యుత్రోలు, మే 23—పొన్నూరు పోలీసువారు కృష్ణాజిల్లా పెదముక్తేవి గ్రామంలో ఇచ్చట నుండి పరారయి తల దాచుకొంటున్న ధనకుధరం వరదాచార్యులను అరెస్టు చేసి తీసికొని వచ్చినారు. స్థానిక మేజిస్ట్రేటువద్ద హాజరు పెట్టగా పొన్నూరు సబ్‌జైలులో రిమాండు నందుంచుటకు ఉత్తరువు చేశారు.

ఇటీవల యిచ్చటికి రెండు మైళ్ళ దూరంలోగల చింతలపూడి బ్రాంచి పోస్టుఆఫీసులో మూడు వందల రూపాయలు ఇన్సూరు కవరును పోస్టాఫీసు తాలూకు సుమారు రు 100 లు పై చిల్లరు సొమ్మున్ను అపహరించబడినట్లు పోలీసులకు రిపోర్టు చేయబడినది. ఇప్పుడు అరెస్టు చేయబడిన వ్యక్తి ఆక్టింగు పోస్టుమాస్టరుగా పనిచేస్తూ పై సొమ్ము నపహరించి నెలరోజుల నుండి పోలీసువారికి చిక్కకుండ కృష్ణాజిల్లాలో అజ్ఞాతవాసంలో వుంటున్నట్లు ఆరోపించబడుతున్నది. పోలీసువారు కేసు రిజిష్టరుచేసి దర్యాప్తు చేస్తున్నారు. (మ. వి.)

గుంటూరు పట్టణ కాంగ్రెసు కార్యవర్గం ఎన్నిక

గుంటూరు, మే 20—ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ఆదేశంపై శ్రీ మేకూరి నాగేశ్వరరావు (యం. యల్. ఏ.) గారు సమావేశపరచిన గుంటూరు పట్టణ కాంగ్రెసు కమిటీ సర్వసభ్య సమావేశంలో శ్రీ చావలి సూర్యనారాయణగారు అధ్యక్షులుగాను, శ్రీ యం. చింతయ్యగారు కార్యదర్శిగాను, శ్రీ యం. బి. ప్రసాదు సంయుక్త కార్యదర్శిగాను, శ్రీ ఎన్. నాగేశ్వరరావుగారు కోశాధికారిగాను, ఇంకా ఎనిమిదిమంది కార్యవర్గ సభ్యులు ఎన్నుకోబడ్డారు.

నూతనంగా ఎన్నుకోబడిన పట్టణ కార్యవర్గం వెంటనే సమావేశమై, గుంటూరు మున్సిపల్ కౌన్సిల్‌లో కాంగ్రెసుపార్టీ నాయకుడు రాజీనామా యిచ్చినందున మున్సిపల్ కాంగ్రెసు కమిటీని పునర్నిర్మించడానికి అనుమతించవలసినదిగా జిల్లా కాంగ్రెసు కమిటీని కోరుతూ తీర్మానించింది.

శ్రీయుతులు చేబ్రోలు హనుమయ్య, యం. నారాయణస్వామి, యం నాగయ్య, యస్. వి. సుబ్బారావు, ఆర్. వి. సుబ్బారావుగార్లపై తీసుకోబడిన క్రమశిక్షణ చర్యలను రద్దుచేయవలసినదిగా అఖిలభారత కాంగ్రెసు కమిటీని కోరుతూ మరొక తీర్మానం చేశారు. (మ. వి.)

శ్రీ యన్. సంజీవరెడ్డిగారు రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్ష పదవికి ఎన్నుకోబడిన పిమ్మట పట్టణ కాంగ్రెసు కమిటీని రద్దుచేసి, సభ్యులందరు రాజీనామాలు యిచ్చినందున యిప్పుడు తిరిగి ఎన్నికలు జరపవలసివచ్చింది.

రైస్‌మిల్లు యజమానులకు కలెక్టర్ల ఆదేశాలు

మద్రాసు, మే 23—క్రింద పేర్కొనబడిన విషయాలు గురించి రైస్ మిల్లు యజమానులకు జిల్లా కలెక్టర్లు తగు విధంగా ఆదేశాలు యివ్వడానికి ప్రభుత్వంవారు అధికారమిచ్చారు:

(1) రైతు, కల్టివేటర్ చేత నియమించబడిన ఏజెంటు తెచ్చే ధాన్యంలో మరపట్టవలసిన కోటా. (2) మరపట్టడానికి, బియ్యం ఇచ్చివేయడానికి గడువు నిర్ణయించడం, (3) బియ్యం రకాలు నిర్ణయించడం, (4) తవుడు, ఊక, నూకలు పంచిపెట్టవలసిన పద్ధతి.

దేవాలయాల నిర్మాణం

మద్రాసు, మే 23—[illegible] సంబంధమైన కార్యాలకు ఉపయోగించబడే భవనాలు నిర్మించడానికి జిల్లా కలెక్టరు అనుమతి ముందుగా పొందవలెనని, ఇట్టి నిర్మాణంవల్ల ప్రజా శాంతి భగ్నంకాగలదని భావించే పక్షంలో కలెక్టర్ అట్టి అనుమతి నిరాకరించవచ్చునని ప్రభుత్వంవారు భవననిర్మాణ నిబంధనావళికి ఒక సవరణ చేశారు.

కలెక్టర్ నిర్ణయాలపై ప్రభుత్వానికి అప్పీలు చేయడానికి అవకాశం కల్పించబడింది.

మద్రాసు, మే 23—[illegible] [illegible] 1948 [illegible] బిల్లును గెజెట్‌లో ప్రకటించారు.

విద్యుత్రోలుకు యూనివర్సిటీ కమిషన్ ఆగమనం

బూర్గులో కాలేజీని ప్రారంభించడానికి నిర్ణయం

విద్యుత్రోలు, మే 22—ఇచ్చట సెకండు గ్రేడ్ కాలేజీని నెలకొల్పే సందర్భంలో ఆంధ్రా యూనివర్సిటీ నియమించిన కమిషన్‌వారు 19 వ తేదీన ఇచ్చటికి వచ్చారు. కాలేజీకమిటీ అధ్యక్ష కార్యదర్శులు శ్రీయుతులు పాములపాటి అంకినీడు ప్రసాదరావు, సన్నపనేని వెంకట సుబ్బారావుగార్లు స్థానిక రైల్వేస్టేషన్‌వద్ద కమిషన్‌వారికి స్వాగతమిచ్చి తీసికొని వచ్చారు. అనంతరం కాలేజీ కట్టడాలకు ఉద్దేశింపబడిన స్థలాలను తాత్కాలికంగా కాలేజీని నెలకొల్పడానికి నిర్ణయించిన రామాలయం విద్యాలయంలోని వసతులను కమిషన్‌వారు పరిశీలించారు. జూన్ మూడవవారంనుంచి కాలేజీని నడుపుటకు వసతులు అంగీకారయోగ్యంగా వున్నవని కమిషన్‌వారు అభిప్రాయపడ్డట్లు తెలుస్తున్నది.

ప్రస్తుతానికి 120 మంది విద్యార్థులకు తగిన వసతులు లోగడ ఏర్పాటు చేసిన 50 వేలుగాక మరి లక్ష రూపాయలు చూపించెదమని కాలేజి కమిటీవారు వాగ్దానం చేశారట.

ఈ కాలేజీని పి. బుచ్చినాయుడు కాలేజీ అనే పేరుతో వ్యవహరించడానికి యూనివర్సిటీ వారు అంగీకరించారట. శ్రీ బుచ్చినాయుడుగారు లక్ష 50 వేల కిమ్మత్తు గల భూములు, డబ్బు కాలేజీకి విరాళమిచ్చిన విషయం "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే.

కాలేజీని ప్రారంభించడానికి అతి చురుకుగా పనులు సాగుతున్నవి. అనేకమందిపద్ద విరాళాలు వసూలు చెయ్యబడుతున్నవి.

ఇద్దరి దుర్మరణం

తణుకు, మే 23—తణుకు న్యాయవాది శ్రీ తిరువూరి భాస్కరరావుగారి భార్య శ్రీమతి కస్తూరి అనే ఆమె (వయస్సు 19 సంవత్సరాలు) శరీరం కాలిపోవడంవల్ల మరణించింది. ఈమెకు అయిదేళ్ళ కుమారుడున్నాడు. ఈమె గర్భవతి కూడా. స్థానిక గవర్నమెంటు ఆసుపత్రిలో శవపరీక్ష జరిగింది.

శ్రీమతి కస్తూరి చెల్లెలు గార్డియన్‌షిప్ విషయమై దావాలు జరిగినవట.

ఈ సంఘటన జరిగిన కొద్దిరోజులకే శ్రీ మానేపల్లి కోటీశ్వరరావు అనే వైశ్యుని భార్య మహాలక్ష్మి (వయస్సు 25 సంవత్సరాలు) వొళ్ళు కాలిపోవడంవల్ల చనిపోయింది.

ఈ రెండు సంఘటనలవల్ల పట్టణంలో అలజడిగా వుంది. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

టిక్కెట్టులేని ప్రయాణీకులపై దాడి

తెనాలి, మే 23—తెనాలి రైల్వేస్టేషన్‌లో టిక్కెట్టులేని ప్రయాణీకులను బియ్యం దొంగరవాణా చేయువారిని పట్టుకొనుటకై శ్రీ పి. రామమూర్తి (చీఫ్ టిక్కెట్టు ఇన్‌స్పెక్టర్)గారి ఆధ్వర్యాన రిజర్వుపోలీసు సహాయంతో స్పెషల్ టికెట్ చెకింగు సిబ్బంది తెనాలి అవుటర్ సిగ్నలువద్ద రైలుగొలుసులాగి బండి ఆపి పారిపోవ ప్రయత్నించిన 205 మందిని పట్టుకొని రు 400 లు అపరాధపుచార్జీ వసూలుచేశారు. బావట్ల నుండి వచ్చిన 85 బియ్యపు మూటలవారికి గుంటూరు గౌరవమేజిస్ట్రేటు శ్రీ జి. పున్నయ్యగారు రు 30 ల నుండి 50 లకు వరకు జరిమానాలు లేకున్న 8 వారాలనుండి 2 నెలలు వరకు కఠినశిక్షలు విధించారు. రు 1280 లు జరిమానాక్రింద వసూలైనవి. 2½ మణుగులబియ్యం స్వాధీనపరచుకోబడింది. (మ. వి.)

కమ్యూనిస్టు దాడి కేసు విచారణ

ప్రాసిక్యూషన్‌కు ప్రతికూలంగా అప్రూవరు సాక్ష్యం

గూడూరు, మే 21—గూడూరు సబ్ మేజిస్ట్రేటు [illegible] [illegible] విచారణ ప్రారంభమైనది. అప్రూవర్ పాతెద్ద కృష్ణారెడ్డిని, మరిముగ్గురు సాక్షులను విచారించారు. అప్రూవర్ యీ కేసుల విషయం తనకేమీ తెలియదనీ తనకు ముద్దాయీలలో ని. పి సుబ్బయ్యతో తప్ప మరెవ్వరితోను పరిచయంలేదని చెప్పినాడు.

ఈ కేసులో నెల్లూరుజిల్లా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి బసవారెడ్డి శంకరరెడ్డి, జిల్లా కమిటీ మెంబర్లు సి సి సుబ్బయ్య, ఎరుకూరు రామకోటయ్య మరిగొందరు ముద్దాయీలుగా వున్నారు.

ముద్దాయీల తరఫున శ్రీయుతులు పి. వి. రెడ్డి, ని శ్రీనివాసరావు, అనంతరామయ్యగార్లు కేసును నడుపుచున్నారు. (మ. వి.)

లారీప్రమాదంలో యజమాని మృతి

గూడూరు, మే 21—గుంటూరునుంచి 47 బస్తాల పొగాకును మద్రాసు తీసుకొనిపోతున్న యం. డి. జి 1031 లారీని, లారీ ప్రొప్రయిటరు జిల్లెల్లి రత్తయ్య (వయస్సు35) నడుపుచుండగా, గూడూరుకు ఆరుమైళ్ళదూరంలో గల బూదావం గ్రామంవద్ద ముందుచక్రం పైకి విరిగి లారీ ప్రక్క గుంటలోపడిపోయింది. స్టీరింగ్ చక్రానికి బస్తాలకు మధ్య నొక్కబడి యజమాని మరణించాడు. పంచాయితీ అనంతరం శవాన్ని గుంటూరుకు తీసుకుపోయారు.

మొదటితరగతి రైలుపెట్టెలో దొంగబియ్యం స్వాధీనం


దొంగరవాణా నిరోధక డిప్యూటీ తహసిల్దారు మిస్టర్ యం. దేవిక్ "10 అప్" ప్యాసింజరు ట్రెయిన్‌లోని 1 వ క్లాస్ పెట్టెలో, 10 బస్తాలు వున్న 408 శేర్ల మొదటిరకంబియ్యాన్ని గూడూరు రైల్వేస్టేషన్‌లో పట్టుకొన్నారు.

ఇనుప వర్తకుల అరెస్టు

జగ్గయ్యపేట, మే 23—జగ్గయ్యపేట [illegible] ఇన్‌స్పెక్టరు శ్రీ కె.యన్. మోహన్‌గారు మానేపల్లి లక్ష్మీనారాయణ, మోటమర్రి వెంకటప్పయ్యగార్ల ఇనుప దుకాణాలపై దాడిచేసి సుమారు రు. 10,000 సరుకు స్వాధీనం పరచుకొని, పై వర్తకులను అరెస్టుచేసి నందిగామ కోర్టుకు తీసుకుని వెళ్ళారు. (మ. వి.)

బందరు, మే 22—"హిందూస్థాన్ టైమ్స్" పత్రిక సహాయ సంపాదకులు శ్రీ కుందూరు ఈశ్వర దత్తుగారి పుత్రుడు శ్రీ గోపాలరత్నంగారికి శ్రీ అయ్యగారి నరసింహారావు (కెమిస్టు, బందరు) గారి పుత్రిక చి. సౌ. శారదకు 18 వ తేదీన ఉండవల్లిలో వివాహం జరిగింది.

వధూవరులను ఆశీర్వదిస్తూ ఇండియా హోం శాఖామంత్రి శ్రీ చక్రవర్తుల రాజగోపాలాచారిగారు, రైల్వే శాఖ ఉపమంత్రి శ్రీ కె. సంతానంగారు, ఆహారశాఖ ఉపమంత్రి శ్రీ మొసలికంటి తిరుమలరావుగారు, న్యాయమూర్తులు శ్రీయుతులు యన్. చంద్రశేఖర అయ్యర్, చింతగుంట రామన్నరావుగార్లు, డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు, శ్రీ కళా వెంకట్రావు (కాంగ్రెస్ కార్యదర్శి)గారు, సర్ మీర్జా ఇస్మాయిల్, సర్ సి. పి. రామస్వామి అయ్యర్, ఛటారీ నవాబ్, హైదరాబాద్ ముఖ్యమంత్రి వెల్లోడి, ఉదయ సమణి, మున్నగువారు సందేశాలు పంపారు.



సమష్టిక్షేమందృష్ట్యా దేశ పరిశ్రమల నిర్వహణ

—ఉన్నతాధికార సంఘం సూచనలు

న్యూఢిల్లీ, మే 23—

పరిశ్రమల నిర్వహణలో యజమానులకు, కార్మికులకు ఇతోధికమైన అన్యోన్యతనుండాలని, వివాదాలను త్వరితంగా పరిష్కరించే ఏర్పాట్లు చెయ్యాలని ఇక్కడ రెండు రోజులుగా జరుగుతున్న పారిశ్రామికాభివృద్ధి ఉన్నతాధికార సంఘ సమావేశంలో తీర్మానించబడింది.

దేశ ఆర్థిక శ్రేయస్సుకోసం పారిశ్రామిక యజమానులకు, కార్మికులకు మధ్య వుండవలసిన అన్యోన్యత భాగస్వామ్యపద్ధతిలో వుండాలని అంగీకరించబడింది.

పోటీ ప్రాతిపదికపై నిర్మించబడే ఆర్థికవ్యవస్థలలో యజమానుల "లాభాల" హక్కు, కార్మికుల "శాంతియుతంగా తమ హక్కులకై పోరాడే" హక్కు తీసివేయబడగూడదని, అయితే దేశ శ్రేయస్సుదృష్ట్యా అత్యవసర సమయాలలో ఈ హక్కులపై ఆజమాయిషీ వుండడం అవసరమని కూడా భావించబడింది.

పారిశ్రామికాభివృద్ధి దేశానికి అంతటికీ సంబంధించింది కాబట్టి, దానివిషయంలో యజమానులుగాని, కార్మికులుగాని తమ యిష్టంవచ్చినట్లు వ్యవహరించడానికి ప్రభుత్వం అనుమతించకూడదని, పారిశ్రామిక రంగంలో శాంతిభద్రతలకు ప్రభుత్వం బాధ్యత వహించాలనికూడా తలంచబడింది.

సంఘాలుగా ఏర్పడడం, సమష్టిగా బేరమాడడం మొదలైన కార్మికుల హక్కులను తీసివెయ్యగూడదని, వాటిని పారిశ్రామిక విధానంలో ఒక భాగంగా ఆమోదించాలని తీర్మానం చెయ్యబడింది.

పారిశ్రామిక ఉత్పత్తిని అధికం చెయ్యడం, రద్దును తగ్గించడం, నాణ్యతను పెంచడం, ధరలను తగ్గించడం మొదలైన విషయాలలో కార్మికులకు యజమానులకు మధ్య సలహాసంఘాలద్వారా అంగీకారం కుదర్చబడుతూ వుండాలని కూడా నిర్ణయించబడింది.

కార్మికులు, యజమానులు నడుచుకోవలసిన పద్ధతులను స్పష్టంగా నిర్వచించడానికి అంగీకరించబడింది.

ఈ సంఘం నేటి సమావేశానికి ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షుడు శ్రీ గుల్జారిలాల్ నందా అధ్యక్షత వహించారు.

అఖిలభారత పత్రికాసంపాదకుల సంఘం అత్యవసర సమావేశం

న్యూఢిల్లీ, మే 23—ఇండియా రాజ్యాంగచట్టంలోని 19 (2) ఆర్టికల్ ప్రతిపాదించబడుతున్న సవరణ దృష్ట్యా పత్రికా స్వాతంత్ర్యాన్ని రక్షించడానికి తీసుకోదగు చర్యలు గురించి ఆలోచించే నిమిత్తం అఖిలభారత పత్రికా సంపాదకుల సంఘ సర్వసభ్య ప్రత్యేక సమావేశం జూన్ చివరివారంలో జరుపబడాలని సదరు సంఘ అధ్యక్షుడు శ్రీ దేశబంధు గుప్త నిర్ణయించారు. స్థలం, తేదీ త్వరలో ప్రకటించబడగలవట.

రాజ్యాంగ సవరణపై తమ అభిప్రాయాలను ప్రకటించవలసిందిగా అన్ని రాష్ట్ర సంఘాలు కోరబడ్డాయి.

యార్మౌత్ (నార్ఫక్), మే 23—న్యూస్ ప్రింట్ కు అతితీవ్రమైన కొరత ఏర్పడినందున బ్రిటన్ లో కొన్ని స్థానిక వారపత్రికలను నిలిపివేయవలసివచ్చిందని బ్రిటిష్ చిత్రకళ సంఘాధ్యక్షుడు మిస్టర్ డబ్ల్యు. వి. వారెన్ నేడు ఈ సంఘ సమావేశంలో ఉపన్యసిస్తూ పేర్కొన్నారు.

చైనాకు ఎగుమతుల నిషేధ తీర్మానం

అక్రమమైనదని పెకింగ్ ప్రభుత్వం విమర్శ

లండన్, మే 22—చైనాకు యుద్ధావసర వస్తువులను ఎగుమతి చేయరాదని, మిత్రరాజ్యసమితి ఆమోదించిన తీర్మానం "చట్ట విరుద్ధమని, అక్రమమని" ఒక పెకింగ్ ప్రభుత్వోద్యోగి విమర్శించినట్లు "న్యూ చైనా వార్తాసంస్థ" పంపిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

అమెరికా ఒత్తిడివల్లనే మిత్రరాజ్యసమితి ఇట్టి తీర్మానాన్ని ఆమోదించినట్లు వారు భావిస్తున్నారు.

అమెరికా ఒత్తిడికిలోబడి ఈ తీర్మానాన్ని ఆమోదించడం వల్ల అమెరికా నాయకత్వాన సామ్రాజ్యవాదుల చేతి కీలుబొమ్మగా మిత్రరాజ్యసమితి ఏ విధంగా పరిణమించిందో విశదమవుతున్నదని చైనా ప్రభుత్వ ప్రతినిధి విమర్శించారు.

యుద్ధరంగంలో తరచు సంభవిస్తున్న అపజయాలను తప్పించుకోవడానికి, కొరియా, చైనాలపై తీవ్రమైన యుద్ధాన్ని సాగించడానికి వీలుగా హెచ్చు సేనలను పంపవలసిందని అమెరికాతన మిత్రులను ఒత్తిడి చేస్తున్నదని చెప్పి, అమెరికా మాటలు విని చైనాకు వ్యతిరేకంగా చర్యలు తీసుకోవడంవల్ల కలిగే ఫలితాలకు, చైనాకు ఎగుమతులను నిషేధించే రాజ్యాలవారు బాధ్యత వహించవలసి వస్తుందని ఆయన హెచ్చరించారు.

మిత్రరాజ్యసమితికి సిగ్గుచేటైన ఈ అక్రమ తీర్మానాన్ని చైనీస్ ప్రజలు తీవ్రంగా ప్రతిఘటిస్తున్నారని, అమెరికా దురాక్రమణదారులను పూర్తిగా ఓడించడంద్వారా తగు సమాధానం చెప్పగలరని కూడా ఆయన అన్నాడు.

చైనాకు ఎగుమతులపై జపాన్ నిషేధం

టోకియో, మే 22—చైనాతో వర్తక వ్యాపారాలు జరుపుకోవడానికి జపాన్ కు స్వాతంత్ర్యం వున్నా, జపాన్ విదేశ వాణిజ్యంపై ఆక్రమణ అధికారుల కంట్రోల్ అమలులో వున్నంత కాలం చైనాకు యుద్ధావసర వస్తువుల ఎగుమతుల నిషేధాన్ని పూర్తిగా పాటించవలసే వున్నదని టోకియోలో అమెరికన్ ఆక్రమణ కార్యాలయానికి చెందిన ఒక ఉద్యోగి వివరించారు.

చైనాకు అన్ని దేశాలవారు ఎగుమతులను నిషేధించాలని అమెరికా కోరుతున్నప్పటికీ సైనికంగా సహాయపడజాలని పద్ధతిలో, జపాన్ దానితో వర్తక వాణిజ్యాలుజరుపుకోవడం అవసరమని అమెరికన్ సైనికోద్యోగులు వాదిస్తున్నారు.

బుద్ధ జయంతినాడు కుషినగర్ (యు. పి.) లో బాబా రాఘవదాస్ (ఎం. ఎల్. ఏ.) ప్రసంగిస్తూ, పాళీ, తదితర ఆసియాభాషలను బోధించే కళాశాల అక్కడ నెలకొల్పబడుతుందని అన్నారు.

ఇండో-చైనాకు చైనా ఎగుమతి పంట

న్యూఢిల్లీ, మే 23—నిన్న పెకింగ్ లో సంతకాలు చెయ్యబడిన ఇండో-చైనా వాణిజ్య ఒడంబడిక ప్రకారం ఇండియాకు అదనంగా 4,00,000 టన్నుల "ఎర్రజొన్నలు"ను చైనా పంపుతుందని పెకింగ్ రేడియో ప్రసారం చేసిన ఒక వార్త వల్ల తెలుస్తున్నది.

ఈ ఎర్రజొన్నలు ఎగుమతి వచ్చే నెలలో ప్రారంభమై నాలుగైదు నెలలలో ముగియగలదు.

దక్షిణాఫ్రికా భవితవ్యం

రిపబ్లిక్ గా అవతరించాలని డేనియల్ మలాన్ సూచన

కేప్ టౌన్, 23—దక్షిణాఫ్రికా ఏనాటికైనా రిపబ్లిక్ గా రూపొందక తప్పదని ప్రధాని డాక్టర్ డేనియల్ మలాన్ నిన్నరాత్రి, తన 77 వ జన్మ దినోత్సవం సందర్భంలో మంత్రివర్గంలో తన 'సహచరులు ఇచ్చిన కానుకను స్వీకరిస్తూ చెప్పినట్లు జోహాన్స్ బర్గ్ లోని "డైటాన్స్ వాంల్" పత్రిక ప్రకటించింది.

బర్మా-చైనాలమధ్య వర్తక వ్యాపారాలు

యధాప్రకారం జరుగగలవట

రంగూన్, మే 21— చైనాకు యుద్ధావసర వస్తువులను ఎగుమతి చేయరాదని మిత్రరాజ్యసమితి తీర్మానించినప్పటికీ చైనా రిపబ్లిక్ తో బర్మా యధాప్రకారం వర్తక వ్యాపారాలు జరుపగలదని అభిజ్ఞ వర్గాలనుంచి తెలుస్తున్నది.

రబ్బర్, పెట్రోల్, వగైరా యుద్ధావసర వస్తువులు. ఉత్తర బర్మానుంచి భూమార్గాన చైనాకు ఎగుమతి అవుతూ వున్నాయి.

వాణిజ్య వీధి

సవరను రేటు

మద్రాసు, మే 24—

అమ్మకం వన్ను		రు.	అ.	పై
నవరం చిల్లరధర	....	80	5	0
పాట్లా బంగారం	....	117	4	0
మూసా బంగారం	....	115	12	0
వెండి వందతులాలు	....	204	8	0
వెండి చిల్లర ధర	....	2	1	0

వేరుసెనగ గింజలు

(581 పౌనులు) మిషన్ వరకు		
"కొరమాండల్"		230-0-0
"కదిరి"	239-0-0	240-0-0
వేరుశెనగ నూనె బజారు ధర		
3% ఎవ్. ఎవ్. ఎ. రెడి		468-0-0

కొబ్బరినూనె "కోయిలాన్" 37¼

పౌన్డుగల డబ్బా 1 కి	40-0-0
కాలికట్	39-12-0

పంచదార (2 అందర్)

ఇన్ పోర్ట్ రెడ్	99-5-0

ఆముదం "తిరువత్తూరు" 635-0-0

(500 పౌన్లు) నరసారావుపేట	550-0-0

న్యూయార్కు ప్రత్తి (అక్టోబర్)

న్యూయార్కు, మే 23—

నేటి ఓపెనింగ్	....	38 60
నేటి క్లోజింగ్	....	38 50

రేడియో

(శనివారం, మే 26)

విజయవాడ: 3571 మీటర్లలో ఉదయం 7-0 తెలుగున వార్తలు; 7-15 మద్రాసు నివలె; 7-30 మద్రాసు వలె; 8-0 ఆంగ్లమున వార్తలు.

మధ్యాహ్నం 1-0 మద్రాసు నివలె; 1-30 ఆంగ్లమున, హిందీలో తెలుగున వార్తలు; 4-0 వనితా వాణి—

సాయంత్రం 5-30 ఉప్పలపాటి లక్ష్మీనారాయణ (గా). 6-0 ఆంగ్లమున వార్తలు; 6-10 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6-20 ..... శ్రోతల ఉత్తరాలకి జవాబులు; 6-30 "గ్రామస్థుల కార్యక్రమం"; 7-0 తెలుగున వార్తలు; 7-15 "గ్రామస్థుల కార్యక్రమం" (రి): 7-30 లేచినవేళ—రూపకం రచన: ..... భోగరాజు. 7-45 (రి); 8-0 కె వి. రెడ్డి (వ); 8-20 ఉప్పలపాటి లక్ష్మీనారాయణ (గా): 8-40 కె. వి. రెడ్డి (వ); 9-0 ఆంగ్లమున వార్తలు; 9-15 కాకాని వెంకట సుబ్బారాయుడు (వీ): 9-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ): 211.3, 31.28 మీటర్లలో ఉదయం 7-0 స్వాగతం; 7-30 ముకికొండాన్ ఎల్. కృష్ణమూర్తి (గా): 8-0 ఆంగ్లమున వార్తలు.

211.3, 31.28 మీటర్లలో మధ్యాహ్నం 1-0 మహిళామండలి (రి); 1-30 ఆంగ్లమున, హిందీలో వార్తలు: 1-50 (రి): 2-15 కె వి నంజుండయ్య (గా); 2-45 (రి).

211.3, 49.30 మీటర్లలో సాయంత్రం 5-30 ఎ. కాంతివర్ధన (వీ); 6-0 ఆంగ్లమున వార్తలు; 6-10 స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్య వార్తలు (ఆంగ్లమున); 6-20 ఇందిరా పార్థసారధి (గా); 7-0 (రి); 7-45 ముసిరి సుబ్రమణ్యయ్యర్ పాట, ఆర్. కె. వెంకట్రామశాస్త్రి ఫిడేలు, కోయంబత్తూర్ ఎస్. రామస్వామి మృదంగం, టి. ఎస్. విల్వాద్రి అయ్యర్ ఘటం; 9-0 ఆంగ్లమున వార్తలు; 10-0 (రి): 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (బి): 270.3, 41.32 మీటర్లలో ఉదయం 7-0 తెలుగున వార్తలు; 7-15 (రి).

270.3, 41.32 మీటర్లలో మధ్యాహ్నం 1-0 (రి): 1-40 (రి); 1-50 తెలుగున వార్తలు; 2-0 విలయవిద్వాంసుడు (వే); 4-30 (రి) కార్యక్రమము (తమిళమున):

270.3, 60.98 మీటర్లలో సాయంత్రం 6-20 (రి): 6-30 "గ్రామస్థుల కార్యక్రమం"; 7-0 తెలుగున వార్తలు; 7-15 "గ్రామస్థుల కార్యక్రమం"; 7-45 మద్రాసు (ఎ) వలె; 9-30 (రి); 9-45 ఎస్. రామారావు ఎస్. ఐ. ఆర్. ఆర్కెస్ట్రా సహా; 10-00 (రి): 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్: 411.0 మీటర్లలో ఉదయం 7-00 తెలుగున వార్తలు; 7-15 నేటి కార్యక్రమ సమీక్ష (హిందీలో); 7-20 చెల్లం చక్రవర్తి; 7-40 ఎస్. రుక్మిణి. 8-00 ఆంగ్లమున వార్తలు; 8-15 మధుసూదన్ భావే (ఖ్యాల్); 8-30 శకుంతలా కులకర్ణి (భావగీత్, భజన్): 8-45 అబ్దుష్ కూర్ (ఘజల్); 9-00 ఉర్దూలో వార్తలు.

మధ్యాహ్నం 12-30 (రి); 12-50 మహారాష్ట్రమున వార్తలు; 1-00 (రి); 1-10 (రి): 1-30 ఆంగ్లమున వార్తలు; 1-40 (రి); 1-50 తెలుగున వార్తలు

సాయంత్రం 5-30 కన్నడమున కార్యక్రమము: 6-00 ఆంగ్లమున వార్తలు; 6-10 స్థానిక ప్రకటనలు; 6-20 ఎ. ఎస్. గోపన్: 6-45 గ్రామసీమ; 7-0 తెలుగున వార్తలు; 7-15 గ్రామసీమ; 7-15 కన్నడమున, ఉర్దూలో వార్తలు; 8-15 ఇన్ స్పెక్టర్ నహూజ్ లే—8-35 (సూ. రి.); మధుసూదన్ భావే (ఖ్యాల్): 8-50 శకుంతలా కులకర్ణి (భజన్); 9-00 ఆంగ్లమున, హిందీలో వార్తలు; 9-30 మధుసూదన్ భావే (ఖ్యాల్); 9-50 అబ్దుష్ కూర్ (గీత్); 10-00 శకుంతలా కులకర్ణి (శాస్త్రీయ సంగీతం); 10-15 ప్రసార సమాప్తి.


నేడు
చూడండి
విజయలక్ష్మి వారి,
పేరంటాలు
రచన, డైరెక్షన్....గోపీచంద్....
కెమేర....రహమాన్. మ్యూజిక్....రజనీకాంతరావు, అద్దేపల్లి.
ఆర్టు....టి.వి.యస్. శర్మ. డాన్సస్....వెంపటి.
స్టూడియో....శోభనాచల....
త్వరలో:

Regd. No. M. 3938. ANDHRA PRABHA, MADRAS THE LARGEST CIRCULATED TELUGU DAILY

సంపుటి 14 సంచిక 124
4 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు: శనివారం
26-5-1951

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

పెట్రోల్ పేచీ: శ్రుతి మించకుండా టర్కీ కృషి

అంకారా, మే 25—

ఆంగ్లో-పర్షియన్ పెట్రోల్ వివాదం శ్రుతిమించి రాగాన పడకుండా ఉభయపక్షాలు నిగ్రహంతో వ్యవహరించేటట్లు చేయడానికి బ్రిటన్ కోరికపై టర్కీ పూనుకున్నదని ఒక టర్కిష్ విదేశాంగశాఖ ప్రతినిధి నిన్న రాత్రి ప్రకటించారు.

షైకొంట్‌హాల్ రాజీనామా

బ్రిటిష్ నౌకామంత్రిగా పకిన్‌హామ్ నియామకం

లండన్, మే 24—బ్రిటిష్ నౌకామంత్రి షైకొంట్‌హాల్ నేడు తన పదవికి రాజీనామా ఇచ్చారు. ఆయన స్థానే పౌరవిమానయాన శాఖ మంత్రి పకిన్‌హామ్ నియమించబడ్డారు. ప్రభుత్వంతో తనకు అభిప్రాయభేదాలు లేవని యువకులకు తన స్థానాన్ని అప్పగించడం కోసం తాను రాజీనామా ఇస్తున్నానని షైకొంట్‌హాల్ అన్నారు.

వాక్స్వాతంత్ర్యంపై "సమంజసమైన" విధి, నిషేధాలు మాత్రమే

రాజ్యాంగ సవరణబిల్లులో సెలెక్ట్ కమిటీ సూచించిన మార్పు

వెనకపడ్డ తరగతుల అభివృద్ధికి ప్రవేశపెట్టిన సవరణను విస్తృతం చెయ్యాలని సిఫారసు

ఆరుగురు సభ్యులచే భిన్నాభిప్రాయాల ప్రకటన

న్యూఢిల్లీ, మే 25—

రాజ్యాంగంలోని 19(2) సూత్రంకింద చెయ్యబడే శాసనాలన్నిటినీ న్యాయస్థానాలు విచారించడానికి అవకాశం కలిగేటట్టుగా "విధి, నిషేధాలు" అన్న మాటను "సమంజసమైన విధి నిషేధాలు" అని మార్చడానికి సెలెక్ట్ కమిటీ సమ్మతించింది. ఈ విధంగా వాక్స్వాతంత్ర్యంపై విధి, నిషేధాలు విధించే ప్రభుత్వాధికారాలు పరిమితం చెయ్యబడినాయి.

రాజ్యాంగ సవరణబిల్లుపై సెలెక్టుకమిటీ అందజేసిన నివేదికను ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ నేడు పార్లమెంట్ సభ్యులకు అందజేశారు.

ఇక ముందు నిర్మించబడే జమీందారీ రద్దు శాసనాలను, కవులుదారీ చట్టాలను కోర్టులు విచారించకుండా చెయ్యడానికి ప్రవేశపెట్టబడిన సవరణ విషయమై సెలెక్టు కమిటీ సిఫారసు చేస్తూ, ప్రెసిడెంట్ ఆమోదముద్రకు సిద్ధపరచబడివున్న శాసనాలను, ఆయన ఆమోద ముద్రించిన శాసనాలను మాత్రమే కోర్టులు విచారించకూడదని పేర్కొన్నది.

15 వ సూత్రానికి ప్రతిపాదించబడ్డ సవరణను విస్తృతంచేసి, 29 (2) సూత్రానికివిరుద్ధంకాకుండా చెయ్యాలని, కొత్తగా 15 (4) సూత్రాన్ని ప్రవేశపెట్టాలని సెలెక్టుకమిటీ సూచించింది

"వెనకపడ్డ ఏ వర్గానికిచెందిన పౌరులనైనా ఆర్థికంగాను, సాంఘికంగాను, విద్య విషయంలోను అభివృద్ధి పరచడానికి" అన్న మాటలకు బదులుగా "విద్యా విషయంలోను" సాంఘికంగాను వెనకపడివున్న ఏ వర్గానికిచెందిన పౌరులనైనా అభివృద్ధి పరచడానికి" అని మార్చాలనికూడా సెలెక్టు కమిటీ సిఫారసు చేసింది.

సెలెక్టు కమిటీలో ఆరుగురు సభ్యులు భిన్నాభిప్రాయాలను ప్రకటించారు. భిన్నాభిప్రాయాలను ప్రకటించిన కాంగ్రెసు సభ్యులు శ్రీమతి దుర్గాబాయమ్మగారొక్కరే వున్నారు. వీరుకాక, ముగ్గురు సభ్యులు వేరే ఒక భిన్నాభిప్రాయ నివేదికను సంయుక్తంగా అందజేశారు.

15 వ సూత్రానికి ప్రవేశపెట్టబడ్డ సవరణలోని అంతర్యాన్ని కమిటీ ఆమోదిస్తూ, వివరణ కొరకు మాత్రం దానిని విస్తృతం చెయ్యాలని సూచించింది. 29 (2) సూత్రంలోని అంశాలకు, 15 వ సూత్రంలోని అంశాలకు సమన్వయం కుదిరేటట్టు చెయ్యడానికి ఇది అవసరం. అందుకనే 15 వ సూత్రానికి కొత్తగా (4) వ క్లాజును చేర్చి 340 (1) వ సూత్రంలో ప్రయోగించబడిన పదాలను వాడాలని సూచించింది. ఈ విషయమై కమిటీ ఇంకా ఇలా పేర్కొన్నది:—

"ఈ సవరణ విషయంలో కొంతమంది భయసంశయాలు వెలిబుచ్చారు. రాజ్యాంగ స్వభావానికి విరుద్ధంగా కుల విచక్షణను చూపడానికి కాని, ప్రత్యేక సౌకర్యాలను కల్పించే నిమిత్తం అభివృద్ధిలో వున్న తరగతులను కూడా వెనకపడ్డ తర

(మిగతా 2 వ పేజీలో)

కమ్యూనిస్టు దురాక్రమణ నిరోధం: 50 దేశాలకు ఆర్థిక, సైనిక సహాయానికి 850 కోట్ల డాలర్లు

అమెరికా కాంగ్రెస్‌కు ట్రూమన్ సందేశం

వాషింగ్టన్, మే 24—

ప్రపంచ జైత్రయాత్రకు కమ్యూనిస్టు వ్యూహాన్ని భగ్నం చెయ్యడంకోసం విదేశాలకు సహాయం చేయడానికి 850 కోట్ల డాలర్లను మంజూరు చేయవలసిందని ప్రెసిడెంట్ ట్రూమన్ నేడు అమెరికా కాంగ్రెసును అభ్యర్థించాడు.

ఈ మొత్తంలో 625 కోట్ల డాలరు యావత్ప్రపంచంలోనుకల అమెరికా మిత్రదేశాల రక్షణ ఏర్పాట్లకు వినియోగించబడగలదని ప్రెసిడెంట్ ట్రూమన్ విశదం చేశారు

సోవియట్ నాయకులచే తమ దురాక్రమణ విధానానికి స్వస్తి చెప్పించే "శాశ్వతమైన ఆందోళన"లను ప్రారంభించడానికి తయారు చేయబడ్డ ఒక ప్రణాళికలో అంతర్భాగంగా ఈ సొమ్ము వినియోగించబడగలదని కూడా ప్రెసిడెంట్ ట్రూమన్ వివరించాడు, ఇందులో 225 కోట్ల డాలర్ల మొత్తం విదేశాల ఆర్థిక శాఖ వృద్ధికి వినియోగించబడగలదని, ఆయా దేశాలు ఆర్థికంగా అభివృద్ధి చెందిననాడు సోవియట్ యుద్ధప్రచారం నమ్మకాగలదని ప్రెసిడెంట్ ట్రూమన్ పేర్కొన్నాడు.

అయితే రష్యా దురాక్రమణ విధానం ఎప్పుడు ఏ విధంగా మారుతుందో ఇప్పుడే చెప్పడం కష్టమని, ఇప్పుడు అమెరికా అనుసరిస్తున్న పరస్పర సహాయ విధానంవల్ల అట్టి మార్పు రావడం సంభవమేనని, ఈ డబ్బు దాదాపు 50 దేశాలకు ఆయుధాలను, ఇతర సామగ్రిని తక్షణమే పంపడానికి వినియోగించబడగలదని, ఇందులో [illegible] కోట్ల డాలర్లు పశ్చిమ యూరప్ రక్షణకు ప్రత్యేకించబడగలవని, దూరప్రాచ్యం, ఆగ్నేయ ఆసియా దక్షిణ ఆసియా, తదితర అమెరికన్ మిత్రదేశాలకు 16140 లక్షల డాలర్లు కేటాయించబడగలవని, ఫార్మోజాతోసహా ఆసియా దేశాలకు ఆర్థిక సైనిక సహాయం చేయడం కోసం 93 కోట్ల డాలర్లు ఖర్చుపెట్టబడగలవని ప్రెసిడెంట్ ట్రూమన్ వివరించారు.

సోవియట్ దురాక్రమణ లక్ష్య లక్షణాల నిర్వచన

శాంత్వన విధానంవల్ల ప్రపంచశాంతిని సాధించలేమని, ఏకాకి విధానంవల్ల రక్షణ లభించదని, దురాక్రమణకు లొంగిపోవడం అసంభవమని వివరిస్తూ ప్రెసిడెంట్ ట్రూమన్ ఇంకా ఇలా ఉపన్యసించారు.

"సోవియట్ ప్రమాదం ప్రపంచవ్యాప్తమైనది అతి సమగ్రమైనది. కేవల పురోగమనం ద్వారా, అంతరంగిక కలహాలద్వారా ఆర్థికయుద్ధంద్వారా, విషప్రచారంద్వారా, గూఢచారి దళాలద్వారా, విద్రోహ చర్యలద్వారా ఏరూపంలోనైనా అది ప్రత్యక్షం కావచ్చు సోవియట్ దురాక్రమణ ప్రమాదం ఎంత కాలమైనా వుండవచ్చు.

అమెరికన్లు పశ్చిమ యూరప్‌రక్షణకే విశేష ప్రాధాన్యం ఇవ్వాలి స్వతంత్ర యూరప్‌ను మనం కాపాడడం అవసరం. పశ్చిమయూరప్ రష్యా కైవసం కావడంవల్ల అమెరికా ఏకాకి అయిపోతుంది.

దూరప్రాచ్యంలో రష్యా ఆదర్శాలు సుస్పష్టం. అక్కడ ప్రతిపక్షుత్వము పక్షంలో అయినా కమ్యూనిస్టు విద్రోహులచే కూలదోయబడవచ్చు ఇప్పటికే చైనా రష్యాకు ఉపగ్రహరాజ్యమై పోయింది ఇంక మిగిలిన దూరప్రాచ్య దేశాలను పోగొట్టుకోవడం అమెరికా రక్షణకు పెనుముప్పు దార్దినెల్స్‌లో సౌకర్యాలకోసం ఒత్తిడి పెంచడం, ఇరాన్‌లో ట్యూడేపార్టీని ప్రోత్సహించడం, అరబ్ రాజ్యాలు, ఇజ్రాయెల్ మధ్య కలహాన్ని పెంచడానికి ప్రయత్నించడం ఇవన్నీ మధ్యప్రాచ్యంలో రష్యా దురాక్రమణ విధానానికి నిదర్శనాలు."

"నాల్గో యుద్ధం వస్తుంటే...

అంధయుగానికి తిరిగిపోవడం తప్పదని ట్రూమన్ హెచ్చరిక

వాషింగ్టన్, —మరొక ప్రపంచయుద్ధం వస్తే ప్రపంచం తిరిగి అంధయుగాలలో పడిపోవడం తథ్యమని ప్రెసిడెంట్ ట్రూమన్ నేడు హెచ్చరించాడు.

మరొక యుద్ధంవల్ల ఈ ప్రపంచం సర్వనాశనం కావచ్చునని, ప్రపంచ శాంతిసాధనే తన ఏకైక లక్ష్యమని, లోగడ యుద్ధాలలోవలె కాకుండా ఈసారి అమెరికాయే యుద్ధ రంగం కావచ్చునని, రెండవ ప్రపంచ యుద్ధంలో ఇతర దేశాలు దెబ్బ తిన్నట్టు, మూడవ యుద్ధంలో అమెరికా దెబ్బతిన వచ్చునని కూడా ప్రెసిడెంట్ ట్రూమన్ హెచ్చరించాడు

సింగపూర్, మే 25—ముప్పైవేల టన్నుల గోధుమను తదితర ఆహారధాన్యాలను అమెరికా నుంచి ఇండియాకు తీసుకువెళుతున్న కొన్ని నౌకలు నిన్న రాత్రి సింగపూర్ మీదుగా వెళ్ళినవి.

మద్రాసు హైకోర్టుకు ముగ్గురు కొత్త జడ్జీలు

ఢిల్లీ ప్రకటన

న్యూఢిల్లీ, మే 24—శ్రీయుతులు పి ఎస్ రామస్వామి (ఐ సి ఎస్) టి ఎల్ వెంకటరామ అయ్యర్, కె రామస్వామిగౌండర్ మద్రాసు హైకోర్టు న్యాయమూర్తులుగా నియమించబడినట్టు కేంద్రప్రభుత్వం హోంశాఖ ప్రకటించింది.

మిస్టర్ పి ఐ జోసెఫ్ తిరువాన్‌కూర్ కొచ్చిన్ హైకోర్టు న్యాయమూర్తిగా నియమించబడ్డాడు.

చైనాకు యుద్ధావసర వస్తువుల రవాణాపై నిషేధం

మిత్రరాజ్యసమితి సూచనను జకార్తా మన్నించగలదట

జకార్తా, మే 24—చైనీస్ రిపబ్లిక్‌కు యుద్ధావసర వస్తుసామగ్రి రవాణాను నిషేధించవలసినదిగా కోరుతూ మిత్రరాజ్యసమితిపంపిన సందేశాన్ని తాము మన్నిస్తామని ఇండోనీషియన్ ప్రభుత్వం నేడు ప్రకటించింది

నేపాల్‌లో మరల కల్లోలం

కమ్యూనిస్టులు, గూర్ఖాదళ సభ్యులు తూర్పు కోస జిల్లాలో దౌర్జన్యం ప్రారంభించారట

ఖట్మండూ, మే 24—నేపాల్‌లో తూర్పునవున్న చిట్టచివరి జిల్లా ఇలాంలో తిరుగుబాటు ప్రారంభమైందని ఇక్కడికి అందిన వార్తలు వస్తున్నవి. ఈ వార్తలు ఇంకా దృవపడలేదు ఇలాం డార్జిలింగ్‌కు పశ్చిమంగా 20 మైళ్ళ దూరంలో వున్నది.

గూర్ఖా దళంవారు, బీర్ వర్గంవారు, కమ్యూనిస్టులు తిరుగుబాటు ప్రారంభించారని, తిరుగుబాటుదార్లు బిరాట్‌నగర్‌కు ఉత్తరంగా 35 మైళ్ళలో వున్న ధనకూటవరకు దురాక్రమణ చేస్తున్నారని మరికొన్ని వదంతులు వ్యాపించాయి

తాము ఇలాటి వదంతులు వింటున్నామని, కాని ధ్రువపరచే ఆధారాలు లేవని వాణిజ్యమంత్రి శ్రీ గణేశ్ మాన్‌సింగ్, హోంశాఖ కార్యదర్శి, తక్కిన ముఖ్యాధికారులు ఇంటర్వ్యూలో అన్నారు.

ఇలా జిల్లాకు ఖట్మండూకు గడచిన 14 రోజుల నుంచి టెలిఫోన్, వైర్‌లెస్ సంబంధాలు తెగిపోయాయి

పశ్చిమ నేపాల్‌లో బొగ్గుగనులు

పశ్చిమ నేపాల్‌లోని స్యాంగుజాకి కొండలలో బొగ్గుగనులు కనుగొనబడినటు నేపాల్ ప్రజాతంత్ర రేడియో నేడు ప్రకటించింది.

ఆఫికా రక్షణ ప్రణాళిక

తయారైందని దక్షిణాఫ్రికా రక్షణమంత్రి ప్రకటన

కేప్‌టౌన్, మే 24—కమ్యూనిస్టు దురాక్రమణ జరిగే సందర్భంలో ఆఫ్రికా రక్షణకు ఒక సమగ్ర ప్రణాళిక తయారు చేయబడిందని, అది అమెరికా బ్రిటన్‌లకు పంపబడిందని దక్షిణాఫ్రికా రక్షణ మంత్రి మిస్టర్ ఇరాస్‌మస్ అసెంబ్లీలో రక్షణశాఖ బడ్జెట్‌పై జరిగిన చర్చకు జవాబు చెబుతూ ప్రకటించాడు.

ఇంతకుమించిన వివరాలను ప్రకటించడానికి వీలుపడదని ఆయన అన్నాడు. ఆయుధసామగ్రికోసం అమెరికాతో సంప్రతింపులు జరుగుతున్నాయని ఆయన అన్నాడు.

రసాయనపు ఎరువుల పితలాటం

దర్యాప్తు

న్యూఢిల్లీ, మే 24—లోగడ కేంద్రప్రభుత్వం వ్యవసాయ శాఖోద్యోగి ఉద్వాసనకు కారణమైన రసాయనపు ఎరువుల పితలాటాన్ని గురించి దర్యాప్తు జరుగుతున్నదని లాబీవర్గాలద్వారా తెలుస్తున్నది.

బొంబాయి మద్యనిషేధ చట్టం

రాజ్యాంగ సమ్మతమని సుప్రీంకోర్టు తీర్పు

న్యూఢిల్లీ, మే 25—1949 బొంబాయి మద్యనిషేధ చట్టం రాజ్యాంగ సమ్మతమేనని సుప్రీం కోర్టు నేడు ఏకగ్రీవంగా తీర్పు చెప్పింది.

సైనికదళాల, నౌకాదళాల కాంటీన్‌లను, నరకులు తెచ్చే ఓడలను మద్యనిషేధ చట్టంనుంచి మినహాయించడం సమానత్వ రాజ్యాంగానికి విరుద్ధమని బొంబాయి హైకోర్టు చెప్పిన తీర్పుతో సుప్రీంకోర్టు ఏకీభవించలేదు

బొంబాయి హైకోర్టు చెప్పిన తీర్పుపై బొంబాయి ప్రభుత్వం అప్పీలు చేసుకోగా సుప్రీంకోర్టు పై విధంగా నిర్ణయించింది

జనరల్ ఎన్నికలలో ఆస్ట్రేలియా ప్రధాని విజయం

కమ్యూనిజానికి వ్యతిరేకంగా చర్యతీసుకోవడం సంభవమట

మెల్బోర్న్, మే 24—ఆస్ట్రేలియా మిస్టర్ రాబర్ట్ మెంజీస్ నేడు ఇక్కడ ఒక సభలో ప్రసంగిస్తూ, ఆస్ట్రేలియాలో కమ్యూనిజానికి వ్యతిరేకంగా 24 గంటలలో ఏదో ఒక తీవ్రమైన చర్య తీసుకోబడితే తనకు ఆశ్చర్యం ఏమీ కలుగదని ఆయన అన్నాడు.

అయితే న్యూజిలెండ్‌నుంచి ఆస్ట్రేలియా రేవులకు వస్తున్న నౌకలన్నిటినీ బహిష్కరించాలని కమ్యూనిస్టుల ఆధీనంలో గల కార్మికసంఘం కార్యవర్గం చేసిన తీర్మానాన్ని మనస్సులో వుంచుకునే తాను ఈ ప్రకటనచేశాడో లేదో ఆస్ట్రేలియా ప్రధాని వివరించలేదు

15,000 ఓట్ల మెజారిటీతో మిస్టర్ మెంజీస్ కూయాంగ్, నియోజకవర్గంనుంచి ఎన్నికైనట్టు ప్రకటింపబడిన సందర్భంలో ఉపన్యసిస్తూ ఆయన పై అంశాన్ని ప్రస్తావించాడు

చైనాకు పెట్రోలు ఎగుమతులను ఒర్మా ప్రభుత్వం పూర్తిగా నిషేధించింది.

కొరియాలో మూడవసారి అక్షాంశరేఖ అధిగమనం

—మిత్రరాజ్య సాయుధబలాలచే

టోకియో మే 25— కొరియాలో మొత్తం 120 మైళ్ళ పొడుగుగల యుద్ధరంగంలోను మిత్రరాజ్యసమితి సైన్యాలు నేడు శరవేగంతో తమ పురోగమనాన్ని కొనసాగిస్తున్నవి

తమ వసంతకాల దండయాత్ర విఫలంకాగా తిరోగమిస్తున్న ఉత్తరాది బలాల ప్రతిఘటన స్వల్పంగా మాత్రమే వున్నదట.

మిత్రసైన్యాలు తిరిగి 38 వ అక్షాంశరేఖను అధిగమించి ఉత్తర కొరియాలో నిన్ననే ప్రవేశించాయి ఇవి గడచిన 11 మాసాలలో ఈ అక్షాంశరేఖను దాటడం ఇది మూడవసారి.

పశ్చిమ రంగంలో ఉయిజంగ్‌బూకు ఉత్తరంగా 13 మైళ్ళలో వెనక దిగబడిపోయిన చైనీస్ దళాలను తరుముతున్న మిత్రరాజ్యాల టాంకు దళాలు అక్షాంశరేఖకు కనుచూపు మేరలో వున్నవి.

తూర్పు రంగంలో మిత్రసేనలు ఇన్‌జేకు సమీపంలో అక్షాంశ రేఖను అధిగమించాయి.

చున్‌చాన్‌కు దక్షిణంగా ఒకచోటమాత్రం మిత్రరాజ్యసేనల చక్రబంధంలో చిక్కుకొన్న వేలాది ఉత్తరాది సైనికులు, అక్కడనుంచి తప్పించుకొని పారిపోవడానికి మిత్రదళాలతో హోరాహోరిగా పోరాడుతున్నారు.

సమితి అగ్రగామి సైనికదళం ఒకటి ఇన్‌జే ప్రాంతంలో సోయాంగ్ నదిని దాటినదని అమెరికన్ అష్టమసైన్యం ప్రకటించింది.

మధ్యవర్తిత్వానికి రష్యా సంసిద్ధత?

న్యూఢిల్లీ, మే 25—38వ అక్షాంశరేఖను యుద్ధవిరమణ సరిహద్దుగా పరిగణించే పక్షంలో కొరియా సమస్యా పరిష్కారానికి మధ్యవర్తిత్వం నెరపగలమని రష్యన్‌లు తెలియపరచిన సమాచారాన్ని స్వీడిష్ ప్రతినిధివర్గం మిత్రరాజ్యసమితి కొరియా యుద్ధవిరమణ సాధక సంఘానికి తెలియపరచినట్టు నేడు ప్రకటించబడింది.

రష్యాలో అనధికారవర్గాల నుంచి తెలిసినందున ఈ సమాచారం క్రెమ్లిన్ అభిప్రాయాలకు ఎంతవరకు అనుగుణంగా ఉందో తెలియడం లేదని కూడా ప్రకటించబడింది.

భారతదేశంలో నెలకొల్పబడే మూడవ సైకిల్ కార్ఖానా అసన్‌సోల్ సమీపంలోని కన్యాపూర్‌లో నెలకొల్పబడుతుంది. ఇది ఏడాదికి 2,00,000 సైకిళ్ళు తయారుచేస్తుందట.

పాకిస్తాన్‌లో ఇండియా హైకమీషనర్

డాక్టర్ మోహన్‌సింగ్ మెహతా నియామకం

న్యూఢిల్లీ, మే 25— నెదర్‌లాండ్స్‌లో ఇండియా రాయబారి డాక్టర్ మోహన్‌సింగ్ మెహతా పాకిస్తాన్‌లో ఇండియా హైకమీషనర్‌గా నియమించబడ్డట్టు ఇండియా విదేశాంగశాఖ నేడు ప్రకటించింది.

డాక్టర్ మెహతా వయస్సు 56 సంవత్సరాలు. 1949 ఆగస్టులో నెదర్‌లాండ్స్‌లో రాయబారిగా నియమించబడ్డారు.

డబ్లిన్‌లో బ్రిటిష్ రాయబారి కార్యాలయంపై కాల్పులు

డబ్లిన్, మే 24—డబ్లిన్‌లోని బ్రిటిష్ రాయబారి కార్యాలయంపై నిన్న తుపాకిగుళ్ళు కాల్చబడినవి. ఒక బాంబు కూడా విసరబడింది. ఈ సంఘటన ఫలితంగా ఎవ్వరూ గాయపడలేదు. ఈ సంఘటనకు "ఐరిష్ రిపబ్లికన్ బ్రదర్ హుడ్" అన్న సంస్థ కారణమని అక్కడ దొరికిన కరపత్రాలను బట్టి తెలుస్తున్నది.

కలకత్తా నేషనల్‌బ్యాంకి మోసంలోరియం గడువు మరొకనెల వరకు పొడిగిస్తూ కలకత్తా హైకోర్టు జస్టిస్ శ్రీ బెనర్జీ ఈ నెల 22 వ తేదీన ఉత్తర్వు జారీచేశారు.

ఇండియాకు ఆహారధాన్యాలకై 19 కోట్ల డాలర్ల అప్పు

అయితే, సరుకును అమెరికాలోనే కొనాలని ప్రతినిధులసభ షరతు

యుద్ధావసర వస్తువులను పంపనక్కరలేదట

వాషింగ్టన్, మే 25—

ఇండియాలో క్షామనివారణకు ఆహార ధాన్యాలను ఖరీదు చేసే నిమిత్తం భారత ప్రభుత్వానికి 19 కోట్ల డాలర్లను అప్పుగా ఇవ్వడానికి అమెరికా ప్రతినిధుల సభ అంగీకరించింది.

అమెరికాకు కావలసిన యుద్ధావసర వస్తువులను ఎగుమతి చేయడంద్వారా ఇండియా ఈ అప్పును తీర్చాలనే షరతును ఈ బిల్లులో చేర్చడానికి ప్రతినిధులసభ నిరాకరించింది.

ఈ బిల్లు 293-94 వోట్లతో ఆమోదించబడింది.

ఈ డబ్బుతో ఇండియా తనకు కావలసిన ఆహార ధాన్యాలను అమెరికాలోనే ఖరీదు చెయ్యాలని, ఈ అప్పుకు సంబంధించిన షరతులనుగురించి రాయబారాలు జరిపేటప్పుడు, అమెరికాలో అరుదుగా దొరికే పదార్థాలను ఇండియా పంపించేటట్లు ఆర్థిక సహాయసంస్థ కృషిచేయాలని ఈ బిల్లులో పేర్కొనబడింది.

ఈ అప్పుకు సంబంధించిన షరతులను తన ఇష్టం వచ్చిన పద్ధతిలో నిర్ణయించడానికి ఆర్థిక సహాయ సంస్థకు అధికారం ఇవ్వబడింది.

గోధుమలకు బదులుగా మోనాజైట్‌ను పంపించాలని పట్టుబట్టడంవల్ల ఇండియానుంచి ఇప్పుడు లభ్యమవుతున్న ఇతర యుద్ధావసరవస్తువుల ఎగుమతులు తగ్గిపోవచ్చునని అమెరికా పరమాణుశక్తి వినియోగసంఘం విజ్ఞప్తిచేసింది

ప్రభుత్వం ప్రతిపాదించిన ఈ బిలుకు ప్రత్యామ్నాయంగా నిన్న డెమోక్రాటిక్ సభ్యుడు మిస్టర్ ఈజీన్‌కాక్స్ ప్రతిపాదించిన బిల్లులోని అంశాలను పరమాణుశక్తి వినియోగ సంఘంలో సభ్యులైన ముగురు ప్రతినిధులు, మిస్టర్ స్టర్లింగ్‌కోల్, మిస్టర్ హెన్రీ జాక్సన్, మిస్టర్ కార్ల్‌టి హస్ట్ అతి తీవ్రంగా విమర్శించారు

అప్పును తిరిగి తీర్చడానికి కాక్స్ బిల్లులో సూచించబడిన అరేళ్ళ గడువును పదేళ్ళకు పెంచాలని మిస్టర్ ఫ్రెడ్‌క్రాఫర్డ్ చేసిన సూచనను 137-101 వోటతో ప్రతినిధుల సభ తిరస్కరించింది.

135-108 వోట్లతో కాక్స్ ప్రతిపాదించిన ప్రత్యామ్నాయం బిల్లునుకూడా ప్రతినిధుల సభ నిరాకరించింది.

ఈ వోటింగ్‌లో గమనించదగిన విశేషం సర్వసాధారణంగా ప్రభుత్వ ప్రతిపక్షంగా వ్యవహరించే రిపబ్లికన్ సభ్యులు పెక్కుమంది, డెమోక్రాటిక్ పార్టీ సభ్యులతో కలిసి ప్రభుత్వం ప్రతిపాదించిన అసలు బిలును బలపరిచారు.

ఈ డబ్బుతో ఇండియా తనకు కావలసిన ఆహారధాన్యాలన్నింటినీ అమెరికాలోనే కొనాలనే సవరణ ఆ తరువాత ఆమోదించబడింది.

ఆహారధాన్యాల సరఫరాకు చైనా-ఇండియా ఒడంబడిక

ఇండియా ప్రభుత్వోద్యోగి వివరణ

("ఆంధ్రప్రభ" లండన్ కార్యాలయంనుంచి)

ఆహారధాన్యాల సరఫరాకు చైనా-ఇండియాలు కుదుర్చుకున్న ఒడంబడిక, చైనా-ఇండియాల మధ్య ఇతోధిక మైత్రి సాధనకు, అతి సన్నిహితమైన ఆర్థిక సంబంధాలను నెలకొల్పుకోవడానికి విశేష దోహదకారి కాగలదని, ఇండియా ప్రభుత్వంలో ఆహారశాఖ కార్యదర్శి శ్రీ కె ఆర్. దామ్లే "డెయిలీ వర్కర్" పత్రిక పెకింగ్ విలేకరికి ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

ఇండియా, చైనా ప్రజల పరస్పరమైత్రి ఈ నాటిదికాదని, అందుచేత అతి సన్నిహితమైన ఆర్థిక సంబంధాలను ఏర్పరచుకోవడానికి వారు ప్రయత్నంచేస్తే అందులో ఆశ్చర్యకరమైనది ఏమీ లేదని, చైనా తనంత తానుగానే ఇండియాకు ఆహార ధాన్యాలను పంపి తోడ్పడదలచుకున్నదని, ఇందుకు భారతీయులు చైనా పట్ల కృతజ్ఞులై వున్నారని ఆయన అన్నాడు.

విదేశపాలన నుంచి ఆసియా దేశాలు ఎంత త్వరితంగా స్వాతంత్ర్యాన్ని సంపాదిస్తే, అంతత్వరితంగా అవి ఆర్థికంగా అభివృద్ధి చెందగలవని కూడా శ్రీ దామ్లే వివరించాడు.

సయాం బియ్యం దిగుమతులు

తగ్గగల సూచనలు

బాంకాక్, మే 24—సయాం నుంచి ఇండియాకు 50,000 టన్నుల బియ్యం తక్కువగా లభ్యం కాగలవని తెలుస్తున్నది. ఇండియా ప్రభుత్వానికి 3 లక్షల టన్నుల బియ్యం పంపగలనని సయాం లోగడ వాగ్దానం చేసిన సంగతి పాఠకులకు విదితమే ఈ ఏడాది మొదటి నాలుగు మాసాలలోను దాదాపు అరలక్ష టన్నులను సయాం ఇతర దేశాలకు ఎగుమతి చేసినప్పటికీ చివరకు వచ్చేసరికి ఎగుమతి చేయదలచిన పన్నెండు లక్షల టన్నులలో రెండు లక్షల టన్నులు వరకు తక్కువ కావచ్చునని అభిజ్ఞులు భావిస్తున్నారు

చైనా, రష్యాల ఆహారధాన్యాల ధరలు

ఇతర ప్రాంతాలలోకన్న తక్కువట

న్యూఢిల్లీ, మే 24—ఇతర ప్రాంతాలలోకన్నా కొంచెం చౌకధరలలో చైనా, రష్యాలనుంచి ఇండియాకు ఆహారధాన్యాలు లభ్యంకాగలవని అభిజ్ఞవర్గాలవారు సూచిస్తున్నారు.

ఆహారధాన్యాలకోసం ఇతర దేశాలతో బేరాలు జరుగుతున్నందున ఈ ధరలను ఇప్పుడు ప్రకటించడం వాంఛనీయంకాదని కూడా వీరు సూచించారు.

పంట పోయిన భూములకు శిస్తు రెమిషన్ మంజూరు

మద్రాసు, మే 24—

వర్షాభావంమూలాన 1,360 వ ఫసలీలో నష్టపడిన మాగాణి, మెట్టపంటలకు మద్రాసు ప్రభుత్వంవారు శిస్తురెమిషన్‌లు మంజూరుచేశారు.

శ్రీకాకుళం, విశాఖపట్టణం, గుంటూరు, కర్నూలు, నెలూరు, కడప, అనంతపురం, బళ్ళారి, చిత్తూరు, చెంగల్పట్టు, ఉత్తర ఆర్కాట్, దక్షిణ ఆర్కాట్, తిరుచిరాపల్లి, మధుర, రామనాథపురం, తిరునల్వేలి, కోయంబత్తూర్ సేలం జిల్లాలలో ప్రభుత్వంవారు లోగడ ప్రకటించిన ప్రాంతాలలో రెమిషన్ యివ్వబడుతుంది. ఈ ప్రాంతాలలో ప్రభుత్వం స్వాధీనం చేసుకొన్న ఎనేటులు వున్నట్లయితే వాటికి కూడా రెమిషన్ వర్తించగలదు.

మాగాణి: (1) నాలుగణాలవంట, అంతకులోపు మాత్రమే పండిన భూములకు పూర్తి రెమిషన్ (2) నాలుగణాల పంటకు పైబడితే రెమిషన్ వుండదు.

మెట్ట:—(1) తృణ ధాన్యాలు: నాలుగణాల పంట అంతకులోపు మాత్రమే పండిన భూములకు పూర్తి రెమిషన్ (2) నాలుగు అణాలకు మించి ఎనిమిది అణాలకులోపు పండిన భూములకు శిస్తులో సగభాగం తగ్గించబడుతుంది (3) ఇతర పంటలు నాలుగు అణాల పంట దాటనివాటికి పూర్తి రెమిషన్, నాలుగు అణాలు అంతకు మించిన పంటలకు శిస్తులో సగభాగం తగ్గించబడుతుంది.

రెండు, మూడు పంటలు వేయబడినట్లయితే ప్రధానమైన పంటనుబట్టి శిస్తు రెమిషన్ మంజూరు చెయ్యడం విషయమై ఒక నిర్ణయం చేయబడుతుంది.

బాన్, మే 24—ఇండియాలో క్షామనివారణకు కృషి చేయవలసిందని పశ్చిమ జర్మనీ ప్రభుత్వాన్ని కోరుతూ పశ్చిమ జర్మనీ పార్లమెంటులో ప్రతిపక్షం నేడు ఒక తీర్మానాన్ని ప్రతిపాదించింది.

ఇండియాకు మందులు, అత్యవసర వైద్యశాలలు నెలకొల్పదగిన సామగ్రిని పంపడానికి ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఈ తీర్మానంలో సూచించబడింది

అమెరికన్ యువతిచే పార్శీబాలుని అపహరణ

విమానంలో రోం నగరానికి పరుగు

బొంబాయి, మే 24— ఒక పార్శీ బాలుని అపహరించిందనే ఆరోపణ కారణంగా పోలీసులు దర్యాప్తుచేస్తున్న ఒక అమెరికన్ యువతి ఆ ఏడేండ్ల పార్శీ బాలునితో నిన్న విమానంలో రోమునగరానికి పారిపోయింది

ఈమె పేరు మార్గరెట్ కిర్క్ నతి వయస్సు 30 సంవత్సరాలు. చక్కనిది, మే 19 వ తేదీన భారత యాత్రకు వచ్చింది. మిస్టర్ మానెక్‌షా దీన్‌షాఘూర్దా అనే పార్శీ వ్యాపారి ఇంటికి గత ఆదివారం వెళ్ళి తను ప్రస్తుతం శాన్‌ఫ్రాన్సిస్కోలో వున్న ఆయన అన్నకుమారిని రెండవ భార్యనని, తన భర్త విడాకు లిచ్చిన మొదటి భార్య కుమారుని శాన్‌ఫ్రాన్సిస్కోకు తనవెంట పంపాలని కోరిందట. మిస్టర్ ఘూర్దా నిరాకరించగా ఆమె ఆ పిల్లవానిని రాల్ఫ్‌కిర్క్ అనే మారుపేరుతో అపహరించుకొని వెళ్ళింది.

న్యూయార్క్, మే 23—బడుగుదేశాల ప్రజల ఆదాయాభివృద్ధికి తీసుకోవలసిన చర్యలను గురించి చర్చిస్తున్న మిత్రరాజ్యసమితి ఆర్థికాభివృద్ధి సంఘం నేడు అయిదుగురు నిపుణులు చేసిన సిఫారసులను గురించి చర్చించడం ప్రారంభించింది.


బడుగుదేశాల ఆర్థికాభివృద్ధికి ఒక అంతర్జాతీయ సంస్థను నెలకొల్పాలనే సిఫారసును గురించి కూడా ఈ సంఘం సమాలోచించగలదు.

అహమదాబాద్‌కు 50 మైళ్ళ దూరంలోవున్న దర్శ గ్రామవాసులు ఒక నెల ఆహారధాన్యాన్ని బీహార్ క్షామ పీడితులకు విరాళ మిచ్చారు.

SQUAREWORD No. 7.

OFFICIAL SOLUTION

Aside is the official Solution of Squareword No. 7. The prize-list will be published in the "Sunday Standard" (All Editions) of 10th June '51. If you believe you have won a prize and you are not notified (either through the published prize-list or directly) that you have won such a prize you may submit a Scrutiny Claim in accordance with conditions to be published in the "Sunday Standard" of 10th June 1951



1951 మే 25 శుక్రవారం
ఖరనామ సంవత్సర
వైశాఖ బహుళ పంచమి
పంచమి రా॥ 11-58 గంటలవరకు
ఉత్తరాషాఢ నక్షత్రం రా॥ 10-44 గంటలవరకు
వర్జ్యం: ఉ॥ 7-48 నుండి 9-16 గంటలవరకు

ఆంధ్రప్రభ

1951 మే 25, శుక్రవారం

పెరటిలో పెన్నిధి

కృష్ణా, గోదావరులు ఆంధ్రులకు కామధేనువు, కల్పవృక్షాలు. ఆ నదీమతల్లులు వల్లగా చూస్తే ఆంధ్రభూమిలో అమృతం పండుతుంది. ఆంధ్రజాతి అష్టయిశ్వర్యాలు అనుభవిస్తుంది.

నూటికి పది పాళ్ళయినా ప్రజకు దక్కుదలకాకుండా సాగరం పాలవుతున్న కృష్ణా, గోదావరి నదీజలాలను భద్రపరచి, తెనుగుగడ్డను సస్యశ్యామలంగా, ధనధాన్య సమృద్ధంగా చేదామన్న ఉబలాటమే రామపాదసాగరం, కృష్ణా-పెన్నార్ ప్రాజెక్టుల నిర్మాణాన్ని ప్రేరేపించింది.

కాని, విశేష వ్యయప్రయాసల వల్లగాని వాటి నిర్మాణం సాధ్యం కాకపోవడంవల్లా, పది పదిహేను సంవత్సరాల అనంతరంగాని వాటి ఫలితాన్ని దేశం అనుభవించలేక పోవడంవల్లా, ప్రస్తుత దేశ పరిస్థితులలో ప్రభుత్వం అంతసి పెట్టుబడిని సంతరించలేకపోవడంవల్ల అవి రెండూ దీర్ఘకాల ప్రణాళికల కింద జమ కట్టబడినవి.

1908 లో కల్నల్ ఎల్లిస్, కల్నల్ మర్లిన్స్ అనే ఇద్దరు గొప్ప ఇంజనీర్లు విజయవాడకు 40 మైళ్ళ ఎగువన్నూ, జగ్గయ్యపేటకు 5 మైళ్ళ సమీపంలోనూ ఉన్న పులి చింతల వద్ద కృష్ణానదికి ఒక రిజర్వాయరును ప్లానువేశారు.

ఇది మధ్యరకపు ప్రాజెక్టు అయినప్పటికీ, పిట్టకొంచెం కూతఘనమూ అన్నట్లు, మద్రాస్, హైదరాబాద్ ప్రాంతాలు రెండూ చేరి ఎంత లేదన్నా 16 లక్షల ఎకరాల కొత్త మాగాణికి నీరు సరఫరా చేస్తుంది. ఇందులో 9 లక్షల ఎకరాలు మొదటి పంటకూ, 7 లక్షల ఎకరాలు రెండవ పంటకూ సంబంధించింది. ఇదిగాక, ప్రస్తుతం కృష్ణా ఆయకట్టు కింద వుండే 10 లక్షల ఎకరాలకు ఏడాది పొడుగూతా ఎడతెగకుండా, సమృద్ధంగా నీటిని అందిస్తుంది.

దీనిని నిర్మించేందుకు మహా అయితే మూడు సంవత్సరాల కంటె ఎక్కువ పట్టదు. విశేషమేమిటంటే, ప్రాజెక్టు పూర్తిగాకముందే, నిర్మాణం ప్రారంభించింది లగాయతు మొదటి మూడేండ్లలోపల పదిలక్షలటన్నులు, అనంతరం మూడేండ్లలో 30 లక్షల టన్నులు, అటుతరువాత ఏటాదికి 12½ లక్ష టన్నులవంతున వరి ధాన్యం పండించ గలుగుతుంది.

ఇంత ధాన్యోత్పత్తి, ధనసంపత్తి వృద్ధిఅవడమే కాకుండా ఈ ప్రాజెక్టు ద్వారా ఒక లక్ష కిలోవాట్లు విద్యుచ్ఛక్తిని ఉత్పత్తిచేసి దేశవ్యాప్తంగా ఎన్నెన్నో పరిశ్రమలు నడుపుకునేందుకు అవకాశం ఏర్పడుతుంది.

ఇన్ని సౌకర్యాలతో ఈ ప్రాజెక్టు నిర్మాణం మొత్తం 18 కోట్లు వ్యయంతో సాధ్యపడుతుంది.

ఈ ప్రాజెక్టువల్ల ప్రయోజనం పొందే స్థానిక ప్రజలనుంచి సునాయాసంగా రు 15 కోట్లు వసూలు చెయ్యవచ్చు కాబట్టి ప్రభుత్వానికి నష్టంలేదు. రు 18 కోట్ల పెట్టుబడితో ఏటేట రు 25 కోట్ల విలువగల వ్యవసాయ సంపదను వృద్ధిపొందించవచ్చు. ఇందువల్ల దేశం సంపన్నం కావడమే గాక మద్రాస్ రాష్ట్రంలో తిండికొరత శాశ్వతంగా తీరుతుంది.

సముద్రం వాతైపోతున్న ఈ ఐశ్వర్యాన్ని ప్రభుత్వం దేశానికి ఎందుకు దక్కించదాదు? ప్రజల దారిద్ర్యాన్ని దూరంగా ఎందుకు తరమరాదో?

కొరియా యుద్ధం:

అన్నిరంగాలలోను ఉత్తరాదివారి తిరోగతి

కాప్యంగ్‌లో మిత్రసేనల ప్రవేశం

టోకియో, మే 24—మొత్తం కొరియా యుద్ధరంగం పొడుగునా నేడు మిత్రరాజ్యసమితి సైన్యాలు ఉత్తరాది బలాలపై దాడులు జరుపుతూ, వాటిని వెన్నంటి తరుముతున్నవని అమెరికన్ అష్టమ సైన్యం సేనాని లెఫ్టినెంట్-జనరల్ వాన్‌ఫ్లీట్ నేడు ప్రకటించారు.

మిత్రసైన్యాల పురోగమనానికి హద్దులేమీ లేవని వివరిస్తూ, అవసరమైతే అవి ఉత్తరాది సేనలను తరుముతూ తిరిగి ఉత్తరకొరియాలో ప్రవేశించవచ్చునని ఆయన సూచించారు కూడా.

అపారజనబలంతో మహోద్ధృతంగా ముట్టడి జరిపి మిత్రసైన్యాలను చక్రబంధంలో బిగించి నాశనం చేయడానికి యత్నించిన చైనీస్ సైన్యాలు, మిత్రబలాల కతమ్ముల ధాటికి, విమానాలదాడులకు తాళలేక, 120 మైళ్ళ పొడవుగల మొత్తం కొరియా రంగమందంతటా చిందరవందరై గడచిన 24 గంటల నుంచి పూర్తిగా వెన్నిచ్చి పారిపోతున్నవట.

38 వ అక్షాంశరేఖవద్దనుంచి ఉత్తర కొరియాకు పోయేరోడ్డులు, రైలుమార్గాలు పారిపోతున్న ఉత్తరాది సైనిక నివహాలతో నిండివున్నవని ఒక అష్టమసైన్య ప్రతినిధి పేర్కొన్నారు.

ఇన్‌జే రంగంలో అమెరికన్ దక్షిణ కొరియన్ దళాలు అక్కడ మిగిలివున్న చైనీస్‌దళాలను అతకత్తెరవ్యూహంలో బిగించడానికి ప్రయత్నిస్తున్నవి.

చైనీస్ బలాలు హడావిడిగా, నిర్దిష్ట ప్రణాళిక ప్రకారం తిరోగమిస్తున్నందున ఉయిజంగ్‌బూ రంగంలో అవి మిత్రసేనలకు తారసిల్లలేదనీ, ఎట్టి ప్రతిఘటన లేకుండానే అమెరికన్ దళాలు పోర్‌కు 40 మైళ్ళలోవున్న కాప్యంగ్‌ను ఆక్రమించుకొన్నవనీ, చున్‌చాన్‌కు దక్షిణంగా మాత్రం చైనీస్ కొంచెం ఎదిరించడానికి ప్రయత్నించారనీ, తక్కినరంగాలలో మిత్రసేనలు నిరాటంకంగా పురోగమిస్తున్నవనీ అష్టమసైన్య ప్రధాన కార్యాలయం నేడు ప్రకటించింది.

పార్లమెంట్ ప్రశ్నావళి

న్యూఢిల్లీ, మే 23—నిన్న, నేడు పార్లమెంటులో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రులు చెప్పిన సమాధానాలను సంగ్రహంగా కింద ప్రకటిస్తున్నాం. —ఎడిటర్

లేఖల సెన్సారు

హోంశాఖామంత్రి: ప్రభుత్వ అనుజ్ఞలేనిదే ఎవరి లేఖలను విప్పవద్దని సి. ఐ. డి శాఖకు హెచ్చరిక చేయబడింది. పోస్టల్‌శాఖవారి అనుమతితో లేఖలను సి. ఐ. డి. శాఖవారు విప్పారని ఒక ఆరోపణ వచ్చింది. కాని, విచారణలో అది ఋజువు కాలేదు.

జీతాలలో కోత

ఆర్థికశాఖామంత్రి: ప్రెసిడెంటు, స్పీకరు, మంత్రులు మొదలైన చట్టం నిర్వచించిన జీతాలు గలవారికే జీతాలకోతలో వ్యయంనిర్ణయించ వర్తిస్తుంది ఆటికోత నూటికి 10 నుంచి 15 వంతులు. తక్కిన ప్రభుత్వోద్యోగుల జీతాలలో తప్పనిసరి కోత అమలు జరుపబడుతుంది. నెలకు రు 3,000 లు 2,750 లకు మధ్య జీతాలుగలవారి జీతాలలో వారి జీతాలు 2,750 అయ్యేలాగుకోత జరుగుతుంది. రు 3,000 పైని గలవారి జీతాలలో రు 250 కోత, రు. 3 000 లకు పైబడిన మొత్తంలో నాలుగోవంతు కూడ కోత జరుగుతుంది.

గవర్నర్లకు సెలవులు

హోంశాఖామంత్రి: సెలవులపై వెళ్ళే గవర్నర్లకు జీతాలు ఇవ్వబడతాయి. అట్టి జీతాలు నెలకు రు 2,750 చొప్పున ఇవ్వబడతాయి.

ఇంటి నౌకరుగా ప్రభుత్వోద్యోగి

రక్షణశాఖా ఉపమంత్రి: రక్షణశాఖలో ఒక ఉద్యోగి ఒక ఉన్నతోద్యోగి ఇంటివద్ద నౌకరుగా పెట్టుకోబడ్డాడన్న ఆరోపణ విచారణలో వుంది. దాని సత్యాసత్యాలు తెలియనిదేమీ చెప్పలేం. ఆ ఉన్నతోద్యోగి 32 ఏళ్ళ సర్వీసుగల ఒక అండర్ సెక్రటరీ.

కృత్రిమపు బియ్యం

కమ్యూనికేషన్సు శాఖామంత్రి: కేంద్ర ఆహార పరిశోధక సంస్థ తయారుచేస్తున్న కృత్రిమపు బియ్యాన్ని ప్రజలకు ప్రసరింపచేసే విషయం గురించి ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

పారిశ్రామిక ఆర్థిక సహాయక సంస్థ

ఆర్థికశాఖామంత్రి: పారిశ్రామిక ఆర్థిక సహాయ సంస్థ ఇచ్చిన ఋణాలమీద 1949 జూన్ 30 తో అంతమైన సంవత్సరంలో రు 99,656 లు వడ్డీ వచ్చింది. 1950 జూన్ 30 తో అంతమైన ఏడాదిలో వచ్చిన వడ్డీ, తిరిగి చెల్లింపబడిన అసలు కలిసి రు 13,50,245 లు.

కొవ్వలిగ్రామంలో 6,000 బస్తాల ధాన్యం సేకరణ

ఏలూరు, మే 21 గతవారంలో పశ్చిమ గోదావరి జిల్లా సప్లయి ఆఫీసర్ శ్రీ వి. వి. నారాయణరావుగారు ఏలూరు గ్రెయిన్ ఎక్వేరింగ్ తహసీల్దార్ శ్రీ యం. కనకరాజుగారి సహాయంతోను, సివిల్ సప్లయి ఆఫీసర్ల సహకారంతోను కొవ్వలిగ్రామంలో మొదటి ఎంత తాలూకు, ధాన్యం 6 000 బస్తాలు సేకరించారు. కొవ్వలి గ్రామమ్ముఏలూరుకు నాలుగు మైళ్ళ దూరంలో వుండు గ్రామముల నోట్సుటూతో సప్లయి ఆఫీసర్ ప్రతినిధులు నోటువేశారు ఈ విధంగా సేకరించబడ్డ ధాన్యం ఏలూరు తాలూకాలోనే వినియోగించ బడుతుందట.

విషాదమరణం

పిఠాపురం, మే 21—మహాత్ముని ఆదేశానుసారం ఆరవబడిన ఉప్పు సత్యాగ్రహం, విదేశవస్త్ర బహిష్కరణోద్యమాలనాటినుంచి నిరంతరం గాంధీ నిర్మాణ కార్యక్రమాన్ని నిరాడంబరంగా కొనసాగిస్తున్న శ్రీ కొత్త మాధవరావుగారు పిఠాపురం పొలిమేరలోని దుకాణంబులో నుంచి మొన్నరాత్రి నౌకా స్టేషనుకో రైలులో ఎక్కబోతూ కాలు జారిన ఫలితంగా తమటుతూన్న రైలుక్రిందపడి ప్రాణాలు విడిచారు. వారికి భార్య, ఒక కుమార్తె గలరు.

"దేశాభివృద్ధిని సాధించగలిగిన సంస్థ కాంగ్రెసు ఒక్కటే"

విజయవాడ సభలో శ్రీ సంజీవరెడ్డిగారి అభిభాషణ

విజయవాడ, మే 24—దేశానికి స్వాతంత్ర్యం సాధించిన కాంగ్రెసు సంస్థ ఒక్కటే ప్రజల సమస్యలను పరిష్కరించి దేశాన్ని అభ్యుదయపథంలో నడిపించగలదని, ప్రజలందరు కాంగ్రెసు సంస్థనే బలపరచాలని ఇచ్చట జరిగిన ఒక బహిరంగసభలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నీలం సంజీవరెడ్డిగారు పేర్కొన్నారు.

శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు (యం. ఎల్. ఎ)గారు సభకు అధ్యక్షత వహించారు.

కాంగ్రెసు వాదులందరు విభేదాలను విస్మరించి ఏకం కావాలని కోరుతూ, శ్రీ టి. ప్రకాశం, ఆచార్య రంగాగార్లు, వారి అనుచరులు కాంగ్రెసు నుంచి విడ్డిపోయిన పిమ్మట ఆంధ్ర కాంగ్రెసులో విభేదాలు సమసిపోయినందుకు శ్రీ సంజీవరెడ్డిగారు హర్షం ప్రకటించారు.

కాళేశ్వరరావుగారు ఉపన్యసిస్తూ, కాంగ్రెసు నాయకత్వంక్రింద శ్రీ దాదాభాయి నౌరోజీ మొదలు కొని జరిగిన స్వాతంత్ర్య పోరాటంలోని వివిధ దశలను సమీక్షించారు.

దేశంలో ఇటీవలి సంఘటనలనుగురించి ప్రస్తావిస్తూ, సర్దార్ పటేల్ దేశానికి చేసినసేవను శ్రీ కాళేశ్వరరావుగారు ప్రశంసించారు. పండిట్ నెహ్రూ కారుణ్యము, దూరదృష్టి, శాంతిప్రియత్వంగలిగి అంతర్జాతీయ ప్రఖ్యాతిగన్న నాయకుడని, ఆయన నాయకత్వంకింద మన భవిష్యత్తు ఉజ్వలంగా వుండగలదని విశ్వసించవచ్చునని పేర్కొంటూ, జాతీయ, అంతర్జాతీయ విషయాలలో దేశభక్తిగల ప్రతి భారతీయుడు పండిట్ నెహ్రూను బలపరచాలని శ్రీ కాళేశ్వరరావుగారు ఉద్బోధించారు.

చేనేతవారి సత్యాగ్రహం

39 వ రోజు వివరాలు

మద్రాస్, మే 24—మద్రాస్ సెక్రటేరియట్ ముందు సత్యాగ్రహం చేయడానికై చాకలిపేట, మైలాపూర్, ట్రిప్లికేన్, సైదాపేట చేనేత సత్యాగ్రహ శిబిరములనుంచి నేడు 11 దళములుగా బయలుదేరిన 167 మంది చేనేతవారు వివిధ ప్రాంతాలలో అరెస్టు చేయబడ్డారు.

చాకలిపేట శిబిరమునుంచి శ్రీ కే. కాంతమ్మ గారి నాయకత్వాన బయలుదేరిన స్త్రీ దళం (11 మంది) శ్రీ యస్. మునుస్వామిచెట్టిగారి నాయకత్వాన బయలుదేరిన పురుషులదళం (11 మంది) తిరువొత్తియూరు హైరోడ్డులోను, ఆరణి గంగన్న వీధిలోను అరెస్టుచేయబడినవి.

ట్రిప్లికేన్ సత్యాగ్రహ శిబిరంనుంచి బయలుదేరిన 35 మంది ముస్లిమ్ చేనేత సత్యాగ్రహులను దేవరాజమొదలివీధిలో పోలీసులు నిరోధించి అరెస్టు చేశారు.

సైదాపేట చేనేతవారు 15 మంది డైరెక్టర్ ఆఫ్ కంట్రోల్డు కమోడిటీస్ ఆఫీసుముందు సత్యాగ్రహం ప్రారంభించగా అరెస్టుకాబడ్డారు. మరి 19 మంది సెక్రటేరియెట్‌వద్ద నినాదాలు చేస్తూవుండగా పోలీసులు అరెస్టుచేశారు.

సత్యాగ్రహులకు కొందరు పౌరులు భోజన సౌకర్యములు కలుగచేస్తూ, ఉద్యమానికి ధన సహాయము చేస్తూ, చేనేతవారి దుస్థితిపట్ల సానుభూతిని ప్రకటిస్తున్నట్లు తెలుస్తున్నది.

హిందీ ప్రచారకుల కర్తవ్యం

శ్రీ మోటూరి సత్యనారాయణగారి ప్రసంగం

విద్యావనం, (పామర్రు) మే 20—పార్లమెంటు సభ్యులు, దక్షిణభారత హిందీ ప్రచారసభ ప్రధాన మంత్రి శ్రీ మోటూరి సత్యనారాయణగారు పత్నీ సమేతంగా నేటి ఉదయం ఇచ్చటికి వచ్చారు. ఈ సందర్భంలో హిందీ ప్రచార కళాశాల ఆవరణలో ప్రిన్సిపాల్ శ్రీ యలమంచిలి వెంకటేశ్వరరావుగారి అధ్యక్షతన సభ జరిగింది.

ఇక్కడ చదువుతున్న హిందీ విద్యార్థులందరు తాము పొందిన జ్ఞానమును పల్లెప్రజలలో వ్యాపింపజేయాలనీ, విద్యావనంలాంటి సంస్థలను స్థాపించి, గ్రామగ్రామాన విజ్ఞానజ్యోతులను వెలిగించటమే హిందీప్రచారకుల కర్తవ్యమనీ, విద్యార్థిజీవితములో పొందిన విజ్ఞానాన్ని సద్వినియోగం చేయాలనీ మోటూరు సత్యనారాయణగారు హిందీలో ఉపన్యసిస్తూ చెప్పారు.

ఆ తరువాత విద్యావనం వ్యవస్థాపకులు శ్రీ అడుసుమిల్లి వేణుగోపాలరావుగారు, అభ్యుదయ హాస్టల్ కార్యదర్శి శ్రీ గాదె రామిరెడ్డిగారు, స్థానిక రవీంద్రగ్రంథాలయ కార్యదర్శి శ్రీ గుండిమనేని సీతారామరావుగారు తమతమ కార్యనివేదికలను చూపగా, శ్రీ సత్యనారాయణగారు వాటిని పరిశీలించి, ఇచ్చట జరుగుతున్న కార్యక్రమాలకు సంతోషం తెలియజేశారు.

బావిలో శవం

వెంకటగిరి, మే 19—ఈ వూరికి రెండుమైళ్ళ దూరంలో వున్న లాలాపేట గ్రామంలో ఒక బావిలో ఒక శవం పైకి తేలివున్నట్లు గ్రామమునగా పోలీసువారు అక్కడికి వెళ్ళి శవాన్ని పైకితీయించి పరీక్షకు పంపారు

చనిపోయిన వ్యక్తి ఈ వూరిలో ప్రస్తుతం పని చేస్తున్న సర్వే పార్టీకి సంబంధించిన గోవింద నాయర్‌గా గుర్తించబడ్డారు. పోలీసువారు దర్యాప్తు చేస్తున్నారు.

మైసూర్ అభివృద్ధి ప్రణాళికలు

బొంబాయి, మే 23—మైసూరు అభివృద్ధి ప్రణాళిక పరిశీలనకోసం ఇంకిలూ ప్రభుత్వం 18 కోట్ల రూపాయల మొత్తాన్ని మంజూరు చేసింది ప్రణాళికలు మొత్తం 48 కోట్ల ఖర్చవుతుంది. ప్లానింగ్ కమిషన్ వాటిని ఆమోదించింది.

1950 మన కర్నూలులో హత్య, దోపిడీ జరిపిన బోయ నవదీపిలకు చెందిన ఎనుగుల మునిమలయు దాలిపరి పెపర్లు ఉద్ది ముస్లిమ్ మహమ్మద్ మే 21 వ తేదీన యావజ్జీవ కారాగారశిక్ష విధించారు.

విశాఖపట్నం చెయిర్మన్ పదవి

శ్రీ భానోజీరావుగారి ఎన్నిక

విశాఖపట్నం, మే 23—నేడు జరిగిన విశాఖపట్నం మున్సిపల్ కౌన్సిల్ ప్రత్యేకసమావేశంలో శ్రీ ఎ. వి. భానోజీరావుగారు చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు తమ చైర్మన్‌పదవికి రాజీనామా ఇచ్చినందున తిరిగి ఈ ఎన్నిక జరిగింది.

శ్రీ భానోజీరావుగారు లోగడ రెండుసార్లు విశాఖపట్నం మున్సిపల్ చైర్మన్‌గా పనిచేశారు. 1925 నుంచి 1938 వ సంవత్సరంవరకు లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యులుగాకూడా పనిచేశారు

విశాఖపట్నం రేవులో దిగుమతి కళాసులు సమ్మె

విశాఖపట్నం, మే 22—విశాఖపట్నం పోర్టులో పనిచేస్తున్న 1000 మంది పైగా స్టీవెడోర్ కళాసులు సీమదులనుండి గోధుమలు దింపు సందర్భంలో ఎక్కువ కూలి కోరుతూ సమ్మెచేశారు. ఈ సందర్భంలో పోర్టు కళాసీల యూనియన్ ప్రెసిడెంటు శ్రీ బి. జి. నరసింగరావుగారు కళాసులు చేసిన సమ్మె అక్రమమనీ, వారి కోర్కెలు సక్రమముగా యూనియన్‌ద్వారా తెలియజేయవలసి యుండునని వారికి నచ్చచెప్పి, మధ్యాహ్నము సమ్మె నరికి సమ్మెను విరమింపజేశారు. తరువాత ఆయన స్టీవెడోర్లతో సంప్రదించగా కళాసుల కోర్కెలను సానుభూతితో పరిశీలించగలమని వారు వాగ్దానం చేశారు.

చింతలపూడి పోస్టాఫీసు చోరీకేసు

ఆక్టింగ్ పోస్టుమాస్టర్ అరెస్టు

విద్యుడోలు, మే 23—పామర్రు పోలీసువారు కృష్ణాజిల్లా పెదముత్తేవి గ్రామంలో ఇచ్చట నుండి పరారయి తల దాచుకొంటున్న ధనకుధరం వరదాచార్యులను అరెస్టు చేసి తీసికొని వచ్చినారు. స్థానిక మేజిస్ట్రేటువద్ద హాజరు పెట్టగా పొన్నూరు సబ్‌జైలులో రిమాండు నందుంచుటకు ఉత్తరువు చేశారు.

ఇటీవల ఇచ్చటికి రెండు మైళ్ళ దూరంలోగల చింతలపూడి బ్రాంచి పోస్టుఆఫీసులో మూడు వందల రూపాయలు ఇన్సూరు కవరును పోస్టాఫీసు తాళంకు సుమారు రు 100 లు పై చిలుకు సొమ్మున్ను అపహరించబడినట్టు పోలీసులకు రిపోర్టు చేయబడినది. ఇప్పుడు అరెస్టు చేయబడిన వ్యక్తి ఆక్టింగు పోస్టుమాస్టరుగా పనిచేస్తూ పై సొమ్ము నపహరించి నెలరోజుల నుండి పోలీసువారికి చిక్కకుండ కృష్ణాజిల్లాలో అజ్ఞాతవాసంలో వుంటున్నట్టు ఆరోపించబడుతున్నది. పోలీసువారు కేసు రిజిష్టరుచేసి దర్యాప్తు చేస్తున్నారు. (మ. వి.)

గుంటూరు పట్టణ కాంగ్రెసు కార్యవర్గం ఎన్నిక

గుంటూరు, మే 20—ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ఆదేశంపై శ్రీ మేకూరి నాగేశ్వరరావు (యం. యల్. ఏ.) గారు సమావేశపరచిన గుంటూరు పట్టణ కాంగ్రెసు కమిటీ సర్వసభ్య సమావేశంలో శ్రీ దావలి సూర్యనారాయణగారు అధ్యక్షులుగాను, శ్రీ యం. చింతయ్యగారు కార్యదర్శిగాను, శ్రీ యం. వి. ప్రసాదు సంయుక్త కార్యదర్శిగాను, శ్రీ ఎస్. నాగేశ్వరరావుగారు కోశాధికారిగాను, ఇంకా ఎనిమిదిమంది కార్యవర్గ సభ్యులు ఎన్నుకోబడ్డారు.

నూతనంగా ఎన్నుకోబడిన పట్టణ కార్యవర్గం వెంటనే సమావేశమై, గుంటూరు మున్సిపల్ కౌన్సిల్‌లో కాంగ్రెసుపార్టీ నాయకుడు రాజీనామా యిచ్చినందున మున్సిపల్ కాంగ్రెసు కమిటీని పునర్నిర్మించడానికి అనుమతించవలసినదిగా జిల్లా కాంగ్రెసు కమిటీని కోరుతూ తీర్మానించింది.

శ్రీయుతులు చేబ్రోలు హనుమయ్య, యం. నారాయణస్వామి, యం. నాగయ్య, యస్. వి సుబ్బారావు, ఆర్. వి. సుబ్బారావుగార్లపై తీసుకోబడిన క్రమశిక్షణ చర్యలను రద్దుచేయవలసినదిగా అఖిలభారత కాంగ్రెసు కమిటీని కోరుతూ మరొక తీర్మానం చేశారు. (మ వి.)

శ్రీ యన్. సంజీవరెడ్డిగారు రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్ష పదవికి ఎన్నుకోబడిన పిమ్మట పట్టణ కాంగ్రెసు కమిటీని రద్దుచేసి, సభ్యులందరు రాజీనామాలు యిచ్చినందున యిప్పుడు తిరిగి ఎన్నికలు జరపవలసివచ్చింది.

రైస్‌మిల్లు యజమానులకు కలెక్టర్ల ఆదేశాలు

మద్రాసు, మే 23—క్రింద పేర్కొనబడిన విషయాలు గురించి రైస్ మిల్లు యజమానులకు జిల్లా కలెక్టర్లు తగు విధంగా ఆదేశాలు యివ్వడానికి ప్రభుత్వంవారు అధికారమిచ్చారు:

(1) రైతు, కలెక్టర్‌చే నియమించబడిన ఏజెంటు తెచ్చే ధాన్యంలో మరపట్టవలసిన కోటా. (2) మరపట్టడానికి, బియ్యం ఇచ్చివేయడానికి గడువు నిర్ణయించడం, (3) బియ్యం రకాలు నిర్ణయించడం, (4) తవుడు, ఊక, నూకలు పంచిపెట్టవలసిన పద్ధతి.

దేవాలయాల నిర్మాణం

మద్రాసు, మే 23—ప్రజలకందరికీ సంబంధమైన కార్యాలకు ఉపయోగించబడే భవనాలు నిర్మించడానికి జిల్లా కలెక్టర్ అనుమతి ముందుగా పొందవలెనని, ఇట్టి నిర్మాణంవల్ల ప్రజా శాంతి భగ్నంకాగలదని భావించే పక్షంలో కలెక్టర్ అట్టి అనుమతి నిరాకరించవచ్చునని ప్రభుత్వంవారు భవననిర్మాణ నిబంధనలకు ఒక సవరణ చేశారు.

కలెక్టర్ నిర్ణయాలపై ప్రభుత్వానికి అప్పీలు చేయడానికి అవకాశం కల్పించబడింది.

మద్రాసు, మే 23—చెన్నరాష్ట్రంలో తోటకు వర్తకులు తూకంపద్ధతిపైన, చిల్లరవర్తకులు కొలమానం బట్టి ఉప్పు అమ్ముతున్నారు. అందుచే తూకంపై అమ్మకం కొనుగోళ్ళకు వాడాలా మాను ఈ ఏకరీతి అమలుపరచవలసినదని ఇండియా ప్రభుత్వము ఉప్పు ఉత్పత్తి నిపుణులనేయు మద్రాసు ప్రభుత్వానికి సూచించింది ఈ సూచన ప్రకారం రాష్ట్రప్రభుత్వంవారు 1918 మద్రాసు తూకపు, కొలమానపు చట్టాన్ని సవరించడానికి ఒక బిల్లును గెజెట్‌లో ప్రకటించారు.

నిడుబ్రోలుకు యూనివర్సిటీ కమిషన్ ఆగమనం

జూన్‌లో కాలేజీని ప్రారంభించడానికి నిర్ణయం

నిడుబ్రోలు, మే 22—ఇచ్చట సెకండ్ గ్రేడ్ కాలేజీని నెలకొల్పే సందర్భంలో ఆంధ్రా యూనివర్సిటీ నియమించిన కమిషన్‌వారు 19 వ తేదీన ఇచ్చటికి వచ్చారు. కాలేజీకమిటీ అధ్యక్ష కార్యదర్శులు శ్రీయుతులు పాములపాటి అంకినీడు ప్రసాదరావు, నన్నపనేని వెంకట సుబ్బారావుగార్లు స్థానిక రైల్వేస్టేషన్‌వద్ద కమిషన్‌వారికి స్వాగతమిచ్చి తీసికొని వచ్చారు. అనంతరం కాలేజీ కట్టడాలకు ఉపయోగింపబడిన స్థలాలను తాత్కాలికంగా కాలేజీని నెలకొల్పడానికి నిర్ణయించిన రామానీడు విద్యాలయంలోని వసతులను కమిషన్‌వారు పరిశీలించారు. జూన్ మూడవవారంనుంచి కాలేజీని నడుపుటకు వసతులు అంగీకారయోగ్యంగా వున్నవని కమిషన్‌వారు అభిప్రాయపడ్డట్లు తెలుస్తున్నది.

ప్రస్తుతానికి 120 మంది విద్యార్థులకు తగిన వసతులు లోగడ డిపాజిట్టు చేసిన 50 వేలుగాక మరి లక్ష రూపాయలు చూపించేదమని కాలేజి కమిటీవారు వాగ్దానం చేశారట.

ఈ కాలేజీని పి. బుచ్చినాయుడు కాలేజీ అనే పేరుతో వ్యవహరించడానికి యూనివర్సిటీ వారు అంగీకరించారట శ్రీ బుచ్చినాయుడుగారు లక్ష 50 వేల కిమ్మత్తు గల భూములు, డబ్బు కాలేజీకి విరాళమిచ్చిన విషయం "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే.

కాలేజీని ప్రారంభించడానికి అతి దురుకుగా పనులు సాగుతున్నవి. అనేకమందివద్ద విరాళాలు వసూలు చెయ్యబడుతున్నవి.

ఇద్దరి దుర్మరణం

తణుకు, మే 23—తణుకు స్వయవాసి శ్రీ తిరుపూరి భాస్కరరావుగారి భార్య శ్రీమతి కస్తూరి అనే ఆమె (వయస్సు 19 సంవత్సరాలు) శరీరం కాలిపోవడంవల్ల మరణించింది. ఈమెకు ఆయిదేళ్ళ కుమారుడున్నారు. ఈమె గర్భవతి కూడా. స్థానిక గవర్నమెంటు ఆసుపత్రిలో శవపరీక్ష జరిగింది.

శ్రీమతి కస్తూరి చెల్లెలు గార్డియన్‌షిప్ విషయమై వాదాలు జరిగినవట.

ఈ సంఘటన జరిగిన కొద్దిరోజులకే శ్రీ మానేపల్లి కోటేశ్వరరావు అనే వైశ్యుని భార్య మహాలక్ష్మి (వయస్సు 25 సంవత్సరాలు) వొళ్ళు కాలిపోవడం వల్ల చనిపోయింది.

ఈ రెండు సంఘటనలవల్ల పట్టణంలో అలజడిగా వుంది. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

టిక్కెట్టులేని ప్రయాణీకులపై దాడి

తెనాలి, మే 23—తెనాలి రైల్వేస్టేషన్‌లో టిక్కెట్టులేని ప్రయాణీకులను నియ్యం దొంగ రవాణా చేయువారిని పట్టుకొనుటకై శ్రీ పి. రామమూర్తి (చీఫ్ టిక్కెట్టు ఇన్‌స్పెక్టర్)గారి ఆధ్వర్యాన రిజర్వుపోలీసు సహాయంతో స్పెషల్ టికెట్ చెకింగు సిబ్బంది తెనాలి అవుటర్ సిగ్నలువద్ద రైలుగోడలులాగి బండి ఆపి పారిపోవ ప్రయత్నించిన 205 మందిని పట్టుకొని రు 400 లు అపరాధపువార్జీ వసూలుచేశారు. బావట్ల నుండి వచ్చిన 85 బియ్యపు మూటలవారికి గుంటూరు గౌరవమేజిస్ట్రేటు శ్రీ జి. పున్నయ్యగారు రు 30 లు నుండి 50 లకు వరకు జరిమానాలు లేకున్న 6 వారాలమండి 2 నెలలు వరకు కఠినశిక్షలు విధించారు. రు 1280 లు జరిమానాక్రింద వసూలైనవి. 2½ మణుగులబియ్యం స్వాధీనపరచుకోబడింది. (మ. వి.)

కమ్యూనిస్టు దాడి కేసు విచారణ

ప్రాసిక్యూషన్‌కు ప్రతికూలంగా అపూర్వపు సాక్ష్యం

గుంటూరు, మే 23—గుంటూరు సబ్ మేజిస్ట్రేటు కోర్టులో ఓబూరు బుచ్చాయిల అపహరణ, కొవిరామిరెడ్డి హత్య నాటి అపహరణకేసు విచారణ ప్రారంభమైనది అప్రూవర్ పాతర్ల కృష్ణారెడ్డిని, మరిముగ్గురు సాక్షులను విచారించారు. అప్రూవర్ యీ కేసుల విషయం తనకేమీ తెలియదని తనకు మునాయాలలో సి. సి సుబ్బయ్యతో తన్ను మన్నెవ్వరితోను పరిచయంలేదని చెప్పినారు.

ఈ కేసులో నెల్లూరుజిల్లా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి బసవారెడ్డి శంకరరెడ్డి, జిల్లా కమిటీ మెంబర్లు సి సి సుబ్బయ్య, ఎరుసూరు రామకోటయ్య మరికొందరు ముద్దాయిలుగా వున్నారు.

ముద్దాయిల తరఫున శ్రీయుతులు ఏ. సి రెడ్డి, సి. శ్రీనివాసరావు, అనంతరామయ్యగార్లు కేసును నడుపుతున్నారు. (మ. వి.)

లారీప్రమాదంలో యజమాని మృతి

గుంటూరు, మే 21—గుంటూరునుంచి 17 బస్తాల పొగాకును మచావలు తీసుకువెళుతున్న యం. డి జి 1031 లారీని, లారీ ప్రొప్రయిటరు జిల్లెలపల్లి రత్నయ్య (వయస్సు 35) నడుపుచుండగా, గుంటూరుకు ఆరుమైళ్ళదూరంలో గల బూదాళం గ్రామంవద్ద ముందుభాగం టైర్ పగిలి లారీ ప్రక్కగుంటలోపడిపోయింది స్టీరింగ్ చక్రానికి బస్తాలకు మధ్య నొక్కబడి యజమాని మరణించారు. పంజాయితీ అనంతరం శవాన్ని గుంటూరుకు తీసుకుపోయారు.

మొదటితరగతి రైలుపెట్టెలో దొంగబియ్యం స్వాధీనం

దొంగరవాణా నిరోధక డిప్యూటీ తహసీల్దారు మిస్టర్ యం. దేవిడ్ "10 అప్" ప్యాసింజరు ట్రెయిన్‌లోని 1 వ క్లాస్ పెట్టెలో, 10 బస్తాలు వున్న 408 సేర్లు మొదటిరకంబియ్యాన్ని గూడూరు రైల్వేస్టేషన్‌లో పట్టుకొన్నారు.

ఇనుప వర్తకుల అరెస్టు

జగ్గయ్యపేట, మే 23—జగ్గయ్యపేట టవును ఇన్‌స్పెక్టరు శ్రీ కె యస్. మోహన్‌గారు మానేపల్లి లక్ష్మీనారాయణ, మోటమర్రి వెంకటప్పయ్యగార్ల ఇనుప దుకాణాలపై దాడిచేసి సుమారు రు. 10,000 సరుకు స్వాధీనం పరచుకొని, పై వ్యక్తులను అరెస్టుచేసి నందిగామ కోర్టుకు తీసుకుని వెళ్ళారు. (మ. వి.)

బందరు, మే 22—"హిందూస్థాన్ టైమ్స్" పత్రిక సహాయ సంపాదకులు శ్రీ కుందూరు ఈశ్వరదత్తుగారి పుత్రుడు శ్రీ గోపాలరత్నంగారికి శ్రీ అయ్యగారి నరసింహారావు (కెమిస్టు, బందరు) గారి పుత్రిక వి. సౌ. శారదకు 18 వ తేదీని ఈడేపల్లిలో వివాహం జరిగింది.

వధూవరులను ఆశీర్వదిస్తూ ఇండియా హోమ్ శాఖామంత్రి శ్రీ చక్రవర్తుల రాజగోపాలాచారిగారు, రైల్వే శాఖ ఉపమంత్రి శ్రీ కె. సంతానంగారు, ఆహారశాఖ ఉపమంత్రి శ్రీ మొసలికంటి తిరుమలరావుగారు, న్యాయమూర్తులు శ్రీయుతులు యన్. చంద్రశేఖర్ అయ్యర్, చింతగుంట రాఘవరావుగార్లు, డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు, శ్రీ కళా వెంకట్రావు (కాంగ్రెస్ కార్యదర్శి)గారు, సర్ మీర్జా ఇస్మాయిల్, సర్ సి. పి. రామస్వామి అయ్యర్, ఛటారీ నవాబ్ హైదరాబాద్ ముఖ్యమంత్రి వెల్లోడి, ఆయన పతిమణి. మున్నగువారు సందేశాలు పంపారు.

"ఆరు రోజులలోపల ఆస్తిపాస్తులు అప్పగించకపోతే బలవంతంగా స్వాధీనం చేసుకొంటాము"

—బ్రిటిష్ ఆయిల్ కంపెనీకి పర్షియా తాఖీదు

టెహరాన్, మే 25—

ఆంగ్లో-ఇరానియన్ ఆయిల్ కంపెనీ తన ఆస్తిపాస్తులను ఆరురోజులలోగా అప్పగించిపెట్టకపోతే, వాటిని బలవంతంగా స్వాధీనం చేసుకోగలమని స్పష్టపరుస్తూ నిన్న పర్షియా ప్రభుత్వం ఆ కంపెనీకి అల్టిమేటం జారీ చేసింది.

అయితే, పెట్రోల్ వివాదపరిష్కారానికై సంప్రతింపులు జరపడానికి బ్రిటన్ ఒక ప్రతినిధివర్గాన్ని పంపదలచిందని బ్రిటిష్ విదేశాంగమంత్రి మిస్టర్ హెర్బర్ట్ మారిసన్ చేసిన సూచనను గురించికూడా పర్షియా ప్రభుత్వం శ్రద్ధగా యోచిస్తున్నదనీ, ఈ కారణంవలనే బ్రిటన్‌కు పర్షియన్ సమాధానం ఇంకా పంపబడలేదనీ ఇక్కడి విశ్వసనీయవర్గాలద్వారా తెలుస్తున్నది.

పర్షియా ప్రధాని ముసాదిక్ బ్రిటిష్ ప్రతినిధివర్గంతో రాయబారాలకు పూర్తిగా విముఖుడుగా వున్నాడనీ కాగా పర్షియన్ పెట్రోల్ బోర్డు కార్యదర్శి హుస్సేన్ మక్కీ, దానిలో మరికొందరు సభ్యులు బ్రిటన్‌తో సంప్రతింపులకు సుముఖత్వం ప్రకటిస్తున్నారని తెలుస్తున్నది.

పర్షియా ఆర్థికమంత్రిచే సంతకంచేయబడి "మాజీ ఆంగ్లో-ఇరానియన్ ఆయిల్ కంపెనీ" ప్రతినిధి మిస్టర్ సెడాన్ పేర పంపబడిన ఈ అల్టిమేటం లేఖలో ఆర్థికమంత్రి మే 20 వ తేదీని వ్రాసిన లేఖ ప్రకారం కంపెనీ తన ఆస్తిపాస్తులను స్వాధీనం చేయడానికి ప్రతినిధులను ఇంకా పంపలేదనీ, అది తన ప్రతినిధులను మే 30 వ తేదీలోపల పంపకపోయినట్టయితే పర్షియన్ పెట్రోల్ పరిశ్రమ జాతీయం చట్టంప్రకారం కంపెనీ ఆస్తిపాస్తులు స్వాధీనం చేసుకోబడగలవనీ స్పష్టంచేయబడింది.

మే 20 వ తేదీని పర్షియన్ ఆర్థికమంత్రి పంపిన లేఖకు కంపెనీ ఇంతవరకు సమాధానం పంపలేదు.

ఆసియా, మధ్యప్రాచ్య రాజ్యాలకు బ్రిటన్ విజ్ఞప్తి

లండన్, మే 24—ఆంగ్లో-పర్షియన్ పెట్రోల్ వివాదం సామరస్య పూర్వకంగా పరిష్కారమయేటట్లు తన పలుకుబడిని వినియోగించి తోడ్పడవలసిందిగా బ్రిటన్ అనేక ఆసియా, మధ్యప్రాచ్య రాజ్యాలకు విజ్ఞప్తి చేసినట్లు నేడిక్కడ అభిజ్ఞవర్గాలద్వారా తెలుస్తున్నది.

పర్షియన్ పెట్రోల్ సమస్యను గురించి అమెరికాతో ఎప్పటికప్పుడు సంప్రతిస్తూ వుండడమే కాకుండా బ్రిటన్, ఇండియా, పాకిస్తాన్, ఫ్రాన్సు, టర్కీ మున్నగు దేశాలకు పైవిధంగా విజ్ఞప్తి చేసింది కూడా.

ఇండియా తనకు కావలసిన పెట్రోల్‌ను చాల వరకు అబదాన్ (పర్షియా) నుంచి దిగుమతి చేసుకుంటుంది. అబదాన్‌లో సుమారు 800 మంది భారతీయోద్యోగులు పనిచేస్తున్నారు.

ఆర్థిక ఆంక్షల ప్రసక్తి లేదట

ప్రస్తుత పెట్రోల్ వివాదం పరిష్కారం కాకపోయినట్టయితే బ్రిటన్ పర్షియాపై ఆర్థిక ఆంక్షలను విధించవచ్చునని వెలువడుతున్న వార్తలు కేవలం నిరాధారములైనవని నేడిక్కడ బ్రిటిష్ విదేశాంగ శాఖకు చెందిన ఒక ప్రతినిధి స్పష్టంచేశాడు.

పెట్రోల్ సమస్యపై తనకు పర్షియాతో ఏర్పడిన వివాదాన్ని గురించి బ్రిటిష్ ప్రభుత్వం న్యూఢిల్లీతో సంప్రతిస్తున్నదని బ్రిటిష్ విదేశాంగ కార్యాలయోద్యోగులు ధ్రువపరచినట్టు యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేకరి వ్రాస్తున్నాడు.

అయితే, ఈ వివాద పరిష్కారానికై మధ్యవర్తిత్వం నెరపవలసిందిగా బ్రిటన్ తన హైకమిషనర్ సర్ ఆర్చిబాల్డ్ నైద్వారా ఇండియాను అభ్యర్థించిందనే వార్తనుమాత్రం వారు ధ్రువపరచడంలేదు. బ్రిటిష్ ప్రయోజనాల విషయంలో పర్షియా అనుసరిస్తున్న విధానంపై తన వైఖరిని తెల్పవలసిందిగా బ్రిటన్ ఇండియాకు విజ్ఞప్తి చేసినట్లు మాత్రం అభిజ్ఞవర్గాలవారు అభిప్రాయపడుతున్నారు.

పర్షియా ప్రధానాశయం ప్రాతిపదికగానే చర్చలు

బ్రిటిష్ ప్రభుత్వం సంసిద్ధత

లండన్, మే 24—పెట్రోలును జాతీయం గావించుకొనడానికి పర్షియా చేసుకొన్న నిర్ణయం ప్రాతిపదికగానే సంప్రతింపులు జరపడానికి తాను సంసిద్ధంగా వున్నట్లు బ్రిటన్ పర్షియాకు స్పష్టంగా తెలియపరచిందని నేడిక్కడ తెలుస్తున్నది.

పర్షియాకు బ్రిటన్ తాజాగా పంపిన లేఖను క్రిందటి వారాంతంలో టెహరాన్‌లో అందజేసిన సందర్భంలో బ్రిటిష్ రాయబారి సర్ ఫ్రాన్సిస్ షెఫర్డ్ ఈ విషయాన్ని వాచా తెలియజేశాడట.

పర్షియాకు బ్రిటిష్ సేన తరలింపు?

లండన్, మే 24—16 వ బ్రిటిష్ పారాచూట్ బ్రిగేడ్‌కు చెందిన 1,500 మంది సైనికులకు, దేశాంతర ప్రయాణానికి ముందు యివ్వబడే మూడు రోజుల సెలవు నిన్నరాత్రి తలవని తలంపుగా [illegible] చేయబడింది.

ఉత్తరువు యివ్వబడగానే విదేశాలకు బయలుదేరడానికి సిద్ధంగా వుండవలసిందిగా ఈ బ్రిగేడ్‌కు 10 రోజుల క్రిందట, ఆంగ్లో—పర్షియన్ పెట్రోల్ వివాదం తీవ్రరూపం ధరించినప్పుడు హెచ్చరిక చేయబడింది. ఈ బ్రిగేడ్ గమ్యస్థానం రెండు మూడు రోజులలో బహిర్గతం చేయబడగలదని ఒక యుద్ధశాఖ కార్యాలయ ప్రతినిధి తెలియజేశాడు.

పాకిస్తాన్‌కు విజ్ఞప్తి రాలేదట

కరాచి, మే 24—ఆంగ్లో-పర్షియన్ పెట్రోల్ వివాద పరిష్కారానికై "మధ్యవర్తిత్వం" నెరపవలసిందిగా బ్రిటన్ పాకిస్తాన్‌ను కోరలేదని పాకిస్తాన్ విదేశాంగమంత్రి సర్ మహమ్మద్ జఫ్రుల్లాఖాన్ నేడు ప్రకటించారు.

ముందుగా ఇండో-చైనా రక్షణకు కృషి

సింగపూర్ సభ నిర్ణయం

సింగపూర్, మే 24—ఆగ్నేయ ఆసియాలో కమ్యూనిజం వ్యాప్తినిరోధ సమస్యపై బ్రిటిష్, అమెరికన్, ఫ్రెంచి మిలిటరీ నాయకులు క్రిందటి వారం ఇక్కడ జరిపిన సమావేశంలో ఇండో-చైనా రక్షణకే ప్రథమంగా కృషి చెయ్యవలెనని నిర్ణయించినట్లు కనిపిస్తుందని, అయితే బర్మా పరిస్థితిపై కూడా కొందరు ఆందోళన వెలిబుచ్చారనీ ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేకరి వ్రాస్తున్నాడు.

బర్మీస్ ప్రభుత్వానికి విప్లవాన్ని అణచివేసే శక్తిసామర్థ్యాలు లేనట్లు కనిపించడం విదేశాలకు జోక్యం పెట్టుకొనే ఆసక్తి కలిగించవచ్చునని, బర్మా సరిహద్దులో చైనీస్ సేనలు మసలుతున్నట్లు రంగూన్‌లోని చైనీస్ రాయబార కార్యాలయ కార్యదర్శి అంగీకరించాడనీ, బర్మారోడ్డును తిరిగి తెరవవలసినదిగా చైనీస్ ప్రభుత్వం కోరిందనీ వీరు అన్నారు.

ఏమైనప్పటికి బర్మాపరిస్థితి నెదుర్కొనడానికి సింగపూర్ సభలో ఎట్టి నిర్ణయాలు జరిగిందీ ఇంకా తెలియరాలేదు.

చైనా జోక్యం తప్పదు

లండన్, మే 24— చైనీస్ సేనలనిరుల బర్మాలో తమకు చెందాలన్న పెకింగ్ ప్రభుత్వం వాదిస్తున్న ప్రాంతంలో వుండడాన్ని పురస్కరించుకొని, శాంతిరక్షణకు నెలకొల్పు తామనే సాకుతో చైనీస్ కమ్యూనిస్టులు బర్మాపై దాడి జరపవచ్చునని ఇక్కడి అభిజ్ఞవర్గాలవారు సూచిస్తున్నారు. (మ వి.)

బర్మాకు థాయిలెండ్ ఆక్షేపణ

రంగూన్, మే 24—బర్మాలోని కమ్యూనిస్ట్, కరెన్ విప్లవకారులకు థాయ్‌లెండ్ సరిహద్దుమీదుగా ఆయుధాల రవాణా జరుగుతూ వుండడం పట్ల బర్మీస్ ప్రభుత్వం థాయ్‌లెండ్ ప్రభుత్వానికి ఆక్షేపణ తెలుపుతూ సరిహద్దులో తణిఖీ చర్యలను తీవ్రం చెయ్యవలసిందని కోరింది.

సింగపూర్ భారత వాణిజ్యమండలి అధ్యక్షుడు మిస్టర్ జామూబాయి మే 21 వ తేదీన సింగపూర్‌లో వాణిజ్యమండలి వార్షికోత్సవంలో ప్రసంగిస్తూ, భారతదేశంనుంచి మలయాకు గుడ్డలు మాత్రమేకాక ఇతర వస్తువుల దిగుమతికికూడా అవకాశం కలదని అన్నాడు.

[illegible] వీధి

నవరసు రేటు

మద్రాసు, మే 25—

అమ్మకం పన్ను		రు.	అ.	పై
నవరం చిల్లరధర	....	80	6	0
పాట్నా బంగారం	....	117	8	0
మూపా బంగారం	....	116	0	0
వెండి వందతులాలు	....	205	8	0
వెండి చిల్లర ధర	....	2	1	6

వేరుసెనగ గింజలు

(531 పౌనులు) మిషన్ పరకు

"కొరమాండల్"	230-0-0	238-0-0
"కడిడి"	230-0-0	240-0-0

వేరుసెనగ నూనె బజారు ధర

3% ఎఫ్. ఎఫ్. ఎ. రెడి 467-0-0 488-0-0

కొబ్బరినూనె "కోయిలాన్" 37½

పొన్నగల డబ్బా 1 కి 40-0-0

పంచదార (2 అందర్)

ఇన్‌పోర్ట్ టెక్	99-5-0
ఆముదం "తిరువళ్లూరు"	535-0-0
(500 పౌన్లు) నరసారావుపేట	550-0-0

స్పైట్ ధరలు

[అప్పీదర్ కురియామల్, గదోడియా మార్కెట్]

ఢిల్లీ, మే 24—

మిర్యాలు (84½ పౌనుల) మణుగు 1 కి రు. 580 — లవంగాలు 290 — దాల్చినచెక్క 148 — శొంఠి 170 — యాలకులు 180 — వక్కలు 85 —118 పసుపు (ఈరోడ్) 46 —48 (నిజామాబాద్) 41 — (మద్రాసు) 43 — తెప్పూర్ కొబ్బరి 99 — 105 సగ్గుబియ్యం 47—48 మిరప 65—95 జీలకర్ర 65—85 ధనియాలు 80—100 వాము (కయ్యాలు) 40—50 సోంపు 55—65 మెంతులు 80—82 మామిడివడుగు 60—70 గసగసాలు — దానం 150—కిస్మిస్ 118—జీడిపప్పు 190—192

న్యూయార్క్ ప్రత్తి (అక్టోబర్)

న్యూయార్క్, మే 24—

నేటి ఓపెనింగ్	....	38 42
నేటి క్లోజింగ్	....	38.18

Edited, Printed and Published by NARLA VENKATESWAR RAO at the "Indian Express" Press Old Madras Club Compound, 'CLUB HOUSE' Mount Road, Madras.

ఎన్నికలలో పోటీచెయ్యడానికి పర్మిట్ దారులకు పిలుపు

—పార్లమెంటరీ కాంగ్రెస్‌పార్టీ నిర్ణయం

(మన విలేకరి) న్యూఢిల్లీ, మే 24—

పార్లమెంట్ ఎన్నికలలోను, రాష్ట్రశాసనసభల ఎన్నికలలోను పోటీచెయ్యడానికి పర్మిట్లు గలవారిని అనుమతించడానికి కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ నేడు నిర్ణయించింది.

ప్రభుత్వం వద్దనుంచి కంట్రాక్టులు పుచ్చుకొన్నవారితోపాటు, వీరు కూడా ఎన్నికలలో పోటీ చెయ్యకూడదని ప్రజా ప్రాతినిధ్యపు బిల్లులో మొదట నిర్దేశించబడింది. కంట్రాక్టులు పుచ్చుకొన్నవారు మాత్రం ఎన్నికలలో పోటీ చెయ్యకూడదని ఇప్పుడు నిర్ణయించబడింది.

బిలులోని ఎనవ క్లాజు, పర్మిట్ హోల్డర్లకు, లైసెన్సు హోల్డర్లకు వర్తించకుండా చెయ్యడానికి ఇక ఒక సవరణ ప్రవేశపెటబడుతుంది. ఈ విషయంలో తీవ్రమైన అభిప్రాయ భేదాలున్నందువల్ల, ఈ క్లాజుపై చర్చలోగడ నిలిపివెయ్యబడింది.

ఎన్నికలలో పోటీ చెయ్యదలచుకొన్న సంస్థానాధిపతులు, సివిల్, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ కింద తమకు లభించిన ప్రత్యేక సౌకర్యాలన్నిటినీ ముందు పరిత్యజిస్తేకాని ఎన్నికలలో పోటీ చెయ్యకూడదని కూడా పార్టీ నిర్ణయించింది

బిల్లులోని తక్కిన క్లాజుల విషయమై, నేటి సమావేశంలో జరిగిన చర్చ ఫలితంగా సభ్యులకు చాలా వరకు ఒడంబడిక కుదిరిందట. ఈ బిల్లును రెండు రోజులలో పార్లమెంట్ ఆమోదించవచ్చు.

సెలెక్ట్ కమిటీ నివేదిక దృష్ట్యా, రాజ్యాంగ సంబంధమైన సవరణలను గురించి చర్చించడానికి ఈ సమావేశం ప్రత్యేకంగా యేర్పాటు చెయ్యబడింది. కాని, పార్లమెంట్ సభ్యులకు సెలెక్ట్ కమిటీ నివేదిక అంది జెయ్యబడక పూర్వం, దానిని గురించి పరిశీలించడం క్రమ విరుద్ధం కాగలదు కనక, ఆ చర్చ జరగలేదు.

పార్టీ తిరిగి వచ్చే వారం లో సమావేశం కాగలదని తెలుస్తున్నది. అప్పుడు ఈ సవరణలపై పరిశీలన జరుగుతుంది బహుశా సోమవారంనాడు ఈ సమావేశం జరగవచ్చు.

యాటంబాంబులను వేయగల తొలి బ్రిటిష్ జెట్ విమానం 23 వ తేదీని ఓంప్రథమంగా జయప్రదంగా ఎగిరివచ్చినట్టు లండన్‌లో ప్రకటించబడింది.

భారతీయ వరునికోసం జర్మన్ మహిళ అన్వేషణ

న్యూఢిల్లీ, మే 23 —భారతీయుని పెండ్లాడదలచిన ఒక జర్మన్‌విధవ భారతదేశంలో చేసిన అడ్వర్‌టైజ్‌మెంట్‌కు పెక్కు దరఖాస్తులువచ్చాయట ఈమె కీల్ వ్యాస్తవ్యురాలు. మొదటి భర్త జర్మన్ నౌకాసేనలో అధికారి.

"నేను మీ దేశాన్ని, మీ దేశప్రజలను అభినందిస్తున్నాను. నేను ఒంటరిదాన్ని వయసు చెలిన ప్రేమనిషిని పెండ్లాడడానికి ఇండియాకు వస్తాను" అని ఆమె ఢిల్లీ మేయరుకు వ్రాసిన ఉత్తరంలో తెలిపిందట.

ఆమెకు దరఖాస్తుచేసినవారిలో ఒక యు. పి. జమీందారు, పంజాబ్ కాంగ్రెస్ నాయకుని చుట్టమొకరు, ఒక పాకిస్తాన్ పౌరుడు కలరు. "ఇటీవలనే నా భార్య గతించింది. అయిదుగురు పిల్లలున్నారు" అని ఒక దరఖాస్తుదారు వ్రాశాడట.

ఢిల్లీ మునిసిపల్‌కమిటీ దరఖాస్తుదారులకు ఆమె చిరునామా ఇచ్చి నేరుగా ఉత్తర ప్రత్యుత్తరాలు జరపాలని కోరింది.

లాయిడ్స్ బ్యాంకి దోపిడి

శిక్షితులైన ఒక సాయుధముఠా చేసిన పని

బొంబాయి, మే 23—దోపిడీలు చెయ్యడం కోసం ప్రేలుడు ఆయుధాలను ఉపయోగించడంలో శిక్షణపొందిన ఒక ముఠా గత ఏప్రిల్ 20 వ తేదీని జరిగిన లాయిడ్సు బ్యాంకి దోపిడీకి కారణమని ఇప్పుడు తలంచబడుతున్నది. ఈ ముఠా వివిధ రాష్ట్రాలలో పని చేస్తున్నదని అనుమానించబడుతున్నది. ఈ అనుమానానికి తన దగ్గర సాక్ష్యం వున్నదని బొంబాయి పోలీసు అసిస్టెంట్ కమిషనర్ పి.టి ఐ. విలేకరితో అన్నాడు.

ఈ కేసు సందర్భంలో అరెస్టు చెయ్యబడ్డ నలుగురూ విద్యావంతులవలె కన్పిస్తున్నారట.

ఈ కేసు సందర్భంలో మరి ఇద్దరికోసం అన్వేషణ జరుగుతున్నది.

లాయిడ్స్ బ్యాంకి దోపిడి: మరొకని అరెస్టు

ముస్సోరీ, మే 24 —గత ఏప్రిల్ 20 వ తేదీన బొంబాయిలో జరిగిన లాయడ్స్ బ్యాంకి దోపిడీ సందర్భంగా ఇక్కడ మరొకరు అరెస్టు చేయబడ్డాడు.

ఇతని దగ్గర 9,000 రూపాయల రొక్కం రేడియో సెటు పట్టుబడ్డాయి. ఇతని పేరు రవిదాస్ అని, దోపిడీ చేసిన డబ్బుగల టాక్సీని నడిపాడని అనుమానించబడుతున్నది

వైశాఖ పూర్ణిమనాడు బొంబాయిలో జరిగిన బుద్ధజయంతికి ముఖ్యమంత్రి శ్రీ బి. జి. ఖేర్ అధ్యక్షత వహించారు.

రేడియో

(ఆదివారం, మే 27)

విజయవాడ: 357.1 మీటర్లలో ఉదయం 7-0 తెలుగున వార్తలు; 7-15 మద్రాసు బి వలె; 7-30 మద్రాసు ఎ వలె; 8-0 ఆంగ్లమున వార్తలు

మధ్యాహ్నం 1-0 మద్రాసు బి వలె; 1-30 ఆంగ్లమున, హిందీలో, తెలుగున వార్తలు; 4-0 బొమ్మరిల్లు—కార్యక్రమం.

సాయంత్రం 5-30 అబ్దుల్ అజీజ్ (గా): 6-0 ఆంగ్లమున వార్తలు; 6-10 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6-20 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా; 6-30 "గ్రామస్థుల కార్యక్రమం"; 7-0 తెలుగున వార్తలు; 7-15 "గ్రామస్థుల కార్యక్రమం" 7-30 అబ్దుల్ అజీజ్ 7-40 సాహిత్య విమర్శ: ఈనాటి విమర్శ—ప్రసంగం; 8-0 దాలి పర్తి పిచ్చహరి (నా); 9-0 ఆంగ్లమున వార్తలు; 9-15 (రి); 9-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ): 211.3, 31.28 మీటర్లలో ఉదయం 7-0 స్వాగతం; 7-30 (రి); 8-0 ఆంగ్లమున వార్తలు.

211.3, 31.28 మీటర్లలో మధ్యాహ్నం 1-0 టి. కె. రామస్వామి. ఎ. ఐ. ఆర్. ఆర్కెస్ట్రా సహా; 1-30 ఆంగ్లమున, హిందీలో వార్తలు; 1-50 (రి); 2-10 (రి); 3-0 చంద్రశేఖర్ హిందీటాకీ రేడియో సంక్షిప్తచిత్రము, కానన్‌దేవి, అశోక్ కుమార్; 4-30 (రి).

211.3, 49-30 మీటర్లలో సాయంత్రం 5-30 లోకనాథన్, కల్యాణసుందరం (గా). 6-0 ఆంగ్లమున వార్తలు; 6-10 స్థానిక ప్రకటనలు, వాతావరణం. (ఆంగ్లమున); 6-15 మాయవరం బి. సరస్వతి (గా); 6-45 మనక్కాల్ ఎస్. నటరాజయ్యర్ (గా): 7-30 (రి); 9-0 ఆంగ్లమున వార్తలు; 9-45 (రి); 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (బి): 270.3, 41.32 మీటర్లలో ఉదయం 7-0 తెలుగున వార్తలు; 7-15 (రి).

270.3, 41.32 మీటర్లలో మధ్యాహ్నం 14-0 (రి); 1-50 తెలుగున వార్తలు; 2-0 విలయ విద్యాంసులు (వీ); 2-15 ఆటవిడుపు నిర్వహణ: న్యాపతి రాఘవరావు; 4-0 (రి).

270.3, 60.96 మీటర్లలో సాయంత్రం 6-15 (రి): 6-30 "గ్రామస్థుల కార్యక్రమం"; 7-0 తెలుగున వార్తలు; 7-15 "గ్రామస్థుల కార్యక్రమం"; 7-45 రాధ, జయలక్ష్మి 8-30 తిరువెల్లూరు సుబ్రమణ్యం (వ); 9-45 (రి); 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్: 411 0 మీటర్లలో ఉదయం 7-00 తెలుగున వార్తలు; 7-15 నేటి కార్యక్రమ సమీక్ష (హిందీలో); 7-20 టి టి సీత, 7-50 ఎమ్. ఎమ్. మీనాక్షి. 8-0 ఆంగ్లమున వార్తలు; 8-15 ఎన్. జానకిదేవి, ఎమ్ వెంకటరాజు (యుగళ.); 8-30 లహప బాపూరావు (సుబహాకా ఏక్‌రాగ్); 8-50 మనోరమాదేవి (గీ. బి.). 9-0 ఉర్దూలో వార్తలు; 9-15 బాలవినోదం కార్యక్రమం; 9-45 స్త్రీ సంసార్.

మధ్యాహ్నం 12-30 (రి); 12-50 మహారాష్ట్రమున వార్తలు; 1-0 ఆపో బచ్చోం-పిల్లల కార్యక్రమం; 1-30 ఆంగ్లమున వార్తలు 1-40 (రి): 1-50 తెలుగున వార్తలు

సాయంత్రం 5-30 మహారాష్ట్రమునకార్యక్రమం; 6-00 ఆంగ్లమున వార్తలు; 6-10 స్థానిక ప్రకటనలు 6-20 క్వమర్ జహాన్ (దా. ఘ); 6-35 అనేకా వ్రతయుగా—శ్రోతల ఉత్తరాలకి జవాబులు, 6-45 గ్రామసీమ, 7-0 తెలుగున వార్తలు: 7-15 గ్రామసీమ. 7-15 [illegible] 8-15 [illegible] 8-30 [illegible] (గీ), 8-45 [illegible] (వా) 9-0 ఆంగ్లమున, హిందీలో వార్తలు; 9-30 టి. టి. సీత, 10-15 ప్రసార సమాప్తి.

ఆదివారం
Regd. No. M. 4475. ANDHRA PRABHA, MADRAS THE LARGEST CIRCULATED TELUGU DAILY

సంపుటి 13 సంచిక 19
6 పేజీలు వెల :: రెండణాలు
మద్రాసు: ఆదివారం 27-5-1951

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

ఓవర్‌కోసం బ్రిటన్ కృషి

ఆక్స్‌ఫర్డ్, మే 26—

సినిమా ప్రజలకు రోడ్స్ నిచిత్రం విరామాల సేకరణకు ఆక్స్‌ఫర్డ్ [illegible] నివారణ సంఘం [illegible] అంతటా పెద్ద ఉద్యమాన్ని ప్రారంభించింది. [illegible] ద్వారా, వ్యక్తులద్వారా విరాళాలు సేకరణకు పూనుకోవడమే కాకుండా ఇంగ్లాండు దేశవ్యాప్తంగా సినిమా ప్రదర్శనలు జరపాలనికూడా ఈ కమిటీ తలపెట్టింది. దీనికి మిస్టర్ లెస్లీ కిర్క్ లేతే కార్యదర్శి. మైనారిటీ శరణార్థులకు వస్త్రదానం చెయ్యడానికి కూడా వీరు కృషి చేస్తున్నారు.

మద్రాసుకు బట్టలకోటా

జూన్ నెలకు 16,666 బేళ్ళ కేటాయింపు

మద్రాసు, మే 26—వచ్చే జూన్‌కు చెన్నరాష్ట్రానికి పొందాయి [illegible] 16,666 బేళ్ళ [illegible] ప్రత్యేకించబడింది. జూలైలో ఈ కోటా రావచ్చునని భావించబడుతున్నది. మే నెలలో ఈ రాష్ట్రానికి 14,700 బేళ్లు కేటాయించబడిన విషయం పాఠకులకు విదితమే.

లండన్, మే 24—ఇక్కడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ తన మామూలు వ్యవహారాలు చూడుకుంటున్నారు.

మంచూరియా సరిహద్దువరకు మిత్రసేనలు పోకపోవచ్చునట

ఈసారి తటస్థప్రాంతం ఏర్పాటు కావచ్చునని సూచన

టోకియో మే 25—

కొరియాలో మిత్రరాజ్యసమితిసేనలు ఈసారి మంచూరియా సరిహద్దువరకు పురోగమించక పోవచ్చునని ఇక్కడి అధికార వర్గాలవారు భావిస్తున్నారు.

మిత్రసేనలు ఉత్తర కొరియా రాజధాని ప్యాంగ్యాంగ్‌కు ఉత్తరంగా ఒక నిర్ణీతమైన రేఖవరకు పురోగమించి అక్కడ ఆగిపోవచ్చునని నేను టోకియోవర్గాలలో విశ్వసించబడుతున్నది.

చైనీస్‌కూడా ఇందుకు అంగీకరించవచ్చునని, ఆ సరిహద్దు పొడవు కూడ అతి తక్కువగా వుంటుంది గనక, దానిని రక్షించుకోవడం సులువనీ తెలుస్తున్నది.

ఈ క్రొత్త రేఖవరకు పురోగమించినట్టయితే మిత్రరాజ్యసేనలు పూర్తి విజయం సాధించినట్లే కాగలదనీ అది మంచూరియాకు సరిహద్దుగా వున్న యాలూనదికి ఎనిమిదిమైళ్ళ దూరంలో వున్నందున చైనీస్ సరిహద్దుకు, మిత్రరేఖకు మధ్య ఈ ఎనిమిది మైళ్ల ప్రాంతం తటస్థ ప్రాంతంగా వుండగలదనీ పరిశీలకవర్గాలవారు పేర్కొంటున్నారు.

చీరలకు మారు దోమ తెరలు

బెంగాల్ మహిళల దురవస్థ

కలకత్తా, మే 24—బర్ద్వాన్ జిల్లా బర్ద్వాన్ పూర్‌ఘాట్ సంతలో గత మంగళవారం 200 మంది పెద్ద బట్టల దుకాణాలను దోపిడిచేశారని అధికారరీత్యా ప్రకటించబడింది.

ఇటీవల బెంగాల్‌లోని పెక్కుజిల్లాలలో బట్టలు కరువైనాయని, పంచల ధర 30 రూపాయలవరకు పెరిగిందని వార్తలు వస్తున్నాయి.

మూర్షిదాబాద్ జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో స్త్రీలు చీరలు దొరకనందున దోమతెరలు, తువ్వాళ్లు కట్టుకుని తిరుగుతున్నారని దర్శంపూర్‌నుంచి వార్తలు వస్తున్నాయి.

కొరియా యుద్ధం:

మిత్రసేనల పురోగతికి చైనీస్ ఆటంకాయింపు

టోకియో మే 26— తమ వసంతకాల దండయాత్ర విఫలంకాగా కొరియాలో రెండు మూడు రోజులుగా వెన్నిచ్చి పారిపోవడం ప్రారంభించిన ఉత్తరాది బలాలు నేడు తొలిసారిగా ఒకచోట కాలూనుకొని మిత్రరాజ్యసేనల పురోగమనాన్ని తీవ్రంగా అటకాయించడానికి ప్రయత్నించాయి.

తూర్పు రంగంలో అసమసైన్యం ప్రయోగించిన అడక త్తెరవ్యూహంలో చిక్కుపడిపోకుండా తప్పించుకోడానికి అచ్చటి వేలాది చైనీస్ సైనికులు నిలిచి మిత్రదళాలతో హోరాహోరిగా పోరాడారు.

మధ్య రంగంలో చైనీస్ దళాలు కూడా పర్వత శిఖరాలపై నుంచి దాడులు జరుపుతూ మిత్రరాజ్యసమితి సేనలను ముందుకు పోకుండా అడ్డంకొట్టడానికి గట్టిగా ప్రయత్నించాయి.

ఈ విధంగా చెదురుమదురుగా కొన్నిచోట్ల కేంద్రీకృతమై వున్నవి తప్ప తక్కిన ప్రాంతాలలో ఉత్తరాది సైనికదళాలు ఉత్తరదిశగా తిరోగమిస్తూనే వున్నవి.

మధ్యరంగం పశ్చిమ ప్రాంతంలోని చాంగోరీ సమీపంలోను, తూర్పురంగంలో ఇన్‌జెన్‌కు నైరుతి దిశగాను మిత్రసేనలు 38 వ అక్షాంశరేఖను అధిగమించాయి.

చున్‌చాన్ ప్రాంతంనుంచి 10,000 మంది చైనీస్ సైనికులు హ్వాచాన్ వైపు హడావిడిగా తిరోగమించడం సమితి సైనికులు కనుగొన్నారు.

ఇంక, పశ్చిమ రంగంలో ఒక్క ఉత్తరాదిదళం మాత్రమే ఉయిజంగ్‌బూ — చున్‌చాన్ రోడ్డుపై అమెరికన్ సేన పురోగమనాన్ని తీవ్రంగా ప్రతిఘటిస్తున్నదట.

తమ ప్రధాన సైన్యాల సురక్షిత తిరోగమనానికి అనువుగా వెనుక విడిచివున్న ఉత్తరాది రక్షణదళాలు తీవ్రంగా ప్రతిఘటిస్తున్నప్పటికీ, మిత్రరాజ్యసేనలు పశ్చిమరంగంలో ఇమ్‌జిన్‌నదిని దాటినవనీ, తూర్పురంగంలో ఇన్‌జేను సమీపించినవని కొరియా యుద్ధరంగాల నుంచి వచ్చిన తాజావార్తలు తెలుపుతున్నవి.

మగవిడ్డ కడుపులో మరొక విడ్డ

సింగపూర్, మే 25—

యంగ్‌బర్గ్ మెమోరియల్ ఆసుపత్రి డాక్టర్ జార్జి ఇన్స్‌నెంట్ దగ్గరకు కడుపు నొప్పితో బాధ పడుతున్న ఒక ఏడాది వయస్సుగల అబ్బాయిని ఎవరో తీసుకు వచ్చారు. అబ్బాయికి శస్త్రచికిత్స చేసి చూస్తే, కడుపులో ఒకపౌను బరువుగల పసిపాప—మరణించి వుంది. అబ్బాయికూడా కడుపు బాధకు తట్టుకోలేక మరణించాడు.

కొరియాలో అమెరికన్ క్షత, నిహతుల సంఖ్య

142 వేలని బ్రాడ్లీ ప్రకటన

వాషింగ్టన్, మే 24— కొరియాలో అమెరికన్ క్షత, నిహతుల సంఖ్య మొత్తం 1,41,855 అని అమెరికా యుద్ధతంత్ర కార్యాలయాధ్యక్షుడు జనరల్ ఓమర్ బ్రాడ్లీ, జనరల్ మెకార్థర్ బర్తరఫ్‌పై సెనేట్ ఉప సంఘాలు జరుపుతున్న విచారణలో సాక్ష్యమిస్తూ నేడు విశదం చేశారు.

అమెరికన్ క్షత, నిహతుల సంఖ్య అధికారరీత్యా ప్రకటించబడినదానికంటె రెట్టింపుకు పైగానే వున్నదని ఇంతకుముందు సెనేటర్ స్టయిల్స్ బ్రిడ్జెస్ విలేకరులకు తెలియజేశారు.

శ్రీ సాంబమూర్తిగారికి కాయకల్ప చికిత్స

బెంగళూరు, మే 26— శ్రీ బులుసు సాంబమూర్తిగారు, మైసూరు కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు మాజీమంత్రి శ్రీ టి. సిద్ధలింగయ్య నంది పర్వతాల సమీపంలోని శ్రీ తపస్వీమహారాజ్ ఆశ్రమంలో గత సోమవారంనుంచి కాయకల్ప చికిత్స పొందుతున్నారని తెలుస్తున్నది.

లోగడ పండిత మదనమోహన్ మాలవ్యా ఈ తపస్వీ మహారాజ్‌వద్దనే కాయకల్ప చికిత్స పొందారు.

"మిత్రరాజ్యాల సమ్మతి లేకుండా కొరియాలో యుద్ధవిస్తరణకు అమెరికా పూనుకొనబోదు"

—జనరల్ లాటన్ కోలిన్స్ ప్రకటన

వాషింగ్టన్, మే 25—

కొరియా యుద్ధంలో పాల్గొంటున్న మిత్రరాజ్యాల ఆమోదం పొందకుండా తద్విస్తరణకు యునైటెడ్ స్టేట్స్ పూనుకొనబోదని అమెరికా సైనికశాఖాధ్యక్షుడు జనరల్ [illegible] కోలిన్స్ నేడు సెనేట్ సాయుధబలాల సమష్టి సంఘ సమావేశంలో పేర్కొన్నాడు.

యునైటెడ్ స్టేట్స్ తనకు తానై చర్య తీసుకోవడం ఫలితంగా తృతీయ ప్రపంచ సంగ్రామం సంభవించవచ్చునని, ప్రధాన మిత్రరాజ్యాల తోడ్పాటును కూడా కోల్పోవచ్చునని జనరల్ లాటన్ అన్నాడు.

ఈ సందర్భంలో ఆయన ఇంకా ఇలా అన్నాడు:

"మిత్రరాజ్య సమితి ఆధ్వర్యంలోనే కొరియాలో యుద్ధానికి పూనుకొన్నాము. ఈ యుద్ధం ఏ కారణంచేతనైనా విస్తరించబడే పక్షంలో, అది ఆ యుద్ధంలో పాల్గొంటున్న రాజ్యాల ఆమోదంపైనే జరగడం అవసరమని మేము ఆదినుంచి భావిస్తునే వున్నాము."

జనరల్ రిడ్జ్‌వేకు కొత్త ఆదేశాలు

కొరియాలో మిత్రరాజ్య సర్వసేనాని జనరల్ రిడ్జ్‌వేకు విస్పష్టమైన కొత్త ఆదేశాలు త్వరలో పంపబడగలవని కూడా జనరల్ లాటన్ కాలిన్స్ నేడు సెనేట్ సమష్టి విచారణ సంఘం ఎదుట సాక్ష్యమిస్తూ సూచించాడు.

15 వ సూత్రంలో సెలెక్ట్ కమిటీ సూచించిన మార్పు

దక్షిణాది పార్లమెంట్ సభ్యుల సంతృప్తి

న్యూఢిల్లీ, మే 25-రాజ్యాంగం సవరణ బిల్లుపై సెలెక్టు కమిటీ అందజేసిన నివేదికను గురించి లాబీ వర్గాలవారు చాలా ఆసక్తితో చర్చిస్తున్నారు. కమిటీ సూచించిన మార్పులను గురించి ఇంకా జాగ్రత్తగా పరిశీలిస్తే కాని, తమ అభిప్రాయాలను ప్రకటించజాలమని వీరు పేర్కొన్నారు.

అయితే, పార్లమెంటులోని దక్షిణాది సభ్యులు ఈ మార్పులపై వ్యాఖ్యానిస్తూ, 15 వ సూత్రంలోని అంశాలకు 29 (2) సూత్రంలోని అంశాలకు సమన్వయం కుదిరేటట్లు, సవరణను విస్తరింపచెయ్యడానికి జరిగిన నిర్ణయం తాము ప్రత్యేకంగా చేసిన కృషి ఫలితమేనని పేర్కొన్నారు. వీరు లోగడ ప్రధాని నెహ్రూ వద్దకు, హోంశాఖ మంత్రి రాజాజీ వద్దకు రాయబారం వెళ్లి ఈ విషయం చర్చించారు. సెలెక్ట్ కమిటీ సూచించిన సవరణకంటె ప్రస్తుతం ప్రభుత్వం ఏమీ చెయ్యజాలదని ఈ రాయబారం వెళ్లిన వారిలో ఒకరు వక్కాణించారు. రాజ్యాంగాన్ని అతిక్రమించకుండా చెయ్యాలంటే, సెలెక్టు కమిటీ సూచించిన మార్పు తప్ప మరొక మార్గాంతరంలేదని ప్రభుత్వం వీరికి తెలియజేసిందట కూడా.

పాక్ ప్రధానితో గులాం అబ్బాస్ చర్చలు

కరాచీ మే 24—ఆజాద్-కాశ్మీర్ స్వాతంత్ర్యోద్యమ నాయకుడు చౌదరీ గులామ్ అబ్బాస్ నేడు పాకిస్థాన్ ప్రధాని మిస్టర్ లియాకత్ ఆలీఖాన్‌తో సంప్రతింపులు జరిపాడు. ఈ సందర్భంలో వీ రుభయులు మిత్రరాజ్యసమితి తీర్మానం దృష్ట్యా కాశ్మీర్ పరిస్థితిని గురించి డాక్టర్ గ్రాహం రాకను గురించి చర్చించినట్లు తెలుస్తున్నది.

ఇండియా-పాకిస్తాన్‌లకు చెందవలసిన ఆస్తిపాస్తులు

పరిశీలించి తెలుపడానికి ఢిల్లీ సభలో నాలుగు ఉపసంఘాల నియామకం

న్యూఢిల్లీ, మే 26—

నిన్న ఇక్కడ ప్రారంభమైన ఇండో-పాకిస్తాన్ ఆర్థిక మహాసభ సమావేశంలో ఆర్థిక మహాసభ చర్చించదగిన విషయాల పరిశీలనకు నాలుగు ఉపసంఘాలు నెలకొల్పబడ్డాయి. ఈ ఉపసంఘాలు ఇరుపక్షాల కోరికలను, హక్కులను గురించిన వాదాలను పరిశీలించి మహాసభకు నేడు నివేదికలు అందజేస్తాయి. ఈ నివేదికలు సోమవారం సమావేశంలో చర్చించబడుతాయి.

భారత ప్రభుత్వం ఆర్థిక శాఖామంత్రి శ్రీ సి. డి. దేశముఖ్ నిన్నటి సమావేశంలో ప్రసంగిస్తూ, ఇండియా-పాకిస్తాన్‌ల మధ్య ఇంకా పరిష్కారం కాని ఆర్థిక సమస్యలు సముచితంగా పరిష్కరించబడవలసిన అవసరాన్ని గురించి నొక్కి చెప్పారు. ఈలాటి పరిష్కారాన్ని ఉభయదేశాల ప్రజలు హర్షిస్తారని ప్రతిఅంశమూ ప్రత్యేకంగా పరిశీలించి పరిష్కరించుకోదగినదైనా వాటన్నిటి మొత్తం పరిష్కారం విశాలదృష్టితోను, పరస్పర సామరస్యంతోను జరగాలని అన్నారు.

ఆయన పాకిస్తాన్ ప్రతినిధులకు స్వాగతం చెబుతూ, వివిధమైన హక్కులనుగురించి లెక్కలు కట్టడం, వివాదం వచ్చినచోట ఉభయదేశాలకు సమ్మతమైన ప్రణాళికను సిద్ధపరచడం, చేసుకున్న [illegible] ఈ మహాసభ చేయవలసి[illegible] ఆయన అన్నారు.

పాకిస్తాన్ ఆర్థికమంత్రి మిస్టర్ ఘులాం మహమ్మద్ శ్రీ దేశ్‌ముఖ్‌కు జవాబు చెబుతూ, మహాసభ విజయవంతంగా కొనసాగగలదని ఆశిస్తున్నాననీ, తను సంపూర్ణంగా సహకరిస్తానని అన్నారు.

రిజర్వుబ్యాంకికి చెందిన ఖాతా, దేశ విభజనకు సంబంధించిన విషయాలు, మూడో పార్టీకి చెల్లించవలసినవి, తక్కిన చెల్లింపులు—ఈ నాలుగు విషయాలపై సోమవారంనుంచి చర్చలు జరుగుతాయి.

భారత ప్రభుత్వం పక్షాన ఈ చర్చలో ఆర్థిక మంత్రి శ్రీ సి. డి. దేశ్‌ముఖ్, ఉపమంత్రి శ్రీ మహావీర్ త్యాగి, ఇండియా రిజర్వుబ్యాంకి గవర్నర్ శ్రీ రామారావు, ఆర్థికశాఖ కార్యదర్శి శ్రీ కె. జి. అంబే గాంవ్‌కర్, ఆహార, వ్యవసాయశాఖ కార్యదర్శి శ్రీ విష్ణుసహాయ్, పునరావాసశాఖ కార్యదర్శి శ్రీ దంతియాగ్, శ్రీ యుతులు ఎం. వి. రంగాచారి, ఆర్. కామత్, ఎ. ఎ. భట్టాచార్య సి. జె. [illegible] పాల్గొన్నారు.

చెన్నరాష్ట్రంలో ఎన్నికల సన్నాహాలు

డిసెంబరులో జరపడానికి ప్రభుత్వం ఏర్పాట్లు


మద్రాసు, మే 26— రాబోవు డిసెంబరు మాసంలో రాష్ట్రంలో ఎన్నికలు జరపడానికి తగు ఏర్పాట్లు చేయడంలో ప్రస్తుతం మద్రాసుప్రభుత్వం నిమగ్నమైవుంది.

ప్రతి 750 మంది వోటర్లకు ఒకటిచొప్పున మొత్తం రాష్ట్రంలో 40,000 పోలింగ్ బూతులు [illegible] వుంటుందని యిప్పటి అంచనాల ప్రకారం [illegible]

ప్రతి పోలింగ్ స్టేషన్‌లో స్త్రీ వోటర్ల నిమిత్తం ప్రత్యేకమైన ఏర్పాటు చేయవలసి వుంటుందా అనే విషయాన్ని ప్రస్తుతం ప్రభుత్వం పరిశీలిస్తున్నది. స్త్రీలు వోటుచేసే అన్ని చోట్లకు తగినంత మంది ఆడ పోలింగు ఆఫీసర్లు దొరకడం చాలా కష్టం. కాబట్టి ఈ సందర్భంలో కొన్ని చిక్కులు ఏర్పడే అవకాశంవుంది.

ఆసియాదేశాల విద్యార్థులకు న్యూజిలెండ్ సౌకర్యాలు

వెల్లింగ్‌టన్, మే 23-దక్షిణ ఆసియా, ఆగ్నేయ ఆసియా దేశాలకు చెందిన 50 మంది విద్యార్థులకు వచ్చే ఏడాది న్యూజిలెండ్ విద్యార్థి వేతనాలను ఇవ్వగలదని, న్యూజిలెండ్ విదేశాంగమంత్రి మిస్టర్ ఫ్రెడరిక్ డాయిజ్ నేడు ప్రకటించారు.



మాగాణిలోనే మహాక్షామం

గుప్పెడు రూపాయలు పట్టుకొని గిద్దెడు బియ్యంకోసం గుంటూరు పట్టణమంతా రెండుకోజులపాటు గాలించి, గాలించి వేసారిన ఒక ఇల్లాలు చించి పారవేసిన ఈ అయిదు రూపాయల నోటుముక్కలను ఒక పాఠకుడు "ఆంధ్రప్రభ" కార్యాలయానికి పంపించాడు.

సోవియట్ "అల్టిమేటమ్"

అట్లాంటిక్ సంధిని ఎజెండాలో చేర్చకపోతే అగ్రరాజ్య చతుష్టయ సభే అవసరంలేదని

పారిస్, మే 25—

అట్లాంటిక్ ఒడంబడికను గురించి కూడా అగ్రరాజ్య చతుష్టయ విదేశాంగ మంత్రుల సమావేశంలో చర్చించడానికి వీలుగా దానిని ఎజెండాలో చేర్చకపోతే అసలు సమావేశమే జరుగనక్కరలేదని రష్యా పాశ్చాత్యరాజ్యాలకు ఒక "అల్టిమేటమ్" ఇచ్చిందని బ్రిటిష్ ప్రతినిధి మిస్టర్ ఎర్నెస్ట్ డేవిస్ ప్రకటించాడు.

అగ్రరాజ్య చతుష్టయ విదేశాంగ మంత్రుల సమావేశానికి ఏకగ్రీవమైన ఎజెండాను తయారు చేయడానికి కృషిచేస్తున్న విదేశాంగ ఉపమంత్రుల 61 వ సమావేశంలో ఆంద్రీ గ్రోమికోచేసిన ఉపన్యాస సారాంశాన్ని వివరిస్తూ మిస్టర్ ఎర్నెస్ట్ డేవిస్ ఈ అంశాన్ని అట్లాంటిక్ ఒడంబడికను ఈ ఎజెండాలో చేర్చడమా మానడమా అన్న విషయంపైనే అగ్రరాజ్య చతుష్టయం విదేశాంగ ఉపమంత్రుల సమావేశంలో అభిప్రాయ భేదాలుకలవని ఆయన వివరించాడు.

గ్రోమికో తన వాదం విషయమై మామూలు ధోరణిలో పట్టుబట్టేటట్టయితే దానిని బట్టి, పారిస్ సంప్రతింపులలో సోవియట్ రష్యా మొదటినుంచీ దుశ్చింతతోనే పాల్గొన్నట్టు భావించవలసి వున్నదని ఆయన అన్నాడు. దీనినిబట్టి అంతర్జాతీయ సంబంధ బాంధవ్యాలను చక్కబరచడానికి ప్రయత్నించడం రష్యా అభిమతం కాదని, ఇటీవల రష్యా అనుసరించిన విధానాల ఫలితంగా అమలులోకి వచ్చిన పాశ్చాత్య రాజ్యాల రక్షణ ఏర్పాట్లను ధ్వంసం చెయ్యడమే దాని లక్ష్యమని స్పష్టపడగలదని కూడా ఆయన వివరించాడు.

గ్రోమికో చాలా కాలం మాట్లాడక ఊరుకుని, ఇప్పుడు అవలంబించిన వైఖరి తమకు ఎంతో ఆశాభంగం కలిగించిందని, ఇప్పుడు పరిస్థితి మరింత క్లిష్టమైందని ఆయన పేర్కొన్నాడు.

గ్రోమికో చెప్పిన దానినిబట్టి యుద్ధభయాన్ని గురించి, ఉద్రిక్త పరిస్థితి కారణాలను గురించి, ఆస్ట్రియా శాంతిసంధిని పూర్తి చేయడాన్ని గురించి జర్మనీ సమైక్యతను గురించి, ఇందుకు సంబంధించిన ఇతర ప్రశ్నలను గురించి చర్చించడానికి రష్యా ఇష్టపడడంలేదని స్పష్టమవుతున్నదని ఆయన వివరించాడు.

గ్రోమికో తన పట్టుదలను సడలించుకోని పక్షంలో అగ్రరాజ్య చతుష్టయం విదేశాంగ మంత్రుల సమావేశం జరుగగల అవకాశాలు ఏమీ లేవని ఇక్కడి పాశ్చాత్య రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

రేపు తిరిగి సమావేశం కారాదని ఈ ఉపమంత్రులు నిశ్చయించుకొన్నారు. తిరిగి సోమవారంనాడు వారి సమావేశం జరుగుతుంది.

పంటల పోటీలు

మద్రాసు, మే 26— పంటల పోటీలలో పాల్గొనే వ్యవసాయదార్ల పేర్లను రాష్ట్ర ప్రభుత్వాలు మే 20 వ తేదీనుంచి 15 రోజులపాటు నమోదు చేయాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించింది. ఇందువల్ల దాదాపు కోటి ఎకరాలలో అధికాహారోత్పత్తి చేయబడగలదని, దాదాపు ఐదు లక్షల టన్నుల ఆహారధాన్యాలు అదనంగా పండగలవని కేంద్ర ప్రభుత్వం భావిస్తున్నది.

చెన్నరాష్ట్రంలో లక్ష వ్యవసాయదార్ల పేర్లు నమోదుచేయబడగలవని తెలుస్తున్నది. పిరాక్లో ఒక ఎకరంలో అందరికంటె ఎక్కువపంట, మంచి పంట పండించిన రైతుకు ధనరూపంలో బహుమతి యివ్వబడుతుంది.

న్యూఢిల్లీ, మే 24—25 రూపాయల విలువకు మించిన పుస్తకాలు, డాక్యుమెంట్లు, రైల్వే రసీదులు మున్నగునవిగల వి. పి. లను విధిగా ఇన్‌ష్యూరు చేయాలనే నియమం నిర్బంధంగా పాటించవలసిన అవసరం లేదని భారత ప్రభుత్వం రహదార్లశాఖ నేడు ప్రకటించింది.

మహమ్మద్ అక్బర్ ఖాదిం మహాకవి అరెస్టు

సరిహద్దు గాంధీ అనుచరుడు

లాహోర్, మే 24—సరిహద్దు రాష్ట్రం మహాకవి మిస్టర్ మహమ్మద్ అక్బర్ ఖాదిం నేడు చార్సద్దాలో అరెస్టు చేయబడ్డాడు. పాకిస్తాన్ ప్రజారక్షణ నియమాలను ఉల్లంఘించి ఈయన ప్రభుత్వ పరిపాలన విధానాన్ని విమర్శించాడని ఆరోపించబడింది.

ఖుదై ఖిద్మత్‌గార్ ఉద్యమం తీవ్రంగావున్న రోజులలో మిస్టర్ ఖాదిం సరిహద్దు గాంధీ ఖాన్ అబ్దుల్ గఫార్‌ఖాన్ అనుచరుడు. తర్వాత ఈయన ముస్లింలీగులో చేరాడు.

బొంబాయి, మే 25— 19000 టన్నుల అమెరికన్ గోధుమతో రెండునౌకలు నిన్న బొంబాయి రేవుకు చేరినవి. సరుకు వెంటనే దిగుమతి చేయబడుతున్నది.

పార్ట్ 'సి' రాష్ట్రాలలో అడ్వయిజర్స్ కౌన్సిల్స్ నియామకం

బిల్లుపై పార్లమెంట్ చర్చ

న్యూఢిల్లీ, మే 25—పార్ట్ "సి" రాష్ట్రం బిల్లుపై ఇండియా పార్లమెంట్ నేడు చర్చ ప్రారంభించింది. కొన్ని పార్ట్ "సి" రాష్ట్రాలలో అడ్వయిజర్ల కౌన్సిల్స్‌ను నియమించడానికి, ఎన్నికలు జరిగిన తర్వాత హిమాచల్ ప్రదేశ్‌లోను, వింధ్య ప్రదేశ్‌లోను శాసనసభలను, మంత్రివర్గాలను నిర్మించడానికి ఈ బిల్లు ఉద్దేశించబడింది.

ఆయారాష్ట్రాల ప్రతినిధులతో సుదీర్ఘంగా సంప్రతింపులు జరిపిన పిమ్మట, ఈ బిల్లు రూపొందించబడిందని శ్రీ అయ్యంగార్ పేర్కొన్నారు. చిన్న రాష్ట్రమైన ఒక్క బిలాస్‌పూర్‌లో తప్ప, తక్కిన రాష్ట్రాలన్నిటిలోను అడ్వయిజర్ కౌన్సిల్స్‌ను నియమించాలని ఈ బిల్లు సూచిస్తున్నది. హిమాచల్ ప్రదేశ్‌లోను, వింధ్యప్రదేశ్‌లోను, శాసన సభలు, మంత్రివర్గాలు నిర్మించబడేవరకు, ఇక్కడ కూడా అడ్వయిజర్స్ కౌన్సిల్స్‌ను నియమించాలని నిర్దేశించబడింది.

కూర్గ్‌లో ఇదివరకే ఒక విధమైన లెజిస్లేటివ్ కౌన్సిల్‌వున్నది. దానిలో ప్రజలచే ఎన్నుకోబడిన ప్రతినిధులు, ఎన్నుకోబడనివారు కూడా వున్నారు.

తక్కిన రాష్ట్రాలలో పై చెప్పిన అడ్వయిజర్స్ కౌన్సిల్స్‌ను ప్రెసిడెంట్ నియమిస్తారు.

హిమాచల్ ప్రదేశ్‌లోను, వింధ్య ప్రదేశ్‌లోను కూడా, మంత్రి వర్గాలు శాసన సభకు బాధ్యత వహించాలని నిర్దేశించే నిమిత్తం విస్పష్టమైన ఒక నిబంధన వుండాలని కొందరు సభ్యులు కోరారు.

కాప్టెన్ అవదేశ్ ప్రతాప్‌సింగ్ (వింధ్య ప్రదేశ్) మాట్లాడుతూ, ఈ బిల్లు అభివృద్ధి నిరోధకంగావున్నదని, దీనిని సెలెక్టు కమిటీ పరిశీలనార్థం పంపాలని భారత దేశంలోని ప్రతి ప్రాంతంలోను బాధ్యతాయుత ప్రభుత్వాలను నెలకొల్పగలమన్న వాగ్దానాన్ని కాంగ్రెస్ ప్రభుత్వాలు విస్మరించినవని విమర్శించారు.

బిల్లును సెలెక్టు కమిటీ పరిశీలనార్థం పంపాలనే ప్రతిపాదనను శ్రీ దేశబంధు గుప్త ప్రతిపాదించారు. మిస్టర్ ఆర్. కె. సిధ్వా కూడా దీనిని ప్రతిపాదించారు.

శ్రీ ద్వివేది మాట్లాడుతుండగా సమావేశం రేపటికి వాయిదా పడింది.

ఇండియా-ఆఫ్గన్ విమానయానం

న్యూఢిల్లీ, మే 25—ఇండియా ఆఫ్ఘనిస్తాన్‌ల మధ్య విమానయానం ఏ మార్గంలో ఏర్పాటుచేయాలనే విషయమై సంప్రతింపులు జరుగుతున్నవని రహదార్లశాఖ మంత్రి మిస్టర్ రఫీ అహమద్ కిద్వాయ్ నేడు పార్లమెంటులో అన్నారు.

1951 మే 27 ఆదివారం
ఖర నామ సంవత్సర
వైశాఖ బహుళ సప్తమి
సప్తమి రా॥ 7-31 గంటలవరకు
ధనిష్ఠ నక్షత్రం రా॥ 8-20 గంటలవరకు
వర్జ్యం. రా॥ 3-18 నుంచి 4-51 గంటలవరకు

ఆంధ్రప్రభ

1951 మే 27, ఆదివారం

రెండు కన్నీటి చుక్కలు

చెన్నరాష్ట్రి ప్రభుత్వం ఇంచుమించు 2,600 రిలీఫ్‌షాపులను పెట్టిందని ఇండియా ఆహారమంత్రి శ్రీ కె. యం. మున్షీ మొన్న 22 వ తేదీని పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ వారి ఆహారోప సంఘంలో ప్రసంగిస్తూ చెప్పారు. మరికొంత ధాన్యంకోటా చేతికి అందగానే మద్రాసుప్రభుత్వం మరిన్ని రిలీఫ్ షాపులను ప్రారంభించగలదని కూడా చెప్పారు.

ఇంత పెద్ద రాష్ట్రానికి 2,600 రిలీఫ్ షాపులు ఏమూలకు? వాటి సంఖ్యను రెట్టింపు చేసినా, సరసమైన ధరలకు అందరికీ తిండిగింజలు అందడం కష్టమే కావచ్చు.

విశాఖ, శ్రీకాకుళం జిల్లాలలో తాము విశేషంగా రిలీఫ్ షాపులను పెట్టినట్టు ప్రభుత్వం చెబుతున్నది. కాని, ఆ జిల్లాలలో పర్యటన చేసి వచ్చిన సివిల్ సప్లయిస్ కమిషనర్ మొన్న స్వయంగా అచ్చుకున్నట్టు, అక్కడ కంట్రోల్ ధరలకు మూడు రెట్లకు బియ్యం అమ్మకం జరుగుతున్నది. రాయలసీమలో స్థితీ యింతే! పైగా, పెక్కుచోట్లనుంచి రిలీఫ్ షాపులకువచ్చిన సరుకు ప్రభుత్వోద్యోగులకే ఎక్కువగా దక్కుతున్నట్టు మాకు ఫిర్యాదులు చేరుతున్నవి.

తరుగుప్రాంతాలమాట అటుంచి, మిగులు ప్రాంతాలలోనూ తిండిగింజలందక ప్రజలు కటకట పడుతున్నట్టు వింటున్నాము. చీరాలలో బియ్యం బస్తా 110 రూపాయలకు అమ్ముతున్నదట. దొరికినంతవరకు సరకును ఊడ్చిపంపడం వల్ల కృష్ణాజిల్లాలో ఇన్‌ఫార్మల్ రేషనింగ్ అమలులోనున్న పట్టణాలు జూన్ రెండవవారంనుంచి అన్యప్రాంతాల నుంచి దిగుమతులపై ఆధారపడవలసి వస్తుందట.

తరతమ భేదాలతో అన్నిచోట్ల కూడా తిండిగింజలు అందడం రాను రాను ఎంత కష్టమైపోతున్నదో తెలియజెప్పడానికి ఈనాడు తొలి పుటలో మేము ప్రచురిస్తున్న చిత్రమే తిరుగులేని తార్కాణం.

గుంటూరులో బియ్యం కోసం రెండురోజులు తిరిగి, రెండురోజులు కూడా ఉత్తిచేతులతో వెనుకకు తిరిగి వెళ్ళవలసిరాగా, పెనవేసుకుని పెల్లుబికి వస్తున్న విషాదాగ్రహాలను, నిస్సహాయ నిస్పృహలను పట్టలేక, చేతిలోని అయిదు రూపాయల నోటును తనకు తెలియకుండానే ఒక యిల్లాలు ముక్కలుచేసి అక్కడే పారవేసి వెళ్ళిపోయింది. ఆ ముక్కలలో రెండింటిని యేరి ఒక పాఠకుడు మాకు పంపించాడు. వాటి ప్రతిరూపమే తొలి పుటలో మేము ప్రచురించిన చిత్రం.

ఆమె సామాన్య కుటుంబికురాలై వుండాలి, స్వయంగా అన్నిపనులను చక్కబెట్టుకొనవలసినదై వుంటాలి. లేకపోతే తానై బియ్యంఖరీదు చేసుకోడానికి బయల్దేరివుండదు. అట్టి యిల్లాలికి అయిదురూపాయలంటే అయిదు గవ్వలు కావు; అవి పంచప్రాణాలు! అయినా, అయిదురూపాయల నోటును ముక్కలుచేసి పారవేసి వెళ్ళినదంటే, ఆమె ప్రాణం ఎంతగా విసిగివుండాలి! మనస్సు ఎంతగా వ్యథచెంది వుండాలి! గుండె ఎంతగా తరుక్కుపోయి వుంటాలి!!

మారుపేరిన రెండు కరెన్సీనోటు ముక్కలను రెండు కన్నీటిచుక్కలుగా మేము భావిస్తున్నాము. ఇక్కడి భావమే మన ప్రభుత్వానికి కలగకపోతే, మన రాష్ట్రాన్ని ఎదుర్కొంటున్న ఆహారసమస్యకు పరిష్కారం లేదు.

చైనానుంచి మరొక 4లక్షలటన్నులబియ్యం

ఒడంబడిక కుదిరినట్టు శ్రీ మున్షీ ధ్రువీకరణ

న్యూఢిల్లీ, మే 26—లోగడ చేసుకున్న ఒడంబడిక కింద 50,000 టన్నులు కాక మరొక నాలుగు లక్షల టన్నుల బియ్యం సప్లయికి చైనాతో ఒడంబడిక కుదిరిందని నేడు పార్లమెంటులో ఆహారశాఖ మంత్రి శ్రీ కె. యం. మున్షీ వ్యవహరిచారు

"ఆహారధాన్యాలకు బదులుగా ఇండియా జనుము, రబ్బరు వైరు పంపాలని చైనా కోరడంవల్ల రాయబారాలకు ఏమైనా అంతరాయం కలిగిందా?" అని శ్రీ కామత్ ప్రశ్నించగా, అలాంటి కోరికలు చైనా కోరిఉంటుందని తాము భావించడంలేదనీ, ఈ సందర్భంలో తమకెట్టి సమాచారం చేరలేదనీ శ్రీ మున్షీ చెప్పారు.

చైనా బియ్యం చౌకగా అమ్మగలుగుతున్నారట

చైనాబియ్యం ఢిల్లీలో మణుగు 15 రు 17-8-0ల చొప్పున అమ్మబడుతున్నాయనీ, ఇండియాలోని యు. పి. పంజాబ్‌వంటి రాష్ట్రాలనుంచి వచ్చే బియ్యంకంటె చైనా బియ్యం ధర తక్కువేననీ, కాని ఒరిస్సా, మధ్యప్రదేశ్ లనుంచి వచ్చే బియ్యం మాత్రం చైనా బియ్యంకంటె హెచ్చు ధరకు అమ్మబడ్డంలేదనీ డిప్యూటీ మంత్రి శ్రీయం. తిరుమలరావుగారు ఒక ప్రశ్నకు సమాధానం చెప్పారు.

ఇతర దేశాలనుంచి దిగుమతిచేసుకోబడిన ముతక బియ్యానికి ఢిల్లీలో ప్రభుత్వం సబ్సిడీ యివ్వడం మూలంగా చైనా బియ్యం యింత తక్కువ ధరకు యివ్వడానికి వీలవుతున్నదన్నారు. ఇప్పటికి 42,000 టన్నుల చైనాబియ్యం ఇండియాకు చేరిందనీ, మరొక రెండులక్షల టన్నులు రాగలదని భావిస్తున్నామని చెప్పారు.

రష్యన్ ధాన్యాల ధరల విషయంలో సంభాషణలు జరుగుతున్నాయనీ మార్చి ఏప్రిల్ నెలలో పాకిస్తాన్ ధాన్యం అనుకున్న ప్రకారం చేరిందనీ, మరొక 28,000టన్నుల పాకిస్థాన్ ధాన్యం త్వరలో చేరగలదని భావిస్తున్నామనీ అన్నారు.

కూచ్‌బిహార్‌లో ఆహారపరిస్థితి

కూచ్‌బిహార్‌లో ఆహారపరిస్థితిలో స్పష్టమైన అభివృద్ధి కలిగినదని ఆహార మంత్రి శ్రీ మున్షీ పార్లమెంటులో ఒక ప్రశ్నకు జవాబు చెప్పారు అప్పట్ల క్రిందటి 20,000 టన్నుల ధాన్యం విల్వ వుండగా ఇప్పుడు 1,06,000 టన్నుల విల్వ వుందనీ, పంపకం కేంద్రాలు కూడా 43 నుంచి 70 కి పెంచబడినాయనీ చెప్పారు. ఇటీవలి కాల్పులను గురించి కూచ్‌బిహార్ డివిజనల్ కమిషనర్ నివేదిక యింకా తమకు చేరలేదన్నారు.

ఈ ఏడాది జనవరి 1 వ తేదీనుంచి మే 15 వ తేదీవరకు 13,92,000 టన్నుల ఆహారధాన్యాలు ఇండియాకు దిగుమతి చేసుకోబడినవనీ, ఈ ధాన్యం సప్లయిచేసినదేశాలలో అమెరికా, కెనడా, ఆర్జెంటినా, ఆస్ట్రేలియా, బర్మా, ఈజిప్టు, చీనా, థాయ్‌లాండ్, ఉరుగ్వేదేశాలు కలవనీ శ్రీ తిరుమలరావుగారు చెప్పారు.

ఇండియాకు ఆహార ధాన్యాల సహాయం బిల్లు

కాంగ్రెస్ ఉభయ సభలు విడివిడిగా ఆమోదించిన బిల్లులను సమన్వయపరచడానికి కృషి

వాషింగ్‌టన్, మే 25—ఇండియాకు ఆహార ధాన్యాల సహాయం చెయ్యడానికి అమెరికా కాంగ్రెస్ ఆమోదించిన రెండు బిల్లులలోగల తేడాలను కాంగ్రెస్ ఉభయ సభలకు ప్రాతినిధ్యం వహించే ఒక సంయుక్త సంఘం పరిశీలించగలదు.

ఈ అప్పుకు మింజుమరె ఇండియా కొంతవరకు మోనాజైట్, మాంగనీస్ వగైరా యుద్ధావసర వస్తువులను పంపించాలని ఎనిమిది రోజుల క్రితం సెనెట్ ఆమోదించిన తీర్మానంలో పేర్కొనబడింది

ఈ షరతును ఈ క్లాజులో చేర్చడం వల్ల ఆహార సహాయ కార్యక్రమం అంతా తారుమారు కాగలదని, యాటంబాంబుల తయారీకి పనికి వచ్చే వస్తువులను ఎగుమతి చేయడానికి ఇండియా ప్రధాని నిరాకరించడమే ఇందుకు కారణమని ఈ బిల్లును సమర్థిస్తున్నవారు చెబుతున్నారు.

అసలు మోనాజైట్ వగైరా యుద్ధావసర వస్తువులను ఇండియా ఎంపిటీరాలనే షరతును చేర్చడానికి ప్రతినిధుల సభ నిరాకరించిన సంగతి పాఠకులకు విదితమే.

ఇప్పుడు ఈ రెండు బిల్లులలోగల తేడాలను కాంగ్రెస్ ఉభయసభల ప్రతినిధులతో కూడిన ఒక ఉపసంఘం చర్చించి, మరొక కొత్త తీర్మానాన్ని రచించి ఉభయ సభల ఆమోదానికి వచ్చేవారం ప్రతిపాదించగలదని అభిజ్ఞవర్గాలనుంచి తెలుస్తున్నది.

కొత్త బిల్లులో సెనేట్ సూచించిన మోనాజైట్ క్లాజు తొలగింపబడగలదని కాంగ్రెస్‌లోని డెమోక్రటిక్ సభ్యులు భావిస్తున్నారు.

ఎన్నికల బిల్లులో మరికొన్ని క్లాజుల ఆమోదం

న్యూఢిల్లీ, మే 25—పార్లమెంటు సభ్యులకు, న్యాయశాఖామంత్రి డాక్టర్ అంబేద్కర్‌కు మధ్య సమాధానం కుదిరిన ఎన్నికల బిల్లులోని క్లాజులచర్చ నేడు పార్లమెంటులో ఒక గంటలో పూర్తిచేయబడింది మరికొన్ని క్లాజులపై చర్చ వాయిదా పడింది

తర్వాత కొన్ని పార్టు "సి" రాష్ట్రాలలో సలహాదారుల సంఘాలను నియమించడానికి వీలుగా ప్రభుత్వం ప్రతిపాదించిన బిల్లు చర్చకు తీసుకోబడింది. ఈ బిల్లు ప్రకారం ఎన్నికల పిమ్మట హిమాచల ప్రదేశ్, వింధ్యప్రదేశ్ రాష్ట్రాలలో శాసనసభలను, మంత్రివర్గాలను కూడా ఏర్పరచే వీలుంది ఈలోగా ప్రెసిడెంట్ సలహాదారుల సంఘాలను నియమించవచ్చునని పేర్కొనబడింది

మద్రాసు, మే 25—లంకలో ప్రవేశించడంలో భారతీయ యాత్రికులకు కలుగుతున్న ఇబ్బందులు తొలగించడానికి ప్రయత్నిస్తానని లంక మంత్రి మిస్టర్ ఎ. ఇ. గుణసింహ "ఆంధ్రప్రభ" విలేకరితో నేడు అన్నారు.

సెలెక్ట్ కమిటీలోని కొందరు సభ్యుల భిన్నాభిప్రాయాలు

రాజ్యాంగం సవరణ బిల్లులోని అంశాలపై

న్యూఢిల్లీ, మే 25—రాజ్యాంగం సవరణ బిల్లుపై సెలెక్ట్ కమిటీ తన నివేదికను అందజేసిన సందర్భంలో కింద పేర్కొనబడిన సభ్యులు, భిన్నాభిప్రాయాలను ప్రకటించారు

శ్రీమతి సుమ్మిడిదల దుర్గాబాయమ్మగారు తన అభిప్రాయ భేదాలను ప్రకటిస్తూ కింది విధంగా పేర్కొన్నారు.

"వాక్స్వతంత్ర్యాన్ని పరిమితం చేసే విషయంలో, శాసన నిర్మాణాధికారాన్ని పార్లమెంట్‌కు అప్పగిస్తేనే మంచిదని తోస్తున్నది. పై పెచ్చు, విదేశాలతో మనకు గల మైత్రికి భంగం కలగకుండా వుండే నిమిత్తం ప్రస్తుతం ఈ వాక్స్వతంత్ర్యం పరిమితం చెయ్యబడుతున్నందువల్లనేమి, ఈ విషయం పార్లమెంట్‌కు సంబంధించింది అయినందువల్లనేమి, ఈ శాసన నిర్మాణాధికారాన్ని పూర్తిగా పార్లమెంట్‌కు అప్పగిస్తేనే పోతుంది.

"రాష్ట్రశాసన సభలు ఈ అధికారాన్ని దుర్వినియోగం చేసే అవకాశమున్నదని కూడా చాలా విమర్శలు బయలుదేరినందువల్ల, పై చెప్పిన విధంగా చెయ్యడమే ఉత్తమంగా కనిపిస్తున్నది."

పండిట్ హృదయనాథ్ కుంజ్రూ తన అభిప్రాయ భేదాలను ఇలా వివరించారు:—

"ఈ సవరణలను ఎందుకు ప్రవేశ పెట్టాలో సహేతుకంగా నిరూపించి ప్రభుత్వం ఒప్పించలేకపోతున్నది. రాజ్యాంగం అమలులోకివచ్చి 16 నెలలు మాత్రమే అయింది. త్వరలో ఎన్నికలు జరుగబోతున్నాయి. అయినా పార్లమెంట్ ద్వారా రాజ్యాంగాన్ని వెంటనే సవరించచెయ్యాలని ప్రయత్నిస్తున్నారు.

"కోర్టుల తీర్పుల మూలంగా ఏయే శాసనాలు చెల్లకుండా పోయినాయో, వేటిని తిరిగి పునరుద్ధరించాలని ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదో వివరించవలసిందని ఎన్నిసార్లు కోరినా, ప్రభుత్వం మాకు ఆ భోగట్టాను అందజెయ్యలేక పోవడం చాలా శోచనీయమైన విషయం.

బ్రిటిష్ ప్రభువులు కూడా ఎన్నడు చెలాయించి ఎరుగని విశేషాధికారాలను మన ప్రభుత్వం ఎందుకు గైకొనవలసివస్తున్నది? ఇప్పుడు పునరుద్ధరించబడే శాసనాలు వెనుకటి తేదీలనుంచి అమలులోకి రాగలవని పేర్కొనబడింది. కాని, ఈ శాసనాలు రద్దయివున్న కాలంలో, వాటికి విరుద్ధంగా ప్రవర్తించారనే ఆరోపణపై ఎవరినీ శిక్షించకూడదు.

"15 వ సూత్రం విషయంలో వెనకబడ్డవర్గాలంటే ఎవరో కేంద్రప్రభుత్వం విస్పష్టంగా నిర్వచించాలి. ఈ సందర్భంలో దేశం మొత్తంపై ఒకేపద్ధతి అవలంబించబడాలి."

డాక్టర్ ముఖర్జీ భిన్నాభిప్రాయాలను ప్రకటిస్తూ ఇలా పేర్కొన్నారు:—

"వాక్స్వతంత్ర్యంపై మరింతగా విధి నిషేధాలు ఏల విధించవలసివచ్చిందో తెలియడంలేదు. అయితే ఈ నిషేధాలను విధించే శాసననిర్మాణాధికారం పార్లమెంటుకు మాత్రమే వుండాలని శ్రీమతి దుర్గాబాయమ్మగారు ప్రకటించిన అభిప్రాయంతో నేను ఏకీభవిస్తున్నాను.

"రాజ్యాంగాన్ని మారుస్తున్న పద్ధతిచూస్తే, రాజ్యాంగంలో గల పవిత్రతను వీరు పాటించడం లేదనిపిస్తున్నది. ఏ శాసనాలను పునరుద్ధరించడానికి ఈ బిల్లును ప్రవేశపెట్టారో చెప్పమంటే మాకుచెప్పలేదు, అభివృద్ధి నిరోధకంగా వున్న శాసనాలను ప్రాథమిక స్వత్వాల దృష్ట్యా మార్చడమో, రద్దుచెయ్యడమో జరగడానికి మారుగా ఆ శాసనాలనే అంటిపెట్టుకొని వాటికి అనుగుణంగా మనప్రాథమిక స్వత్వాలనే మార్చుకొనడం విడ్డూరంగా వున్నది.

"వాక్స్వతంత్ర్యం విషయంలో "విధి నిషేధాలు" అన్న మాటను "సమంజసమైన విధి నిషేధం" అని మార్చడం వల్ల సూత్రంలో చాలా పెద్ద మార్పే కలిగింది ఏమైనా పునరుద్ధరించబడిన శాసనాలు వెనుకటి తేదీలనుంచి అమలులోకి వస్తాయని నిర్దేశించి నందువల్ల ప్రభుత్వానికి విశేషాధికారాలు కలుగుతాయి. ఇవి దుర్వినియోగం చెయ్యబడే ప్రమాదమున్నది.

కమిటీలోని ముస్లిము సభ్యులు ప్రొఫెసర్ కె. టి. షా, సర్దార్ హుకుమ్‌సింగ్, మిస్టర్ నజీరుద్దీన్ అహమ్మద్-సంయుక్తంగాను, వేర్వేరుగాను కూడా భిన్నాభిప్రాయాలను ప్రకటించారు.

రాజ్యాంగాన్ని అమలుపరచి ఎక్కువ కాలం కాలేదని, దానిని సవరించడానికి ఈ పార్లమెంట్‌కు అధికారం లేదని అన్నారు. ఏయే శాసనాలను పునరుద్ధరించడానికి ఈ బిల్లు ప్రవేశ పెట్టబడిందో ప్రభుత్వం తెలియజెయ్యలేదని వీరు కూడా పేర్కొన్నారు.

అసమర్థనీయం

మద్రాసు, మే 25—రాజ్యాంగాన్ని సవరించడానికి ఇది సమయం కాదని, ఇది అనవసరమని దక్షిణ భారత జర్నలిస్టుల ఫెడరేషన్ కార్యవర్గం నేడు తీర్మానించింది.

(6 వ పేజీ తరువాయి)

ఇండియా విదేశాంగశాఖ సెక్రటరీ-జనరల్ సర్ గిరిజాశంకర్ బాజ్‌పాయ్‌ని కలుసుకొన్నారు. వీరు బహుశా ఆంగ్లో-పర్షియన్ పెట్రోల్ వివాదాన్ని గురించే ఇష్టాగోష్ఠి జరిపివుంటారని భావించబడుతున్నది.

పర్షియన్ పెట్రోల్ సప్లయి ఆపివేయబడగల పక్షంలో మును ముందుగా ఇండియా ఆస్ట్రేలియా, తూర్పు ఆఫ్రికా దేశాలు, బ్రిటిష్ నౌకాశాఖ గట్టిగా దెబ్బతినగలవని ప్రస్తుతం ప్రెసిడెంట్ ట్రూమన్‌కు పెట్రోల్ సమస్యలపై సలహాదారుగా పనిచేస్తున్న మిస్టర్ వాల్టర్ లెవీ తెలియజేశారు

పర్షియన్ పెట్రోల్ వివాదం రాయబారాలద్వారానే తప్పక పరిష్కారం కావలసివున్నదనీ, అలాగి జరగనినాడు పశ్చాత్య ఆర్థికపతనం తథ్యమనీ కాలిఫోర్నియా స్టాండర్డ్ ఆయిల్ కంపెనీ అధ్యక్షుడు మిస్టర్ రాల్ఫ్ రాలిన్ పేర్కొన్నట్టు ఒక కాన్ఫరెన్సు వార్త తెల్పుతున్నది.

రష్యాతో ఒడంబడికేమీ లేదు అబద్ధమట

పర్షియా పెట్రోల్ ఉత్పత్తి అభివృద్ధికై పర్షియన్ ప్రభుత్వానికీ, రష్యా సమస్య ఒడంబడిక జరిగినట్టు వెలువడుతున్న వార్తలు పూర్తిగా నిరాధారమైనవని నేడు టెహరాన్‌లోని అధికారవర్గాలవారు ఖండించారు.

చెన్నపురిలో చేనేతవారి సత్యాగ్రహం

41 వ రోజు వివరాలు

మద్రాస్, మే 26—ఈరోజు సెక్రెటేరియట్ ముందు సత్యాగ్రహం చేయటానికై దాకలిపేట, సైనాపేట, మైలాపూర్, ట్రిప్లికేన్ చేనేత సత్యాగ్రహ శిబిరములనుంచి ఎనిమిది దళములుగా బయలుదేరివెళ్ళిన 123మంది చేనేతవారునగరంలోని ఎయిప్రాంతాలలో అరెస్టు చేయబడి, పోలీసు లాకప్‌లో వుంచబడినారు.

దాకలిపేటలో 11 మంది, సెంట్రల్ స్టేషన్‌వద్ద 35 మంది, కోడంబాకం హైరోడ్డులో 15 మంది, డైరెక్టర్ ఆఫ్ కంట్రోల్డు కమోడిటీస్ కార్యాలయం ముందు 14 మంది సెక్రెటేరియట్‌వద్ద 24 గురు, మైలాపూర్‌లో 11 మంది, ట్రిప్లికేన్‌లో 13 గురు అరెస్టు గావించబడినారు.

నిన్న అరెస్టు చేయబడిన 115 మంది రాత్రి తొమ్మిది గంటలకు విడుదల చేయబడ్డారు.

జపాన్ శాంతిసంధి

రష్యా వాదానికి చైనా సమర్థన

పారిస్, మే 25—జపాన్ శాంతిసంధికి సంబంధించి సంతవరకు రష్యా విధానాన్ని పూర్తిగా సమర్థిస్తూ చైనా విదేశాంగమంత్రి మిస్టర్ చౌ-ఎన్-లై పెకింగ్‌లోని రష్యా రాయబారికి ఒక లేఖను అందచేసినట్టు పెకింగ్ రేడియో ప్రకటించింది.

ప్రజాపార్టీని ప్రోత్సహించే కాంగ్రెసువాదుల చర్యపట్ల నిరసన

పశ్చిమ కృష్ణా కాంగ్రెస్ కార్యవర్గం తీర్మానం

విజయవాడ, మే 24—పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెసు కార్యవర్గం ఆదివారం శ్రీ పేట బాపయ్యగారి అధ్యక్షతను సమావేశమై క్రింది తీర్మానాలను ఏకగ్రీవంగా అంగీకరించింది:

పశ్చిమ కృష్ణాజిల్లాలో మెరక ప్రాంతమైన నందిగామ తిరువూరు. నూజివీడు తాలూకాలలోను గన్నవరం, విజయవాడ తాలూకాలలోని కొంత భాగంలోను ధాన్యం సేకరించకుండా వదలివేయుటచే ఆ ప్రాంతాల ఆహారధాన్యాలు పూర్తిగా బ్లాకుమార్కెట్టులో సరిహద్దున గల గుంటూరు జిల్లాకు రవాణా అయిపోయి స్థానిక ఆహారకొరత యేర్పడినందున ప్రతి గ్రామంలోను రిలీఫుషాపులు పెట్టించడం అత్యవసరమని కృష్ణాజిల్లా కలెక్టరును కోరారు. డెల్టా గ్రామాలలో కూడా వ్యవసాయకులు కానివారి నిమిత్తం రిలీఫ్‌షాపులు తెరవాలన్నారు.

అధికారులు సేకరించిన ధాన్యంలోనుంచి ఈ జిల్లాకు కావలసిన మొత్తం మినహాయించి అదనపు ధాన్యం మాత్రమే యితర చోట్లకు పంపాలని కోరారు

ఆహార ధాన్యాలు దొంగ రవాణా చేసేవారిని, కంట్రోలు రేట్లకు మించి అమ్మేవారిని కఠినంగా శిక్షించాలనీ, ఈ విషయంలో ప్రజలు ప్రభుత్వంతో పూర్తిగా సహకరించాలనీ విజ్ఞప్తి చేశారు.

జిల్లాలో కాంగ్రెస్ అధికార పదవులలోగల కొందరు ప్రజాపార్టీ తరఫున జరుగు బహిరంగ సభలలో పాల్గొంటూ ఆ పార్టీకి డబ్బు కూడా వసూలు చేస్తున్నట్టు తెలుస్తున్నందున కాంగ్రెస్ ప్రతిష్ఠకు భంగం కలిగించడమే వారి ఉద్దేశ్యమయినట్లు నమ్ముతూ వారి చర్యను నిరసించారు.

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సేవాదళాన్ని ఇతోధికంగా ప్రోత్సహించి సుసంఘటిత మొనరించవలసినదిగా ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కార్యవర్గం వారిని కోరుతూ తీర్మానించారు.

ఇనుం వర్తకుల అరెస్టు

నాలుగు టన్నుల ఇనుం స్వాధీనం

విజయవాడ, మే 24—జగ్గయ్యపేట ఇనుం వర్తకుడు మోటమర్రి వెంకటప్పయ్యను బ్లాక్ మార్కెట్టు నిర్మూలనశాఖ సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎ. గంగారావుగారు యినుము బ్లాకుమార్కెట్టు చేస్తున్న ఆరోపణపై అరెస్టు చేశారు. అతని యింటిలోవున్న రెండు టన్నుల ఇనుం స్వాధీనం చేసుకున్నారు.

విజయవాడలో ఇనుము బ్లాక్‌మార్కెట్టు చేస్తున్నాడనే ఆరోపణపై వీరమాచనేని వెంకటనారాయణ అనే వర్తకుని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఇ రామచంద్రరావుగారు, సబ్‌ఇన్‌స్పెక్టరు గంగారావుగార్లు అరెస్టు చేశారు. సుమారు రెండు టన్నుల ఇనుప చువ్వలు దొరికాయట.

పశ్చిమ గోదావరిజిల్లా తణుకు తాలూకా పత్రికా రచయితల సంఘం నిర్మాణ సందర్భంలో రేలంగిలో జూన్ ఒకటవతేదీ సాయంత్రం 4 గంటలకు సమావేశం జరుగుతుంది.

దొంగరవాణా పట్టుకున్న సప్లయి ఆఫీసరుపై దౌర్జన్యం

గుత్తెనదీవి మున్సబు, కరణాల సస్పెన్షన్

అమలాపురం, మే 25—ఇక్కడకు 20 మైళ్ళ దూరంలోగల గుత్తెనదీవి గ్రామంనుంచి విశాఖ జిల్లాకు కొన్ని బస్తాల ధాన్యం, 2800 రూపాయల విలువగల బంగారం ముప్పగు యితర సొమ్ములు, 1946 నుంచి ఇప్పటివరకు జరిగిన దొంగ రవాణా వివరాలను తెలిపే రికార్డులతో సహా ఒక పడవ విశాఖ జిల్లాకు వెళ్ళుతుండగా బలెండ్ పోలవరం ఫిర్కా సప్లయి ఆఫీసర్ శ్రీ సత్యనారాయణమూర్తిగారు ఆపడవను పట్టుకోడానికి ప్రయత్నించినందుకుగాను గుత్తెనదీవి గ్రామస్థులు కొందరు ఆయనను కొట్టి ఆ గ్రామ మున్సబు యింటిలో నాలుగు రోజులవరకు అక్రమంగా నిర్బంధించడమేగాక, ఒకరిపేర రు 500 లకు ప్రోనోటు కూడా వ్రాయించుకున్నట్టుయిచ్చట అధికారరీత్యా తెలిసింది.

ఈ సంఘటనను గురించి సప్లయి ఆఫీసరుదగ్గర నుంచి విన్న పాయంత్రం రిపోర్టు వచ్చినంతనే అమలాపురం రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ నీరభద్రరావుగారు హుటాహుటిని ముమ్మిడివరం వెళ్ళి పోలీసులవద్ద కేసు రిజష్టరు చేశారు. ఈ దౌర్జన్యంతో సంబంధం వున్నదనే అనుమానంపై గుత్తెనదీవి గ్రామమున్సబు, కరణాలను ఉద్యోగం నుంచి సస్పెండుచేసి పోలీసులకు అప్పగించారు దర్యాప్తు జరుగుతున్నది. (మ వి)

గన్నవరం విమానాశ్రయం పునరుద్ధరణ

రహదార్ల శాఖామంత్రి కిద్వాయ్‌కి విజ్ఞప్తి

విజయవాడ, మే 24—విజయవాడ మునిసిపల్ చెయిర్మన్ డాక్టర్ టి. వి. యస్. చలపతిరావుగారు భారత ప్రభుత్వ రహదార్ల శాఖామంత్రి శ్రీ రఫీ అహ్మద్ కిద్వాయ్‌కి గన్నవరం విమానాశ్రయాన్ని పౌర విమానయానానికి పునరుద్ధరించవలసిందిగా కోరుతూ లేఖ వ్రాశారు ఇటీవల డక్కన్ ఎయిర్‌వేస్‌ను జాతీయంచేసినందువల్ల ఆంధ్రదేశానికి కేంద్రస్థానమైన విజయవాడను ఢిల్లీ మద్రాసు, కలకత్తా మద్రాసు లైనులలో స్టేషనుగా ఏర్పాటు చేయవలసిందిగా కోరారు.

ఆంధ్రప్రజాపార్టీ కార్యాలయంకూడా ఈ విధమైన విజ్ఞప్తినే చేస్తూ మెమోరాండం పంపింది.

కాంగ్రెసుకు అల్లూరి బాపినీడుగారి రాజీనామా

ఏలూరు, మే 24—ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కమిటీ సభ్యులు, కాంగ్రెసు లెజిస్లేటరు, శ్రీ అల్లూరి బాపినీడుగారు తమ కాంగ్రెసు సభ్యత్వాలకు రాజీనామా ఇస్తూ కాంగ్రెసు అధ్యక్షులు బాబూ పురుషోత్తమదాస్ టాండన్‌కు లేఖ వ్రాసినట్లు రూఢిగా తెలియవచ్చినది.

బుల్‌డాగ్ ట్రాక్టర్ల ప్రదర్శనం

విజయవాడ, మే 24—గుంటూరు జిల్లాలోని ఒంగోలు, టంగుటూరు, సూరారెడ్డి పాలెంలలో "లాన్‌జ్ బుల్‌డాగ్ ట్రాక్టరు" ప్రదర్శనాలుజరిగాయి పోపూరి సన్స్ డైరెక్టరు శ్రీ పి. యస్. యన్. మూర్తి, హిందూస్థాన్ ఎలెక్ట్రిక్ కంపెనీ మేనేజర్ శ్రీ అనంతకృష్ణన్‌ల యాజమాన్యాన ప్రదర్శనాలు జరుపబడినాయి. ఈ ట్రాక్టర్లలోగలవిశిష్టతను శ్రీ మూర్తిగారు విశదీకరించారు. చుట్టువట్ల గల గ్రామాలనుంచి రైతులు దాళానుండి ప్రదర్శనాలను చూడ్డానికి వచ్చారు.

ఉనికిలి ఆసుపత్రి భవనం ప్రారంభోత్సవం

ఉనికిలి, మే 19—కైకలూరు తాలూకా ఉనికిలి గ్రామంలో పదివేల రూపాయలకుపైగా వ్యయపరచి శ్రీమతి చింతపల్లి అన్నపూర్ణమ్మగారు ధర్మంగా కట్టించిన నూతన ఆసుపత్రి భవనం కృష్ణా జిల్లాబోర్డు ఉపాధ్యక్షుడు శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్యగారిచే తెరువబడినది. ఈ సందర్భంలో శ్రీ కానూరి చినవెంకటదాసయ్యగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగినది. శ్రీ పామిరెడ్డి వెంకటసుబ్బారావు రెడ్డిగారు అన్నపూర్ణమ్మగారి దాతృత్వాన్ని ప్రశంసిస్తూ ప్రజల ఆరోగ్యరక్షణకై రాష్ట్రప్రభుత్వం, స్థానిక సంస్థలు ఎక్కువ శ్రద్ధ తీసుకొనవలసిన ఆవసరం కలదని చెప్పారు.

కమ్యూనల్ జి. ఓ. బదులు కొత్త నిబంధన

శ్రీ భక్తవత్సలం వివరణ

మద్రాసు, మే 26—భారతరాజ్యాంగం 15 వ సూత్రానికి ఇండియా పార్లమెంటు చేసే సవరణల ఆధారంగా మద్రాసు ప్రభుత్వంవారు కమ్యూనల్ జి ఓ బదులు కొత్త నిబంధనవొకటి అమలుపరచనున్నారని. ఈ విషయమై ఆలోచనలు జరపడం నిమిత్తం జూన్ 11 వ తేదీన మద్రాసు మంత్రివర్గం సమావేశమౌతున్నదని మంత్రి శ్రీ ఎమ్ భక్తవత్సలం నేడు పత్రికా విలేకరులకు ఒక ఇంటర్వ్యూలో వెల్లడించారు సెలెక్టుకమిటీచేసినమార్పుల వల్ల కమ్యూనల్ జి. ఓ తిరిగి అమలు కాజాలదన్నారు. అయితే ఈ మార్పులవల్ల మద్రాసు ప్రభుత్వం ఆశయం మరికొంత నెరవేరింపవచ్చునని చెప్పక తప్పదన్నారు.

మద్రాసు మంత్రులు

మద్రాసు, మే 25—మద్రాసు ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ టి ఎస్. ఎస్. రాజన్ మే 28 న తిరుచిరపల్లి వెళతారు అక్కడ మే 31 వ తార్కియా లేబరేటరీ బ్లాకుకు, సీతాలక్ష్మి-రామస్వామి కాలేజీకి శంకుస్థాపన చేస్తారు ముసుంగపేట, తిరువెంగమలై సందర్శించి జూన్ తొమ్మిదిన మద్రాసుకు తిరిగివస్తారు.

పబ్లిక్ వర్క్సుశాఖామంత్రి శ్రీ ఎమ్ భక్తవత్సలం మెట్టుపాలయంనుంచి ఈ వుదయం వ్యవసాయ శాఖామంత్రి శ్రీ ఎ. బి షెట్టి తిరుచిరపల్లినుంచి ఈ సాయంకాలం వచ్చారు.

ఆహార శాఖామంత్రి మిస్టర్ జె. ఎల్. పి. రోచ్ విక్టోరియా బెంగుళూరునుంచి ఈ వుదయమే వచ్చి స్వంతపనిపై కొలంబో వెళ్ళారు.

ముఖ్యమంత్రి శ్రీ పి. ఎస్. కుమారస్వామిరాజా మే 28 న రాజపాలయంనుంచి వస్తారు.

గ్రామాభివృద్ధి శాఖామంత్రి శ్రీ బి. పరమేశ్వరన్ మే 30 న విజయవాడకు బయలుదేరుతారు. మరునాటి సాయంకాలం మద్రాసుకు తిరిగి వస్తారు

అటవీశాఖామంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు మే 29 న విజయవాడకు వస్తున్నారు. 30 న విజయవాడ. జూన్ ఒకటవతేదీన వారేరు సందర్శించి జూన్ రెండవ తేదీన విమానంలో మద్రాసుకు తిరిగివస్తారు.

స్వరాష్ట్ర నిర్మాణానికి ఆంధ్రుల కర్తవ్యం

ఆంధ్రమహాసభ కార్యదర్శి విజ్ఞప్తి

గుంటూరు, మే 19—ఆంధ్రమహాసభ ప్రధాన కార్యదర్శి శ్రీ జి. వి. పున్నయ్యశాస్త్రిగారు క్రింది ప్రకటన చేస్తున్నారు:

"ఈ సంవత్సరం జనవరిమాసంలో గుంటూరులో సమావేశమైన ఆంధ్రమహాసభ, సత్వర ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికై సూచించిన కార్యక్రమ ప్రణాళిక ఆంధ్రలోకానికి పత్రికా ప్రకటన ద్వారా తెలిసినదే వున్నది. ఈ ప్రణాళికలో మొదటి అంశం లక్షలాది ఆంధ్ర ప్రజానీకం వేలకాలతో పత్ర ఆంధ్రరాష్ట్ర స్థాపనగురించి ఇండియా ప్రభుత్వానికి విజ్ఞప్తి పంపడం. ఇందునుగురించి ఆంధ్రమహాసభ అధ్యక్షులు శ్రీగాడిచర్ల హరిసర్వోత్తమరావుగారు ఆంధ్రుల సహకార మపేక్షిస్తూ ఇటీవల ఒక ప్రకటన చేశారు. ఇండియా ప్రభుత్వానికి పంపవలసిన విజ్ఞప్తి నమూనా అచ్చయి గుంటూరులోని ఆంధ్రమహాసభా కార్యాలయంలో సిద్ధంగా వున్నది.

"దేశంలో రానున్న ఎన్నికలతో భాషాధారకరాష్ట్ర నిర్మాణం ప్రధానాంశంగా వున్నగాని మన చిరకాల వాంఛ నెరవేరజాలదు. సమస్త రాజకీయ పక్షాలు తమతమ ఎన్నిక ప్రణాళికలు ప్రకటిస్తున్నవి. దేశాన్ని పరిపాలిస్తున్న కాంగ్రెసు పార్టీవారు కూడా తమ ఎన్నిక ప్రణాళిక అనతికాలంలో ప్రకటిస్తారు. ఈలోగా విజ్ఞప్తులు పంపే కార్యకలాపం ఉధృతంగా జరిగించే యెడల, భాషాధారక రాష్ట్ర నిర్మాణక విధానాన్ని కాలక్షేపకంగానైనా ప్రకటించిన కాంగ్రెసువారు గాని, యితర రాజకీయపక్షాలుగాని ఈ ప్రధాన సూత్రంపై తమ అశ్రద్ధతను పోగొట్టుకొని జాగరూకులై మెలిగేలాగ కలిగించిన వారమగుదాము. ఆంధ్ర మహాజనం ఈ కార్యక్రమం జయప్రదంగా జరిపించవలసినదిగా కోరుతున్నాము."

నెల్లూరుజిల్లా సోషలిస్టుపార్టీ కమిటీ

నెల్లూరు, మే 19—నెల్లూరుజిల్లా సోషలిస్టుపార్టీ కౌన్సిల్ ప్రథమ సమావేశం శ్రీ పి. వి. శర్మగారి అధ్యక్షతన జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగింది.

పాత అడ్‌హాక్ కమిటీని రద్దుచేసి, నూతనంగా శ్రీ సుబ్బారావుగారు కార్యదర్శిగా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

పునరుత్థానము

యేసు మరణమువలెనే ఆయన పునరుత్థానమును సత్యమైయున్నది. యేసు మరణించిన తర్వాత ఆయన శవమును శిష్యులు సమాధిలోనుండి దొంగిలింపలేదు. కనబడి, దానితో పరలోకమున కారోహణుడై యున్నదని విశ్వసించుచు ... భూస్థాపనచేసిరి. కాని, మూడవ దినమున ఆ మహిమ శరీరముతో ఈ లోకములో లేచెను. క్రైస్తవులు శరీర పునరుత్థానము నమ్మారు. అనగా చనిపోయిన వారు మరల తిరిగి శరీరములతో లేతురు. లేతురు గాని చావులేని శరీరములుగాను క్రీస్తు విశ్వాసులు క్రీస్తువలె మహిమ ... "భూమిమీద మన గుడారమైన పరిశాక దేవునిచేత కట్టబడినదియు. ముందు మనకున్నదని యెరుగుదుము." వారు లేపడే, మరియు ఆయన తన హింసించిరి. (2 కొరింథి 5: 1, 5). "కుమారునిచూచి ఆయనయందు విశ్వాసముంచు ప్రతివాడును నిత్యజీవము పొందుటయే నా తండ్రి చిత్తము. అంత్యదినమున నేను వాని లేపుదును." (యోహాను 6: 40). భూమిమీద నున్నప్పటి శరీరములలోనే క్షీణదశలేని శరీరములుగాను నుందును. శరీరములతో లేతుమని విశ్వసించుచు యీ నివాసము శిథిలమైపోయినను, చేతి నిత్యమైనదియు నైన నివాసము పరలోకమునందు. "దాని నిమిత్తము మనలను సిద్ధపరచిన ఆత్మ అనుసంచకరువును మన కనుగ్ర...

ప్రశ్నలు "రెవరెండ్ హెన్రి మెయర్, భీమవరం, ప. గో. జిల్లా"కు పంపించండి.

ఆపాహాషి

వరాక సుముహూర్తంలో మంత్రి పీఠమెక్కడానికి మళ్ళీ వెళ్ళగా నాలవబొమ్మ "ఓయీ! మఱలవచ్చితివా? శ్రాస్త్రంబు నివారించి నే నిడు ప్రశ్నంబునకు ప్రత్యుత్తరం బొసగుము" అనింది.

అగిమన్నది అరనిముసమైనా, పక్కా అరగంటసేపు ఆ నామ్రతిమ గొల్లు గ్రాంథికంలో నన్ను ఊదరపెట్టింది. దాని ఆ స్వగత ప్రసంగం సారాంశ మిది:

పోయిన శతాబ్దపు యూరోపియన్ చరిత్రను చదువుకునివుంటే కొన్ని దశాబ్దాలపాటు దానిలో అతి ప్రధానపాత్ర వహించిన ఆస్ట్రియా ప్రధాని మెటెర్నిక్ సంగతి సందర్భాలు నీకు తెలిసేవుంటాయి. తాను సాక్షాత్తు ధర్మదేవతనని ఆయన చెప్పుకునేవాడు. ఊరికే చెప్పుకోవడమే కాదు; ఆ మాటను నిజంగా నమ్మేవాడు. రాజకీయ జీవితం తనకు వెగటైనా పద్దెనిమిదవ శతాబ్దపు వికృష్ట విప్లవసిద్ధాంతాలనుంచి లోకోద్ధరణకై తాను కార్యరంగంలో నిలవక తప్పిందికాదని చిత్తశుద్ధిపూర్వకంగా భావించేవాడు. సమకాలిక ప్రపంచ వ్యవహారాలను పరిష్కరించవలసిన భారాన్ని ఆ పరాత్పరుడు ఏరికోరి తన భుజస్కంధాలపై పెట్టినట్టు గుండెపై చెయ్యివేసుకుని— మరెవరికో కాదు — ధర్మపత్నికే ఒక ఉత్తరంలో వ్రాయగలిగాడు. తనను మించిన ప్రజ్ఞావంతుడు లోకంలో లేడనేవాడు. సంకుచితభావాలు తన చాయలకైనా రావనేవాడు. "ఉచితానుచితాలు, ధర్మాధర్మాలు నాకు ఇంత స్పష్టంగా కనబడుతుండగా ఈ గుడ్డిలోకం వీటిని కానలేదేమి?" అని తాను రోజుకు ఇరవై పర్యాయాలైనా ఆశ్చర్యపడవలసివస్తున్న దనేవాడు. నైతిక పతనం అంటే తనకు ఈషణ్మాత్రమైనా భయం లేదనేవాడు. అట్టి ప్రమాదం పొడచూపిన మరుక్షణం రాజకీయ రంగంనుంచి స్వచ్ఛందంగా నిష్క్రమించగల తనకు నైతిక పతనం విషయమై భయం ఎందుకనేవాడు. ఈ అపర ధర్మదేవత మెటెర్నిక్ ప్రతిపక్షుల రహస్యాలను తెలుసుకుంట్రలవట్ల ప్రేమపటించేవాడు. నెపోలియన్ సోదరి కెరోలిన్ మూరాతో పెక్కేళ్ల దాకా స్నేహంగా మెలిగాడు. 1814 లో వియన్నా కాంగ్రెసుకు వచ్చిన విదేశమంత్రుల బసలలో దాసీలుగా పనిచేయడానికి తన గూఢచారిణులను నియోగించాడు. వీరు చించివిన్న మాటలను చేరవెయ్యడమే కాక, జాగ్రత్తగా తిరిగి అతికించి రహస్యాలను తెలుసుకోవడం కోసం తాము పనిచేస్తున్నచోట చించి పారవేయబడిన కాగితా లన్నింటిని అందజెయ్యడం కూడా ఈ గూఢచారిణుల పని. మరి మెటెర్నిక్‌వలె ధర్మదేవతవని నీవు గుండెపై చెయ్యివేసి చెప్పుకోగలవా? ఆయనవలె కార్యసాధనకు ఏ నైచ్యానికైనా పొడిగట్టగలవా?

నేను గిరుక్కున వెనక్కు తిరిగాను.

ఆశ బహు చెడ్డది కదండీ! అది మళ్ళీ నన్ను పూర్వాభినివేశంతో మంత్రి పీఠంవద్దకు తరిమింది. ఈసారి ఆయిదవబొమ్మ నన్ను వారించి, క్రీస్తుశకం 1797 నుంచి 1815 వరకు మధ్యలో బహుస్వల్పమైన అవాంతరాలతో— ఫ్రాన్సుకు విదేశాంగమంత్రిగా వివిధ ప్రభువుల వద్ద పనిచేసిన ట్యాలిరాన్ కథ చెప్పింది.

క్రైస్తవ మతాచార్యునికి వివాహం నిషిద్ధం. అయినా, అందుకు శిక్షణపొంది, ఆ పదవిలో ప్రవేశించిన ట్యాలిరాన్ పెళ్ళి చేసుకున్నాడు. పైగా, తాను ఉత్తమవంశ సంజాతు డైనప్పటికీ, సామాన్య కుటుంబంలో పుట్టినపిల్లను పెండ్లి చేసుకున్నాడు. ఇంతేకాక, వివాహానికిముందు, ఆటుపిమ్మట విచ్చలవిడిగా తిరిగాడు. రాజకీయ రంగంలో ప్రవేశించిన వెనక లంచాలు పట్టడానికి వెనుదీసేవాడుకాడు. ఇంతగా పీతిబాహ్యుడైన ట్యాలిరాన్ నెగ్గుకురావడానికి ముఖ్యమైనవి రెండు కారణా లున్నాయి. మొదటిది,— చేతికైన తడిపిబట్టి ఏ నిర్ణయం చేసేవాడుకాడు; పరిస్థితుల ప్రకారం చెయ్యదగు నిర్ణయాన్నే చేసి, దానివల్ల లాభంపొందగలవారినుంచి వీలైనంత గుంజుకునేవాడు. రెండవది,— ముఖంమీదే తిట్టినా తనను కాదన్నట్టు సంచరించగలిగేవాడు. చీమూనెత్తురూ లేనివాడని పౌరుషంనుంచి నలుగురిలోనూ పట్టుకుని నెపోలియన్ ఒకనాడు పదతిట్టగా ట్యాలిరాన్ చీమకుట్టినంతగానైనా బాధపడలేదు. అనలే వెర్రెత్తిపోయి, "నీ కాలు అవుడు, నీ పెళ్ళాం అడ్డమైనవాడితో రంకు పోతున్నది" అని నెపోలియన్ నోరు పారవేసుకున్నప్పటికీ చిరునవ్వుతూ మిన్నకున్నాడు. చివరికి తననోరు నొప్పిపెట్టి నెపోలియన్ తిట్లుచాలించిన పిమ్మట "ఇంత గొప్పవాడు ఇంతగా నోరు ఖాళీచేసుకోవడం ఎంత శోచనీయం" అని పరాభవం పొందినవాడు మరెవరో అన్నట్టు గభీరముద్రతోపలికాడు."నీవు నేర్పుగా లంచాలు పట్టినా, పట్టకపోయినా, ఓర్పుగా తిట్లు పడగలవా" అని దారుప్రతిమ నన్ను రెట్టించింది.

వరాజయాన్ని గుర్తించి అక్కడినుంచి బయటపడ్డాను.

"దీని అంతు కనుక్కోవాలి" అని ఇంకొకతడవ మంత్రిపీఠాన్ని సమీపించగా, ఆరవ బొమ్మ అడ్డుచెప్పింది. అది స్తోత్రం చేసిన మంత్రి విక్టోరియా మహారాణి అభిమానాన్ని చూరగొన్న బ్రిటిష్ ప్రధాని డిజ్‌రెలీ.

రష్యా టర్కీ భవిష్యత్తును నిర్ణయించడానికి 1878లో బిస్మార్క్ అధ్యక్షతను బెర్లినులో జరిగిన యూరోపియన్ కాంగ్రెస్‌కు బ్రిటన్ తరఫున తమ విదేశాంగమంత్రి లార్డ్ శాలిస్బరీని వెంటబెట్టుకొని డిజ్‌రెలీ వెళ్ళాడు. సమావేశ ప్రారంభలాంఛనాలు సమాప్తి చెందిన వెనక వ్యవహారంపై చర్చ అదిగి, ముగ్గురు కూర్చోగానే సమావేశంలో పాల్గొంటున్న రాజ్యాలవారు టర్కీతో ఎవ్విధమైన రహస్య సంధులను చేసుకొని వుండలేదని ప్రమాణం చెయ్యాలన్న ప్రతిపాదన వచ్చింది. అందరితోపాటు డిజ్‌రెలీ కూడా నిరాక్షేపణీయంగా ప్రమాణం చేశాడు. కాని, తర్వాత కొద్దిరోజులకు (ఇంకా సమావేశం కొనసాగుతుండగానే) టర్కీతో బ్రిటన్ రహస్యపుసంధిని చేసుకొన్నట్టు, ఆ సంధి షరతుల ప్రకారం సైప్రస్ దీవిని టర్కీ సుల్తాన్ బ్రిటన్‌కు కౌలుపేరుతో అప్పగిస్తానన్నట్టు, ఇందుకు ప్రతిఫలంగా సుల్తాన్ రాజ్యంలో ఆసియన్ భూభాగాల భద్రతకు బ్రిటన్ హామీఇచ్చినట్టు "గ్లోబ్" పత్రిక ప్రచురించింది టర్కిష్ భాషలోవున్న సంధి పత్రాన్ని ఇంగ్లీషులోకి అనువదించవలసిందిగా బ్రిటిష్ విదేశాంగ శాఖవారు మార్విన్ అనే వాడిని నియోగించగా వాడు దానికి ఒక కాపీ వ్రాయుంచి దాన్ని "గ్లోబ్" పత్రికకు అమ్ముకోవడంతో డిజ్‌రెలీ పీకమీదకి వచ్చింది. బెర్లిన్ కాంగ్రెస్‌నుంచి లేచిపోతానని ఫ్రెంచి ప్రతినిధి మూటా ముల్లే కట్టి, స్పెషల్ ట్రెయిన్‌కోసం ఆర్డర్ చేశాడు కూడా. కాని, బిస్మార్క్ లను కుని ఆగిందం గనిపాడు సైప్రస్ ఎలా బ్రిటన్‌కు దక్కుతున్నందున టూనిస్‌ను ఫ్రాన్సు పుచ్చుకోవచ్చునని ఆ జర్మన్ ఛాన్సలర్ బేరం ఫైనల్ చేశాడు అబద్ధప్రమాణంచేసినట్లు బయటపడినప్పుడు లోకం ముఖం మరి చూడలేక డిజ్‌రెలీ నాలుగురోజులు ముసుగుపెట్టుకు పడుకున్నాడనుకోండి కాని, బెర్లిన్ కాంగ్రెస్ నుంచి స్వదేశానికి తిరిగి వచ్చినప్పుడు దానిలో జరిగిన సంధిపత్రాన్ని విజయపతాకలా యెగరవేస్తూ "గౌరవనమేతమైన శాంతి" ("పీస్ విత్ ఆనర్") సాధించుకు వచ్చినానని చాటుకోగలిగాడు.

ఈ మాటలను చెప్పి "అసత్య ప్రమాణం బొనర్పనేర్తువే?" అని దారు ప్రతిమ నన్ను పృచ్ఛచేసింది. వెన్ను చూపడమే ఇందుకు నా ప్రత్యుత్తరమైంది.

చిత్తచాపల్యం కొద్ది మరొకనాడు మంత్రి పీఠాన్ని చేరబోయేసరికి ఏడవ బొమ్మ "అకటా! పీఠమెక్కవచ్చుటకు నీకు వినుగులేదు, విన్నువారించుటకు మాకు వినుగులేదు. గార్చకావ్ నామధేయుండై విరాజిల్లిన రష్యన్ రాజనీతి తంత్రజ్ఞుని వ్యవహార దక్షతవిని మటియు బొమ్ము" అని రెండవ అలెగ్జాండర్ వద్ద ప్రధానిగా పనిచేసినవాని శత్రుజు వాగ్ధ్ధను ప్రారంభించింది.

బెర్లిన్ కాంగ్రెస్‌ను సమావేశపరచవలసిందిగా బిస్మార్క్‌ను ఎక్కువగా మొహమాటపెట్టినవాడు జార్ అలెగ్జాండరే బిస్మార్క్ ఇందుకు సమ్మతించడానికి ముందు గార్చకావ్ వద్ద (ఆయన తనకు గురువుల్వాడని అదివరలో చెప్పుకొనివున్నా), కొంత కడుపు మంటను వెళ్ళబోసుకున్నాడు అంతట జర్మన్ ఛాన్సలర్‌ను సంతృప్తిపరచడంకోసం బెర్లిన్ కాంగ్రెస్ అనంతరం గార్చకావ్‌ను తప్పించి, ఆయన స్థానంలో బిస్మార్క్ అభిమానిస్తున్న షువలావ్‌ను ప్రధానిగా నియమించుకోగలనని అలెగ్జాండర్ వాగ్దానం చేశాడు ఈ వాగ్దానం మాట వ్యక్తమంబుకానికి పాటాలు చెప్పగల గార్చకావ్ చెవిని పడింది బెర్లిన్ కాంగ్రెస్ జేవసాహాలో స్వదేశంపక్షాన అతడు దేన్నిగురించీ అంత పట్టుపట్టి చూపలేదు ఆ సమావేశానంతరం అసలు కాంగ్రెస్ జరగడానికి తన పట్టుదలే ప్రధానకారణం కాగా, తమకేమీ దుష్టలేదేమని అలెగ్జాండర్ గద్దించగా "అంతా మీ బిస్మార్క్ చలవ!" అని గార్చకావ్ టంకం వాడినట్టు ఒక ముక్క తగిలించాడు "సరే! అయితే, నువ్వే నా ప్రధానిగా వుండు" అని జార్ నోట రానేవచ్చింది.

ఈ కథ చెప్పిన తర్వాత దారుప్రతిమ నన్ను ఏమి ప్రశ్నవేస్తుందో నాకు తెలుసు కాబట్టి, అది వచ్చేవరకు ఆగక నేను వెనక్కు రావడమే కాక, మళ్ళీ ఆ మంత్రపీఠం దరిదాపులకైనా వెళ్ళలేదు.

—తత్త్వానంద

వార్తావాహిని

దిగువసింధు ఆనకట్ట త్రవ్వకం పనులలో నియమించబడిన హైదరాబాద్ (సింధు) జెయిలు ఖైదీలు పదిమంది మే 19 వ తేదీన తప్పించుకు పారిపోయారని, వారిలో ఇద్దరు వెంటనే పట్టుబడ్డారని కరాచీ వార్త.

* * *

ముల్తాసింగ్ అనే పంజాబ్ గజదొంగను పోలీసులు మే 18 వ తేదీన ఒక సంఘర్షణలో కాల్చి చంపివేశారని అమృతసర్ వార్త. ముల్తాసింగ్‌ను పట్టుకొనడానికి పోలీసులు 1,000 రూపాయల బహుమానం ప్రకటించారట.

• • •

బొంబాయి గవర్నర్ రాజా మహారాజసింగ్ మే 23 వ తేదీన ఉదకమండలంపై ఎం సి. ఎ 85 వ వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ, వై. ఎం. సి. ఎ. సంప్రదాయాన్ని అనుసరించి, సంఘసేవ ఇతోధికంగా చేయవలసిన అవసరం కలదని అన్నారు.

• • •

"భారతదేశం ఆర్థికాభివృద్ధిలో పశ్చిమ యూరోప్ దేశాల పాత్ర" అనే విషయమై ఢిల్లీ ఆర్థిక పాఠశాల సిద్ధపరచిన వ్యాసం ఈ నెల 28 వ తేదీన బ్రస్సెల్స్‌లో జరిగే యూరోపియన్ లీగ్ ఎకనామిక్ కమిటీ సమావేశంలో చదువబడుతుంది.

• • •

మే 26 నుంచి ప్రారంభమయ్యే హజ్ ఉత్సవాల సందర్భంలో బొంబాయి నుంచి జెద్దాకు 15,000 మంది యాత్రికులకు ఇండియా ప్రభుత్వం నౌకాయాన సౌకర్యాన్ని కల్పించింది.

• • •

అఖిలభారత దిగుమతి దారులసంఘం అధ్యక్షుడు శ్రీ భీనూభాయి పాటేరా ఈ నెల 24 వ తేదీన బొంబాయిలో జరిగిన పెరసంఘ సమావేశంలో ప్రసంగిస్తూ, మిల్లులు తాము ఉత్పత్తిచేసిన బట్టలను స్వేచ్ఛగా అమ్ముకొనడానికి అవకాశం కల్గిస్తే పరిశ్రమలకు, కొనుగోలుదార్లకు కలుగుతున్న చిక్కులు తొలగిపోగలవని అన్నాడు.

ఎనివెటోక్‌లో యాటంబాంబుల పాటవం పరీక్ష

హైడ్రోజన్ బాంబు నిర్మాణానికి పరిశోధనలు జరుగుతున్నవట

వాషింగ్‌టన్, మే 25—పసిఫిక్ మహాసముద్రంలోని ఎనివెటోక్ పరిశోధన కేంద్రంలో ఇటీవల తాము జరిపిన యాటంబాంబుల పాటవం పరీక్ష జయప్రదంగా ముగిసిందని అమెరికా పరమాణుశక్తి వినియోగసంఘం, అమెరికా రక్షణశాఖ నేడు ఒక సమష్టి ప్రకటన చేసినవి.

ఈ ప్రయోగాలలో కొన్ని హైడ్రోజన్ బాంబు నిర్మాణానికి ఉపయోగించదగినవి కూడా కలవని అమెరికా పరమాణుశక్తి సంఘం వివరించింది.

ఎనివెటోక్‌లో తాము జరిపిన యాటంబాంబు పాటవంపరీక్షలు జయప్రదంగా సంతృప్తికరంగా ముగిసినట్టు అమెరికా రక్షణశాఖ, పరమాణుశక్తి వినియోగ సంఘం ప్రెసిడెంట్ ట్రూమన్‌కు తెలియచేసినట్టు ప్రకటించబడింది.

మధ్యప్రాచ్యంలో ఇజ్రాయల్ పాత్ర

ఇజ్రాయల్ ప్రధాని ప్రకటన

హాలీవుడ్, మే 25— మధ్యప్రాచ్య దేశాలలో టర్కీని మినహాయిస్తే, ఇజ్రాయల్ శక్తివంతమైన రాజ్యమని ఇజ్రాయిల్ ప్రధాని మిస్టర్ డేవిడ్ బెన్ గురియన్ నిన్నరాత్రి ఇక్కడ పేర్కొన్నారు.

యూదీయుల నిమిత్తం నిధిని వసూలు చెయ్యడానికి యునైటెడ్‌స్టేట్స్‌లో పర్యటించిన సందర్భంలోనే ఆయన హాలీవుడ్‌కు వచ్చారు.

ఏడుగురు నాజీయుద్ధదోషులకు ఉరిశిక్ష

బాన్, మే 25—లాండ్స్‌బర్గ్ జైలులో వున్న ఏడుగురు నాజీ యుద్ధదోషులు ఈ వారాంతాన ఉరితీయబడగలరని తెలుస్తున్నది. వీరుఅమెరికన్ సుప్రీం కోర్టుకు చేసిన విజ్ఞాపనలు ఫలించలేదట. (గ్లోబ్)

ఆంధ్ర విశ్వవిద్యాలయం

మెట్రిక్ పరీక్షా ఫలితాలు

వాల్తేరు, మే 24—1951 మార్చి, మే నెలలలో జరిగిన మెట్రిక్యులేషన్ పరీక్షలలో క్రింది రిజిష్టర్ నంబర్లుగల విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు ఆంధ్ర విశ్వవిద్యాలయం రిజిస్ట్రారు ప్రకటిస్తున్నారు.

MATRICULATION

First Class

200 280 670 751 1051 68 1222 1735 80 2386 39 95 2599 2753

Second Class

219 31 62 319 56 452 85
510 18 26 31 65 639 42 58 65 72 90 705 12 49 56 58 66 803 953 57 67 82
1022 23 32 46 156 233 46 321 458 59 67 85
1658 66 78 756 806 971
2001 21 43 200 340 43 50 65 83 90 92 96 412 13 24 55
2549 79 93 632 38 39 53

Third Class

1 2 12 14 15 16 36 41 62 64 73 74 84 89 95 110 11 13 24 32 36 42 47 51 52 66 67 78 82 84 85 88 203 08 10 12 14 16 17 28 35 40 55 66 77 98 303 17 31 34 39 53 54 59 64 67 68 71 74 75 96 97 402 05 23 31 32 33 39 47 53 57 58 72 75 92 93 98
500 04 09 17 21 24 41 43 49 51 53 62 64 67 72 76 82 603 11 14 20 21 35 48 54 60 62 68 71 80 85 91 702 03 15 17 21 24 42 55 67 68 69 75 76 79 84 802 04 07 14 15 17 23 25 28 30 42 45 53 71 90 94 98 907 10 19 24 26 32 41 43 44 45 52 55 56 60 63 64 72 75 77 78 83 84 87 93 97 98
1001 03 09 13 15 17 18 19 24 27 37 39 43 45 58 70 76 77 87 95 128 31 40 43 46 58 61 76 78 94 95 96 200 06 10 18 25 30 53 61 66 67 68 72 90 301 03 24 30 31 34 50 51 63 76 78 83 89 93 409 31 32 50 52 57 60 75 78 80 94 95 98 99
1513 16 30 41 55 60 68 69 72 78 79 80 90 93 94 97 600 02 14 16 17 22 24 28 29 36 37 38 53 55 61 62 63 67 68 74 84 96 99 704 18 19 23 37 40 42 47 57 58 67 71 74 86 89 90 800 03 31 39 40 41 45 65 66 71 78 80 904 09 31 32 53 57 72 78 79
2002 04 25 41 42 50 59 62 63 67 79 81 108 23 27 31 34 37 45 to 48 51 57 58 60 65 66 71 72 77 79 98 204 06 09 21 36 55 61 68 83 85 99 300 04 11 26 36 42 49 52 53 56 57 60 63 67 71 82 91 93 94 98 411 15 16 19 20 21 27 29 36 42 44 50 76 80 84 85 97
2502 06 13 14 20 23 24 25 28 35 36 40 42 44 47 50 53 56 57 62 63 66 67 69 77 85 86 91 94 95 97 600 08 16 20 21 25 28 31 36 42 43 44 56 57 60 63 67 68 70 76 77 81 86 87 89 90 92 95 99 707 09 12 28 29 30 35 42 44 46 47 54 55 56 59 60 63 to 66 68 75

The results of candidates with Register Numbers 308 525 1160 1296 1503 2231 and 2320 are cancelled and they are debarred from appearing for the University Examination for a period of one year i e up to March 1952

The results of candidates with Register Numbers 146 2052-A and 2243 will be announced later

The results of candidates with Register Numbers 175 and 176 are withheld

SUPPLEMENTAL EXAM.

II CLASS 78 82 83
III CLASS 2 8 31 52 70 71

The results of the candidate with Register Nnumber 35 will be announced later

లలితకళల శిక్షణలో విశ్వవిద్యాలయాల కర్తవ్యం

శ్రీ కోటంరాజు రామారావుగారి అభిభాషణ

న్యూఢిల్లీ, మే 18—ఢిల్లీ ఆంధ్ర సంఘం లోడీ రోడ్డు బ్రాంచి యాజమాన్యాన 13 వ తేదీ సాయంత్రం 5-30 గంటలకు కుమారి గంగ, కుమారి సీతల పాటకచ్చేరి జరిగింది. ఈ సందర్భంలో జరిగిన సభకు "ఇండియన్ న్యూస్ క్రానికల్" పత్రికా సంపాదకుడు శ్రీ కోటంరాజు రామారావుగారు అధ్యక్షత వహించారు. సభకు కేంద్ర ప్రభుత్వం విద్యాశాఖ సలహాదారు డాక్టర్ పి. నరసింహయ్యగారు మున్నగు ప్రముఖులు వచ్చారు. శ్రీ కోటంరాజు రామారావుగారు సంగీతం పాడిన బాలికల గానకళా కౌశల్యాన్ని ప్రశంసించి వారికి ఆంధ్రసంఘం తరఫున రజత పాత్రలు బహూకరించారు. ఈ సందర్భంలో ఆయన తాను పారనాథ్ దేవాలయాన్ని దర్శించినప్పుడు అక్కడి విజిటర్స్‌పుస్తకంలో క్రింది విధంగా వ్రాసినట్టు జ్ఞాపకమని ఇలా అన్నారు:—

"ప్రస్తుత విశ్వవిద్యాలయం చదువులు సంగీతం, చిత్రలేఖనం, శిల్పం మున్నగు లలితకళలను విమర్శపూర్వకంగా గ్రహించి, ఆనందించడానికి కావలసిన జ్ఞానాన్ని యివ్వలేకపోతున్నవని వాపోతున్నాను." పరిస్థితులు యిప్పటికీ మునుపటిలాగే వున్నవని, త్వరలో విశ్వవిద్యాలయాలలో లలితకళలలో శిక్షణ యివ్వబడగలవని ఆశిస్తున్నానని ఆయన అన్నారు. సంఘం కార్యదర్శి వందన సమర్పణతో సభ ముగిసింది.

ఢాకా, మే 25—2 000 మందికిపైగా అరకాన్ ముస్లిములు బర్మా సరిహద్దునుదాటి చిటగాంగ్ జిల్లాలోని కాక్స్‌బజార్‌కు, నేరుగావున్న వరీదదీవ్, టెక్నాఫ్‌లలో ప్రవేశించారని, ఇటీవల ఉత్తర అరకాన్‌లోని పెక్కుగ్రామాలు అగ్నిదగ్ధంకావడమే దీనికి కారణమని తెలుస్తున్నది.

తారాబలం-చంద్రబలం

[మే 27 వ తేదీ ఆదివారంనుంచి జూన్ 2 వ తేదీ శనివారంవరకు]

గ్రహస్థితి: మేషంలో బుధుడు; వృషభంలో రవి, కుజులు; శుక్రుడు 30 తేదీ వరకు మిథునంలో, తర్వాత కటకంలో; సింహంలో కేతువు; కన్యలో శని; కుంభంలో రాహువు; మీనములో గురువు; చంద్రుడు కుంభ, మీన, మేషాలలో.

బంగారు ధర వారంలోని మొదటి 4, 5 రోజులు మందీగా ఉంటుంది, ఆ తర్వాత కొంత తేజీ వస్తుంది.

వేరుసెనగ, వస్త్ర, నూనెల వ్యాపారాలలో యీ వారంనుంచి మరి రెండు మూడు వారాల దాకా యెక్కువ జాగ్రత్త అవసరమని కనబడుతుంది. ధర పెరుగుదలలోనూ, తగ్గుదలలోను పెద్ద తేడాలు రావచ్చు. యీ వారం కొంత తగ్గుదల చూపుతుంది.

మేషం [అశ్విని, భరణి, కృత్తిక, 1 వ పా.] చేసే ప్రయత్నాలు అనుకూలం కాగల అవకాశాలు కనబడుతూ ఉంటవి, కాని, ఆలస్యం అవుతూ పోతుంది. వృత్తి, ఉద్యోగాలలో మార్పు కోసం, అభివృద్ధికోసం, యిప్పుడు ప్రయత్నించినా జరగదు. విరోధులు అందుకు అడ్డుపడతారు పిల్లల మూలంగా యీ వారం కుటుంబంలో సంతోషంగా గడుస్తుంది. దూరపు ప్రయాణాలు తృప్తికరంగా నెరవేరుతవి. డబ్బు ఖర్చుమాత్రం యీ వారం చాలా యెక్కువ. స్థిరాస్తి, చేయివదలి పోవటం, స్థిరాస్తి పశువులు వాహనాలు గురించి తగాదాలు రావటం జరుగవచ్చు. సాధారణ శుభకాలం 31, 1, 2 లో పోయిన ధనం దొరకటం చిక్కులలోనుంచి బయటపడటం.

వృషభం [కృత్తిక 2, 3, 4 పా, రోహిణి మృగశిర 1, 2, 3, పాదాలు.] ఈ వారం ఆరోగ్యం విషయమై యెక్కువ శ్రద్ధగా చూచుకొనండి. ఉన్నట్లుండి, వారం చివర రోజులలో ఖర్చు చేసే సూచనలున్నవి, మీరు వస్తుందని ఎదురు చూస్తూ ఉన్న పెద్ద మొత్తముల డబ్బు తొందరగా చేతికిరాదు. అధికారులవంటి వారినల్ల వ్యవహార సందర్భాలలో అనుకూల వార్తలు వింటారు. శరీర సౌఖ్యం తక్కువ. దైవ, పుణ్య కార్యాలు యెక్కువ ఖర్చుతో నెరవేరుతవి. బంధుమిత్రులలో మర్యాద, సంఘంలో గౌరవం పెరుగుతవి. లాభకరమయిన దూరప్రయాణం నెరవేరుతుంది. కుటుంబంలో సంతోష వాతావరణం యేర్పడుతుంది. 30, 31 లలో అంది వచ్చిన ట్లగపడిన లాభం చేయి జారి పోతుంది.

మిథునం [మృగశిర 3, 4, పా ఆరుద్ర పునర్వసు 1, 2, 3 పాదాలు] ధనము, భూమి మొదలయినవాటిని వృద్ధి చేసుకొనేందుకు యీవారం కొన్ని మంచి అవకాశాలు వస్తవి. అనుకోకుండా శుభకార్యాలు తృప్తికరంగా నెరవేరుస్తారు అధికారుల సంబంధంగల వ్యవహారాలలో యీ వారం చాలా అనుకూలత ఉంటుంది. డబ్బు యెక్కువగా చేతికి వస్తుంది. మీకు మీ మిత్రులు అన్ని విధాలా సాయం చేస్తారు సాహస లక్షణం గల పనులలో ప్రవేశిస్తే నష్టకరంగా మారుతుంది. స్వల్ప విషయాలలో పట్టుదలలు పెరిగి, రాదగని వారితో విరోధాలు వస్తవి 30, 31, 1, 2 లలో కార్యసిద్ధి; బంధు కష్టం; ప్రయాణాలు.

కర్కాటకం [పునర్వసు 4 పా. పుష్యమి. ఆశ్లేష] లౌకిక వ్యవహారాలలో జాగ్రత్తగా ఉండటం మంచిది. ఎదుటివారి స్వభావం తెలియకుండా మీ మనస్సులోని రహస్యాలను బయట పెట్టడంవల్ల మీ పనకకు చిక్కులు యేర్పడుతవి అయితే, ముఖ్య గ్రహబలం అనుకూలంగా ఉండటంవల్ల చివరకు మీ ఆలోచనలు నెరవేరుతవి. స్త్రీలు చికాకులు కలిగిస్తారు. పిల్లల ఆరోగ్యము, అనుకూలత సరిగా ఉండదు వృత్తిలో అనుకూలమయిన మార్పులు రావటానికి అవకాశం ఉంది చేతికి అందిన ఎందు నోటికాకా చేరటానికి ఎన్నో ఆటంకాలు కలుగుతవి. సుబ్రహ్మణ్య సహస్రనామం పారాయణ చేసుకొనండి, శుభంకలుగును. 27, 28 లలో చిక్కులు; ధనహాని, యింట అసౌఖ్యం

సింహం [మఖ, పుబ్బ, ఉత్తర 1 పా] రావలసిన డబ్బు చేతికి రావటానికి శ్రమపడవలసివస్తుంది దేహారోగ్యం మధ్యమంగా ఉంటుంది. మీరు అనుభవించదలచుకొని అమర్చుకొన్న హంగులను మీరు ఉపయోగించుకొనలేక పోవచ్చు ఎదిమందిలో మంచి పేరు ప్రతిష్ఠ సంపాదించుకొనగలుగుతారు. డబ్బు విషయంలో యీ వారం విశేషం యోగప్రదమయినది కాదు ఒకటి రెండు ముఖ్యమయిన దూర ప్రయాణాలు యీ వారం అనుకూలంగా నెరవేరుతవి. ఉద్యోగ వ్యాపారాలలో హోదా పెరగగల సూచనలున్నవి 1, 2 లలో శుభ, సంతోష కార్యాలు; ప్రయాణాలు; వస్త్ర వాహన సౌఖ్యం.

కన్య [ఉత్తర 2, 3, 4 పా హ, చి, 1, 2 పా] ఈ వారం యెక్కువ శుభమయినది. మీకు అసాధ్యమని ఒకప్పుడు నిరాశపొంది వదలి ఉన్న కొన్ని కోరికలు యిప్పుడు, శ్రమలేకుండా నెరవేరే అవకాశాలు భగవంతుడు యిస్తాడు. విద్యా ధన విశేషాలుగలవారి సహాయంతో క్రొత్తగా వ్యాపారం వంటి ధనార్జన ప్రయత్నాలు ఆరంభించగలుగుతారు. వృత్తిలో స్థానం మార్పులు వస్తవి. అధికారుల మూలంగా యీ వారం విశేషం అనుకూలత ఉంటుందని ఎదురు చూడవద్దు: నిదానంమీద పనులు నెరవేరుతవి. శుభకార్యాలు సుఖంగా జరిగిపోతవి. షేర్లు, స్పెక్యులేషన్ వంటి పనులలో జాగ్రత్త, మితిమించే కొంతవరకు అనుకూలంగా కనబడుతుంది 30, 31 లలో యాత్రా ప్రయాణాలు; శుభ కార్యాలు: డబ్బురాబడి.

తుల [చిత్త 3, 4. పా. స్వాతి, విశాఖ, 1, 2 3 పా.] ఈ కాలంలో అన్నివిధాలా హుషారుగా ఉండి వ్యవహరించుకొనటం మంచిది. స్వ, పర భేదంలేకుండా అనేకమందితో విరోధాలురాగల సూచనలున్నవి. స్థిరాస్తి, నగలు మొదలైనవి కొనదలచితే ఆ ప్రయత్నాలు నెరవేరటం కష్టం వృత్తి. వ్యాపారాలలో యీ వారం కొంతవృద్ధి కనబడుతుంది. ధనాదాయంతోపాటు ఖర్చులున్నూ పెరుగుతవి. శుభకార్యాలు నెరవేరుతవి కాని, శ్రమఅధికం అధికారులవల్ల నెరవేరవలసిన పనులను సాధించటం చాలా శ్రమ అవుతుంది. కుటుంబంలో చిన్నచిన్న కలతలు రేగుతవి ఆరోగ్యం బాగుండదు. 27, 28, 29లలో అసాధ్యమయిన పనులకై యత్నించి, చేతికి అందనున్న పరికాన్ని వదలుకొనవద్దు: కలహాలు.

వృశ్చికం [విశాఖ 4 పా, అనూరాధ, జ్యేష్ఠ] వృత్తి, ఉద్యోగాలలో అభివృద్ధిని కోరి మీరు చేసే ప్రయత్నాలకు కొందరు తీవ్రంగా అడ్డు పడతారు, అయినా. ఒకరిద్దరు సమర్థులు మీపట్ల ఆదరాభిమానాలు గలిగి సాయంచేయటంవల్ల యెక్కువలాభం కలుగుతుంది. శుభకార్యాలు నెరవేరుతవి, స్థిరాస్తి, వాహనాలు మొదలయినవి కొంటారు కాని, ఆ సందర్భంలో కొంతడబ్బు దుబారాగా ఖర్చుఅవుతుంది పిల్లలమూలకంగా సంతోషంపొందుతారు. ఆరోగ్యం జాగ్రత్తగా చూచుకొనండి 31 1, 2 లలో బంధువులతో విరోధాలు; సాహస వ్యాపారాలలో నష్టం.

ధనుస్సు [మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా] వృత్తి ఉద్యోగాలలో యీ వారం కొంత మేలుగా కనబడుతుంది డబ్బుచిక్కు అంతగా ఉండదు దైవకార్యాలకు, యాత్రలకు డబ్బు ఖర్చుఅవుతుంది. పెండ్లిండ్లు మొదలయిన శుభకార్యాలు నెరవేరుతవి బంధుమిత్రుల అనుకూలత బాగా యేర్పడుతుంది. శరీరారోగ్యం జాగ్రత్తగా చూచుకొనటం మంచిది లౌకిక వ్యవహారాలలో త్రిప్పట, ఖర్చులు యెక్కువ. స్పెక్యులేషన్‌వంటి పనులలో దిగటం యే మాత్రం మంచిదికాదు. నగలు వస్తాలు తగినంత జాగ్రత్తగా కాపాడుకొనండి. 30, 31లలో పిల్లలకు అనారోగ్యం; త్రిప్పట; ఖర్చులెక్కువ.

మకరం: [ఉత్తరాషాఢ 2, 3, 4, పా శ్రవణం. ధనిష్ఠ, 1, 2, పా] డబ్బువిషయంలో యీ వారం పైకి తెలియని చిక్కులు యేర్పడుతవి యెంతడబ్బు వచ్చినా, అంతుతెలియకుండా హరించిపోతుంది. వృత్తి, ఉద్యోగాలలో యిదివరకుకన్నా హోదా శ్రమ పెరుగుతవి. శాకిక రాచకార్యాలలో మొండి పేచీలు చెలరేగి మనశ్శాంతి చెడుతుంది. శివసహస్రనామ పారాయణ చేయటంవల్ల అనేక చిక్కులు తొలగిపోతవి. శుభకార్యాలు నెరవేరుతవి కాని, అశాంతి యెక్కువ ప్రయాణాలలో జాగ్రత్తగా మెలగండి విలువగల వస్తువులు పోగల సూచనలున్నవి. గనుక హుషారుగా ఉండండి దూరమందుంటూ ఉన్న ఒక మిత్రుని గురించి చిక్కులవార్త తెలుస్తుంది. 29, 30, 31 లలో ప్రయాణాలు; సత్పురుషుల సహవాసం; మంచి ఖర్చులు.

కుంభం [ధనిష్ఠ 3, 4 పా, శతభిషం పూర్వాభాద్ర 1 2, 3 పా] అనుకూల శత్రువు లంటే అర్థమేమిటో యీ వారం అనుభవంలో తెలుస్తుంది మీకు మేలుచేస్తూ వున్నట్లు కనబడుతూ, మీ మనశ్శాంతిని చెడగొట్టి, మీ సౌఖ్యాన్ని భంగపరిచే వింతమిత్రులు మీవద్ద చేరుతారు. మీ స్వతంత్ర బుద్ధిని వదలుకోవద్దు. ఖర్చులు, త్రిప్పట యెక్కువ అయ్యేటట్లు కనబడుతుంది వృత్తిలో బాధ్యత, శ్రమ పెరుగుతవి. కుటుంబంలో శుభకార్యాలు నెరవేరుతవి, కాని, కొందరు బంధువుల అసంతృప్తి మాటలను వినవలసివేస్తుంది. స్థిరాస్తికొని, అమ్మే ఆలోచనలకు ఆలస్యం, 30, 31, 1 లలో ఉత్సాహంతో ధనహాని: బంధువులతో విరోధం; శుభ కార్యాలు.

మీనం [పూర్వాభాద్ర 4 పా. ఉత్తరాభాద్ర. రేవతి] లోగడ చేసిన కొన్ని పొరపాట్ల మూలంగా ఏర్పడిన కుటుంబ చిక్కులవల్ల అశాంతి ఎక్కువ అవుతుంది. పిల్లల మూలంగా అసౌఖ్యం యేర్పడుతుంది. వృత్తి వ్యాపారాలలో యీ వారం కొంత వృద్ధి కనబడుతుంది అయితే. యీ సందర్భంలో స్థానం మార్పువంటిది కూడా రావచ్చు లౌకిక వ్యవహారాలలో విద్యా, ప్రజ్ఞాదులంవల్ల కార్యసాధన చేస్తారు మీ ధనార్జన ప్రయత్నాలలో కొత్త మనుష్యులువచ్చి చేరుతారు పుణ్యకార్యాలు నెరవేరుతవి 1, 2 లలో బంధుమిత్ర సమావేశం, వస్త్ర వాహనసౌఖ్యం; వృత్తిలో శ్రమ

పాతూరి సుబ్బరాయశాస్త్రి,
147, మింట్‌స్ట్రీట్, మద్రాసు 1.

రూపవాణి

అపరాధ చిత్రాలు ★★★

ఉదయం తొమ్మిదినుంచి పదకొండు గంటల వరకు, సాయంకాలం అయిదునుంచి ఏడు, ఎనిమిది గంటలవరకు మద్రాస్‌లో ఏ పూట బస్సును చూడండి—ట్రామును చూడండి జనం క్రిక్కిరిసి వుంటారు. బస్సులో జనసంఖ్య పరిమితం కనుక నయంకాని ట్రాముల పరిస్థితి మహా ఘోరం.

జనం ట్రామును అన్నివైపులనుంచీ పట్టుకు వ్రేలాడుతూ వుంటారు. ఈ రద్దీలో ఎక్కబోయే ప్రయాణీకులమధ్య దారిని చేసుకొంటూ దిగడానికి యత్నించే ప్రయాణీకుల అవస్థ చెప్పడానికి వీలు లేదు.

ఈ సందడిలో నేను ఒకసారి ట్రామునుంచి దిగబోతున్న సమయంలో ప్రక్కనుంచి ఒకవ్యక్తి నా జేబుకు దగ్గరగా చేతి వ్రేళ్ళను చిత్రంగా కదిలిస్తూ వస్తువులాగడానికి యత్నించాడు నేను చూసి, నా ప్రక్కనేవున్న మిత్రునికి సంజ్ఞచెయ్యగా అతను ఆ జేబుదొంగ చెయ్యిపట్టుకొనేసరికి, దొంగ ఒక్క ఊపున చెయ్యి విదిలించుకొని పారిపోయాడు

ఇటువంటి సంఘటనలు ట్రాముల్లో, బస్సుల్లో, రైలుస్టేషన్లలో, బ్యాంకుల్లో నిత్యం ఎన్నో జరుగుతూ వుండడం మనం పత్రికల్లో చదువుతున్నాం. కళ్లారా చూస్తున్నాం.

ఈ మధ్యనే దేశంలో మూడు నాలుగు చోట్ల బ్యాంకులనుంచి ద్రవ్యాపహరణ జరిగింది.

బొంబాయిలో ఒక యువకుడు—తాను ప్రేమించిన పిల్లను తన స్నేహితుడు వంచించాడని గ్రహించి సినిమాకు రమ్మని తీసుకువెళ్ళి, చీకటిచాటున బాకుతో ఒక పోటు పొడిచాడు.

1950 లో ఒక్క బొంబాయి రాష్ట్రంలోనే 850 హత్యలు, 15,000 చోరీలు, 1,600 కొట్లాటలు జరిగాయి.

మొత్తంమీద హత్యలు, చోరీలు నూటికి రెండు వందల రెట్లు హెచ్చాయి

"దారిని ఒక స్త్రీ పోతూవుంటే సైకిలెక్కిపోతూ తటాలున దిగి కత్తి చూపి బెదిరించి నగలు లాక్కొన్న సంఘటన ఒకటి ఆమధ్య మద్రాసులో జరిగింది.

ఇటీవల టీ.నగర నలుగురు దుండగులు ఒక గృహస్థుడు ఆడవాళ్ళతో వెడుతూవుంటే, కత్తులు చూపి, బెదిరించి, డబ్బు, నగలు తీసుకొని, ఆ తర్వాత అరెస్టయినారని పత్రికలలో పడ్డది

ఈ విధంగా హత్యలు, బందిపోటుదొంగతనాలు చోరీలు విపరీతంగా హెచ్చడానికి ప్రధాన కారణం చలనచిత్రాలు.

దొంగతనం నేర్పుగా చెయ్యడం. కనబడ్డవాణ్ణల్లా ముసుగుధరించి హాలీవుడ్ చిత్రం "ఫాంటమ్ కిల్లర్"లో మాదిరిగా పిస్తోలుతో కాల్చిచంపడం వంటి దృశ్యాలు గల అపరాధ చిత్రాలు ప్రేక్షకులలో అణగివున్న ఒక వికారపురుచిని రేపి, అపరాధానికి ప్రోద్బలిస్తాయి.

బొంబాయి టాకీస్‌వారికి కిస్మత్ లక్షలు గడించి పెట్టింది. కాని దేశంలోని యువకులను ఎందరినో జేబు దొంగతనాలకు పురికొల్పింది

బొంబాయి టాకీస్‌వారు ఇటీవల తయారు చేసిన "సంగ్రామ్" చిత్రం తీసుకోండి కథానాయకుని భూమికను నిర్వహించిన అశోక్‌కుమార్ ఎందరినో కాల్చిచంపుతాడు ఒక పరిణీతను చెరుస్తాడు చట్టాన్ని ధిక్కరించి చివరకు మరణిస్తాడు

మరణించడమనేది చిత్రంలో చివరి 50 అడుగుల్లోను మాత్రమే జరుగుతుంది. చిత్రం పొడుగున చేసే "శౌర్యపు" ఘనకార్యాలు — బేడ, పావలా తరగతి ప్రేక్షకులను వెర్రెత్తిస్తాయి. అదే అనర్థకర పరిణామాలకు దారితీస్తుంది.

కిల్లోల రక్తపాతాలనుంచే అవతరించిన పాకిస్తాన్ కూడా "సంగ్రామ్" చిత్రాన్ని బహిష్కరించింది.

దేశంలో సంఘ విద్రోహక చర్యలను నిరోధించడానికి పోలీసులు అధునాతన పరిశోధన విధానాల నవలంబించాలని ఇటీవల జరిగిన పోలీసుల సమావేశంలో నిర్ణయించబడ్డదట.

ఈ విధానాల సాఫల్యానికి ఓంప్రథమంగా చలనచిత్రాలు అపరాధాలను "ఉజ్వలమైన సరళి"లో ప్రదర్శించకపోవడం ముఖ్యం.

చలనచిత్రయుగ ప్రారంభం నాటినుంచీ హాలీవుడ్ "సెన్సేషన్ థ్రిల్లర్స్" చిత్రాలు - దేశదేశాల ప్రేక్షక హృదయాలలో అపరాధంపట్ల ఆసక్తి పెంపొందించినవి

"సెన్సేషన్ థ్రిల్లర్స్" నవలల ప్రభావం కూడా ప్రజలపై ప్రసరించకపోలేదు.

సంఘ విద్రోహక శక్తులను ప్రేరేపించే ఇటి చిత్రాల నిర్మాణాన్ని నిరోధించడం ప్రభుత్వానికి, సెన్సారులకు కర్తవ్యమనక తీరదు.

ఇది జరగనిపక్షంలో ఎదేశంలో అపరాధాలు ప్రబలి దేశం కల్లోలంలో పడిపోతప్పదు.

—రాధాకృష్ణ



"సిగరెట్లు మానరా?"
"మరదలుపెళ్లి" చిత్రంలో
శ్రీమతి సూర్యకుమారి, శ్రీ ముక్కామల

చిత్రజగతి

నిమ్మి, కిశోర్‌సాహు, ప్రేమనాథ్‌లతో బొంబాయి ఫిలిం ఆర్ట్సువారు "బుజ్‌దిల్" అనే చిత్రం తయారుచేస్తున్నారు.

* * *

బొంబాయి ఫిల్మిస్థాన్ లిమిటెడ్‌వారు హిందీ, తమిళ భాషలలో "ఆనంద మఠ" చిత్రాన్ని తయారుచేస్తున్నారు. ఈ చిత్రంలో రంజన, భరత్ భూషణ్ ప్రధాన భూమికలు నిర్వహిస్తున్నారు హేమన్‌గుప్త దర్శకుడు.

* * *

బొంబాయి సంతోషి ప్రొడక్షన్స్‌వారు రెహానా, రంజన్, సాధనాబోస్‌లతో "షిన్‌షినాక్ బూబ్లా" అనే చిత్రం తయారుచేస్తున్నారు.

బిహార్ క్షామ బాధితుల సహాయార్థం ఫైజాబాద్ జిల్లా (యు. పి) గ్రామ పంచాయితీలు 3,000 మణుగుల ఆహారధాన్యాలను పంపడానికి నిశ్చయించాయి.

రేడియో

(సోమవారం, మే 28)

విజయవాడ: 357.1 మీటర్లలో ఉదయం 7-0 తెలుగున వార్తలు; 7-15 మద్రాసు బి వలె; 7-30 మద్రాసు వలె; 8-0 ఆంగ్లమున వార్తలు.

మధ్యాహ్నం 1-0 మద్రాసు బి వలె; 1-30 ఆంగ్లమున, హిందీలో, తెలుగున వార్తలు; 4-0 (రి).

సాయంత్రం 5-30 టి ఆర్. రామనాథ భాగవతర్ (గా); 6-0 ఆంగ్లమున వార్తలు; 6-10 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6-20 (రి); 6-30 "గ్రామస్థుల కార్యక్రమం"; 7-0 తెలుగున వార్తలు; 7-15 "గ్రామస్థుల కార్యక్రమం" 7-30 సంగీతశిక్షణ; 7-45 కాలచక్రము—అంతర్జాతీయ వార్తాసమీక్ష, వి. పి. రావు; 8-0 టి లక్ష్మీనారాయణశాస్త్రి (వీ). 8-20 టి. ఆర్. రామనాథ భాగవతర్ (గా); 8-40 టి. లక్ష్మీనారాయణశాస్త్రి (వీ); 9-0 ఆంగ్లమున వార్తలు; 9-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ): 211.3, 31.28 మీటర్లలో ఉదయం 7-0 త్యాగితం; 7-30 టి ఎస్. కోకిలం (గా); 8-0 ఆంగ్లమున వార్తలు.

211.3, 31.28 మీటర్లలో మధ్యాహ్నం 12-30 ఎమ్. గోవిందస్వామినాయుడు (వే); 1-30 ఆంగ్లమున, హిందీలో వార్తలు; 1-50 (రి). 2-30 (రి), 4-30 (రి).

211.3, 49.30 మీటర్లలో సాయంత్రం 5-30 తిరుప్పత్తూర్ చెల్లమ్మాళ్; 6-0 ఆంగ్లమున వార్తలు; 6-10 స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్య వార్తలు (ఆంగమున); 6-20 కె. హరిహరయ్యర్ (వీ); 7-0 (రి); 7-45 (రి); 8-30 నాగర్‌కోయిల్ కె. మహదేవన్ (గా); 9-0 ఆంగ్లమున వార్తలు, 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (బి): 270.3, 41.32 మీటర్లలో ఉదయం 7-0 తెలుగున వార్తలు; 7-15 (రి)

270.3, 41.32 మీటర్లలో మధ్యాహ్నం 12-0 కార్మికుల కార్యక్రమం; 1-0 (రి); 1-40 (రి); 1-50 తెలుగున వార్తలు; 2-0 విలయవిన్యాసము (కా). 2-10 హిందీపాఠము; 4-0 కె. రత్నాంబాళ్ (గా).

270.3, 60.98 మీటర్లలో సాయంత్రం 6-20 (రి); 6-30 "గ్రామస్థుల కార్యక్రమం", 7-0 తెలుగున వార్తలు; 7-15 "గ్రామస్థుల కార్యక్రమం"; 7-30 ఆంధ్రసమ్మేళనం; 8-0 పి. లీల 9-15 ఎవరుయతి ఎవరుగణిత రూపకము, 9-30 టి. ఆర్. పాప (వ). 10-0 (రి); 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్: 411.0 మీటర్లలో ఉదయం 7-00 తెలుగున వార్తలు; 7-15 నేటి కార్యక్రమసమీక్ష (హిందీలో); 7-20 వి. పి. రామమూర్తి; 7-50 (రి); 8-0 ఆంగమున వార్తలు; 8-10 విలయవిన్యాసము (వ) 8-30 బాపూరావు (ఫా). 8-50 షకీమ్ ఉన్నిసా (ప గీ), 9-0 ఉర్దూలో వార్తలు.

మధ్యాహ్నం 12-30 (రి); 12-50 మహారాష్ట్రమున వార్తలు. 1-0 మహిళాసమాజ కార్యక్రమం, 1-30 ఆంగ్లమున వార్తలు; 1-40 (రి). 1-50 తెలుగున వార్తలు.

సాయంత్రం 5-30 కన్నడమున కార్యక్రమం; 6-00 ఆంగ్లమున వార్తలు; 6-10 స్థానిక ప్రకటనలు; 6-20 బాపూరావు (ఫా); 6-35 ఈవారం లేఖలు—శ్రోతల ఉత్తరాలకు జవాబులు; 6-45 గ్రామసీమ; 7-0 తెలుగున వార్తలు; 7-15 గ్రామసీమ. 7-15 కన్నడమున, ఉర్దూలో వార్తలు; 8-15 ఉర్దూలో ప్రసంగం; 8-30 ఆరిక్యము—నాటిక, రచన. "రాఘూను"; 8-45 సంస్కృతమున కార్యక్రమం; 9-0 ఆంగ్లమున, హిందీలో వార్తలు; 9-30 (రి); 10-15 ప్రసార సమాప్తి.

తులలేని సంపద, దరిలేని దారిద్ర్యం: పర్షియా ప్రజల దుస్థితిపై ప్రధాని ముసాదిక్ ప్రకటన

పెట్రోల్ కంపెనీని తాము వశపరచుకొన్నప్పటికీ, దాని నిర్వహణక్రమంలో మార్పు రాబోదట

టెహరాన్, మే 25—

జాతీయకరణ గావించబడినప్పటికీ ఆంగ్లో-ఇరానియన్ ఆయిల్ కంపెనీని యథాతథంగా నడిపించడానికే తమ ప్రభుత్వం సంకల్పించిందనీ, పర్షియానుంచి ప్రపంచానికి పెట్రోల్ సప్లయి తగ్గకుండా యథాప్రకారం కొనసాగింపజేయడమే ఈ నిర్ణయం ప్రధానోద్దేశమనీ ప్రధాని మహమ్మద్ ముసాదిక్ నేడు ప్రకటించారు.

తమ పెట్రోల్ పరిశ్రమను జాతీయకరణ గావించుకోడానికి జరిగిన నిర్ణయంపట్ల బయలుదేరుతున్న అపోహలను తొలగించడానికి నేడు మజ్లిస్‌లో జరిపిన విలేకరులగోష్ఠిలో ఒక ప్రకటనచేస్తూ, కంపెనీకి పర్షియా ప్రభుత్వానికి మధ్య 1933 లో జరిగిన 60 సంవత్సరాల ఒడంబడిక విశ్వప్రయోజనకరమైనది గనక కంపెనీకి పరిహారం చెల్లింపువిషయంలో అది ప్రాతిపదిక కాబోదని ఆయన వివరించారు.

పర్షియన్ ప్రజల దారిద్ర్యానికి కారణభూతమైన పరిస్థితులనుగురించి విదేశీయ విలేకరులు పూర్తిగా అవగాహన చేసుకోవాలని ఉద్బోధిస్తూ రుద్ధకంఠస్వరంతో ఆయన ఇలా అన్నారు:

"గ్రామాలలో పరిస్థితి పట్టణాలలో కంటె మరీ అధ్వాన్నంగావున్నది. పర్షియన్ ప్రజలు నిరుపేదలు కావడానికికారణం వారికి గల అపార సంపత్సౌభాగ్యాలు విదేశీయులచే కొల్లగొట్టబడుతూ వుండడమే.

"ఈ నికృష్ట పరిస్థితి ఇలాగే కలకాలం కొనసాగడానికి ఎంతమాత్రం వీలులేదు. పర్షియన్ ప్రజలు ఇంతకాలం ఓరిమిపట్టి చూశారు కాని ప్రయోజనం లేకపోయింది ఓరిమి నశించినప్పుడు కల్లోలం చెలరేగడం సహజం. ఈ కల్లోలం ఒక్క పర్షియాలోనే కాక మొత్తం మధ్యప్రాచ్య దేశాలన్నింటిని అలముకోవచ్చు కూడా.

"తృతీయ ప్రపంచ యుద్ధాన్ని నివారించాలంటే పర్షియన్ ప్రజల దారిద్ర్య పరిస్థితిని తొలగించడం ముందు అవసరమనీ నేను వేరే చెప్పనక్కరలేదు ఇందుకు మాకు రెండే రెండు మార్గాలు కలవు ఒకటి, విదేశాలనుంచి అప్పుతెచ్చుకోవడం; రెండు, మాకుగల వస్తుసంపదను వినియోగించుకోవడం.

"విదేశాలనుంచి ఋణం సంపాదించడానికి మేము శాయశక్తుల ప్రయత్నించాము. కాని, అణుమాత్రం కూడా ఫలితం లేకపోయింది. ఇంక మాకు మిగిలిన మార్గాంతరం మా నైసర్గిక వస్తుసంపదను, ముఖ్యంగా పెట్రోల్‌ను లాభసాటిగా వినియోగించుకోవడం ఒక్కటే.

"పర్షియా తలపెట్టిన సంస్కరణలలో మొట్టమొదటిది పెట్రోల్ పరిశ్రమను జాతీయకరణ గావించడం. ఈ చర్య ఒక్క పర్షియాకే కాకుండా, మధ్యప్రాచ్యానికి, మొత్తం ఆసియాఖండానికే అభివృద్ధిదాయకం కాగలదనడానికేటి సందేహంలేదు. ఇది ప్రపంచ ప్రాముఖ్యంగల చర్య.

"బ్రిటిష్ ఆయిల్‌కంపెనీ కల్పవృక్షంవలె తనకు లాభాలను చేకూరుస్తున్న పెట్రోల్ వ్యాపారానికి నీళ్లు వదులుకోడానికి యిష్టపడదనే విషయాన్ని మేము అర్థం చేసుకోగలం, కాని, ప్రజాస్వామ్య స్వాతంత్ర్యాల పరిరక్షణకు కంకణం కట్టుకొన్నామని చెప్పుకుంటున్న రాజ్యాలు కంపెనీకి మంచి సలహానివ్వడంమానిమా ఆంతరంగికవ్యవహారాలలో అనవసరంగా జోక్యం కలిగించుకోడానికి ఎందుకు ప్రయత్నిస్తున్నవో మాత్రం మాకుబోధపడడంలేదు."

కంపెనీ ఆస్తిపాస్తులను పర్షియా బలవంతంగా స్వాధీనపరచుకొనబోతున్నదని కంపెనీ ఏజెంట్లు విదేశాలలో అసత్యప్రచారం సాగిస్తున్నారనీ, నిజానికి, ఆ ఆస్తిపాస్తుల వాటి సొంతదారైన పర్షియాకు అప్పగింత పెట్టబడగలవనీ ఈ సందర్భంలో కంపెనీకి చట్టసమ్మతంగాగల హక్కులను గురించి పర్షియా తప్పక ఆలోచించగలదనీ స్పష్టం చేస్తూ, ఈ గురుతర కార్యభారం జయప్రదంగా నెరవేరేటట్టు తమకు తోడ్పడవలసిందిగా డాక్టర్ ముసాదిక్ ప్రజాస్వామిక రాజ్యాలకు విజ్ఞప్తి చేశారు కూడా.

పర్షియా ప్రభుత్వం ఆంగ్లో-ఇరానియన్ ఆయిల్ కంపెనీకి అల్టిమేటంను అందజేసిన సరిగా 24 గంటలకు ప్రధాని ముసాదిక్ పై ప్రకటన చేశారు ఈ ప్రకటన తక్కిన పర్షియన్ మంత్రుల ఆమోదం పొందినదని తెలుస్తున్నది.

అట్లీతో మారిసన్ చర్చ

లండన్, మే 25—బ్రిటిష్ విదేశాంగ మంత్రి హెర్బర్ట్ మారిసన్ నేటి ఉదయం ప్రధాని అట్లీని కలుసుకొని పర్షియన్ పెట్రోల్ సమస్యను గురించి ఆయనతో చర్చించారు

వచ్చేవారం పార్లమెంటులో మిస్టర్ మారిసన్ చేయగల ప్రకటన సారం వుండవలసిన తీరును గురించి వీరు చర్చించినట్టు ఇచ్చటి రాజకీయ వర్గాలలో విశ్వసించబడుతున్నది

మిస్టర్ మారిసన్ తాజాగా వ్రాసిన లేఖకు పర్షియన్ ప్రభుత్వం ఇంకా తన సమాధానాన్ని పంపలేదని విదేశాంగశాఖకు చెందిన ఒక ప్రతినిధి తెలియజేశాడు.

ఆంగ్లో-పర్షియన్ పెట్రోల్ వివాదం విషయంలో బ్రిటిష్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని, వచ్చే మంగళవారంనాడు సెలవులఅనంతరం పార్లమెంటు తిరిగి సమావేశమైనప్పుడు కన్సర్వేటివ్‌లు దుయ్యబట్టుకుని తీవ్రంగా విమర్శించ దల్చుకున్నారని నేడిక్కడ తెలుస్తున్నది.

కన్సర్వేటివ్‌ల విమర్శకు ప్రభుత్వం తరఫున తగు సమాధానం చెప్పే నిమిత్తం సోమవారంనాడు బ్రిటిష్ మంత్రివర్గ సర్వసభ్య సమావేశం జరగవచ్చునని కూడా తెలుస్తున్నది.

బాజ్‌పాయ్‌తో పర్షియన్ రాయబారి చర్చలు

న్యూఢిల్లీ, మే 25— ఢిల్లీలోని పర్షియన్ రాయబారి మిస్టర్ ముస్తా నౌరీ-ఎస్ఫాందియారీ నేడు

(మిగతా 2 వ పేజిలో)

విపణి వీధి

సవరను రేటు

మద్రాసు, మే 26—

	అమ్మకం సన్ను	రు.	అ.	పై
సవరం చిల్లరధర	....	80	6	0
పాట్లా బంగారం	....	117	12	0
మూసా బంగారం	....	116	0	0
వెండి సందతులాలు	....	205	8	0
వెండి చిల్లర ధర	....	2	1	6

న్యూయార్క్ ప్రత్తి (అక్టోబర్)

న్యూయార్క్, మే 25—

నేటి ఓపెనింగ్	....	38 21
నేటి క్లోజింగ్	....	38 02

Edited, Printed and Published by NARLA VENKATESWAR RAO at the "Indian Express" Press, Old Madras Club Compound, 'CLUB HOUSE' Mount Road, Madras.

Regd. No. M. 3938. ANDHRA PRABHA, MADRAS THE LARGEST CIRCULATED TELUGU DAILY

సంపటి 14 సంచిక 126
4 పేజీలు వెల :: :: ఒక అణా
మద్రాసు: మంగళవారం
29-5-1951

★ ★
ఆంధ్రప్రభ
ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు
80,975

కొత్త డెమొక్రాటిక్ పార్టీ సంస్థాపనకు నిర్ణయం

ఆచార్య కృపలానీ ప్రకటన

జూన్ 16, 17 తేదీలలో పాట్నాలో సమావేశం

న్యూఢిల్లీ, మే 28 —

ఇటీవల కాంగ్రెస్‌నుంచి వైదొలగినవారు దేశంలో డెమొక్రాటిక్ పార్టీని నెలకొల్పడానికి జూన్ 16, 17 తేదీలలో పాట్నాలో సమావేశం కాగలరని ఆచార్య కృపలానీ నేడు ప్రకటించారు.

జూన్ 14 వ తేదీ సాయంకాలం అడ్‌హాక్ విషయ నిర్ణయ సభ జరుగగలదని, వివిధ రాష్ట్రాల ప్రతినిధులు దాదాపు 100 మంది ఈ సభలో పాల్గొంటారని, తర్వాత జరిగే మహాసభ సర్చించే తీర్మానాల పాఠాలను ఈ విషయ నిర్ణయసభ తయారుచేయగలదని, మహాసభ కొత్త పార్టీ నియమావళిని, తక్షణ కార్యక్రమాన్ని సిద్ధపరుస్తుందని కూడా ఆయన అన్నారు.

ఆచార్య కృపలానీ తన ప్రకటనలో ఇంకా క్రిందివిధంగా అన్నారు:—

"కాంగ్రెస్ డెమొక్రాటిక్ ఫ్రంట్ సభ్యులు, ప్రస్తుత కాంగ్రెస్ పరిస్థితులపట్ల అసంతృప్తి కలిగినవారు త్వరలో తమ భావి కార్యక్రమాన్ని నిర్ణయించుకొంటారని కాంగ్రెస్ డెమొక్రాటిక్ ఫ్రంటును గడచిన నెల రద్దు చేయడానికి ఆమోదించిన తీర్మానంలో సూచించబడింది. అప్పటినుంచి వివిధ రాష్ట్రాలలోని మిత్రులు కాంగ్రెస్‌తో తెగతెంపులు చేసుకున్నారు. మరి కొందరు చేసుకొనున్నారు. కాంగ్రెస్ నుంచి వైదొలగిన వారు, వైదొలగిన వారి దృక్పథంతో ఏకీభవిస్తున్నవారు దేశంలో కొత్త డెమొక్రాటిక్ పార్టీ స్థాపనకు పాట్నాలో సమావేశం కానున్నారు. ఈ కొత్త పార్టీ నియమావళి మున్నగునవి సిద్ధపరచడం కోసం ఒక చిన్న విషయ నిర్ణయసభ జరుగుతుంది. ఈ సభలో వివిధ రాష్ట్రాల అడ్‌హాక్ ప్రతినిధులు పాల్గొంటారు. ఈ అడ్‌హాక్ విషయ నిర్ణయసభ జూన్ 14 వ తేదీన జరుగుతుంది. తర్వాత 16, 17 తేదీలో జరిగే మహాసభ విషయ నిర్ణయసభ సిద్ధపరచిన కొత్తపార్టీ నియమావళిని తక్షణ కార్యక్రమానికి తుది ఆమోదం ప్రకటిస్తుంది."

కాంగ్రెస్ సమైక్యానికి కృషి

పాట్నా సమావేశం వాయిదా వేయాలని కృపలానీకి అభ్యర్థన

న్యూఢిల్లీ, మే 27—పాట్నా సభను వాయిదా వేయవలసిందని కాంగ్రెస్ సమైక్యతకోసం పాటుపడుతున్న పార్లమెంటు సభ్యులు ఆచార్య కృపలానీని మిస్టర్ రఫీ అహమద్ కిద్వాయిని కోరారని తెలుస్తున్నది.

చిరకాల మిత్రులను వదలి కాంగ్రెస్‌నుంచి వేరుపడడం వంటి ముఖ్య సమస్యపై తుది నిర్ణయం అఖిలిండియా కాంగ్రెస్ కమిటీ చర్చల తర్వాత జరగడం సముచితమని కాంగ్రెస్ సమైక్య సాధకుల పక్షాన పార్లమెంటు సభ్యుడు కాకా భగవంత్ రాయ్ నేడొక ప్రకటన చేశారు. సమైక్యానికి తుది యత్నం చేయాలని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూను కూడా కోరామని ఆయన అన్నారు.

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఎ. ఐ. సి. సి. కార్యాలయంలో జూన్ 12 వ తేదీన సమావేశమై ఎ. ఐ. సి. సి. ప్రత్యేక సమావేశం జరపాలనే అభ్యర్థనను గురించి చర్చిస్తుంది.

చంద్రనగర్ కాంగ్రెసు కమిటీ ప్రారంభోత్సవ సభలో అల్లరి

చంద్రనగర్, మే 27—కొత్తగా ఏర్పాటు చేయబడిన తాత్కాలిక చంద్రనగర్ కాంగ్రెసు సంఘం ప్రారంభోత్సవం నేటి సాయంత్రం జరుగగా, అల్లరిజరిగి, వగంలోనే సభ విరమించ[illegible]

వినోబాకు నెహ్రూ అభినందన

హైదరాబాద్, మే 28—

ఆచార్య వినోబా భావే తెలంగాణా కల్లోల ప్రాంతంలో చేస్తున్న సేవను ప్రశంసిస్తూ భారత ప్రధాని పండిట్ నెహ్రూ ఆయనకు నేడొక లేఖ వ్రాశారు. ఆచార్య భావే మరికొంతకాలం తెలంగాణాలో గడపడం సముచితమనికూడా ప్రధాని సూచించారట. అహింసా విధానమొక్కటే తెలంగాణాలో శాంతిని నెలకొల్పగలదని, తను చేస్తున్నది గాంధీజీ చూపిన మార్గాన్ని అనుసరించడానికి ప్రయత్నంమాత్రమేనని ఆచార్య భావే ప్రధాని లేఖకు ప్రత్యుత్తరం వ్రాశారని తెలుస్తున్నది.

ఒరిస్సాకు తెలంగాణా కమ్యూనిస్టుల వ్యాప్తి

కోరాపుట్టిజిల్లా మోటుగ్రామం తమ కార్యరంగంగా నెలకొల్పుకున్నట్లు అధికారవర్గాల వార్త

కటక్, మే 27—

దాదాపు 12 మంది తెలంగాణా సాయుధ కమ్యూనిస్టులు నిజాం ప్రాంతంనుంచి పరారీ అయి, ఒరిస్సాలో తలదాచుకున్నారని, ప్రస్తుతం వారు కోరాపుట్టిజిల్లాలో వుంటున్నారని అధికారరీత్యా నేడిక్కడికి వార్తలు వచ్చాయి.

ఈ ప్రాంతానికి కోరాపుట్ జిల్లా అధికారులు పోలీసు దళం పంపించారని, కమ్యూనిస్టులను పట్టుకొనడానికి ఒరిస్సా మిలిటరీ పోలీసుదళం కూడా పంపబడిందని తెలుస్తున్నది.

ఒరిస్సా దక్షిణ పరిహద్దులోని కోరాపుట్ జిలా హైదరాబాద్ తూర్పు సరిహద్దుకు 30 మైళ్ళ దూరంలో ఉన్నది. కమ్యూనిస్టులు ఈ మార్గంగా తూర్పు గోదావరి జిల్లా కొండ ప్రాంతాల గుండా ఒరిస్సా చేరినట్లు తెలుస్తున్నది.

[illegible] 'మోటు' [illegible] కమ్యూనిస్టులు తమ కార్యరంగంగా చేసుకున్నారని తెలుస్తున్నది.

ఒరిస్సాలో తెలంగాణా కమ్యూనిస్టుల వ్యాప్తిని నిరోధించడానికి మద్రాసు పోలీసులు తూర్పు గోదావరి జిల్లాలో తగు ముందుజాగ్రత్తలు తీసుకున్నారని ఈ అధికారవర్గాల వార్తలే తెలుపుతున్నవి.

ఇండియా మంత్రులలో అభిప్రాయ భేదం

న్యూఢిల్లీ, మే 28—ప్రజా ప్రాతినిధ్యం రెండవ బిల్లులో వివాదగ్రస్తమైన క్లాజులను గురించి పార్లమెంట్ సభ్యులు రాజీకి రావడానికి వీలుగా రెండు గంటల సేపు నేడు పార్లమెంట్ సమావేశం విరమించబడింది. పార్లమెంట్ సమావేశాన్ని విరమించాలా లేదా అన్న సమస్యపై ఇండియా మంత్రుల మధ్య అభిప్రాయభేదం పొడ సూపింది.

కొందరు సభ్యులు సూచించిన ప్రకారం పార్లమెంట్ సమావేశాన్ని రెండుగంటలసేపు వాయిదా వేయగలమని స్పీకర్ సూచించగా పార్లమెంటరీ వ్యవహారాల శాఖామంత్రి శ్రీ సత్యనారాయణసిన్హా ఆమోదం తెలిపారు. ఆ తరువాత రెండు నిమిషాలు ఆలస్యంగా వచ్చిన న్యాయశాఖ మంత్రి డాక్టర్ అంబేద్కర్ స్పీకర్ నిర్ణయాన్ని మార్చుకోవాలని కోరారు. అప్పుడు ప్రధాని పండిట్ నెహ్రూ అసమ్మతి సూచకంగా తలతిప్పారు. ఇంతలోనే స్పీకర్ సభను వాయిదా వేస్తే నష్టంలేదని చెప్పారు. తుదకు 11-30 గంటలవరకు వాయిదావేయబడింది.

పశ్చిమ పాకిస్తాన్ లేబర్ ఫెడరేషన్ సోమవారంనాడు పూర్తిఅయిన వార్షిక సమావేశంలో పాకిస్తాన్‌లోని అన్ని కీలక పరిశ్రమలను, భూమిని జాతీయం చేయాలని తీర్మానించింది.

38 వ అక్షాంశరేఖ సరిహద్దుగా కొరియాలో శాంతికి తిరిగి కృషి

మిత్రరాజ్యసమితి కార్యాలయం, మే 27—

38 అక్షాంశరేఖ సరిహద్దుగా కొరియాలో యుద్ధవిరమణకు సమ్మతించడానికి తుది అవకాశంగా చైనా, ఉత్తర కొరియాలకు త్వరలోనే ఇంకొక రాజీ ప్రతిపాదన పంపించబడగలదని తెలుస్తున్నది.

అయితే, ఈ ప్రతిపాదన మిత్రరాజ్యసమితి యుద్ధవిరమణ సాధకసంఘం ద్వారా పంపబడేదీ, లేదా కొరియా యుద్ధరంగంలో పోరాడుతున్న సేనలకిదిగాయగల 14 రాజ్యాల సమష్టి ప్రకటన ద్వారా పంపబడేదీ ఇంకా స్పష్టంగా తెలియలేదు.

ఈ ప్రతిపాదనలో ఈ కింది షరతులు వుండగలవని కూడా తెలుస్తున్నది:— (1) అన్ని రంగాలలోను తక్షణమే యుద్ధ విరమణ, (2) 38 వ అక్షాంశరేఖ పొడుగునా 20 మైళ్ళ వెడల్పున తటస్థప్రాంతం ఏర్పాటు, (3) సమైక్య, స్వతంత్ర కొరియా సంస్థాపన విషయమై చర్చించడానికి మిత్రరాజ్యసమితి యాజమాన్యం కింద సమావేశం ఏర్పాటు.

కొరియా భవితవ్యం గురించి రాజకీయ రాయబారాలను ప్రారంభించడంవల్ల మాత్రమే కొరియాలో యుద్ధవిరమణ సాధ్యమని, ఫార్మోజా భవితవ్య సమస్యతోగాని, మిత్రరాజ్యసమితిలో చైనా సభ్యత్వ సమస్యతోగాని దానిని ముడిపెట్టరాదని ఇప్పుడు అమెరికన్ ప్రభుత్వ ప్రతినిధులు స్పష్టంగా పేర్కొంటున్నారు.

మిత్రరాజ్యసమితికి కెనడా మంత్రి హితవు

గౌరవప్రదమైన షరతులపై రాయబారాలద్వారా కొరియాలో శాంతిని సాధించడానికి ఏంతమాత్రపు అవకాశాన్ని అయినా వినియోగించుకోడానికి సర్వదా మిత్రరాజ్యసమితి సంసిద్ధంగా వుండాలని కెనడా విదేశాంగమంత్రి మిస్టర్ పియర్సన్ నిన్న హితబోధ చేశారు. మిత్రరాజ్యసమితి బ్రాడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ పై సూచన చేశారు.

బొంబాయి, మే 28—ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్ నేటి ఉదయం స్పెషల్ విమానంలో ఇక్కడినుంచి బయలుదేరి ఢిల్లీకి తిరిగివెళ్లారు.

ఉత్తరకొరియాలో 8 మైళ్ళవరకు సమితి సేనల పురోగమనం

రెండువేలమంది కమ్యూనిస్టు సైనికులు పట్టుపడ్డారట

టోకియో, మే 28— 38 వ అక్షాంశరేఖను నిన్న అధిగమించిన మిత్రరాజ్యసమితి సేనలు నేడు కూడా అదే ఉధృతంలో పురోగమించి తెల్లవారగానే 8 మైళ్ళ వైశాల్యంగల ప్రాంతాన్ని ఆక్రమించుకుని, రెండువేలమంది కమ్యూనిస్టు సైనికులను బందీలుగా పట్టుకున్నవి.

కొరియా యుద్ధరంగంలో ఇంత విశేషంగా సైనికులు బందీలుగా ఇంతకు పూర్వం చిక్కలేదు. ఒక కమ్యూనిస్టు దళాన్ని ముట్టడించి, నిరోధించి పరాభూతులను చేసిన అనంతరమే వారు [illegible]

120 మైళ్ళ [illegible] సేనలు [illegible]

బ్రిటిష్ సేనానుల బందీ

[illegible]

విలేకరి మృతి

[illegible]

ఎ.ఐ.సి.సి. ఉద్యోగులు

జీతం పెంచాలని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 27—ఎ. ఐ. సి. సి. కార్యాలయం ఉద్యోగులు నేడు సమావేశమై తమ కష్టసుఖాలను చర్చించారు. కొందరు ఉద్యోగులపట్ల మావున్న అయుతాభిమానాన్ని, పక్షపాతాన్ని నిరసిస్తూ తీర్మానించారు. తమ జీతం, కరువుభత్తెం హెచ్చించాలని కూడా వారు అభ్యర్థించారు.

బర్మా భారతదేశానికి 48 కోట్ల 15 లక్షల రూపాయల అప్పు చెల్లించవలసివున్నది. 1942 నుంచి బర్మా పడ్డీనైనా చెల్లించలేదు.

శాంతి విజ్ఞాపనలు

ప్రొఫెసర్ క్యూరీకి వారెన్ ఆస్టిన్ లేఖ

న్యూయార్క్, మే 28—మిత్రరాజ్యసమితిలో అమెరికా ప్రతినిధి మిస్టర్ వారెన్ ఆస్టిన్ ప్రపంచ శాంతి మహాసభ అధ్యక్షుడు ప్రొఫెసర్ ఫ్రెడరిక్ జోలియట్ క్యూరీకి ఒక లేఖ వ్రాస్తూ, శాంతి విజ్ఞాపనలను మిత్రరాజ్యసమితికి చేయడంకంటె మాస్కో, పెకింగులకు చేయడం మంచిదని సూచించారు.

ప్రపంచ శాంతిసంఘం కృషిని బలపరచవలసిందని తనకు ప్రొఫెసర్ క్యూరీ వ్రాసిన లేఖకు జవాబు వ్రాస్తూ కొరియాలో యుద్ధాన్ని ఎవరు ప్రారంభించినదీ లోకానికి బాగా తెలుసునని మిస్టర్ ఆస్టిన్ అన్నారు.

పెట్రోల్ పేచీలో మధ్యవర్తిత్వానికి పర్షియా ప్రాతికూల్యం

కంపెనీ బూటకం లెక్కలు చూపిస్తున్నదని ఆరోపణ

టెహరాన్, మే 27—

పర్షియా తన పెట్రోల్ వివాదాన్ని పరిష్కారం నిమిత్తం ఒక నిష్పాక్షికమైన జడ్జికిగాని, తుదకు విద్రతాసంఘంవంటి అంతర్జాతీయ సంస్థకుగాని ప్రతిపాదించబోదని, "ఆయిల్ నేషనలైజేషన్ బోర్డు"లో పర్షియా ఆర్థికశాఖ ప్రతినిధి మిస్టర్ కజెమ్ హసీబీ, ఇండియా ప్రెస్‌ట్రస్ట్ విలేకరి కిచ్చిన ఒక ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

ఈ ప్రపంచంలో "నిష్పాక్షికులు" ఎవ్వరూ లేరని ఆయన అన్నాడు.

ఆంగ్లో-ఇరానియన్ కంపెనీ చర్యలను విమర్శిస్తూ ఆయన ఇలా అన్నారు: "ఆంగ్లో-ఇరానియన్ కంపెనీ తన ఖాతా పుస్తకాలలో లెక్కలను తారుమారు చేసివేసింది. మాటవరసకు 1949లో జరిగిన సంగతే తీసుకొందాము. ఆయవ్యయ పట్టికను తయారుచేసే ముందు 110 లక్షల స్టర్లింగ్‌లను లాభాల నుంచి తగ్గించి వేరేపెట్టింది. ఇందువల్ల ఈ మొత్తంలో నూటికి 20 వంతులు పర్షియాకు దక్కకుండా పోయింది.

ఆంగ్లో-ఇరానియన్ కంపెనీ ఇంత దగుల్బాజీగా వ్యవహరించకపోతే ఈ వ్యవహారం ఇప్పుడు ఇంత వరకు వచ్చేదేకాదు."

తన వాదాన్ని సమర్థించుకుంటూ ఆయన అంకెలను అనర్గళంగా ఉదాహరించాడు. నూనె గనులలో చేస్తున్న పర్షియన్‌లకు కంపెనీ కల్పించిన సౌకర్యాలు పూజ్యమని ఆయన మరింతగట్టిగావిమర్శిస్తూ, ఇలా అన్నాడు:

"అబదాన్‌లో దాదాపు 20,000 మంది కార్మికులు కేవలం "కన్నాల"లో ఎలుకలవలె బ్రతుకుతున్నారు. మరి 10,000 మందికి కంపెనీ "ఇళ్ళు" కట్టించింది. ఈ ఇళ్ళచుట్టూ మురికిపేట, మంచినీళ్ళు కాలువలు లేకుండా కలరితో ప్రవహిస్తూ ఉంటాయి. బాకు (కంపెనీ) మమ్మల్ని మనుష్యులనుకుందా? జంతువులనుకుందా?"

బోర్డు సమావేశానికి కంపెనీ ప్రతినిధి హాజర్

రేపు బుధవారంనాడు జరుగనున్న "ఆయిల్ నేషనలైజేషన్ బోర్డు సమావేశానికి టెహరాన్‌లో కంపెనీ ముఖ్య ప్రతినిధి మిస్టర్ రిడ్లర్ సెడన్ హాజరై ఈ వివాదం విషయమై ప్రభుత్వ ప్రతినిధులందరిని "పరిశీలకుడు" హోదాలో కలుసుకొనగలరని తెలుస్తున్నది.

[illegible]

రహస్య ప్రకాశికలు

[illegible]

మజ్లిస్‌లో ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు

[illegible]

ఆఫ్రికా ఆదివాసులకు శాశ్వత బానిసత్వం—డేనియల్ మలాన్ కొత్త ఎత్తు

(ఆంధ్రప్రభ విలేకరి) జోహాన్నెస్‌బర్గ్, మే 27—

దక్షిణాఫ్రికా ప్రధాని డాక్టర్ డేనియల్ మలాన్ అనుసరిస్తున్న జాతివిచక్షణ విధానం ఫలితంగా యావత్తు దక్షిణాఫ్రికా శ్వేతజాతుల ఆధిపత్యంక్రింద చిన్న చిన్న బానిస రాష్ట్రాలుగా విభజించబడే లక్షణాలు కనబడుతున్నవి.

బాంటూలందరూ ఒక్కటే ఏక ఆఫ్రికన్ జాతిగా రూపొందకుండా వారిదేశం ప్రత్యేక కుల, వర్గ ప్రాంతాలుగా విభజించబడగలదని, ఇందుకు అవసరమైన సమాచారమంతా ఇటీవలి జనాభాలెక్కలవల్ల ప్రభుత్వానికి తెలిసిందని తెలుస్తున్నది.

చిటూ రంగుజాతులు నివసించే ఉపరాష్ట్రాలలో శ్వేతజాతి రాజ్యాన్ని నెలకొల్పడానికి మొదటి మెట్టుగా వర్గనాయకులకు తిరిగి అధికారం సంక్రమింపచేయబడగలదని, ఆ తరువాత ఆయా వర్గాల మధ్య పోటీని పెంచడంద్వారా వర్ణపాతిత్యానికి కృషిచేసేందుకు వారు ప్రోత్సహించబడగలరని తెలుస్తున్నది.

వర్గనాయకులకు తిరిగి పెత్తనం అప్పగించాలనే ప్రతిపాదన ఇటీవల, నేటి వ్యవహారాలశాఖ తరపున ప్రచురించబడిన ప్రతి ప్రకటనలోను ప్రస్తావించబడుతూనేవున్నది. ప్రస్తుతం సెనేట్ పరిశీలిస్తున్న "నేటివ్ లాస్ చట్టం"లో ఇందుకు సంబంధించిన అంశాలు పెక్కు కలవు. ఇది కొత్తరకం "బానిస చట్టం" అని, ఇందువల్ల అనేకవేలమంది ఆదిమవాసులు నిరాశ్రయులు కాగలరని పెక్కుమంది భయపడుతున్నారు. ఇందువల్ల ఆఫ్రికన్‌లకు ఏ పని చేయడానికి, కదలడానికి, మెసలడానికి కూడా [illegible]

విధి నిర్వహణలో బెబ్బులికైనా వెరవని టపా బంట్రోతు

షిల్లాంగ్, మే 27— అస్సాం గవర్నర్ శ్రీ జయరాందాస్ దౌలత్‌రాం నేడిక్కడ తంతి-తపాలా ప్రదర్శనానికి ప్రారంభోత్సవం జరుపుతూ, విధినిర్వహణలో ప్రాణత్యాగానికి వెరవని ఒక టపా-రన్నర్ గాథను ప్రస్తావించారు.

ఈ రన్నర్ వెళ్ళేదారిలో ఒక బెబ్బులి పొంచివుండి. రన్నర్ వెళ్ళే ముందురోజు ఆ పులి కొందరు గ్రామీణులను చంపి లాక్కుపోయింది. టపా తీసుకొనివెళ్ళడం మానివేయవలసిందని గ్రామీణులు హెచ్చరించారు. కర్తవ్యపరాయణుడైన ఆ రన్నర్ కు ఆ సలహా రుచించలేదు. గంటలుబెల్లి గణగణ మనిపిస్తూ రన్నర్ తనదారిని బయలుదేరాడు. ఇకచేసేదీమీలేక గ్రామీణులు ఆయన సహాయంకోసం వెళ్ళవలసిందని వెట్టివానిని ప్రతిమాలారు.

రన్నర్ తన విధి నిర్వహణలో బలి కావడం తథ్యమే అయింది. బెబ్బులి తన పైబడి లాక్కుపోతున్నప్పటికీ కర్తవ్యనిష్ఠుడైన ఆ రన్నర్ తన టపా సంచిని వెట్టివానిపైవు విసిరి తపాలా ఆఫీసులో అప్పగించాలని కేకవేశాడు.

క్రిమి బాంబుల వాడకానికి అమెరికా నౌకలలో ఏర్పాట్లు

మాస్కో, మే 27— క్రిమి బాంబులతో యుద్ధం సాగించడానికి వీలుగా అమెరికా యుద్ధనౌకలలో ఏర్పాట్లు చేయబడుతున్నవని విమర్శిస్తూ రష్యన్ నౌకాదళానికి చెందిన "రెడ్ ఫ్లీట్" పత్రిక నేడు ఒక వ్యాసాన్ని ప్రకటించింది.

నిరియాపై ఇజ్రాయెల్ విద్యాదు

విమానాల యుద్ధవిరమణ సరిహద్దుపై ఎగిరినవట

[illegible]

శ్రీ యస్. లాల్

న్యూయార్క్, మే 28—[illegible] జెనీవాలో ప్రారంభంకానున్న అంతర్జాతీయ కార్మిక సమావేశంలో పాల్గొనడంకోసం మిత్రరాజ్యసమితి అసిస్టెంట్ సెక్రటరీ-జనరల్ శ్రీ యస్. లాల్ నేడు విమానములో న్యూయార్క్‌నుంచి బయలుదేరారు.

న్యూయార్క్, మే 27—ఉత్తర ధృవప్రాంతాలను మెట్టివచ్చిన లింకాన్ ఎల్స్‌వర్త్ తన 71 వ సంవత్సరంలో గతరాత్రి మరణించాడు.

అంతర్జాతీయ కార్మిక సంఘం ఆసియా ప్రాంత సమావేశం

కరాచీలో రేపు ప్రారంభం కాగలదట

[illegible]

మాజీ సైనికుల నిరసన ప్రదర్శనాలు

జోహాన్నెస్‌బర్గ్, మే 28—[illegible]


పెకెడీ ఖామా

మరికొంతకాలం ప్రవాసంలోనే వుండాలట

లండన్, మే 26—[illegible]

విజయవాడ స్టేషన్ డైరెక్టర్

విజయవాడ, మే 28—ఆంధ్రియా రేడియో విజయవాడ కేంద్రానికి మొదట స్టేషన్ డైరెక్టర్‌గా [illegible]



పేరంటాలు చిత్రం ప్రేక్షకులకు డైరెక్టర్ గోపీచంద్ విజ్ఞప్తి

మీరు 25-5-51 తారీఖునుంచి ఆంధ్రదేశంలోని కొన్ని కేంద్రాలలో నాచే డైరెక్టు చెయ్యబడిన పేరంటాలు చిత్రాన్ని చూస్తున్నారు.

30-5-51 తారీఖువరకు ఇప్పుడు మీరు చూస్తున్న కాపీని చూడండి. 31-5-51 తారీఖునుంచి ఇదే చిత్రం కొన్ని నూతన మార్పులతో ఇప్పుడు మీరు చూస్తున్న కేంద్రాలలో విడుదల చెయ్యబోతున్నాం.

ఈ కొత్త పద్ధతిగా నేను మొదటే ఎందుకు పూర్తిచెయ్యలేదో ఊహించి, ఈ మార్పులవల్ల చిత్రానికి ఏ విధంగా బలం చేకూరిందో సకారణంగా తెలియజెయ్యండి. మీరు తెలియజేసిన వాట్లలోని ఉత్తమ రచనకు రు. 1116-0-0 (వెయ్యినూటపదహార్లు) బహుమతి ఇస్తాను.

28-5-51

ఇట్లు,
మీ శ్రేయోభిలాషి
గోపిచంద్
సోమసుందరం స్ట్రీట్, 17,
మద్రాసు.

1951 మే 29 మంగళవారం
ఖరనామ సంవత్సర
వైశాఖ బహుళ నవమి
నవమి సా॥ 4.47 గంటలవరకు
పూర్వాభాద్ర నక్షత్రం రా॥ 7-17 గంటలవరకు
వర్జ్యం తె 4 56 గంటలవరకు

ఆంధ్రప్రభ

1951 మే 29, మంగళవారం

ఆచార్య వినోబా కృషి

మోకాళ్ళపైకి కట్టిన కొల్లాయితో పైన కప్పిన ముతక దుప్పటితో నూరుపౌనులకు మించని బరుగు దేహంతో, మూడుకాళ్ళ ముసలి తనాన్ని సూచించే చేతికర్రతో, ఐదడుగుల ప్రమాణంగల ఒక వ్యక్తి ఇప్పటికి ఇరవై యేండ్ల క్రిందట, చట్ట విరుద్ధంగా ఉప్పు తయారుచేసి స్వరాజ్యం సాధిస్తానంటూ సముద్ర తీరానికి కాలినడకను బయలుదేరాడు.

అదొక ప్రహసనంగా ఎంచి ఫక్కున నవ్వింది లోకం. రాజ్యాంగ చతురులు, మహామేధావులు అనదగిన వారనేకులు 'ఇదీ ఒక యోచనేనా' అని అవహేళన చేశారు. అంతేవాసులు, అంతరంగికులు సహా కొందరు అనుమానాలచే పీడించబడ్డారు.

అయితేనేం, అణుమాత్రంగా బయలుదేరిన ఉప్పు సత్యాగ్రహం అచిరకాలంలోనే ఆసేతు హిమవంతంగా వ్యాపించింది. సంశయాత్ములకు అంతలో సంశయ విచ్ఛిత్తి కలిగింది. విషయజ్ఞులమని రొమ్ము విరిచినవారికి అంతలోనే వివేకోదయం జరిగింది. గాంధీజీ దండి ప్రస్థానం ఇండియాలో బ్రిటిష్ ప్రభుతను కూకటివేళ్ళతో కదిలించింది. విరగబడి నవ్వినలోకమే చివరకు వెర్రిదైంది.

సుమారు నాలుగు నెలల క్రిందట శ్రీ వినోబా భావే మధ్యప్రదేశ్‌నుంచి కాలినడకను తెలంగాణాకు పయనమైనప్పుడు ఇదే విధంగా ఆయన అమాయకత్వానికి, లోకజ్ఞాన రాహిత్యానికి సానుభూతి కనపరచిన బుద్ధిమంతులు కొందరు లేకపోలేదు.

కాని, రెండు మాసములు పూర్తిగా నిండని తన తెలంగాణా పర్యటనలో శ్రీ వినోబా ఏమి సాధించ గలిగినాడన్న ప్రశ్నకు నిన్నటిదినం కమ్మంమెట్టునుంచి మాకందచేయబడిన పరికొత్త వార్త ఒక్కటిచాలు. అందులో విశేషమిది: "మే 25, ఆచార్య వినోబా భావేకు కమ్మంమెట్టులో అఖండ సన్మానం జరిగింది. ఈ పూటలో పౌరులు నిర్మించదలచిన ధర్మసత్రానికి శ్రీ వినోబా ప్రారంభోత్సవం చేశారు. స్థానిక కాంగ్రెస్ వాదులతో సంప్రతించారు. ఆచార్య భావే విజ్ఞప్తియేగా భూవసతిలేని పేదలకుగాను వెయ్యి ఎకరాలభూమి దానంచెయ్యబడింది."

పైవార్తలోని కడపటి వాక్యం గమనించండి. ఒక్క కమ్మంమెట్టులో సకృతుగా జరిగిన విషయం కాదు. శ్రీ వినోబా తెలంగాణాలో పర్యటన ప్రారంభించిన నాటి నుండి, ఇంచుమించు ప్రతిచోట కూడా, కొద్ది గొప్ప ఇదే విధంగా శ్రీమంతులు, భూస్వాములు, ఏవిధమైన బలవంతం లేకుండా, ఆచార్య భావే ఉపదేశాన్ని ఆలించి, బుద్ధిపూర్వకంగా భూదానం చేస్తున్నారు.

కత్తితో, కఠినచిత్తంతో, రక్తపాతంతో, భయోత్పాతంతో కమ్యూనిస్టులు తలపెట్టిన సంస్కరణను ఒక్క రక్తం బొట్టు చిందకుండా, ఒక్క ప్రాణి ఉస్సురనకుండా, అంతఃకరణను ప్రబోధించి, అహింసద్వారా సాధించడం సాధారణ విషయం కాదు.

అందుచేతనే శ్రీ వినోబాభావే కృషి ఇటీవల పార్లమెంటులో భారత ప్రధాని పండిట్ నెహ్రూ ప్రశంసను పాత్రమైంది. అంతేగాదు; పండిట్ నెహ్రూ శ్రీ వినోబా ఉద్యమాన్ని ఉగ్గడిస్తూ, మరికొంతకాలం తెలంగాణా సంచారం సాగించవలసిందిగా కోరినట్టూ, అందుకు శ్రీ భావే తెలంగాణాలో అహింసా ప్రచారం అవసరమని ప్రత్యుత్తరించినట్టుకూడా నేడు వింటున్నాము.

గాంధీజీ వెలిగించిన జ్ఞాన జ్యోతి ఆయనతో ఆరిపోలేదనీ, అహింసకు, ఆత్మశక్తికి ఏనాటికైనా విజయం తథ్యమేననీ, అధికారంలో ఉన్నవారి మనోవృత్తి ఎలామారినా, మహాత్ముని అంతరంగికులు కొందరిలోనైనా ఆతని ప్రభావం ఈనాటికీ ద్యోతకమౌతున్నదనీ ఆచార్య భావే తెలంగాణా పర్యటన రుజువుచేస్తున్నవి.

కలకత్తాలో
ఎం. బి. బి. ఎస్. పరీక్ష
అభ్యర్థుల సమ్మె

కలకత్తా, మే 28—ఇక్కడ నేడు ప్రారంభమైన ఎం. బి. బి. ఎస్. పరీక్షకు హాజరుకావలసిన అభ్యర్థులు హాజరు కాలేదు.

పరీక్ష హాలు గేటుముందు దాదాపు 500 మంది విద్యార్థులు గుమిగూడి పికెటింగ్ చేస్తున్నారు. పోలీసులు కావలా కాస్తున్నారు.

తమ ప్రాక్టికల్ క్లాసులు ఇంకా ముగియలేదు గనుక, 15 రోజుల పాటు పరీక్షను వాయిదా వేయాలని విద్యార్థులు కోరారట. విశ్వవిద్యాలయ అధికారులు నిరాకరించగా, విద్యార్థులు సమ్మె ప్రారంభించారు.

డిఫెన్సువారలకు
వోట్లు వేసే అవకాశం

ప్రజాప్రాతినిధ్యపు బిల్లులో కొత్త క్లాజు ఆమోదం

న్యూఢిల్లీ, మే 28— డిఫెన్సులో వున్నవారు పోస్టుద్వారా గాని, పోస్టల్ బ్యాలెట్ ద్వారా గాని తమ వోటు వేయడానికి అవకాశం కల్పిస్తున్న ప్రజాప్రాతినిధ్యపు బిల్లులోని క్లాజును నేడు పార్లమెంట్ ఆమోదించింది.

వివాద గ్రస్తమైన క్లాజులపై రాజీకి రెండు గంటలు వ్యవధి ఇచ్చిన అనంతరం 11-30 గంటలకు పార్లమెంట్ సమావేశంకాగా, సైనిక దళసభ్యులు, ప్రభుత్వోద్యోగులు, వారి భార్యలు, డిఫెన్సువారు ఓట్లువేయడానికి అవకాశం కల్పిస్తూ అంబేడ్కర్ ప్రతిపాదించిన కొత్త క్లాజు ఆమోదించబడింది. తొగడ మిగిలివున్న మిగతా క్లాజులను కూడా కొన్ని సవరణలతో ఆమోదించింది వివాద గ్రస్తమైన ఎడవ క్లాజుపై చర్చ ప్రస్తుతానికి నిలిపి వేయబడింది

1951 లో బట్టల కోటా

తలకు 11 గజాల వంతున లభ్యం కాగలదని మెహతాబ్ వివరణ

న్యూఢిల్లీ, మే 28—ఇండియాలో బట్టల ఉత్పత్తి ఇప్పటి ధోరణిలోనే సాగినట్టయితే, చేనేత బట్టతోసహా తలకు 11 గజాలవంతున బట్ట 1951 వ సంవత్సరంలో లభ్యంకాగలదని ఇండియా పరిశ్రమలమంత్రి శ్రీ హరేకృష్ణ మెహతాబ్ పార్లమెంటు నేటి సమావేశంలో ఒక ప్రశ్నకు జవాబు చెప్పారు.

దేశంలో బట్టల ఉత్పత్తిలో నూటికి 80 వంతులు రాష్ట్రప్రభుత్వాలద్వారా ప్రజలకు అందచేయబడగలదని, మిగతా 20 వంతులు మిల్లులు స్వేచ్ఛగా అమ్ముకోడానికి అవకాశం కల్పించబడిందని ఇదైనా తరుస ప్రాంతాలలో మిల్లు యజమానులు, బట్టను ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేయరాదని కూడా ఆయన వివరించారు.

రాష్ట్ర ప్రభుత్వాలు తమ కోటాలను పూర్తిగా పుచ్చుకోగలమని హామీ ఇచ్చేటట్లయితే మిల్లు యజమానుల కోటాలను పూర్తిగా రద్దుచేసే విషయమే ప్రభుత్వం ఆలోచించగలదని ఆయన అన్నారు

హిందీ విశారద విద్యాలయం

అంగలూరు, మే 20— శ్రీ గాంధి ఆశ్రమం (అంగలూరు పోస్టు, కృష్ణాజిల్లా) లోని విశారద విద్యాలయంలో తరగతులు ప్రారంభమైనవి రాష్ట్రభాషలో ఉత్తీర్ణులైనవారు, ప్రవేశిక తప్పినవారు ఈ విద్యాలయంలో చేరవచ్చును. కాన రాగోరు విద్యార్థులు వెంటనే మే నెలాఖరులోగా వచ్చి చేరాలనీ ఇప్పుడు చేరే విద్యార్థులు ఫిబ్రవరి పరీక్షలో కూర్చొనవచ్చుననీ వ్యవస్థాపకుడు శ్రీ ఎర్నేని సుబ్రహ్మణ్యంగారు తెలుపుతున్నారు

తాజావార్తలు

వాషింగ్టన్, మే 28 — కొరియా యుద్ధ విరమణకు మిత్రరాజ్యసమితి కొత్త రాజీ ప్రణాళికను గురించి అమెరికన్ అధికారవర్గాలవారు మౌన ముద్ర వహించారు విదేశాంగశాఖ ప్రతినిధి ఆ వార్తను ధృవపరచడానికి నిరాకరించారు ఈ విషయమై ప్రశ్నలు తప్పించుకోడానికి ఆతడు ఆరాటపడ్డాడు

కొరియా యుద్ధవిరమణ సాధక సంఘమే ఈ రాజీ ప్రతిపాదనను పంపగలదని అభిజ్ఞులు భావిస్తున్నారు.

• • •

న్యూఢిల్లీ, మే 28—ఇండొనీసియా లో ని ఇండియా రాయబారి డాక్టర్ సుబ్బరాయన్ మాతృదేశానికి తిరిగి రావించినట్టు కోరినాడని ఒక ప్రశ్నకు నేడు సమాధానంగా పార్లమెంట్‌లో ప్రధాని నెహ్రూ చెప్పేడుబారు.

• • •

కరాచీ మే 28 —కమ్యూనిస్టులతో సంబంధం లేని అంతర్జాతీయ ట్రేడ్ యూనియన్ ... రేషన్ ఆసియా ... సమావేశం నేడు ఇక్కడ ...

కాసుకైనా కొరగాని కవులు

పారిస్, మే 27—"మీ కవితలకు గిరాకీ లేదండి!" అనే ప్రచురణకర్తల మాటలను వినివిసిగివేసారిన పారిస్ కవులు నేడు తమ రచనలను సంతలో పెట్టి స్వయంగా అమ్మడం ప్రారంభించారు

మహాకవి విక్టర్ హ్యూగో నివసించినచోట వీరు తమ సంతను పెట్టారు. టైపుచేసిన, చేతితో వ్రాసిన తమ రచనలను ప్రతి 10 ఫ్రాంకుల చొప్పున అమ్ముతున్నారు.

చెన్నపురిలో చేనేతవారి సత్యాగ్రహం

43 వ రోజు వివరాలు

మద్రాసు, మే 28—నేడు నెక్రపెరియస్ ముందు సత్యాగ్రహం చేయడానికై చాకలిపేట, సైదాపేట, మైలాపూర్, ట్రిప్లికేన్ చేనేత సత్యాగ్రహ శిబిరాలనుంచి ఏడు దళాలుగా బయలుదేరి వెళ్ళిన 80 మంది చేనేతవారిని నగరంలోని పలు ప్రాంతములలో పోలీసులు అరెస్టు చేశారు.

చాకలిపేట శిబిరంనుంచి రెండుదళాలుగా బయలుదేరిన 22 మందిలో 11 మంది తిరువొత్తియూర్ హైరోడ్డులోను, 11 మంది కొరుక్కుపేట స్టేషన్‌వద్దను అరెస్టు చేయబడినారు ఈసందర్భంలో వినాదాలు చేసిన శ్రీయుతులు నాపా వీరభద్రయ్య (మానెల్లూరు), నాపా మునిస్వామి (మాదరపాకం) గారలు కూడా అరెస్టు గావించబడినారు.

సైదాపేట నుంచి మూడు దళములుగా బయలుదేరిన 41 మందిలో 11 మంది కోడంబాకం హైరోడ్డులోను, 15 మంది డైరెక్టర్ ఆఫ్ కంట్రోల్డు కమోడిటీసు ఆఫీసు ముందు మరొక 15 మంది నెక్రపెరియట్ ముందు అరెస్టు అయినారు.

మైలాపూరు శిబిరంనుంచి శ్రీమతి జాలమ్మగారి నాయకత్వానబయలుదేరిన స్త్రీదళం (11 మంది) మందవల్లి బస్ స్టాండువద్ద అరెస్టు చేయబడినది ట్రిప్లికేన్ శిబిరంనుంచి బయలుదేరిన ఆరుగురు పైక్రాఫ్ట్సురోడ్డు సమీపంలో అరెస్టు చేయబడిరి.

నిన్న అరెస్టు చేయబడిన 193 మంది రాత్రి తొమ్మిది గంటలకు విడుదల చేయబడినారు.

నిన్న కూడా పెరియమెట్టు, ఫ్లవరుబజారు, నార్తుబీచ్ మున్నగు పోలీసుస్టేషనులలో నిర్బంధించబడిన చేనేతవారికి నీరుగాని, భోజనంగాని యివ్వబడలేదట.

ఈపూరుపాలెం సభ

చీరాల, మే 27—ఈపూరుపాలెం గ్రామ చేనేత కాంగ్రెస్ అధ్వర్యాన మే 24 వ తేదీన చేనేత కాంగ్రెస్‌సభ జరిగినది సభకు శ్రీ అన్నం ఆదినారాయణగారు అధ్యక్షత వహించారు. మద్రాసులో జరుగుతున్న చేనేత సత్యాగ్రహంలో అదిమంచి పాల్గొని, యిప్పుడే స్వస్థలానికి వచ్చిన గుంటూరుజిల్లా చేనేత కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఉపన్యసిస్తూ సత్యాగ్రహులపై పోలీసులు జరుపుతున్న దౌర్జన్యాలను ఖండించారు.

తర్వాత జి చంద్రశేఖరుడుగారు వారిని, వారితోటి సత్యాగ్రహులను మదరాసులో పోలీసువారు పెట్టిన బాధలను విపులీకరించారు. పిమ్మట అధ్యక్షుడు మాట్లాడుతూ, ప్రజలకు ప్రభుత్వంపై విశ్వాసం దినదినం దిగజారిపోతున్నదని. ఇకనైనా చేనేతవారి అవసరాలను ప్రభుత్వం గుర్తించడం మంచిదని అన్నారు.

కాంగ్రెసు నుంచి రాజీనామాలు

విజయవాడ మే 25—గడచిన ఆదివారం నుండి తమ కార్యాలయమునకు ఆంధ్రదేశంలోని వివిధ ప్రాంతాలనుంచి కాంగ్రెసులో తమకు గల అన్ని పదవులకు, ప్రాథమిక సభ్యత్వమునకు రాజీనామాలు యిచ్చినట్టు 574 మంది తెలియజేశారని, వీరిలో కొందరు దాదాపు 15 ఏండ్ల నుండి కాంగ్రెసు సేవకులుగా నున్నవారనీ ప్రజాపార్టీ కార్యాలయంవారు తెలుపుతున్నారు.

విశాఖ నియోజకవర్గానికి బై-ఎలక్షన్

మద్రాసు, మే 25—శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు (విశాఖపట్టణం పట్టణ నియోజకవర్గం), శ్రీ కున్హికుమరన్ నంబియార్ (పశ్చిమ కోస్తా భూస్వాముల నియోజకవర్గం) రాజీనామా యివ్వడం వల్ల మద్రాసు లెజిస్లేటివ్ అసెంబ్లీలోను, శ్రీ ఎస్. కె. శరగోపి మొదలియార్ (సేలం) మరణించడం వల్ల కౌన్సిల్‌లోను ఖాళీ ఏర్పడిన స్థానాలకు బై-ఎలక్షన్ జరపడానికి ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నది. వీటికి నామినేషన్‌లు దాఖలు చేయడానికి జూన్ ఐదవతేదీ వరకు గడువు యివ్వడానికి ప్రభుత్వం తాత్కాలికంగా నిర్ణయించింది పోటీ వుండే ఎడల జూలై 29, 30 తేదీలలో పోలింగ్ జరుపబడునుతుందట.

మంత్రి శ్రీ చంద్రమౌళిగారి కుమారుని వివాహం

చెన్నపట్నం, మే 27—స్థానిక శ్రీ కల్లూరి చంద్రమౌళిగారి కుమారు... చిరంజీవి గోపాలస్వామికి, బందరు అడ్వకేటు చలసాని వెంకటాయిలుగారి కుమార్తె చిరంజీవి సౌభాగ్యవతి రాజ్యలక్ష్మి దేవికిని మే 30 వ తేదీని కనుమూరులో వివాహము జరుగునుసనియు ఏ కారణమువల్లనైనా శుభలేఖలు అందని మిత్రులు పత్రికద్వారా ఆహ్వానమును స్వీకరించి రావలెననియు, శ్రీ చంద్రమౌళిగారు కోరుచున్నారు వివాహ సందర్భమునప్రభుత్వపు ఆహార నిబంధనలకు వ్యతిరేకముగా భోజనఏర్పాటు జరుగనివనియు, ఎంపిక, ఎలాంటియును మాత్రమే ... అందజేయబడునియు ... వలసి ... వారు వ్రాస్తున్నారు.

ఆంధ్ర ప్రజా పార్టీ కౌన్సిల్ సమావేశం జూన్ ... విజయవాడలో ... బెజవాడలో రోడ్డుపైగల 16/174 గృహంలో జరుగుతుంది.

'పులిచింతల ప్రాజెక్టు తెలుగుసీమ కరువు తీర్పగలదు'

శ్రీ మోటూరి సత్యనారాయణగారి అభిభాషణ

పామర్రు, మే 20—ఇండియా పార్లమెంటు సభ్యులు శ్రీ మోటూరి సత్యనారాయణగారు, తెనాలి హిందీ ప్రేమీమండలి ప్రిన్సిపాల్ శ్రీ బోయనాటి నాగేశ్వరరావుగారు నేటి సాయంత్రం ఇచ్చటికి వచ్చారు ఈ సందర్భంలో విద్యావనం హిందీ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ యలమంచిలి వెంకటేశ్వరరావుగారు ఇచ్చటికివచ్చి ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేశారు.

సమావేశంలో పులిచింతల ప్రాజెక్టు వలన ఆంధ్రదేశానికి కలుగగల ప్రయోజనాన్ని గూర్చి శ్రీ సత్యనారాయణగారు ఇలా తెలియచేశారు.

"1908 వ సంవత్సరంలో కర్నల్ ఎల్‌గెర్, సి. టి మల్లిస్సి అనే యిద్దరు గొప్ప ఇంగ్లీషు ఇంజనీర్లు ఈ ప్రాజెక్టుకు ప్లాను వేశారు పులిచింతల విజయవాడకు 40 మైళ్ళ ఎగువను, జగ్గయ్యపేటకు ఆయిదుమైళ్ళ సమీపంలో వున్నది. దీనివలన కృష్ణాడెల్టాలో కనీసం ఏడు లక్షల ఎకరాలకు రెండవ పంటకు నీరు లభిస్తుంది. గుంటూరుజిల్లాలోని సత్తెనపల్లి, పల్నాడు, గుంటూరు, బాపట్ల, ఒంగోలు తాలూకాలలోని ఆరు లక్షల పది వేల ఎకరాలలో కొత్త మాగాణి సాగవుతుంది. నందిగామ, హైదరాబాదు సరిహద్దులలోవుండే రెండు, మూడులక్షల ఎకరాలు కూడా కొత్తమాగాణికింద సాగుకాగలవు. ఈ ప్రాజెక్టును ప్రారంభించిన తరువాత మూడు సంవత్సరాలలో ఆనకట తయారై ఏడులక్షల ఎకరాల పాతమాగాణికి, రెండవపంటకు నీరు సరఫరా అవుతుంది ఆనకట్ట కట్టిన రెండుసంవత్సరాలలోపల కొత్త కాలువలు తయారై తొమ్మిదిలక్షల ఎకరాలకుపైగా కొత్తమాగాణికి నీరు దొరుకుతుంది. ఆ తరువాత మూడు సంవత్సరాలలో మాగాణి మొదటిపంట కుదుటబడినమీదట, అయిదు లక్షల ఎకరాలకు రెండవపంటకు నీరువస్తుంది.

"దీనివలన ఎంతో ధాన్యోత్పత్తి, ధనసంపత్తి పెరగడమే కాకుండా ఈ ప్రాజెక్టుద్వారా ఒక లక్ష 50 వేల కిలోవాటుల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చెయ్యవచ్చు. ఈ విద్యుచ్ఛక్తితో ఎన్నో ఫ్యాక్టరీలను నడపటమే గాక గ్రామగ్రామాన పరిశ్రమలు పెట్టుకోవచ్చు కృష్ణా, గుంటూరు జిల్లాలవారలు ఈ ప్రాజెక్టును సాధిస్తే, ఈ రెండు జిల్లాలలోని దారిద్ర్యం తొలగిపోవటమే గాక ఆంధ్రదేశ నిరంతరాభ్యుదయానికి దోహద మేర్పడగలదు.

"ప్రస్తుతం ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలవల్ల అంటే మాచిఖండ్, శ్రీశైలం జలపాతాలనుంచి వచ్చే విద్యుచ్ఛక్తితోపాటు, ఈ ప్రాజెక్టువల్ల వచ్చే విద్యుచ్ఛక్తిని కూడా చేరిస్తే, వాల్తేరునుంచి మదరాసు వరకు ఎలక్ట్రిక్ రైలుబండ్లను నడపవచ్చు. ఈ ప్రాజెక్టు తయారయితే పాత మాగాణికి ఇంతకంటె ఒకమాసం ముందుగనే అంటే మే నెల 15 వ తేదీనుంచే ఆకుమళ్ళు అడిపేందుకు నీరు లభించవచ్చు. ఈ ఆనకట కట్టడానికి మూడు సంవత్సరాలకంటే ఎక్కువ కాలం పట్టదు ప్రస్తుతం భారతప్రభుత్వం కాని, మరి యే ఇతర ప్రభుత్వంగాని ఏ ప్రాజెక్టులలో ఇంత తక్కువ ఖర్చుతో నిర్మాణం జరిగి, అధిక లాభాన్ని కూర్చగలది మరొకటి వుండబోదు.

"ఉదాహరణకు ప్రసిద్ధి చెందిన దామోదర వ్యాలీ ప్రాజెక్టును తీసికొందాము. దీనికి అయ్యే ఖర్చు నూరు కోట్లకంటే హెచ్చు. దీనివలన సాగుబడి తొమ్మిదిలక్షల 67 వేల ఎకరాలు మాత్రమే ఇందులో ఒకలక్ష 95 వేల ఎకరాల భూమి ఇది వరకే సాగుబడిలో వున్నటువంటిది. ఇందులో నీటి వల్ల వచ్చే విద్యుచ్ఛక్తి మన పులిచింతలనుంచి వచ్చే విద్యుచ్ఛక్తి కంటే ఎక్కువ కాదు రెండూ సమానమే అవుతవి.

"అయితే పులిచింతల ప్రాజెక్టునిర్మాణానికి కావలసిన డబ్బు ఎంత అనేది విషయం. దీనికి కావలసినది 18 కోట్ల రూపాయలు మాత్రమే. కృష్ణా, గుంటూరుజిల్లా ప్రజలు తలచుకొంటే ప్రభుత్వానికి, ప్రజలకు ఈ డబ్బు ఒకలెక్కలోనిది కాదు కాబట్టి ఐదు సంవత్సరాలలో సులభంగా ధనం సేకరించవచ్చు. రాష్ట్రప్రభుత్వంతోను, కేంద్రప్రభుత్వంతోను వందల కోట్లాది ఖర్చు అయ్యే ప్రణాళికలు తయారవుతున్నవి ఈ ప్రణాళికను కూడ పంచవర్ష ప్రణాళికలో చేర్పించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నవి. కాబట్టి దీని నిర్మాణానికి పై జిల్లావాసుల సహకారం అవసరం. కావున దీని నిర్మాణానికి తగిన చేయూత నిస్తారని విశ్వసిస్తున్నాను."

ఆంధ్రమహాసభ కార్యాలయ ప్రారంభోత్సవం

గుంటూరు, మే 21—"ఆంధ్రరాష్ట్ర నిర్మాణ సమస్య మళ్ళీ వెనకబడుతున్న విషయం గమనించి రాష్ట్రసిద్ధికై ఆంధ్రులందరు సమైక్యంగా కృషి చేయాల"ని ఆంధ్రోద్యమ ప్రారంభకులలో ఒకరైన శ్రీ ఉన్నవ లక్ష్మీనారాయణ పంతులుగారు నిన్న సాయంత్రం ఇచ్చట ఆంధ్రమహాసభ కార్యాలయ ప్రారంభోత్సవ సమయంలో ఏర్పాటుచేయబడిన బహిరంగసభకు అధ్యక్షత వహిస్తూ ఉద్బోధించారు

ఈ సందర్భంలో హాజరైన అతిథులకు ఆంధ్రమహాసభ ఉపాధ్యక్షులు శ్రీ పి. వి. కృష్ణయ్య చౌదరిగారు విందుచేశారు.

రాష్ట్రం సిద్ధించేలోగా ఆంధ్రదేశాన్ని పారిశ్రామికంగా అభివృద్ధిచేయడానికి ... ఆంధ్రులు ... గాలనీ, ధనవంతులు తమ ... కొత్త పరిశ్రమల స్థాపనకై వినియోగించాలనీ శ్రీ పి వి కృష్ణయ్యచౌదరిగారు ఉద్బోధించారు

శ్రీ జి. వి. పున్నయ్యశాస్త్రిగారు ఉపన్యసిస్తూ రాబోవు ఎన్నికలలోగానే ఆంధ్రరాష్ట్ర సమస్యపై కేంద్రప్రభుత్వం ఒక ప్రకటనచేసేటట్లు ప్రతి ఆంధ్రుడు కృషిచేయాలనీ, కార్యాలయ నిర్వహణకు, ప్రచారానికి అవసరమైన ధనసేకరణకు అందరు తోడ్పడాలనీ చెప్పారు.

ఆంధ్రమహాసభ భావికార్యక్రమాన్ని గురించి వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ జి హరిసర్వోత్తమరావుగారు ఉపన్యసించిన పిమ్మట కార్యదర్శి అభివందనలతో సభ ముగిసింది (మ వి)

తూర్పు గోదావరిజిల్లా ప్రజాపార్టీ వర్కింగ్ సమావేశం రాజమహేంద్రవరంలోని దానవాయిపేటలో జూన్ రెండవతేదీ మధ్యాహ్నం 3 గంటలకు జరుగుతుంది.

ఆచార్య వినోబాభావే

ఖమ్మంమెట్టులో ఘన స్వాగతం

ఖమ్మంమెట్టు, మే 25— ఆచార్య వినోబాభావే ఇక్కడికి వచ్చిన సందర్భంలో స్థానిక పౌరులు ఘనస్వాగత మిచ్చారు

ఆచార్య భావే స్థానిక ప్రజలు నెలకొల్పనున్న సత్రానికి శంకుస్థాపన చేశారు స్థానిక కాంగ్రెస్ నాయకులతో చర్చించారు. ఆయన అభ్యర్థనపై ఈ తాలూకా ప్రముఖులచే 1000 ఎకరాల భూమి దానం చేయబడింది

ఖమ్మంతాలూకా పర్యటన సందర్భంలో ఆచార్య భావే వెంట జిల్లాకాంగ్రెస్ కార్యదర్శి శ్రీ దావ వెంకటకోటయ్య, తాలూకా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కాశమూరి నారాయణ ఉపాధ్యక్షుడు వెల్లంపల్లి రామచంద్రయ్యగార్లు వున్నారు (మ వి)

విశాఖజిల్లా ప్రజాపార్టీ సభ

అనకాపల్లి, మే 21— విశాఖజిల్లా ప్రజాపార్టీ సభ నిన్న యిచ్చట శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణగారి అధ్యక్షతను జరిగింది శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు సభను ప్రారంభించారు సుమారు 200 మంది ప్రతినిధులు సభలో పాల్గొన్నారు.

శ్రీయుతులు టి విశ్వనాథం, కొమ్మారెడ్డి సూర్యనారాయణ గారు లచ్చన్న (యం ఎల్. ఎ) గారు ప్రజాపార్టీ ఆశయాలనుగురించి ఉపన్యసించిన పిమ్మట జిల్లాలోని వివిధ తాలూకాలలో ప్రజాపార్టీ సభలు ఏర్పాటుచేయడానికి కార్యకర్తలు నియమించబడ్డారు.

సాయంత్రం శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణగారి అధ్యక్షతను జరిగిన బహిరంగసభలో ప్రస్తుత ప్రభుత్వ విధానాలను తీవ్రంగా విమర్శిస్తూ పలువురు ప్రముఖులు ఉపన్యసించారు ఆహార సమస్యపట్ల ప్రస్తుత ప్రభుత్వ విధానాన్ని ఖండిస్తూ, ధాన్యాల రవాణాకు సంబంధించినంతవరకు తూర్పుగోదావరి, విశాఖ, శ్రీకాకుళం జిల్లాలను ఒకే జోన్‌గా నిర్ణయించాలని కోరుతూ సభలో తీర్మానించారు చేనేత సత్యాగ్రహులపట్ల ప్రభుత్వ విధానాన్ని నిరసించారు

సభలో నలుగురు సానుభూతి పరులు ప్రజాపార్టీకి తలకొక రు 500 చొప్పున విరాళ మిచ్చారు.

ఆయుర్వేద పరీక్షా ఫలితాలు

గుంటూరు, మే 26—శ్రీ రామమోహన ఆయుర్వేద కళాశాలవారు, (గుంటూరు) గత ఏప్రిల్‌లో నిర్వహించిన ఆయుర్వేదప్రవీణ పరీక్షలో ఈ కింది నెంబర్లుగల విద్యార్థులు ఉత్తీర్ణులైనారని ప్రిన్సిపాల్ శ్రీ డి. రంగాచార్యులుగారు ప్రకటిస్తున్నారు:—

ఫైనల్ ఇయర్ ఫస్ట్‌క్లాస్. —83.

థర్డ్ క్లాసు:—80, 81, 82, 84.

థర్డ్ ఇయర్:—16, 17, 19 21 22, అండ్ 73

సెకండ్ ఇయర్:—27, 29, 38 41, 42, 71

ఫస్ట్ ఇయర్:—32, 51, 55, 56, 60, 63, 65.

పాఠకులకు మనవి

నిన్నటి (28 వ తేదీ సోమవారం) "ఆంధ్రప్రభ" లో ప్రెస్‌రూమ్‌లో జరిగిన పొరపాటువల్ల రెండవపేజీ మొనాల్గవ పేజీగాకూడా ముద్రించబడింది. ఈ పొరపాటుకు చింతిస్తూ మన్నించవలసిందిగా పాఠకులకు విజ్ఞప్తిచేస్తున్నాము. —ఎడిటర్.

రాష్ట్రవార్తలు

విజయవాడ శ్రీ రామమోహన గ్రంథాలయంలో ఆంధ్ర ప్రజాపార్టీ కాంగ్రెసు ఉపాధ్యక్షులు శ్రీ ... వీరభద్రస్వామిగారి అధ్యక్షతను కృష్ణాజిల్లా వైద్యవిద్యానిధి ప్రారంభోత్సవం 22 వ తేదీని జరిగింది జిల్లా విద్యానిధి స్థాపించ వెయ్యవలసిన అవసరాన్నిగూర్చి శ్రీ అన్నవరపు సుబ్బారావు ... శ్రీ గుడివాడ ... శ్రీమతి బత్తుల కామాక్షమ్మగారు ప్రసంగించారు. దిగువ సభ్యులతో ఆర్గనైజింగ్ కమిటీ నియమించబడింది శ్రీ కొంకిమళ్ళ నాగభూషణంగారు (అధ్యక్షులు) శ్రీయుతుల ఎర్నేని ... మోటమర్రి లక్ష్మీనారాయణ గోపరాజు సుబ్రహ్మణ్య గుప్త, బచ్చువెంకటేశ్వర్లు, మేడపల్లి రంగయ్య గార్లు ఉపాధ్యక్షులు, డాక్టర్ రాయప్రోలు మురహరిగారు (కార్యదర్శి) శ్రీయుతుల తాడేపల్లి బసవయ్య గోనుగుంట నాగేశ్వరరావు, రేపాల శేషయ్య, తూనుగుంట రంగనాథం, బొల్ల పెద్దవీరాంజనేయులు గార్లు సంయుక్త కార్యదర్శులు.

వేల్పూరు 23 వ తేదీన వేల్పూరు ఆంధ్ర విజ్ఞాన పుస్తక భాండాగార సప్తమ వార్షికోత్సవం శ్రీ భమిడిపాటి కామేశ్వరరావుగారి అధ్యక్షతను జరిగింది. గ్రంథాలయాల ఆవశ్యకతను గూర్చి శ్రీయుతులు ... వెంకటనరసింహం పంతులుగారు, ముదిగంటి జగన్నాథశాస్త్రిగారు ఉపన్యసించారు సాయంత్రం అల్పాహారవిందు జరిగింది.

కోవూరు నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా కాంగ్రెస్ వర్కర్లు నెల్లూరుజిల్లా ప్రజాపార్టీ అధ్యక్షుడు శ్రీ బత్తిన రామకృష్ణారెడ్డిగారి అధ్యక్షతను 22 వ తేదీని సమావేశమైనారు అధ్యక్షుడు కాంగ్రెస్‌లో చీలికలు ఏర్పడ్డానికిగల కారణాలను తెలియజేశారు. పిమ్మట శ్రీ పర్వతరెడ్డి వెంకటరమణరెడ్డిగారు అధ్యక్షుడుగా, శ్రీ వేములపాటి సుబ్రహ్మణ్యంగారు కార్యదర్శిగా తాలూకా ప్రజాపార్టీ స్థాపించబడింది. చేనేతవారు చేస్తున్న సత్యాగ్రహాన్ని బలపరుస్తూ తీర్మానం చేశారు.

నూజివీడు రంగనగూడెం జమీందారు శ్రీ మిర్యాల వేంకటేశ్వరరావుగారు నూజివీడు వర్తకప్రముఖుడు శ్రీ కేతేపల్లి పురుషోత్తంగారిపై కోర్టు అద్దె కొరకు నూజివీడు జిల్లా మునసబు కోర్టులో తెచ్చిన దావాలో తీర్పు చెప్పక పూర్వమే పురుషోత్తంగారి దగ్గరనించి ఐప్పుడు తీసికొని వచ్చినందులకు నష్ట పరిహారమిప్పించవలసిందిగా పురుషోత్తంగారు పెట్టిన పిటీషన్‌ను విచారణ చేసి జమీందారు పురుషోత్తంగారికి నష్ట పరిహారం క్రింద వంద రూపాయలు ఇవ్వవలసిందిగాను, పురుషోత్తంగారు అద్దె క్రింద డెబ్భై ఐదు రూపాయలు ఇవ్వవలసిందిగాను నూజివీడు జిల్లా మునసబు శ్రీ నేమనూరి వెంకటేశ్వరరావుగారు తీర్పు చెప్పారు

• • •

ఈ పట్టణంలో ముప్పది సంవత్సరాలనుంచి కాంగ్రెస్ సేవచేస్తున్న శ్రీ మేతల రాములుగారు తన జిల్లా కాంగ్రెస్ సభ్యత్వానికి రాజీనామా ఇచ్చి నట్లు రూఢిగా తెలుస్తున్నది.

• • •

23 వ తేదీ సాయంకాలం శ్రీ కందిమళ్ల ... రామారావుగారి అధ్యక్షతను జరిగిన మా ... పంచాయతీ బోర్డు సమావేశంలో పట్టణంలోని సైకిళ్ల మీద, బండ్లమీద, పన్ను వేయుటకు తీర్మానించారు.

తూర్పు పాకిస్తాన్‌లో తిరిగి దోపిడీలు పెరిగిపవటి

న్యూఢిల్లీ, మే 28—

పాకిస్తాన్ లోని మైనారిటీ వర్గాల ధన, మాన, ప్రాణాలకు పూర్తి భద్రత లేనటు యూచించగల విధంగా ఇటీవల వార్తలు వస్తున్నవని వెల్లడిస్తూ, తూర్పు పాకిస్తాన్ నుంచి ఇండియాకు తిరిగి కాందిశీకులవలస ప్రారంభమైనదన్న వదంతిని ఇండియా విదేశాంగ శాఖ ఉపమంత్రి డాక్టర్ కేస్కర్ ఖండించాడు

ఇండో - పాకిస్తాన్ ఒడంబడిక అమలు గురించి పార్లమెంటులో ఒక సభ్యుడు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ తూర్పు పాకిస్తాన్‌లో దొమ్మీలు ఇతర నేరాలు పెరిగిపోతున్నవని ఆమోదించి, ఈ దుర్ఘటనలకు భయపడి అనేకమంది ఇండియాలోనే తలదాచుకుంటూ వుండివుండవచ్చునని ఒక సభ్యుడు సూచించినదానితో తాను ఏకీభవిస్తున్నటు కూడా డాక్టర్ కేస్కర్ అన్నాడు

ఇండో - పాకిస్తాన్ ఒడంబడికను పూర్తిగా అమలుపరిచే తలంపుతో, ఆ ఒడంబడిక షరతులను తు. చ. తప్పకుండా పాలించే విషయమై ఉభయ దేశాల ప్రతినిధులైన మైనారిటీవర్గాల మంత్రులిద్దరూ జాగ్రత్తగా కనిపెట్టి వుంటున్నారని, ఒడంబడికను అమలుజరపడంలో సహాయం చేసే నిమిత్తమై పశ్చిమ బెంగాల్, అస్సాం, తూర్పు బెంగాల్ రాష్ట్రాలలో నెలకొల్పబడిన మైనారిటీ కమిషన్‌లు ఇప్పటికీ పనిచేస్తూనే వున్నవనికూడా అన్నాడు.

తూర్పుపాకిస్తాన్‌లో దేవాలయాలు, తదితర పూజా మందిరాలు బలవంతంగా స్వాధీనం చేసుకోబడినవన్న అనేక వదంతులను పాకిస్తాన్ అధికారులు ఖండించారని చెబుతూ పాకిస్తాన్ ప్రభుత్వం సహకారం లేకుండా ఈ విషయమై ఇక ఎట్టి చర్యలను తీసుకోడానికి ఇండియా ప్రభుత్వానికి అవకాశం లేదని మరికొన్ని ప్రశ్నలకు డాక్టర్ కేస్కర్ జవాబు చెప్పాడు.

తూర్పు పాకిస్తాన్‌లోని మైనారిటీ వర్గంవారు తమ వృత్తులను సాగించుకోడం కష్టతరమౌతున్నదని కూడా కొన్ని ఫిర్యాదులు వచ్చిన మాట వాస్తవమేనని కూడా ఆయన అన్నాడు.

మారకంపై నిర్బంధాల సడలింపు

అంతర్జాతీయ ద్రవ్యనిధి వినతి

వాషింగ్టన్, మే 27—అంతర్జాతీయద్రవ్యనిధిలో సభ్యత్వం కలిగివున్న దేశాలకు నిధి నేడొక విజ్ఞప్తిని పంపుతూ అంతర్జాతీయ ఆర్థికరంగంలో కొంచెం కుదుటపడగలిగిన దేశాలు మారకంపైగల నిర్బంధాలను పూర్తిగా తొలగించాలని, లేదా కొంతవరకు వాటిని సడలించాలని కోరింది.

మారకంపైగల విధినిషేధాలవల్లనే ఇన్‌ఫ్లేషన్ పెరిగి. గిట్టనివరిశ్రమల అభివృద్ధికి ఆ ఇన్‌ఫ్లేషన్ కారణమై అత్యవసరమైన వస్తువులు కరువైపోయేవనికూడా నేడు ప్రచురించబడిన ద్వితీయ వార్షిక నివేదికలో సూచ్చరించబడింది

యూరోపియన్ దేశాల కరెన్సీ విలువల హెచ్చింపు ఆవశ్యకత

జెనీవా, మే 27—వివిధదేశాల కరెన్సీల మారకంరేట్లను తేలికగా సరిపుచ్చుకోడానికి, ఇన్‌ఫ్లేషన్ పెరుగుదలను కొంతవరకు నిరోధించడానికి యూరోపియన్ దేశాలు తమ కరెన్సీ విలువలను పెంచాలని, ఆలా పెంచినపిమ్మట అవసరమైతే తిరిగి పాతరేట్లకు వాటిని తగ్గించడానికి సాధ్యమైనంత పొదుపుగా వ్యవహరించడానికి సిద్ధంగా వుండాలని యూరోపియన్ దేశాల ఆర్థికసంఘం ఇన్‌ఫ్లేషన్‌పై ప్రచురించిన నివేదికలో సూచించింది.

ఆంధ్రా యూనివర్సిటీ

బి. ఇ., బి. కామ్., బి. యస్. సి., పరీక్షల ఫలితాలు

వాల్తేరు మే 25—గత మార్చి, ఏప్రిల్ మాసాలలో ఆంధ్రా యూనివర్సిటీ నిర్వహించిన ఆయా పరీక్షలలో ఈ కింది నెంబరు గల విద్యార్థులు ఉత్తీర్ణులైనటు రిజిస్ట్రార్ ప్రకటిసున్నారు:—

FIRST EXAM. IN ENGINEERING

PART II (NEW REGULATIONS)

First Class 118 35 36 41 47 48 58 68 80 81 87 92 93 97 98 200 02 15 16 18 19

Second Class 112 14 15 16 19 20 23 24 26 28 30 33 38 43 45 46 52 54 55 57 60 61 62 64 to 67 69 72 to 75 77 78 79 82 84 85 89 90 94 96 99 203 04 06 to 10 12 13 14

Passed in Mathematics III 113 22 25 27 31 34 37 39 40 53 63 71 83 86 91 95 201 05 11 17

Passed in Applied Mechanics II 113 25 32 37 40 44 50 59 63 95 205 11

Passed in Civil Engineering II 113 22 25 27 29 31 32 34 37 39 44 49 50 51 53 59 63 70 71 83 86 88 91 95 201 05 11 17

Passed in Mechanical Engineering II 113 22 25 27 29 31 32 34 37 39 40 44 49 50 51 53 59 63 71 83 86 88 91 95 201 05 11 17

Passed in Electrical Engineering II 113 22 25 27 29 31 32 34 37 39 40 44 49 50 53 59 63 70 71 83 88 91 201

Passed in Surveying 113 22 27 29 31 32 34 37 39 40 44 49 50 51 59 63 70 71 83 86 88 91 95 201 05 11

Passed in Civil Engineering Drawing 113 22 25 27 29 31 32 34 37 39 40 44 49 50 51 53 59 63 70 71 83 86 88 91 95 201 05 11 17

Passed in Machine Drawing 122 25 27 29 31 32 34 37 39 49 50 51 53 59 70 86 88 91 95 201 05 11 17

Passed in Estimating 113 22 25 27 29 31 32 34 39 40 44 49 50 51 53 59 63 70 71 83 86 88 91 95 201 05 11

Passed in Workshops 113 22 25 27 29 31 32 34 37 39 40 44 49 50 51 53 59 63 70 71 83 86 88 91 201 05 11 17

The results of the candidates with Register Numbers 121 and 156 will be announced later

PART II (OLD REGULATIONS)

First class 220
Second class 222
The result of the candidate with Register Number 221 will be announced later

B COM (New Regulations)

PART I—ENGLISH

FIRST CLASS Nil
SECOND CLASS 958
THIRD CLASS 2 to 10 111 to 23 25 26 27 29 30 31 33 36 38 40 41 43 46 51 52 55 56 58 to 65 67 to 70 72 73 74 76 77 79 80 81 85 86 88 to 93 95 to 204 05 06 07 322 to 26 28 to 38 40 41 43 to 43 50 51 53 55 to 61 63 to 71 73 to 76 80 81 82 85 86 87 90 91 93 to 400 04 05 06 08 10 11 12 14 15 16 19 20 21 23 24 25 28 to 32 34 35 37 38 39 41 43 to 46 49 to 55 60 to 63 65 to 72 74 76 77

613 to 55 57 61 63 to 68 70 to 77 80 82 84 to 87 90 92 94 95 96 98 to 704 10 12 14 15 17 18 20 21 22 24 25 26 30 to 43 45 48 to 58 60 61 63 64 66 67 69 to 76 78 to 81 83 84 85 93 to 96 99 800 to 08 928 30 to 39 41 to 47 49 to 52 59 to 69 71 to 82 85 87 90 91 92 94 96 98

1000 to 03 14 16 17 18 20 to 29 31 to 40 45 to 48 85 88 to 93 95 to 101 04 07 09 to 13 15 to 23 73 to 81 83 to 93 95 97 98 201 to 08 10 11 13 15 16 18 20 21 25 to 28 30 33 to 37 39 to 45 319 20 21 24 26 27 28 30 to 33 35 37 38 39 44 46 49 51 to 55 57 58 60

The results of candidates with Reg Nos 137 71 339 78 403 22 27 691 762 927 48 1087 94 1102 82 1200 09 22 23 31 1322 23 25 29 34 36 40 41 42 45 47 48 50 56 and 59 will be announced later

PART II

First Class Nil
Second Class 112 374 632 931 68
Third Class 14 15 16 113 14 15 17 19 to 29 31 32 33 36 38 to 46 48 51 52 55 to 65 67 69 72 74 76 89 92 211 13 322 23 24 26 28 to 31 33 34 36 38 41 43 45 47 48 50 to 53 55 56 57 59 60 61 64 65 67 69 to 73 75 76 79 to 83 86 90 91 92 94 95 96 98 400 02 06 to 12 14 15 16 19 20 21 23 24 25 28 30 32 34 35 37 38 56 58 59 61 62 83 88

614 15 16 19 20 22 23 24 26 27 29 34 to 43 45 to 48 50 to 55 58 59 61 63 66 68 70 to 74 76 77 80 81 84 86 87 90 92 to 96 98 to 710 12 to 16 31 34 to 44 46 49 to 58 60 61 63 66 to 76 80 to 85 87 88 90 809 to 12 14 15 17 to 21 24 928 29 35 36 39 to 43 45 46 47 49 to 55 57 58 59 63 to 67 69 70 73 74 76 to 80 83 85 87 to 92 94 96 97

1001 03 04 06 07 10 12 13 14 16 19 23 to [illegible] 52 [illegible] 9 90 92 93 95 to 98 101 04 [illegible] 09 to [illegible] 19 73 to 77 79 [illegible] 83 to 99 202 to 05 07 10 11 13 to 16 20 24 to 30 32 34 46 319 20 21 24 26 30 to 33 35 37 38 43 44 46 49 51 52 54 58 60 61

The results of candidates with Register numbers 137 71 339 78 403 22 691 762 927 48 1087 94 1102 82 1200 09 22 23 31 1322 23 25 29 34 36 39 to 42 45 48 50 56 and 59 will be announced later

The results in Part III of the Examination will be announced later

B Sc.

Part II—Optional Branches

First class 5 42 43 44 52 131 43 47 49 65 70 211 28 36 40 42 45 46 51 52 54 485 95

593 94 643 46 54 57 58 71 73 74 78 745 46 58 59 78 849 50 53 54 58 69 72 81 83 88 93 913 14 17 24 26 30 32 33 41 44 46 62 64 65 71

1122 25 26 51 52 54 55

Second class 2 40 118 46 54 58 64 84 88 89 97 201 03 05 06 07 21 25 34 37 38 43 44 47 50 76 487 88 89

502 to 05 07 13 14 17 19 20 21 86 87 89 to 92 639 47 49 52 56 60 63 79 81 744 47 51 64 65 68 71 73 75 76 83 87 88 90 91 97 846 51 56 73 84 98 903 04 08 18 19 25 28 34 39 42 47 49 51 52

1127 31 33 35 46 48

Third class 1 3 4 7 8 12 14 15 18 20 25 27 114 25 26 29 37 38 41 44 50 51 55 69 72 74 75 78 79 81 91 95 98 233 55 57 58 59 70 71 73 81 to 87 490 to 94 96 97 99

506 09 11 12 15 16 18 [illegible] 24 [illegible] 83 88 95 635

37 40 42 44 62 [illegible] 63 67 79 80 81 94 95 96 841 44 45 47 52 [illegible] 67 76 91 906 12 15 22 31 35 37 45 [illegible] 72 [illegible] 1 57 58

Passed in [illegible] II 21 24 41 46 [illegible] 30 62 119 32 39 5[illegible] 67 68 77 83 85 87 90 204 14 16 29 30 31 [illegible] 3 72 74 75 79 80 88 478 81

508 23 638 51 68 70 77 84 85 749 53 57 69 70 72 77 92 880 97 907 10 29 36 38 43 50 70 73

1117 18 19 21 29 37 39 40 43 45 50

Passed in Part II-B 9 31 34 35 59 61 133 36 86 256 60 63 65 66

525 28 29 30 645 762 85 864 957 63 68

The results of candidates with Reg Nos 130 182 and 636 are cancelled and they are debarred from appearing for any of the University examinations for a period of one year

The results of candidates with Reg Nos 748 750 754 and 1130 will be announced later

B. Sc (Hons)

Part II—Botany (Main)

First class 323 25
Second class 322 24 26 27

Part II—Botany (Subsidiary)

First class 347 80
Second class Nil
Third class 348
The results in the remaining subjects will be announced later

M. Sc. MATHEMATICAL PHYSICS

First class 453 54
Second class 455 56
The results in the remaining subjects will be announced later.

ఉభయ బెంగాల్‌ల మధ్య వివాదాంశాల పరిష్కారం

చీఫ్ సెక్రటరీల సమావేశంలో అంగీకారం

షిల్లాంగ్, మే 27—విభజన కౌన్సిల్ నిర్ణయాల ఫలితంగా తూర్పు పశ్చిమ బెంగాలుల మధ్య, తూర్పు బెంగాలు, అస్సాంల మధ్య ఏర్పడిన లావాదేవీలను గురించి మూడురాష్ట్ర ప్రభుత్వాల ప్రధాన కార్యదర్శులు నాలుగురోజులనుంచి సమావేశమైన కొన్ని అంశాలను చర్చించి పరిష్కరించారు.

ఒక రాష్ట్రం నుంచి మరొక రాష్ట్రం పోయిన అధికారుల ప్రావిడెంటుఫండ్, బదిలీ కాగితాల విషయంలో కూడా చర్చలు సంతృప్తికరంగా వున్నాయని ప్రకటింపబడింది.

త్రిపురా [illegible] పోయిన [illegible] జూన్ 15 [illegible] నవీ, నరిహ[illegible] అరికట్టి, [illegible] వటి శిక్షించ[illegible] నరిహద్దుల[illegible] జిల్లా మేజి[illegible] రించారు [illegible] జించినవారి[illegible] ప్రస్తుతం [illegible] వలసినదిగా [illegible] కోరడానికి, [illegible] నిర్ణయించి [illegible] నిర్ణయించారు.

తారాపోర్‌వాలా జలజంతు ప్రదర్శనశాల

ప్రెసిడెంట్ ప్రసాద్ చే ప్రారంభోత్సవం

బొంబాయి, మే 27—ఇండియా ప్రెసిడెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ నేడు ఇక్కడ తారాపోర్‌వాలా జలజంతు ప్రదర్శనశాల ప్రారంభోత్సవం జరుపుతూ, [illegible] గాను, పాక[illegible] ఎలసిన [illegible] చారు.

తారాపో[illegible] సముద్ర జ[illegible] నమన్వ[illegible] యంత్ర[illegible] దీని నిర్మా[illegible] రెండు లక్ష[illegible] తారాపోర్‌[illegible] జి. ఖేర్, [illegible] డి తప్పే [illegible]

ఇండియా, బ్రిటన్‌లమధ్య జరుగుతున్న వ్యాపారం నానాటికి పెరిగిపోతున్నదని లండన్‌లో ఆదివారంనాడు బ్రిటిష్ వాణిజ్యశాఖామంత్రి కార్యాలయంచేసిన ప్రకటనలో వెల్లడించబడింది.

పన్నులు చెల్లించే వారిపట్ల అధికారుల ప్రవర్తన

యూనియన్ రెవిన్యూ అధికారులకు ప్రభుత్వం తాకీదు

('ఆంధ్ర ప్రభ' ప్రత్యేక విలేకరి)

న్యూఢిల్లీ, మే 27—ప్రభుత్వోద్యోగి తన విధుల నిర్వహణలో ప్రజలకు కూడా సేవచేయాలనే సంగతి ప్రతి అధికారి గుర్తించాలని, ఆదాయం పన్ను, ఎక్సైజు పన్ను, సుంకాలు మున్నగు యూనియన్ రెవిన్యూశాఖల ఉద్యోగులకు ప్రభుత్వం ఆదేశించింది.

ఈ సందర్భంలో సేటుమంత్రి శ్రీ మహావీర త్యాగి సూచనపై ప్రజలతో యూనియన్ రెవిన్యూ అధికారులు వ్యవహరించవలసిన వైఖరిని నిర్దేశిస్తూ కేంద్ర రెవిన్యూబోర్డువారు కొన్ని కొత్త సూత్రాలను నిర్ణయించారు

ప్రజానీకంపట్ల రెవిన్యూ అధికారులు మొత్తం మీద అనుమానంతో వ్యవహరిస్తూ వారి న్యాయమైన హక్కులపట్ల నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారనే అభిప్రాయం ప్రజల మనస్సులనుంచి తొలగించే నిమిత్తం ఈ క్రొత్త సూత్రాలు అవసరమైనవని పేర్కొనబడినది

ఈ కారణంగా పన్నులు చెల్లించేవారితో వ్యవహరించేటప్పుడు ప్రభుత్వాదాయానికి నష్టం కాకుండా కచ్చితమైన దృఢ వైఖరి అవసరమైనప్పటికీ యిందుకోసం వారిపట్ల అధికారులు అమర్యాదగా ప్రవర్తించడంగాని, వారి న్యాయమైన హక్కులను నిర్లక్ష్యం చేయడం గాని ఎంతమాత్రం కూడదని ఆదేశించబడింది.

పన్నులు చెల్లించేవారు స్వల్పమైన పొరపాటు చేసినప్పటికీ అంతగా పట్టించుకోరాదనీ, స్వల్ప నేరాలకు కేసులుపెట్టడం సామాన్యంగా కూడదనీ సూచింపబడింది.

ప్రభుత్వంనుంచి తమకు రావలసిన సొమ్మును గురించి ప్రజలు చేసే ఫిర్యాదులను పరిష్కరించడంలో ఎంతమాత్రం కాలయాపన జరగరాదనీ, ఈ సందర్భంలో అధికారులు తమ వైఖరిని పూర్తిగా మార్చుకోవడం అవసరమని సూచించబడింది.

ప్రజలనుంచి పన్నులు వసూలుచేయడంలో చూపే శ్రద్ధను, అదనంగా చెల్లించిన పన్నులను తిరిగి వెంటనే చెల్లించడంలోకూడా ప్రభుత్వం చూపగలదనే అభిప్రాయం ప్రజలలో కలిగించాలని కూడా ఆదేశించబడింది.

సంస్థానాధీశులకు ఎన్నికలలో పాల్గొనే హక్కు

పార్లమెంటరీ ఉపసంఘం చర్చ

న్యూఢిల్లీ, మే 27—రాబోవు ఎన్నికలలో సంస్థానాధీశులు అభ్యర్థులుగా నిలవవచ్చునా? అనే సమస్యను కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సవరణల ఉపసంఘంవారు కొంతవరకు చర్చించారు.

దేశంలో సివిల్, క్రిమినల్ చట్టాల మున్నగు వాటి అమలుకు సంబంధించి తమకుగల ప్రత్యేక సౌకర్యాలను సంస్థానాధీశులు వదులుకునేపక్షంలో వారు ఎన్నికలలో అభ్యర్థులుగా నిలవవచ్చునని కొందరు సభ్యులు సూచించారు.

రేపు కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గ సమావేశంలో ఈ విషయం తిరిగి చర్చింపబడు తుంది.

కేంద్ర ప్రభుత్వం కార్మిక విధానం

ప్లానింగ్ కమిషన్ పరిశీలించాలని యజమానుల అభ్యర్థన

న్యూఢిల్లీ, మే 27—చట్టాలవల్ల కాక ఉత్పత్తి పెరిగితేనే కార్మికుల జీవనప్రమాణం పెరుగుతుందని. ఇండియా ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక విధానంలోనేమి. అమలుపరచిన, తలపెట్టిన చట్టాలలో నేమి ఈ సూత్రం ఎంతవరకు పాటింపబడిందీ ప్లానింగ్ కమిషన్ పరిశీలించాలని అఖిలభారత పరిశ్రమల యజమానుల సంఘం వారు ప్లానింగ్ కమిషన్ డిప్యూటీ ఛైర్మన్‌కు ఒక లేఖవ్రాస్తూ పేర్కొన్నారు. ఇట్టి పరిశీలన పరిశ్రమల అభివృద్ధికేకాక దేశక్షేమం, కార్మికుల శ్రేయస్సు దృష్ట్యా కూడా అవసరమని వారు అన్నారు పరిశ్రమల ఉత్పత్తిలో వుండేనే కార్మిక జనాభ్యుదయం సాధ్యమన్నారు.

ప్రభుత్వం సంబంధంపెట్టుకోనవసరం లేని వేతనాలు, కార్మిక వివాదాలు, కార్మిక సంరక్షణ వంటి విషయాలపై కూడా చట్టాలు చేయబడినవని, ఇందువల్ల పారిశ్రామికాధిపతులు పెక్కు కష్టనష్టాలు ఎదుర్కొంటున్నారని. భారతదేశం ఆర్థిక వ్యవస్థను, దాని అభివృద్ధికిగల అవకాశాలకు అనుగుణంగా ప్రభుత్వపు కార్మికవిధానాన్ని తిరిగి రూపొందించాలని పేర్కొన్నారు

న్యాయమైన వేతనాల నిర్ణయం బిల్లును ఉపసంహరించుకోవలసిందని కేంద్రప్రభుత్వాన్ని కోరారు.

కొత్తరకం కాగితం గుజ్జు

ఉత్తర ప్రదేశ్‌లో దొరకుతున్నది


లక్నో, మే 27—ఉత్తర ప్రదేశ్‌లోని బుందేల్ ఖండ్ ప్రాంతంలో పుష్కలంగా పెరిగే ఒక కొత్త రకం అడవిగడ్డి కాగితపు గుజ్జుకు దివ్యంగా పనికివస్తుందని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వంలో గృహ పరిశ్రమల విభాగం చేసిన ప్రయోగంవలన బుజువైంది ఇందువల్ల ఉత్తరప్రదేశ్ కాగితం పరిశ్రమకు కావలసినంత "గుజ్జు" లభించగలదట.

న్యూయార్క్, మే 23—1952 జూన్ 30వ తేదీతో అంతమయ్యే సంవత్సరంలో వివిధ దేశాల కోసం కేటాయించడానికి మూడు కోట డాలర్లను ప్రత్యేకించేబడ్జెట్‌ను మిత్రరాజ్యసమితి శిశుసంరక్షణ నిధికార్యవర్గం నేడు ఆమోదించింది

లాటిన్ అమెరికా, ఆసియా, తూర్పు మెడిటరేనియన్ ప్రాంతాలకు రిజర్వు నిధినుంచి ప్రత్యేకించబడిన కోటాలనుకూడా కార్యవర్గం ఆమోదించింది ఇండియాలో బీహార్ రాష్ట్రంలో క్షామపీడితులకు రెండు లక్షల డాలర్ల కేటాయింపును కార్యవర్గం ఆమోదించింది.


వెలుపకము & చక్కదనము

ఈ ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన గడియారములను వీనిని వాడువారికొరకై ప్రత్యేకముగా దిగుమతి చేయబడినవి అన్నియు స్విస్‌లో తయారై పనిచేయుటలో గ్యారంటీ యివ్వబడినవి 17 జ్యూయల్సుచే బిగించబడిన వానికి 5 సం॥ గ్యారంటియు, 15 జ్యూయల్సుకు 3 సం॥ లును, 7 జ్యూయల్సుకు 2 సం॥ లును తక్కిన నమూనాలకు 1 సం॥ యున్నూ గ్యారంటీ పత్రముతో ప్లాస్టిక్ పెట్టెలో చక్కని స్ట్రాప్‌తో సప్లయి చేయబడును ఇన్‌షూర్డు, వి. పి. పార్సెలులో పోస్టేజి అమ్మకపుపన్ను లేకుండానే సప్లయి చేయబడును, 31వ మే 1951 సం॥ వరకు ప్రతిగడియారముతో ఒక్కొక్కటి అమెరికన్ ప్లాస్టిక్ పెన్ను పంపబడును.




చిన్న గుండ్రము సైజు 8 3/4

క్యా. నెం			వెల
308 రోల్డుగోల్డు కేసు	రాళ్లుగలది		36-0
406 రోల్డుగోల్డు కేసు	5	జ్యూ	48-0
504 రోల్డుగోల్డు కేసు	7	,,	60-0
601 క్రోము స్టీల్ బ్యాకు	15	,,	72-0
602 రోల్డుగోల్డు స్టీల్ బ్యాకు	15	,,	72-0




సెంటర్ సెకండు సైజు 9 3/4

309 క్రోము కేసు		జ్యూ	36-0
494 రోల్డుగోల్డు కేసు	5	,,	48-0
502 రోల్డుగోల్డు కేసు	7	,,	60-0
603 క్రోము స్టీల్ బ్యాక్	15	,,	72-0
604 రోల్డుగోల్డు స్టీల్ బ్యాక్	15	,,	72-0
1004 20 మైక్రోనుల గోల్డు	17	,,	120-0




కర్వెక్సు సైజు 7 3/4

41[illegible] రోల్డుగోల్డు కేసు	5	జ్యూ	48-0
[illegible] రోల్డుగోల్డు కేసు	7	,,	60-0
605 క్రోము స్టీలు బ్యాకు	15	,,	72-0
[illegible] రోల్డుగోల్డు స్టీల్ బ్యాక్	15	,,	72-0
[illegible] రోల్డుగోల్డు స్టీలు బ్యాక్ ఆప్టిక్ గ్లాసు	17	,,	84-0




టోన్న్యూ సైజు 6 3/4

412 రోల్డుగోల్డు కేసు	5	జ్యూ	48-0
510 రోల్డుగోల్డు కేసు	7	,,	60-0
607 క్రోము స్టీల్ బ్యాకు	15	,,	72-0
608 రోల్డుగోల్డు స్టీల్ బ్యాకు	15	,,	72-0
708 రోల్డుగోల్డు స్టీల్ బ్యాక్ ఆప్టిక్ గ్లాసుతో	17	,,	84-0



లేడీసు సైజు 5 1/4

512 రోల్డుగోల్డు కేసు	5	జ్యూ	60-0
611 రోల్డుగోల్డు స్టీల్ బ్యాక్	15	,,	72-0
707 రోల్డుగోల్డు ఆప్టిక్ గ్లాసు, సిల్కు కార్డుతో	15	,,	84-0
1005 20 మైక్రోనులగోల్డు, ఎక్స్‌పాన్షన్ బ్రేస్‌లెట్, సిల్కు కార్డు	17	,,	120-0
1006 18 క్యారెట్ రోలుగోల్డు	15	,,	120-0



వాటర్‌ప్రూఫ్ సెంటర్ సెకండు రేడియం డయల్ సైజు 10 1/2

609 క్రోమ్ స్టీల్ బ్యాక్	15	జ్యూ	72-0
610 రోల్డుగోల్డు స్టీల్ బ్యాక్	15	,,	72-0
701 క్రోమ్ స్టీల్ బ్యాక్ ఆల్ ప్రూఫ్	17	,,	84-0
1002 20 మైక్రోనుల గోల్డు కేసు ఆల్‌ప్రూఫ్	17	,,	120-0
702 క్రోమ్ స్టీల్ బ్యాక్ 8 3/4 సైజు ఆల్‌ప్రూఫ్	15	,,	84-0
1003 క్రోమ్ స్టీల్ బ్యాక్ 8 3/4 సైజు ఆల్‌ప్రూఫ్	17	,,	120-0

జేబు గడియారములు, బల్ల గడియారములు

302 ఇంగ్లీషు అలారం టేబిల్ క్లాకు పెద్ద సైజు అలారం గట్టిగా మ్రోగునది 36-0
201 జర్మన్ జేబు గడియారం క్రోమ్ కేసు, ప్లెయిన్ డయల్ 24-
301 జర్మన్ జేబు గడియారం, రోల్డుగోల్డు కేసు రేడియమ్ డయల్ 36-0

SWISS WATCH Co.,
Post Box 3552, BOMBAY-4

ఆస్ట్రియా అధ్యక్షుడుగా సోషలిస్టు అభ్యర్థి ఎన్నిక

వియెన్నా, మే 27—సోషలిస్టు అభ్యర్థి డాక్టర్ థియొడర్ కోనర్ నేడు రెండవసారి జరిగిన బ్యాలెట్‌లో ఆస్ట్రియా అధ్యక్షునిగా ఎన్నుకొనబడినాడు ఈయన వియెన్నా మేయర్ ఆస్ట్రియన్ ఇంపీరియల్ సైన్యానికి చెందిన మాజీ సేనాని అక్టోబర్‌లో మరణించిన డాక్టర్ కార్ల్ రెన్నర్ స్థానంలో నేడు ఈయన అధ్యక్షునిగా ఎన్నుకొనబడినాడన్నమాట.

ఆంధ్రా యూనివర్సిటీ

టెండరు నోటీసు

కెమిస్ట్రీ డిపార్టుమెంటుకు కావలసిన కొయ్య ఫర్నిచరు తయారుచేయుటకు రిజిస్ట్రారుగారిచే తమ ఆఫీసులో ది 14-6-51 న గురువారం మధ్యాహ్నం 12 గంటలవరకు సీలువేసిన టెండర్లు పుచ్చుకోబడును టెండరు ఫారములు ప్లానులు వగైరా. కావలసినవారు రిజిస్ట్రారుగారి ఆఫీసులో రు 6/- చెల్లించి పుచ్చుకోవచ్చును.

వాల్తేరు, ది 23-5-51 } రిజిస్ట్రారు.

అద్దెకు కావలెను

చాలాకాలమునుండి పేరుగాంచినబట్టలమిల్లువారి చిల్లర గుడ్డల వ్యాపారమునకు, వ్యాపారానుకూలమగు స్థలమందు కనీసం 400 చ అ. విస్తీర్ణమున్న, ముఖ భాగం 20 అడుగులుగల ప్రదేశము అద్దెకు కావలెను.

పూర్తి వివరములు, విలాసం, అద్దె షరతులతో వ్రాయుడు. పోస్టుబాక్సు నెం 470.

కేర్/ఆఫ్ "ఆంధ్రప్రభ," మద్రాసు.

వ్యాపారం

శ్రేష్ఠమైన బనీనులు అన్ని సైజులలో సరసమైనధరలకులభించును, సరుకులయి పోకముందే మీ ఆర్డరును పంపుడు. ఇంగ్లీషులోనే వ్రాయుడు.

KAMADHENU KNITTING CO.,
Eswaran Koil St, Tirupur S I.

కావలెను

గుంటూరుజిల్లాబోర్డు క్రింద గల ఉన్నత పాఠశాలలలోని ఈక్రింది ఉద్యోగములలో పనిచేయుటకు అర్హతగల, ఉపాధ్యాయులు, 15-6-51 తేదీలోగా గుంటూరు జిల్లాబోర్డు అధ్యక్షులకు దరఖాస్తులు పంపుకొనవలెను. దరఖాస్తులలో వయస్సు కులము, అర్హతలు స్వగ్రామము, చిరునామా వివరముగ తెలుపవలెను. జీతము, కరువుభత్యాలు గవర్నమెంటు నిర్ణయించిన స్కేలు ప్రకారం ఇవ్వబడును (గ్రాజ్యుయేట్లు సహితం దరఖాస్తులు పెట్టవచ్చును)

(1) బి. యి. డి. పోస్టులు
(2) సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు
(3) డ్రాయింగు మాస్టరులు.
(4) ఫిజికల్ ట్రెయినింగ్ యిన్‌స్ట్రక్టర్లు, (డ్రిల్లు మాస్టరులు).
(5) తెలుగు పండితులు.
(6) వీవింగు, కొయ్యపని వ్యవసాయపు క్రాఫ్టు యిన్‌స్ట్రక్టర్లు
(7) హిందూస్థానీ టీచర్లు
(8) అగ్రికల్చరు యిన్‌స్ట్రక్టర్లు, బి. యస్ సి అర్హత స్కేలు 100-5-140 ఇ. బి 10-220.
(9) ఇంజనీరింగు యిన్‌స్ట్రక్టర్లు. ఎల్ ఎం ఇ. లేక ఎల్ ఇ ఇ అర్హత కలిగి మూడు సంవత్సరములు వర్క్ షాపు లేక ఉపాధ్యాయ అనుభవము గలవారు స్కేలు 75-5-145 లో రు. 90/- ల మీద నియమింపబడుదురు.

(సం) మర్రెడ్డి గురవారెడ్డి
ఉపాధ్యక్షులు.
గుంటూరు జిల్లాబోర్డు.

జిల్లాబోర్డు ఆఫీసు. గుంటూరు ది 16-5-51

రు. 100 బహుమానం

(గవర్నమెంటు రిజిష్టరు)


తెల్ల వెంట్రుకలను అంత మొందించండి రంగులు వాడకండి మా ఆయుర్వేద సువాసన "సెంట్రల్ మోహిని ఆయిల్ " 60 ఏళ్ళదాకా నల్లగా ఉంచును. ఇది మీ దృష్టిని వృద్ధిపరచి తలనొప్పిని కుదుర్చుతుంది. కొన్ని వెంట్రుకలు తెల్లబడితే రు. 2-8-0తో ఒక సీసా (మూడు ఒకసారి రు 6-0-0)కొనండి హెచ్చు తెల్లబడితే 3/[illegible] పెట్టి (మూడు ఒకసారి రు 9/-) కొనండి [illegible] తెల్లబడితే రు 5/- ది (మూడుఒకసారి [illegible]/-) కొనండి ఇది అబద్ధమని ఋజువుచేసిన [illegible]రికి రు 100/- బహుమానం. పూర్తి విశ్వాసానికి [illegible] స్టాంపు పంపి గ్యారంటీ తీసుకోండి

[illegible]arat Kalyan Aushadhalaya,
Post Bag No 6725, Calcutta.

ఆంధ్రప్రభ ప్రకటన

వెటపాలెం, మేదపాడు, మిమ్మడదల లోమా "ఇండియన్ ఎక్స్‌ప్రెస్". "ఆంధ్రప్రభ" దిన పత్రికలను అమ్ముటకు ఏకైక ఏజంటైన శ్రీ యం. పిచ్చయ్యగారు స్వంతభాధ్యతపై నియమించబడిరి.

మేనేజరు,
ఆంధ్రప్రభ



మీ అదృష్టానికి సంతసింపుడు ఫ్లెక్స్ షూస్ పొందినందుకు!

[illegible]

ఫ్లెక్స్ ఆక్స్‌ఫర్డ్ షూస్


ఆక్స్‌ఫర్డు షూస్
[illegible] బ్రాండ్ 21/12
[illegible] బ్రాండ్ 19/0
ఎలిఫెంట్ బ్రాండ్ 17/12
[illegible] బ్రాండ్ 16/12
[illegible] బ్రాండ్ 15/2
[illegible] 11/8

ముఖ్య సైజులు
ఏజంటు: ది ఫ్లెక్స్ షూ కంపెనీ కాన్పూర్.

సామాన్య ఫ్లెక్స్ డీలర్లు:

మద్రాసు—[illegible] [illegible] బెంగుళూరు [illegible] అండ్ కంపెనీ [illegible] శ్రీ గవర్న[illegible] గుడివాడ—[illegible] నన్ను. [illegible] బూట్ హౌస్ [illegible] ఎంపోరియం [illegible]









ఇంజనీరింగు విద్య

ఏ యం ఐ ఇ (ఇండియా) పరీక్షకు ఇతర యూనివర్సిటీ వారిచ్చు బి ఇ డిగ్రీలకు సమానమని గవర్నమెంటువారిచే ఆమోదించబడెను.

కోర్సు యివ్వబడు కాలము ఎలక్ట్రికల్ మెకానికల్ సివిల్ [illegible] రెక్కలు, ఫిజిక్స్ కెమిస్ట్రీలో ప్యాసై. ఇతర పాఠ్యాలలో తప్పిపోయినను పర్వాలేదు ఆట్టి వారికి మూడు సంవత్సరములున్ను యస్. యస్. యల్ సి. చదివి రెక్కలలో బిట్ పైవారికి నాల్గు సంవత్సరములు.

హాస్టల్ వసతి గలదు

దరఖాస్తులకు. యితర వివరములకు రు. 2 మనియార్డరు ద్వారా పంపుడు, పెత్తతకలిసముల మాసిన విలాసము కాపలె లో వ్రాయుడు.

విలాసము:- ప్రిన్సిపాలు, మద్రాసు కాలేజి.
97. స్వామినాయక్ వీధి, చింతాద్రిపేట, మద్రాసు-2.

చైనాతో టిబెట్ ఒడంబడిక

తనపై చైనా సార్వభౌమాధికారం గుర్తింపు

త్వరలో సంయుక్త పరిపాలన నిర్వహణసంఘం

హాంగ్‌కాంగ్, మే 27—

నవచైనా, టిబెట్ "ప్రాంతీయ" ప్రభుత్వాల ప్రతినిధులమధ్య జరిగిన సంప్రతింపుల ఫలితంగా, "శాంతియుతంగా టిబెట్ విమోచన నిమిత్తం ఉభయ ప్రభుత్వాలకు గత బుధవారం పెకింగ్‌లో ఒడంబడికయు జరిగినట్టు పెకింగ్ రేడియో నేటిరాత్రి ప్రకటించింది.

ఒడంబడిక పూర్తయిన సందర్భంలో గురువారంరాత్రి ఉత్సవం జరిగింది. ఈ ఉత్సవంలో చైనా కమ్యూనిస్టుపార్టీ నాయకుడు మావ్ సేటుంగ్ ప్రసంగించాడు.

ఈ ఒడంబడిక ప్రకారం టిబెట్‌కు చైనా సార్వభౌమం క్రింద సంపూర్ణ స్వయం నిర్ణయాధికారం వుంటుంది

చైనా విముక్తి సైన్యం టిబెట్‌లో ప్రవేశించడానికి "టిబెట్ ప్రాంతీయ ప్రభుత్వం" తోడ్పడుతుంది. చైనాలో సమైక్య సైనిక విధానం అములులో వుండాలనే నియమం మేరకు టిబెట్ సైన్యం చైనా విముక్తి సైన్యంలో లీనం చేయబడుతుంది

చైనీస్-టిబెటన్ సంయుక్త పరిపాలన నిర్వాహక సంఘం (అడ్మినిస్ట్రేటివ్ కమిషన్) సంయుక్త సేనా ప్రధాన కార్యాలయం టిబెట్‌లో నెలకొల్పబడుతాయి. ఈ పరిపాలన నిర్వాహక సంఘంలో పెకింగ్ ప్రభుత్వం ఆమోదంపై టిబెట్ ప్రతినిధులు నియమించబడుతారు

టిబెట్‌లో ప్రస్తుతం అములులోవున్న రాజకీయ, పరిపాలన విధానాలు రెండింటిలోను మార్పులు వుండవని ఒడంబడికలో పేర్కొనబడింది.

దలైలామా ప్రతిపత్తి

టిబెట్ ఐహిక వ్యవహార అధినేత దలైలామా, తక్కిన అధికారులు తమ పదవులలోనే వుంటారు. టిబెట్ మత వ్యవహారాల అధినేత పంచన్‌లామా తన పదవిని నిర్వహించడం కోసం టిబెట్‌కు వెళ్తాడు. ఇప్పటి పంచన్‌లామా తన పదవికి వచ్చినప్పటినుంచి చైనా ప్రాంతంలోనే వున్నాడు.

టిబెట్ సంప్రదాయాలు, మత విశ్వాసాలు చెక్కుచెదరవని, లామాల విహారాల నిర్వహణలో జోక్యం వుండదని ఒడంబడికలో నిబంధనలు కలవు

ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక విద్యా విషయాల నిర్మాణాత్మక కృషిలోను, వాణిజ్య, పారిశ్రామిక అభివృద్ధిలోను చైనా ప్రభుత్వం టిబెట్ ప్రజలకు తోడ్పడగలదు.

టిబెట్ అధికారులు చైనీస్ నేషనలిస్టు ప్రభుత్వంతోను, "ఇతర సామ్రాజ్యవాదులతోను" తెగతెంపులు చేసుకోవాలని ఒడంబడికలో హెచ్చరించబడింది

సంయుక్త సైనిక, పరిపాలన నిర్వాహక సంఘంలో ప్రస్తుతం టిబెట్‌కు పంపబడిన చైనా అధికారులు కాక తక్కిన చైనావారు, జిల్లా పరిపాలక సంఘాలలోను, బౌద్ధ విహారాలలోను, వున్న దేశభక్తులైన పరిపాలనాదక్షులు సాధ్యమైనంత ఎక్కువ మంది నియమించబడుతారు,

"సామ్రాజ్యవాదుల పరాజయం"

పెకింగ్ - టిబెట్ల మధ్య జరిగిన ఒడంబడిక టిబెట్ ప్రజలకూ, చైనాలోని అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనకరమని నవచైనా ప్రభుత్వ ఉపాధ్యక్షుడు మిస్టర్ చూతే ప్రకటన చేశాడని పెకింగ్ రేడియో అన్నది. ఒక నెలరోజుల పాటు జరిగిన సౌహార్ద్ర పూర్వక సంభాషణ మూలంగా ఈ ఒడంబడిక జరిగిందని, ఇది చైనా జాతి సమైక్య భావానికి మహత్తర విజయం మాత్రమే కాక, దురాక్రమణపరులైన సామ్రాజ్యవాదుల పాలిటికి ఘోర పరాజయమని చూతే అన్నారు.

ఈ సంప్రతింపులలో చైనా ప్రతినిధివర్గానికి చైనాజాతుల, అల్పసంఖ్యాకుల సముద్ధరణ సంఘం అధ్యక్షుడు లీ వి-హన్ నాయకత్వం వహించాడు.

ఒడంబడిక పీఠికలో ప్రయోగించిన "విమోచనం" అనేమాట "సామ్రాజ్యవాదుల నిరంకుశ విధానానికి గురి అయిన అల్పసంఖ్యాకులు" మరల చైనాలో చేరారని సూచిస్తున్నది.

టిబెట్ తర్వాత ఇక మిగిలింది ఫార్మోజాయే. కనుక, ఇక నవచైనా దృష్టి ఫార్మోజాపై పడుతుందని, లోగడ చైనా ఆధిపత్యంలో వున్న భాగాలలో ఫార్మోజా ఒక్కటే వెలిగా వుందని భావించబడుతున్నది.

టోకియోవర్గాల అనుమానం

చైనా సైన్యం 30 లక్షల టిబెట్ ప్రజలను సామ్రాజ్యవాదుల నిరంకుశత్వం నుంచి ఉద్ధరించడానికి, చైనా పశ్చిమ సరిహద్దు రక్షణకు గత అక్టోబర్‌లో విమోచనోద్యమం ప్రారంభించడం పాఠకులకు విదితమే పాత ఒడంబడికల ప్రకారం టిబెట్‌పై తమకు సర్వాధికారాలు కలవని చైనా ప్రకటించగా, టిబెట్ గత నవంబర్ 8 వ తేదీన మిత్రరాజ్యసమితికి చైనాపై ఫిర్యాదు చేసింది. టిబెట్ అధినేత దలైలామా టిబెట్ రాజధాని లాసానుంచి ఇండియా సరిహద్దులకు పలసవచ్చాడు.

పంచన్‌లామా టిబెట్‌కు మరలడంవల్ల దేశంలో కల్లోలం చెలరేగడం దేశం రెండు ముక్కలు కావడం తథ్యమని టోకియోలోని చైనా నిపుణులు అనుమానిస్తున్నారు.

ఈ సంప్రదింపులలో టిబెట్ ప్రతినిధివర్గానికి న్గాబో నాయకత్వం వహించాడు.

అమెరికా సైనిక పాటవం

35 లక్షల మంది సుశిక్షితులు సంసిద్ధంగా వున్నారట

వాషింగ్టన్, మే 27— రెండవ ప్రపంచయుద్ధం నాటికంటె మిక్కిలి పటిష్ఠమైన ఆయుధాలను ధరించి తక్షణమే యుద్ధరంగంలోకి ఉరకగల 35 లక్షల మంది సుశిక్షితులైన సైనికులు అమెరికాకు కలరని సైనిక సమీకరణశాఖకు చెందిన ఉన్నతోద్యోగి ఒకరు నేడు యు పి. ఎ. విలేకరికి ఇచ్చిన ఇంటర్వ్యూలో వివరించాడు.

సైనిక సమీకరణ కార్యక్రమం ప్రకారం తలపెట్టబడిన లక్ష్యం 1953 ఆ ప్రాంతాలలో సాధించబడేవరకు అమెరికా ఆత్మరక్షణకు సంసిద్ధంగా లేదని దేశవ్యాప్తంగా ప్రబలిన వదంతులు పూర్తిగా నిరాధారాలని ఆయన అన్నాడు.

అమెరికా సైన్యం ఇప్పటికే 35,00,000 కు పెరిగిందని, గత యుద్ధకాలంనాటికంటె ఇప్పుడు ఉత్తమశిక్షణ గరపబడుతున్నదని, టాంకులు వగైరా ఆయుధసామగ్రి ఉత్పత్తి క్రమంగా హెచ్చుతున్నదని, మరతుపాకులు, మందుగుళ్లు వగైరా చిన్న చిన్న ఆయుధాలు అపరిమితంగా ఉత్పత్తి చేయబడుతున్నవని, నౌకాదళం సర్వసన్నద్ధంగా పటిష్ఠం చేయబడుతున్నదని, ఫ్లయింగ్ ఫోర్ట్రెస్ విమానాలు సాధ్యమైనంత హెచ్చుగా వైమానికదళానికి చేర్చబడుతున్నవని, జెట్ బాంబర్ల ఉత్పత్తి విశేషంగా త్వరలో పెంచబడుతున్నదనికూడా ఈ ప్రతినిధి వివరించాడు

మిస్టర్ విల్సన్ విశ్వాసం

ప్రపంచ పరిపూర్ణంగా యుద్ధ ప్రమాదాన్ని ఎదుర్కొనగల స్తోమతు అమెరికాకు 1953 లో లభించగలదని, అమెరికా ఉత్పత్తి సమీకరణ సంఘాధ్యక్షుడు మిస్టర్ విల్సన్ చికాగోలో ఒక ఇంటర్వ్యూలో పేర్కొన్నాడు

రష్యాకు "వాయిస్ ఆఫ్ అమెరికా" ప్రసారం

న్యూయార్క్, మే 27—"వాయిస్ ఆఫ్ అమెరికా" ద్వారా మార్షల్ స్టాలిన్ మాతృభాషయైన జార్జియా భాషలో జరుపబడే ప్రచార కార్యక్రమానికి అమెరికా విదేశాంగమంత్రి మిస్టర్ డీన్ ఆచిసన్ నేడు ప్రారంభోత్సవం జరిపాడు.

కమ్యూనిస్టు నాయకులు తమ ప్రజలకు తెలియచెప్పడానికి భయపడే వాస్తవ పరిస్థితులను రష్యన్ ప్రజలకు తెలియచెప్పడానికే ఈ ప్రసారం ఉద్దిష్టమైనదట,

ఆగ్నేయ ఆసియాలో కమ్యూనిజం వ్యాప్తి నిరోధం

సర్వసేనానిగా జనరల్ లాటర్ నియామకం సంభవమట

హాంకాంగ్, మే27—దూరప్రాచ్యంలో కమ్యూనిస్టు దురాక్రమణ తిరిగి జరిగే పక్షంలో, లేదా కమ్యూనిస్టు చైనాతో సంఘర్షణ అనివార్యమయ్యే పక్షంలో ఆగ్నేయ ఆసియాలో పాశ్చాత్యరాజ్యాల సేనలకు ప్రస్తుతం ఇండోచైనాలో ఫ్రెంచి హైకమిషనర్, ఫ్రెంచి సేనాధిపతి జనరల్ జీన్‌డి లాటర్ డి టాసిగ్నీని సర్వసేనానిగా నియమించడానికి సింగపూర్ సమావేశంలో బ్రిటిష్, ఫ్రెంచి, అమెరికన్ ప్రతినిధులు అంగీకరించినట్లు అభిజ్ఞవర్గాలనుంచి తెలుస్తున్నది.

నౌకాదళానికి సంబంధించినంతవరకు జనరల్ డి లాటర్ ఆధిపత్యానికి లోబడి ఒక బ్రిటిష్ అడ్మిరల్ సేనానిగా నియమించబడగలడని తెలుస్తున్నది.

ఒక అమెరికన్ అడ్మిరల్ పర్యవేక్షణలో జపాన్, చైనా సముద్రతీర ప్రాంతాల ఆజమాయిషీకి ఒక అమెరికన్ నౌకాదళం ప్రత్యేకించబడగల సందర్భంలో ఫ్రెంచి, అమెరికన్ నౌకలు కొన్ని బ్రిటిష్ నౌకాదళంలో చేర్చబడగలవని తెలుస్తున్నది.

తోట కార్మికులకు వ్యతిరేకంగా లంక ప్రభుత్వం చర్యలు

త్వరలో పదివేలమంది భారతీయ కార్మికులకు ఉద్వాసన

కొలంబో, మే 27—లంకలోని తోటలలో ఎంతమంది భారతీయ కార్మికులు పనిచేస్తున్నారో తెలుసుకొని వారిలో అదనంగా వున్నవారికి ఉద్వాసన చెప్పటంకోసం తోటకార్మికులకు సంబంధించిన వివరాల సేకరణకు లంక ప్రభుత్వం కార్మికశాఖ పూనుకున్నది.

ప్రస్తుతం లంకలోని [illegible]లో దాదాపు పదివేల మంది భారతీయ కార్మికు[illegible] అదనంగా వున్నా[illegible] [illegible]చిన సమాచారాన్నిబట్టి తెలు[illegible]ది

తోట కార్మికులలో సంతానాభివృద్ధి విశేషంగా వుండడంవల్ల ప్రభుత్వం తన ఆందోళనను ప్రకటించింది

అగ్రరాజ్య చతుష్టయ విదేశాంగ మంత్రుల సభ

"ప్రావ్దా" పత్రిక నిరాశ

మాస్కో, మే 27—అట్లాంటిక్ ఒడంబడికను, అమెరికన్ స్థావరాలను ఎజెండాలో చేర్చని పక్షములో అగ్రరాజ్య చతుష్టయ విదేశాంగ మంత్రుల సభ జరపడం మనకు మాలిన చర్య కాగలదని "టాస్" వార్తా సంస్థ పారిస్‌నుంచి పంపిన ఒక వార్తను "ప్రావ్దా" పత్రిక నేడు ప్రముఖంగా ప్రకటించింది

గ్రోమికో సూచనలను నిరాకరించడం ద్వారా పాశ్చాత్య రాజ్యాలు ప్రపంచంలో ఉద్రిక్త పరిస్థితికి అసలు కారణాలను చర్చించడానికి అంగీకరించడం లేదని స్పష్టమవుతున్నదని "ప్రావ్దా" పత్రిక విమర్శించింది

మెల్బోర్న్, మే 28—మెల్బోర్న్ రేవు కార్మికులు నేడు పనిలోకి రావడానికి [illegible] బ్రిటిష్ [illegible] నౌకలో [illegible] ఆస్ట్రేలియన్ సైనికులు ఎక్కడానికి ప్రారంభించారు.

పనామా పార్లమెంటు నిర్ణయం

మాజీ అధ్యక్షునకు తిరిగి ఏ పదవి యివ్వరాదని

పనామాసిటీ, మే 28—అధ్యక్ష పదవినుంచి తొలగించబడిన [illegible] అరియాస్‌కు ఇక ప్రభుత్వోద్యోగం ఏది ఇవ్వకూడదని పనామా పార్లమెంటు నిన్న నిర్ణయించి[illegible]

రెండువారాలక్రితం అరెస్టు చేయబడినప్పటినుంచి అరియాస్ పోలీస్ ప్రధాన కార్యాలయంలో బందీగా వున్నాడు.

రేడియో

(బుధవారం, మే 30)

విజయవాడ: 357 1 మీటర్లలో ఉదయం 7-0 తెలుగున వార్తలు; 7-15 మద్రాసు బి వలె; 7-30 మద్రాసు వలె, 8-0 ఆంగ్లమున వార్తలు

మధ్యాహ్నం 1-0 మద్రాసు బి వలె; 1-30 ఆంగ్లమున, హిందీలో, తెలుగున వార్తలు 4-0 (రి)

సాయంకాలం 5-30 జయలక్ష్మి (వీ). 6-0 ఆంగ్లమున వార్తలు; 6-10 స్థానిక ప్రకటనలు, వాతావరణము, 6-20 (రి). 6-30 "గ్రామస్థుల కార్యక్రమం"; 7-0 తెలుగున వార్తలు. 7-15 "గ్రామస్థుల కార్యక్రమం"; 7-30 సంగీతశిక్షణ; 7-45 కొన్ని ప్రఖ్యాతగ్రంథములు: బేకన్స్ అడ్వాన్స్‌మెంట్ ఆఫ్ లెర్నింగ్-ప్రసంగం, వి. నరసింహశాస్త్రి. 8-0 ఎస్. సాంబశివరావు (గా); 8-20 ఎ. జయలక్ష్మి (వీ); 8-40 ఎస్. సాంబశివరావు (గా). 9-0 ఆంగ్లమున వార్తలు; 9-15 టి చందయ్య (షెహనాయ్); 9-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ): 211 3, 31.28 మీటర్లలో ఉదయం 7-0 స్వాగతం; 7-30 తమిళ సరస్వతి (వీ). 8-0 ఆంగ్లమున వార్తలు.

211 3, 31 28 మీటర్లలో మధ్యాహ్నం 12-30 ఇ ఆర్. పద్మనాభభాగవతర్ (వ). 1-30 ఆంగ్లమున, హిందీలో వార్తలు, 1-50 (రి). 2-30 (రి); 4-30 (రి)

211 3, 49-30 మీటర్లలో సాయంకాలం 5-30 సయ్యద్ సాహుల్ హమీద్: 6-0 ఆంగ్లమున వార్తలు, 6-10 స్థానిక ప్రకటనలు, వాతావరణము, వాణిజ్యవార్తలు (ఆంగ్లమున); 6-20 కోయంబత్తూర్ శకుంతల (గా). 7-0 (రి). 7-30 జంత్ర సమ్మేళనం; 8-0 శారదా శంకర్ (గా); 8-30 మన్నార్‌గుడి ఎన్. నాగరాజయ్యర్ (గా); 9-0 ఆంగ్లమున వార్తలు; 10-0 (రి). 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (బి): 270 3, 41 32 మీటర్లలో ఉదయం 7-0 తెలుగున వార్తలు, 7-15 (రి).

270.3 41 32 మీటర్లలో మధ్యాహ్నం 12-0 కార్మికుల కార్యక్రమం; 1-0 (రి); 1-40 (రి); 1-50 తెలుగున వార్తలు; 2-0 నిలయవిద్వాంసుడు (గో); 2-10 హిందీపాఠం; 4-0 పి.ఎస్ కోకిలం.

270 3, 60 98 మీటర్లలో సాయంకాలం 6-20 (రి); 6-30 "గ్రామస్థుల కార్యక్రమం": 7-0 తెలుగునవార్తలు; 7-15 "గ్రామస్థులకార్యక్రమం"; 7-45 గ్రామవాసము: నిత్యావసరములు—ప్రసంగం: జె. సత్యనారాయణ; 8-0 ప్రతిష్ఠానము చరిత్రాత్మక రూపకం—రచన: మలంపల్లి సోమశేఖరశర్మ; 9-30 వి జె వర్మ (వే) 10-0 (రి); 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాదు: 411.0 మీటర్లలో ఉదయం 7-0 తెలుగున వార్తలు; 7-15 నేటి కార్యక్రమ సమీక్ష (హిందీలో); 7-20 వీణ శేషాచార్యులు (వీ): 7-50 (రి); 8-0 ఆంగ్లమున వార్తలు; 8-15 షీలాబాయ్ పోద్దార్ (శా. సం): 8-30 కాసిబ్ ఫాతిమా (వా ఖ.), 8-45 అరీఫ్‌రావూఫ్ (ఘ); 9-0 ఉర్దూలో వార్తలు.

మధ్యాహ్నం 12-30 (రి); 12-50 మహారాష్ట్రమున వార్తలు; 1-0 (రి); 1-30 ఆంగ్లమున వార్తలు; 1-40 (రి). 1-50 తెలుగున వార్తలు

సాయంకాలం 5-30 ఆవో బచ్చో—పిల్లల కార్యక్రమం; 6-0 ఆంగ్లమున వార్తలు; 6-10 స్థానిక ప్రకటనలు; 6-20 అరీఫ్ రావూఫ్ (దా షు.); 6-45 "గ్రామసీమ": 7-0 తెలుగునవార్తలు; 7-15 "గ్రామసీమ"; 7-45 కన్నడమున, ఉర్దూలోవార్తలు; 8-40 బాపూరావు (క); 9-0 ఆంగ్లమున, హిందీలో వార్తలు; 9-30 (రి); 10-15 ప్రసార సమాప్తి.

విపణి వీధి

నవరసు రేటు

మద్రాసు, మే 28—

అమ్మకం వన్ను		రు.	అ.	పై
నవరం చిల్లరదర	....	83	10	0
పాట్లా బంగారం	....	118	4	0
మూసా బంగారం	....	116	8	0
వెండి వందతులాలు	....	205	8	0
వెండి చిల్లర దర	....	2	1	6

వేరుసెనగ గింజలు

(531 సౌనులు) మిషన్ వరకు
"కోరమాండల్" 229-0-0 230-0-0
వేరుశెనగ నూనె బజారు ధర
3% ఎస్. ఎఫ్ ఎ. రెడి 482-0-0 482-8-0
కొబ్బరినూనె "కోయిలాన్" 37½
పొన్నుగల డబ్బా 14 40-0-0
"కాలికట్" 39-12-0
పంచదార (2 అంటర్)
ఇన్‌పోర్ టెడ్ 99-5-0
ఆముదం "తిరుపత్తూరు" 530-0-0
(500 పౌన్లు) వరసారావుపేట 545-0-0

బొంబాయి మార్కెట్

("ఆంధ్రపత్రిక" ప్రత్యేక విలేఖరి)

బొంబాయి, మే 28—

అమ్మక		రు	అ	పై
పాట్లా బంగారం	....	118	8	0
వెండి 100-తులం	....	201	12	0
నవరసు	...	78	8	0

ఢిల్లీ మార్కెట్ ధరలు

[బిప్పిధర్ కురియామల్, గడోడియా మార్కెట్]

ఢిల్లీ, మే 28—

మిర్యాలు (84½ పౌనుల) మణుగు 1 8 రు 560 — లవంగాలు 280 — దాల్చినిచెక్క 118 — [illegible] 175 — యాలకులు 180 — [illegible] 85—118 పసుపు (ఈరోడ్) 47—48 (నిజామాబాద్) 41—42 ([illegible]) 43-8 — [illegible] కొబ్బరి 99 — 105 [illegible] 46—48 [illegible] 85—91 [illegible] 85—[illegible] [illegible] 80—100 [illegible] ([illegible]) 45—49 [illegible] 85 [illegible] 30—32 [illegible] 60—60 [illegible] — [illegible] 100— [illegible] 116—[illegible] 190—

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO at the "Indian Express" Press, Old Madras Club Compound, CLUB HOUSE' Mount Road, Madras.

Regd. No. M. 3938. ANDHRA PRABHA, MADRAS THE LARGEST CIRCULATED TELUGU DAILY

సంపటి 14 సంచిక 127
4 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు: బుధవారం
30-5-1951

★★ ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

806976

యాటంబాంబు దుష్ఫలితాలు

—అంగవైకల్యపు, బుద్ధిమాంద్యపు సంతతి

బ్లూమింగన్ (ఇండియానా), మే 28—

యాటంబాంబు ప్రేలినప్పుడు వెలువడే రేడియో ధార్మికశక్తి సోకినవారి సంతతికి అంగవైకల్యం, బుద్ధిమాంద్యం మున్నగు అవలక్షణాలు తప్పక కలుగగలవని, యాటంబాంబు ప్రయోగింపవల్ల మానవజాతికి కలిగే మహానర్థాలపట్ల ఆందోళన ప్రకటిస్తూ ప్రఖ్యాత బ్రిటిష్ విజ్ఞానశాస్త్రవేత్త డాక్టర్ జూలియన్ హక్స్లీ నేడిక్కడ పేర్కొన్నాడు.

రష్యా గోధుమకు వలెనే అమెరికా ధాన్యానికి స్వాగతం

శ్రీమతి విజయలక్ష్మి పండిట్ వివరణ

వాషింగ్టన్, మే 27—లోగడ 50 వేల టన్నుల గోధుమను రష్యా ఇచ్చినప్పుడు ఎంత ఆనందించారో, అమెరికా 20 లక్షల టన్నుల గోధుమను అప్పుగా ఇవ్వడాన్ని కూడ భారతీయులు అంత హర్షించగలరని నేడు అమెరికాలో భారత రాయబారి శ్రీమతి విజయలక్ష్మి పండిట్ ఒక ఇంటర్వ్యూ సందర్భంలో వెల్లడించారు. ఇండియాకు ధాన్యం పంపాలనే బిలు అమెరికా ప్రతినిధుల సభలో మృదంగా ముగింపుకువస్తున్నందుకు సంతోషాన్ని ప్రకటిస్తూ, సభలోను, సెనేట్‌లోను ప్రతిపక్షం వారు చేసిన విమర్శలు అజ్ఞానంతో కూడుకొన్నటివే గాని, ఇండియాపట్ల ద్వేషంతో కూడుకొన్నటివి కావని, అందుచేత ఆ విమర్శలు తనకు కోపకారణం కాలేదని ఆవిడ వెల్లడించారు.

ఏ ప్రభుత్వం తమకు సహాయంచేసినా తీసుకొంటామని, తమకు కావలసింది తిండి అని ఆవిడ అన్నారు. భారత స్వాతంత్ర్యం బాల్యావస్థలో వున్నదని, అందువల్ల అమెరికాగాని, రష్యాగాని రాజకీయ షరతుల్ని పెడితే తాము అంగీకరించజాలమని వక్కాణించారు.

స్వాతంత్ర్యపోరాటపు రోజులనుంచి అమెరికా తమకు మిత్రదేశమేనని చెబుతూ, అమెరికా ధాన్యం ఇండియా ప్రజలకు అందినప్పుడు అది ఎవరిచ్చిందో ప్రజలకు తెలియజేయబడగలదని, అమెరికాలోని కొన్ని సంస్థలు విరాళమిస్తున్న ధాన్యం ఉచితంగా దానం పేరుతో ప్రజలకు పంచబడగలదని ఆవిడ అన్నారు. కమ్యూనిజాన్ని ఆయుధాలుగాక, ఆర్థిక ప్రణాళికలు మాత్రమే ఎదుర్కోగలవన్నారు.

రాజ్యాంగానికి ప్రతిపాదించిన సవరణల ఆవశ్యకత

ప్రస్తుత పరిస్థితులదృష్ట్యా లక్ష్యసాధనకు మధ్యమ మార్గం అనుసరించాలని పార్లమెంట్‌లో నెహ్రూ వివరణ

సెలెక్ట్ కమిటీ సూచించిన మార్పులతో తిరిగి బిల్లు పరిశీలన

న్యూఢిల్లీ, మే 28—

రాజ్యాంగానికి ప్రతిపాదింపబడ్డ సవరణల ఆవశ్యకతను గురించి ప్రధాని పండిట్ నెహ్రూ నేడు పార్లమెంట్‌లో నొక్కి వక్కాణిస్తూ, ప్రస్తుత పరిస్థితులదృష్ట్యా మన లక్ష్యాలను సాధించుకోడానికి మధ్యమమార్గాన్ని అవలంబించడం అవసరమని, బిల్లులో సెలెక్ట్ కమిటీ సూచించిన మార్పులు ఇందుకు అనుగుణంగానే వున్నవని పేర్కొన్నారు.

సెలెక్టుకమిటీ సూచించిన మార్పులతో రాజ్యాంగం సవరణ బిలును పరిశీలించవలసిందని ఆయన ప్రతిపాదిస్తూ, రాజ్యాంగాన్ని అమలుపరచిన 16 నెలలకే దానిని సవరించడానికి ప్రయత్నం జరుగుతున్నట్టు పెక్కుమంది విమర్శిస్తున్నారని, ఇక్కడ దృష్టిలో వుంచుకోవలసింది ఎన్నినెలల పాటు రాజ్యాంగం అమలుజరిగిందనే విషయం కాదని, 15 నెలలైనా 15 సంవత్సరాలైనా మనకు కలిగిన అనుభవాన్నిబట్టి ఈ సవరణలు అవసరమా, కాదా అనేవిషయాన్ని తేల్చుకోవాలని వక్కాణించారు.

అనుకొన్న దానికంటె ఎక్కువ విషయాలలో సెలెక్ట్ కమిటీ సభ్యులకు ఒడంబడిక కుదిరిందని, పార్టీ బుద్ధితో ఆలోచించకుండా అందరికీ ఆమోదయోగ్యంగా వుండాలనే ఆసక్తితో సెలెక్ట్ కమిటీ ఈ బిలును పరిశీలించిందని ఆయన అన్నారు

మన అభిప్రాయాలను, ఆశయాలను అమలుపరచడానికి అనువైన పదప్రయోగం చెయ్యడానికి ప్రయత్నం జరిగిందని, తా ఇదివరకే చెప్పినట్టు ఈ సవరణలు రాజ్యాంగ నిబంధనలను విపులీకరించడానికి ఉద్దిష్టమైనవేకాని, రాజ్యాంగాన్ని ఏమాత్రం మార్చడం తమ ఉద్దేశం కాదని పండిట్ నెహ్రూ పేర్కొన్నారు.

15 వ సూత్రానికి ప్రతిపాదింపబడ్డ సవరణ గురించి చెబుతూ ఆయన ఇలా అన్నారు:

"ఆర్థికంగానేమి, సాంఘికంగానేమి, విద్యా విషయంలోనేమి మనదేశంలో నూటికి 80 వంతుల మంది నేడు వెనకపడివున్నారు. ఇప్పటి అసమానత్వాలను తొలగించడానికి కొంత పక్షపాతం చూపడం అనివార్యమే అయినా, వెనుకపడ్డవారికి ప్రత్యేక సౌకర్యాలను కల్పించి, వృద్ధిలోనికి తీసుకొనిరావడం ప్రభుత్వ కర్తవ్యం. ఈ బాధ్యతను నిర్వర్తించే ప్రయత్నానికి రాజ్యాంగంలోని కొన్ని నిబంధనలు అవరోధంగా పరిణమించినవి. అందువల్ల, సెలెక్టు కమిటీ ఈ విషయాలన్నిటినీ పరిశీలించి వాస్తవిక దృష్టితో మధ్యమ మార్గాన్ని అనుసరించింది. కాని, ఈ నిబంధనను అవకాశంగా తీసికొని, కొన్ని ప్రభుత్వాలు తీసికొనే చర్యలవల్ల అనర్థాలు కలగవచ్చునని, అందుమూలంగా మనం రద్దుచేద్దామనుకొంటున్న కులవివక్షతలు ఎక్కువ కావచ్చునని కొందరు భయసంశయాలు ప్రకటిస్తున్నారు ఈ మాట కాదనలేము కాని, అది దుర్వినియోగం కావడానికి వీలుగా కొన్ని కట్టుదిట్టాలు మాత్రం చెయ్యగలము."

మరొక ఉపమంత్రి

న్యూఢిల్లీ, మే 28—రాజస్థాన్‌కు చెందిన శ్రీ రాజబహదూర్ (యం. పి. కాంగ్రెసు) ఇండియా ప్రభుత్వపు డిప్యూటీమంత్రిగా నియమించబడినట్టు నేడు అధికారరీత్యా ప్రకటించబడింది.

శ్రీ రాజబహదూర్ రహదార్ల శాఖకు ఉపమంత్రిగా పనిచేస్తారు. ఈయన రేపు మధ్యాహ్నం గం 12-45 లకు ప్రమాణం తీసుకుని పదవిని స్వీకరిస్తారు. శ్రీ రాజబహదూర్ ఇటీవలనే పార్లమెంటరీ కాంగ్రెసుపార్టీ కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు.

మద్రాసు కమ్యూనల్ జి. ఓ. ను గురించి ప్రస్తావిస్తూ ఆయన ఇలా అన్నారు:—

"మద్రాసు ముఖ్యమంత్రితో సహా కొందరు సభ్యులు మాకు హామీనిస్తూ, మా చిక్కులను తాము గ్రహిస్తామని, ప్రజల భయసంశయాలు అధికమయ్యేటట్టు వ్యవహరించడం తమ ఉద్దేశ్యం కాదని పేర్కొన్నారు. కనక ఈ సవరణను ఆమోదించమని సభ్యులకు నా వినతి."

అనంతరం 19 (2) సూత్రానికి ప్రతిపాదించబడ్డ సవరణగురించి ప్రస్తావిస్తూ ప్రధాని ఇలా అన్నారు:

"ఈ సవరణలో సెలెక్టుకమిటీ పెద్దమార్పు చేసింది. "విధి విషేధాలు" అన్న మాటను, "సమంజసమైన విధి విషేధాలు" అని మార్చింది. "సమంజసమైన" అనేమాట అక్కడ లేక పోయినా, వివరీతమైన పనులేమైనా జరిగినప్పుడు జోక్యం చేసికొనే అధికారం కోర్టులకు వుండనే వుంటుంది. అయితే, [illegible]. ఈ విషయంలో కోర్టు అధికారం సిద్ధించింది. ఇదివరకే ఈ మాటను మేము కలపక పోవడానికి కారణం, కోర్టులకు అధికారం లేకుండా చెయ్యాలని కాదు. ఇందువల్ల లావాదేవీలు ఎక్కువై, ప్రజలలో గందరగోళం కలుగుతుందనే ఉద్దేశంతోనే

శ్రీ కామత్:— ఇది ప్రాథమికస్వత్వాలకు సంబంధించిన విషయం.

పండిట్ నెహ్రూ:— ప్రాథమికస్వత్వాలకు సంబంధించిన విషయమైనంతమాత్రంచేత, దానివల్ల దేశానికి విపత్తు కలుగుతుంటే, మిన్నకుండడమా? దేశానికే విపత్తు కలిగితే, ప్రాథమిక స్వత్వాలలో ఒక్కటికూడా ఇక మిగలదు"

ప్రపంచయుద్ధ ప్రమాదం

1954 వరకు రాబోదని జోస్యం

లండన్ మే 28— మార్షల్ స్టాలిన్ జాతకచక్రాన్నిబట్టి ప్రస్తుతం ఆయన జీవితం పట్టినదల్లా బంగారం కాగల ఉచ్చదశలో వున్నదనీ, ఇతర మార్గాలద్వారా తన అభీష్టం సిద్ధించగలవశంలో హిట్లర్‌వలె ఆయన అనవసరంగా యుద్ధాన్ని కొనితెచ్చుకొనే స్వభావం కలవారు కానందున, కొంతకాలంవరకు రష్యా యుద్ధంలోకి దిగబోదనీ జ్యోతిశ్శాస్త్ర కళాశాల ప్రిన్సిపాల్ సి ఇ ఓ. కార్టర్ ప్రకటిస్తున్నారు.

మిస్టర్ ట్రూమన్ ప్రెసిడెంట్ గా వున్నంతకాలం అమెరికాకు మిలిటరీ పరాజయం వుండబోదని ఆయన జాతకచక్రం తెల్పుతున్నదనికూడా ఈయన వ్రాశారు. ఈ ఘోషవ ప్రమాదం తప్పడం బహుకొద్దిలోనైనా 1954 వ సంవత్సరానికి ముందు ప్రపంచ యుద్ధం రాబోదని ప్రొఫెసర్ కార్టర్ పేర్కొన్నారు. (మ. వి.)

బ్రిటిష్ ఆయిల్ కంపెనీ వచ్చేవారంలో స్వాధీనం

—పర్షియా ప్రభుత్వంచే తగు ఏర్పాట్లు

టెహరాన్, మే 28—

పెట్రోల్ పరిశ్రమను జాతిపరం గావించడానికి నిర్ణయించబడిన కార్యక్రమం ప్రకారం ఆంగ్లో-ఇరానియన్ ఆయిల్ కంపెనీ నిర్వహణాధికారాన్ని వచ్చే వారాంతంలో [illegible] పర్షియా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నట్టు ఒక ప్రభుత్వ ప్రతినిధిద్వారా తెలుసుకున్న టెహరాన్ వార్తాపత్రిక "ఇతలాత్" ప్రకటించింది.

[illegible] టెహరాన్‌లోని కంపెనీ [illegible] ప్రతినిధి మిస్టర్ రిచర్డ్ సెడాన్ తనను [illegible] ఆర్థికమంత్రి వచ్చి కంపెనీని స్వాధీనం చేసుకోవడం సందర్భంలో ప్రభుత్వం అనుసరించదలచిన కార్యక్రమాన్ని ఆయనకు వివరించవలెనని తెలుస్తున్నది.

ఈ విషయమై కంపెనీ ప్రధాన కార్యాలయం నుంచి జవాబుకోసం వేచివుండకుంటానే, వచ్చే శని వారంనాడో, తప్పితే ఆదివారంనాడో పర్షియన్ ఇంజనీర్లతోను, పెట్రోలు పరిశ్రమ నిపుణులతోను ప్రభుత్వప్రతినిధులు అబదాన్ పెట్రోలు గనులకు వెళ్ళి వాటిని కంపెనీ అధికారులవద్దనుంచి అప్పగింత పెట్టించుకుంటారు.

నేడు ప్రధాని ముసాదిక్ అధ్యక్షతక్రిందజరిగిన 11 గురు సభ్యుల పర్షియన్ పెట్రోల్‌బోర్డు రహస్య సమావేశంలోమూడుగంటలసేపు చర్చలుజరిగాయి

పర్షియాను బెదిరించడానికి బ్రిటన్ ఈ పెట్రోల్ వివాదాన్ని అంతర్జాతీయ న్యాయస్థానం తీర్పుకు ప్రతిపాదించిందేగాని, అందువల్ల ఏటి ప్రయోజనం కలగబోదని సమావేశానంతరం పెట్రోలుబోర్డు కార్యదర్శి ముసవి హుస్సేన్ ముక్కీ ప్రకటించారు

సంప్రతింపులకై బ్రిటన్ తన ప్రతినిధివర్గాన్ని పంపదలచినటు బ్రిటిష్ విదేశాంగమంత్రి మిస్టర్ మారిసన్ చేసిన సూచనను పర్షియా ప్రభుత్వం శ్రద్ధగా పరిశీలిస్తున్నదని వెలువడుతున్న వార్తలు నిరాధారమైనవని ఖండిస్తూ, అటి ప్రతినిధివర్గంతో ఎట్టి చర్చలు జరపకుండా వుండడానికే తాముగట్టిగా నిశ్చయించుకొన్నామని ఆయన స్పష్టంచేశారు

బ్రిటిష్ ఆయిల్ కంపెనీ ప్రతినిధి బదులు పర్షియన్ పెట్రోల్‌బోర్డులో ప్రముఖ ప్రముఖుడిగా వున్న ఉపఆర్థికమంత్రి మిస్టర్ కజెమ్ హసీబీని [illegible] "స్నేహపూర్వకంగా ఒక ఫిర్యాదును" అందజేశారని "కైహాన్" పత్రిక నేడు ప్రకటించింది.

సెలవుపై స్వదేశానికి వెళ్ళిన కంపెనీ వుద్యోగులు పర్షియాకు తిరిగి రావడానికి వీసాలు సత్వరంగా మంజూరు చేయబడడంలేదనీ, కంపెనీ దిగుమతులపై కస్టమ్సు సుంకాలు కట్టాలని ప్రభుత్వోద్యోగులు తొందర చేస్తున్నారనీ వారు మిస్టర్ హసీబీకి ఫిర్యాదుచేయగా, వీసాల మంజూరు [illegible] చిస్తామనీ, కస్టమ్సు సుంకాల [illegible] ప్రభుత్వమే నిర్ణయించినందున [illegible] తాను చేయగలిగిన దేమిలేదని ఆయన చెప్పారని తెలుస్తున్నది

వివాదంలో జోక్యానికి ప్రపంచన్యాయస్థానానికి హక్కులేదని పర్షియా వాదం

టెహరాన్, మే 28—ఆంగ్లో-పర్షియన్ పెట్రోల్ వివాదాన్ని విచారించే అధికారం ప్రపంచ న్యాయస్థానానికిలేదని స్పష్టంచేస్తూ పర్షియా విదేశాంగమంత్రి బకేర్ కజేమీ నేడు ఆ న్యాయస్థానానికి ఒక కేబుల్ పంపించారు.

బ్రిటన్ దరఖాస్తు చేరిందట

హేగ్, మే 28—పర్షియన్ పెట్రోల్ వివాదానికి సంబంధించి ఒక పరిష్కర్తను నియమించవలసిందిగా అధ్యక్షుని కోరుతూ ఆంగ్లో-ఇరానియన్ ఆయిల్ కంపెనీ పంపిన దరఖాస్తు, ఆ వివాదంపై పూర్తిగా విచారణ జరిపి తీర్పు చెప్పవలసిందిగా కోరుతూ బ్రిటిష్ ప్రభుత్వం పంపిన దరఖాస్తు కూడా అంతర్జాతీయ న్యాయస్థానానికి క్రిందటి వారాంతంలో చేరినవనీ, వాటిని న్యాయమూర్తులు పరిశీలించడం ప్రారంభించారని నేడిక్కడ అధికారరీత్యా ప్రకటించబడింది.

పర్షియా మంత్రివర్గంలో చీలికలు

ఈలోగా, "శత్రువుల"బారినుంచి తప్పించుకోడానికి ప్రస్తుతం "మజ్లిస్"లో బసచేస్తున్న ప్రధాని ముసాదిక్‌కు, ఆయన మంత్రివర్గ సభ్యులకు మధ్య అభిప్రాయ భేదాలు తీవ్రతరమౌతున్నవనీ, ఆర్థిక దేశీయ, విదేశాంగ శాఖల మంత్రులు, బహుశా మరొక ఇద్దరు మంత్రులు కూడా రాజీనామా పెట్టడానికి యోచిస్తున్నారనీ టెహరాన్ పత్రికలు ప్రకటిస్తున్నవి.

దీనినిబట్టి కొద్దిరోజులలో ప్రస్తుత మంత్రివర్గం పతనమై, ప్రధాని ముసాదిక్ పదచ్యుతుడు కావడం అత్యంత సంభవమని పరిశీలక వర్గాలవారు పేర్కొంటున్నారు.

పెట్రోల్ వివాదాన్ని బ్రిటన్ ప్రపంచ న్యాయస్థానం తీర్పుకు ప్రతిపాదించిన సంగతి నేటి ఉదయం పర్షియన్ ప్రభుత్వానికి తెలియజేయబడింది

బ్రిటిష్ ఫిర్యాదును పరిశీలించడానికి నియమించబడిన ఆరుగురు సభ్యులసంఘం నేడు తొలిసారిగా సమావేశమైంది కూడా.

పర్షియన్ ప్రభుత్వంకూడా హేగ్‌కోర్టుకు బహుశా తిరుగు ఫిర్యాదు చేయవచ్చునని ఈ సంఘంలో సభ్యుడుగావున్న సెనేటర్ డాక్టర్ షహెగాన్ విశదం చేశారు

నిన్నరాత్రి పర్షియన్ పెట్రోలు బోర్డుసభ్యులు, కొందరు మంత్రులు సమావేశమై బ్రిటన్ వైఖరిని గురించి అయిదు గంటలసేపు చర్చించారు. బోర్డు సమావేశానికి "పరిశీలకుని" హోదాలో తన ప్రతినిధిని పంపినంతమాత్రంచేత, పెట్రోల్ పరిశ్రమను జాతిపరం గావించే కార్యక్రమంలో తోడ్పడడానికి ప్రతినిధులను పంపవలసినదిగా పర్షియా కోరిన కోరికను ఆయిల్ కంపెనీ మన్నించినట్టు కాలేదని వారు పరిగణించారు.

పర్షియాలో పాకిస్తాన్ రాయబారి మిస్టర్ ఘజన్‌ఫర్ అలీఖాన్ నిన్నరాత్రి ప్రధాని ముసాదిక్‌తో అరగంటసేపు సంభాషణలు జరిపారు. [illegible] వివాదంలో పాకిస్తాన్ మధ్యవర్తిత్వం నెరపుతున్నదని వెలువడుతున్న వార్తలు పూర్తిగా నిరాధారమైనవని ఖండిస్తూ, తాను ప్రధానిని చుట్టంచూపుగా చూసివచ్చానని నేటి ఉదయం ఆయన తెలియజేశారు.

బ్రిటిష్ ప్రతినిధివర్గం రాక?

బ్రిటిష్ ప్రతినిధివర్గం టెహరాన్ చేరినటు నేడిక్కడ గట్టిగా వదంతిగావున్నది. అయితే, ఇది అధికారరీత్యా ఇంకా ధ్రువపరచబడలేదు.

ఆంగ్లో-ఇరానియన్ ఆయిల్ కంపెనీని స్వాధీనపరచుకోడానికి ప్రభుత్వం వచ్చే గురువారంనుంచి పూర్తిమైన చర్యలు తీసుకోగలదని "సేదేమారాం" పత్రిక నేడు ప్రకటించింది.

అబదాన్‌లోని ఆంగ్లో-ఇరానియన్ ఆయిల్ కంపెనీ యంత్రాగారాలను విధ్వంసం గావించడానికి టూడేపార్టీ ప్రేరేపణతో కుట్రజరిగినట్టు బయటపడిందనీ, [illegible]

పార్టీ కార్యాలయంపై పర్షియన్ పోలీసులు దాడిచేసి అందుకు సంబంధించిన పత్రాలను పట్టుకొన్నారనీ నేడు "న్యూస్ క్రానికల్", "డెయిలీ ఎక్స్‌ప్రెస్" లండన్ విలేకరులు ప్రకటించారు.

అంతర్జాతీయ పెట్రోల్ ఉత్పత్తిదారుల సభలో చర్చ

హేగ్, మే 28—ప్రపంచంలో నలభై దేశాలలో పెట్రోల్ ఉత్పత్తిదార్ల ప్రతినిధుల అంతర్జాతీయ కాంగ్రెస్ మూడవ సమావేశం నేడు హేగ్‌లో ప్రారంభమైంది. ఆంగ్లో-ఇరానియన్ కంపెనీని జాతీయం చేయడంవల్ల ఏర్పడగల పరిస్థితిని గురించి [illegible]

జమ్మూ పల్లెలపై పాకిస్తానీల ముట్టడి—ఏడుగురు కాశ్మీరీల హత్య

జమ్మూ, మే 28—ఈ నెల 26 వ తేదీరాత్రి కాశ్మీర్ పౌరులను ఏడుగురిని ఇద్దరు స్త్రీలనుసహా పాకిస్తానీలముఠా ఒకటి కాల్చిచంపారని ఒక వార్త తెలుపుతున్నది.

పశువులను దొంగిలించడానికి, ఊళ్ళను దోచుకోడానికి 16 మంది పాకిస్తానీలు సాయుధులై సరిహద్దుదాటి కాశ్మీర్‌లో ప్రవేశించారని. ధాన్యం దగర కాపలావున్న ముసరుగ్రామస్తులను కాల్చిచంపారని, తర్వాత మరొకగ్రామంమీద దండెత్తి నలుగుర్ని కాల్చిచంపారని తెలుస్తున్నది. ఒక గ్రామస్తుడు తిరిగి తుపాకికాల్చగా దోపిడీగాండ్రలో ఒకడు మరణించాడట.

ఆ గ్రామస్తుని ధైర్యసాహసాలకు జమ్మూ అధికారులచే ప్రశంసాపత్రం బహూకరించబడింది.

కాశ్మీర్ వివాదంపై భద్రతాసంఘం చర్చ

మిత్రరాజ్యసమితి, మే 28— భద్రతాసంఘం రేపటి సమావేశం కార్యక్రమంలో కాశ్మీర్‌సమస్యపై చర్చ చేర్చబడింది. అసలు ఈ సమావేశం [illegible] బ్రెజీలియన్ న్యాయమూర్తి వ్యాఖ్యవల్ల ఏర్పడిన ఖాళీని భర్తీచెయ్యడానికి ఏర్పాటు చెయ్యబడినట్టిది.

కాశ్మీర్ రాజ్యాంగ పరిషత్తుకు సంబంధించి మే 4 వ తేదీని పాకిస్తాన్ విదేశాంగమంత్రి సర్ జఫ్రుల్లాఖాన్, మే 11 వ తేదీని పాకిస్తాన్ ప్రతినిధి మిస్టర్ బొఖారీ వ్రాసిన లేఖలపై చర్చ జరగగలదని ఒక భద్రతా సంఘం ప్రముఖుడు వెల్లడించాడు.

భద్రతా సంఘం అజెండాలో ఏ సమస్యనైనా చేర్చాలంటే మూడురోజుల నోటీసు ఇవ్వబడాలి. కాని ఈ విషయంలో 24 గంటల నోటీసు మాత్రం ఇవ్వబడింది. కాశ్మీర్ సమస్యను రేపు చర్చించాలనే ప్రతిపాదన బ్రిటిష్ ప్రతినిధి ఆమోదంతో పాకిస్తాన్ ప్రతినిధి చేశాడని, దానికి ఇండియా ప్రతినిధి అభ్యంతరం చెప్పలేదని తెలుస్తున్నది.


శ్రీ బి ఎన్. రావు కాలిఫోర్నియాలో విశ్రాంతి తీసుకొంటూ వుండడంవల్ల రేపటి చర్చకు శ్రీ రామేశ్వర్‌దయాళ్ ఇండియా తరపున హాజరుకాగలడట.

నేపాల్‌పై ప్రపంచ దేశాల కన్ను

నేపాలీ కాంగ్రెస్ కార్యవర్గం హెచ్చరిక

[illegible], మే 28—అంతర్జాతీయ రాజకీయాల చదరంగపు ఎత్తులలో నేపాల్ ఎప్పటికీ పావుగా వుపయోగపడేటట్టు చేయబోమని ఐదు రోజులుగా విరాట్‌నగర్‌లో సమావేశం జరుపుతున్న నేపాలీ కాంగ్రెస్ కార్యవర్గం ఉద్ఘాటించింది శ్రీ మాతృకాప్రసాద్ కోయిరాలా అధ్యక్షత వహించాడు. మంత్రులు శ్రీ బి. పి. కోయిరాలా, శ్రీ సుబర్ణ షంషేర్ పాల్గొన్నారు.

ఆసియా రాజకీయాలలో ముఖ్యస్థానం వహించిన నేపాల్ పట్ల వివిధ వర్గాలుగా ఏర్పడిన దేశాలు ఎక్కువ ఆసక్తి చూపుతూ నేపాల్‌లోని వివిధ వర్గాలలోకల విభేదాన్ని స్వప్రయోజనానికి వినియోగించుకో జూస్తున్నవని, దీనిని కాంగ్రెస్ కార్యవర్గం గుర్తిస్తున్నదని, ఏదేశమైనా నేపాల్‌ను అంతర్జాతీయ రాజకీయాల చదరంగపు ఎత్తులలో పావుగా వినియోగించుకొనదలచితే నేపాలీ కాంగ్రెస్ [illegible] తీర్మానంలో [illegible]



పెట్రోలు తగాయిదా ఫలితంగా పర్షియాలో ఉద్రిక్తపరిస్థితి ఏర్పడిందని వార్త.
("నేషనల్ హెరాల్డ్" సౌజన్యంతో)

ఇరుగు పొరుగు రాజ్యాలతో స్నేహం, స్వేచ్ఛగ వ్యాపారం

—టిబెట్‌తో చైనా ఒడంబడిక పాఠం

లండన్, మే 28—

17 సూత్రాలతో కూడిన చైనా-టిబెట్ ఒడంబడిక ప్రకారం టిబెట్ విదేశాంగ వ్యవహారాలన్నిటినీ ఇక చైనాయే ఆధ్వర్యం వహించి నిర్వహిస్తుంది. బుధవారంనాడు పెకింగ్‌లో సంతకాలు జరిగిన ఈ ఒడంబడిక పూర్తి పాఠం నేడిక్కడ ప్రకటించబడింది.

పొరుగు దేశాలతో టిబెట్ సఖ్యతతో వుండడానికి, వాటితో న్యాయమైన వాణిజ్య, వ్యాపార సంబంధాలను పెట్టుకోడానికికూడా ఈ ఒడంబడిక అవకాశం కలిగిస్తున్నది. అయితే, సమత్వం ప్రాతిపదికగా, ఒకరి అధికారాలను ఒకరు గౌరవిస్తూ, పరస్పర ప్రయోజనాలు పొందే నిమిత్తం మాత్రమే ఈ సంబంధాలు పెట్టుకోవాలి

నవచైనా వార్తాసంస్థ అధికారరీత్యా ప్రకటించిన ఈ ఒడంబడికలోని 17 అంశాలు కిందివిధంగా వున్నవి:—

(1) విభిన్న ప్రాంతీయులతో సమష్టి కుటుంబం వలె వర్ధిల్లుతున్న మాతృభూమి చైనా పీపుల్స్ రిపబ్లిక్‌లోకి తిరిగి చేరడానికి వీలుగా టిబెట్ ప్రజలు ఏకమై, టిబెట్ నుంచి ఇంపీరియలిస్టు శక్తులను, దురాక్రమణ శక్తులను తరిమివెయ్యాలి.

(2) ప్రజావిముక్తి సైన్యం టిబెట్‌లో ప్రవేశించి, ప్రకృతి సిద్ధమైన దాని రక్షణ స్థావరాలను పటిష్ఠం చెయ్యడానికి టిబెట్ ప్రభుత్వం సహాయపడాలి.

(3) చైనా ప్రజారాజకీయ సలహాసభలో దేశంలోని వివిధజాతులపట్ల అవలంబించదగు విధానం గురించి జరిగిన నిర్ణయం ప్రకారం చైనా ప్రభుత్వం కేంద్రాధికారం కింద టిబెట్ ప్రజలకు ప్రాంతీయ స్వయం నిర్ణయాధికారం వుంటుంది.

(4) టిబెట్‌లోని ప్రస్తుత రాజకీయ వ్యవస్థను కేంద్రాధికారులు మార్చరు. దలైలామాకు ఇంతవరకు వుంటూవచ్చిన ప్రతిపత్తిలో కాని, విధులలో కాని, అధికారాలలో కాని మార్పు జరగదు కూడా, వివిధ హోదాలలో వున్న ఉద్యోగులు యథాపూర్వంగానే ఆ పదవులను నిర్వహిస్తూ వుంటారు.

(5) పంచన్‌లామాకు ఇతఃపూర్వమున్న ప్రతిపత్తి అధికారాలు, విధులు యథాపూర్వంగానే వుంటాయి

(6) "దలైలామాకు, పంచన్‌లామాకు గల ప్రతిపత్తి, అధికారాలు, విధులు" అని అన్నప్పుడు దాని తాత్పర్యమిది—13 వ దలైలామా, పంచన్ లామాలు పరస్పరం సఖ్యతతో మెలిగినప్పుడు వారికి గల ప్రతిపత్తి, అధికారాలు అన్నమాట

(7) మత స్వాతంత్ర్యం విషయంలో చైనా ప్రజా రాజకీయ సలహా సభలో నిర్ణయించబడ్డ విధానం అమలుపరచబడుతుంది. టిబెట్ ప్రజల మత విశ్వాసాలు, ఆచార సంప్రదాయాలు గౌరవించబడుతాయి లామాల మఠాలు పరిరక్షించబడుతాయి ఈ మఠాల రాబడి విషయంలో కేంద్రాధికారులు మార్పులేమీ తీసికొనిరారు

(8) టిబెట్ సాయుధబలాలను క్రమక్రమంగా పునర్నిర్మించి, చైనా పీపుల్స్ రిపబ్లిక్ సాయుధ బలాలలో అంతర్భాగంగా చెయ్యడానికి చర్య తీసికోబడుతుంది.

(9) టిబెట్ ప్రజల భాషను, విద్యావిధానాన్ని టిబెట్‌లోని పరిస్థితులకు అనుగుణంగా క్రమక్రమేణా అభివృద్ధిపరచాలి.

(10) టిబెట్‌లోని వ్యవసాయం, పశుసంపద, పరిశ్రమలు, వ్యాపారం అభివృద్ధి చెందేటట్టు చెయ్యడానికి, టిబెట్‌లోని వాస్తవపరిస్థితులకు అనుగుణంగా ప్రజల జీవనప్రమాణం పెరిగేటట్టు చెయ్యడానికి క్రమక్రమేణా చర్య తీసుకోబడుతుంది.

స్థానికంగా సంస్కరణలు

(11) టిబెట్‌లో వివిధ సంస్కరణలనువలంబించే విషయంలో కేంద్రాధికారుల నిర్బంధమేమీ వుండదు. టిబెట్‌లోని స్థానిక ప్రభుత్వం తనంత

(మిగతా 2 వ పేజీలో)

టిబెట్ స్వయం నిర్ణయాధికారానికి స్వస్తి

ఒడంబడికపై ఢిల్లీవర్గాల విస్మయం

న్యూఢిల్లీ, మే 28—టిబెట్ శాంతియుతంగా విముక్తం చెయ్యబడిందని పెకింగ్ రేడియో చేసిన ప్రకటనను బట్టి, ఇంతవరకు శతాబ్దాల తరబడిగా టిబెట్ ప్రజలు అనుభవిస్తున్న సంపూర్ణ స్వయం నిర్ణయాధికార ప్రతిపత్తికి స్వస్తి జరిగినట్టే కనిపిస్తున్నదని ఇక్కడి రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. పెకింగ్‌లోని ఇండియన్ రాయబారివద్ద నుంచి వర్తమానం వచ్చేవరకు అధికార రీత్యా వ్యాఖ్యలేమీ చెయ్యబడవు అయినప్పటికీ, ఈ ఒడంబడికలోని కఠినమైన షరతులపట్ల రాజకీయ వర్గాలవారు విస్మయం ప్రకటించారు. పెకింగ్ ప్రకటనలో వాస్తవ విషయాలే తెలుపబడివుంటవనేది నిస్సంశయమైనప్పటికీ, ఇండియాకు అధికారరీత్యా వర్తమానం వస్తేకాని పూర్తి వివరాలు తెలియవు

లాసాలోని ఇండియన్ ప్రతినిధివర్గం గురించి, గ్యాంటీచే, యాటుంగ్‌లలోని వాణిజ్య రవాణా మార్గాలను గురించి ఇండియాకు ఆసక్తి ఎక్కువ

విదేశాంగ వ్యవహారాలలోను, పొరుగు దేశాలతో వుండగల సంబంధ బాంధవ్యాలలోను టిబెట్‌కు ఇంతవరకువున్న అధికారం ఇప్పుడు రద్దయిపోయినట్లేనని ఈ ఒడంబడికవల్ల తెలుస్తున్నది.

పంచన్‌లామా రాకవల్ల సమస్యలు మరింత క్లిష్టంకావచ్చునని, "చైనీస్ విమోచకులు" టిబెట్ నుంచి పారిపోవలెననుకొన్న ఇంపీరియలిస్టు శక్తులేవో తెలియడంలేదని భావించబడుతున్నది

ముమ్మా విధానం

టిబెట్‌లో చైనా ప్రాంతీయ సైనిక ప్రధాన కార్యాలయ స్థాపన చైనా పరిపాలన నిర్వాహక వర్గ నియామకం ఈ ఒడంబడికలోని ముఖ్య విషయాలలో. ఈ విధానాలు శతాబ్దాలుగా టిబెట్‌వారు ప్రతిఘటిస్తూ విజయం పొందుతున్నారు. నవచైనా అమలుపరచిన కొత్తపద్ధతి మంచూ రాజవంశీయుల విధానం మేరకు జరిగింది.

టిబెట్ చైనాలో అభిన్నభాగమని, టిబెట్ సమస్య చైనా గృహసమస్యేనని గత అక్టోబర్‌లో చైనా ప్రభుత్వం భారతప్రభుత్వానికి తెలిపింది.

భారత ప్రభుత్వం— బ్రిటిష్‌ప్రభుత్వం అభిప్రాయపడుతున్నట్టె-టిబెట్‌కు చైనా సార్వభౌమాధికారానికి లోబడి సంపూర్ణ స్వయంనిర్ణయాధికారం కలదని భావిస్తున్నది.

నేడు ప్రకటించిన ఒడంబడిక మేరకు టిబెట్‌కు సంపూర్ణ స్వయంనిర్ణయాధికారం వుండదని తేలింది.

లోగడ దలైలామా అధికారానికి ఎదురు తిరిగిన నలుగురు టిబెట్ ప్రముఖులతో (టిబెట్ పరిపాలక వర్గం) "కసంగ్" నియమించబడిందని ఖమ్మెండూ వార్తలు తెలుపుతున్నవి. వీరు ఆరు నెలల క్రితం పెకింగ్‌కు పారిపోయినవారు.

టిబెట్ మంగోలియా వ్యవహారాల కొత్త కమిషనర్‌గా చిహాంక్‌చెన్ నియమించబడ్డారు ఈయన ప్రధాన కార్యాలయం లాసా. టిబెట్ సర్వసేనాని జనరల్ హెచ్. ఎరీ. ఆల్బ్యాం స్థానే మరొకరు నియమించబడ్డారు.

1922 నుంచి లాసాలో వున్న నేపాలీ రాయబారి వరానికి వైర్‌లెస్ స్టేషన్ వాడుకునే అవకాశం రద్దుచేయబడింది.

"పశ్చిమ దేశాల పరాజయం"

చైనా-టిబెట్ ఒడంబడిక పశ్చిమ జాతులకు— చిన్నదే అయినా—పరాజయమని "న్యూయార్క్ టైమ్స్" పత్రిక నేడు సంపాదకీయంలో వ్యాఖ్య చేసింది. ప్రపంచంలో మరికొంత ప్రాంతం కమ్యూనిజం వ్యాప్తికి అలవాలమైందని ఆ పత్రిక విమర్శించింది

కొరియా యుద్ధం:

ఉత్తరాదిబలాల పూర్తి విధ్వంసం

సమితిసేనల లక్ష్యంపై అష్టమసైన్య సేనాని ప్రకటన

టోకియో, మే 28—మిత్రరాజ్యసమితి సేనలు నేడు ఉత్తరాది బలాలను ఇంకా ఉత్తర కొరియా లోపలి ప్రాంతంలోకి తరుముతున్నవి.

"ఉత్తరాది బలాలను పూర్తిగా నిర్మించేవరకు ప్రస్తుత దండయాత్రను కొనసాగించగలం" మని అష్టమసైన్యసేనాని జనరల్ వాన్‌ఫ్లీట్ నేడొక విలేకరుల గోష్ఠిలో ప్రకటించాడు.

అమెరికన్ అష్టమసైన్యానికి చెందినదళాలు ఈ ఏడురోజులలోను ఉత్తరకొరియాలోని నదులు,పర్వతాలు వంటి నైసర్గికావరోధాలను అధిగమించి పురోగమిస్తూనివరీతంగా యుద్ధసామగ్రిని స్వాధీనం చేసుకొని, అయిదువేలమంది ఉత్తరాది సైనికులను [illegible]

నిన్న చున్‌చాన్‌కు వాయవ్యంగా వున్న పర్వత పంక్తులలో వేలాది చైనీస్ సైనికులు తమవద్ద గల క్రొత్తరకం రష్యన్ ఆయుధసామగ్రిని స్వాధీనం చేస్తూ తమకుతామై మిత్రసేనలకు అప్పగించారు.

క్వాచాన్ రిజర్వాయర్ ప్రాంతంలో ఉత్తరాదివారి ప్రతిఘటన

టోకియో, మే 29—చెదిరిపోయి తిరోగమిస్తున్న ఉత్తరాది సైనికదళాలు, ఉత్తర కొరియా అంతర్భాగంలోకి పోవడానికి తమ ప్రధాన సైన్యాలకు గల మార్గం బంధించి వేయబడకుండా నిరోధించే వుద్దేశంతో నేడు క్వాచాన్ రిజర్వాయర్ ప్రాంతంలో నిలిచి మిత్రసేనలను తీవ్రంగా ప్రతిఘటిస్తున్నవి

నిన్నరాత్రి, నేటి మధ్యాహ్నం కూడా ఈ ప్రాంతంలో ఉభయ పక్షాల మధ్య సంకుల సమరం జరిగింది తుదకు ఉత్తరాది బలాలు తరిమివేయబడ్డాయి.

రష్యా శాంతిసూచన నిర్వాబద్ధమట

న్యూయార్క్, మే 28— 38 వ అక్షాంశరేఖ సరిహద్దుగా కొరియా యుద్ధవిరమణకు రష్యా శాంతి ప్రతిపాదన చేసిందన్న వదంతిని తనప్రతినిధిద్వారా మిత్రరాజ్యసమితిలోనిరష్యాప్రతినిధివర నాయకుడు మాలిక్ ఖండించాడు. ఈ వదంతి కేవలం నిరాధారమైనదని స్పష్టీకరించబడింది.

1951 మే 30 బుధవారం

ఖరనామ సంవత్సర

వైశాఖ బహుళ దశమి

దశమి సా॥ 4-11 గంటలవరకు

ఉత్తరాభాద్ర నక్షత్రం రా॥ 7-24 గంటలవరకు

వర్జ్యం శేషం ఉ॥ 6-32 గంటలవరకు

ఆంధ్రప్రభ

1951 మే 30, బుధవారం

చైనా-టిబెట్-ఇండియా

రష్యా, చైనా మొదలైన కమూనిస్టు రాజ్యాలకు, అమెరికా బ్రిటన్ లోనగు ప్రజాస్వామికాలకు మధ్య ఏర్పడిన రాజకీయ మనస్తాపాలు, అన్యోన్య అవిశ్వాసాల మూలంగా, చైనా, టిబెట్టుల వ్యవహారానికి ఇంత ప్రాముఖ్యం కలిగింది. అన్యథా ప్రపంచదృష్టి నింతగా ఇది ఆకర్షించి ఉండేది కాదు. దీర్ఘకాలంగా చైనా అశాంతికి నిలయం కావడం, స్థిరమైన ప్రభుత్వం అంటూ ఏర్పడి పదికాలాలపాటు కుదురుగా వుండలేకపోవడం, ఈ కారణాలవల్ల చైనా తన వాంఛితాన్ని సఫలం చేసుకోలేకపోయిందేగాని, ఛాంగ్ కై-షేక్ ప్రభుత్వంతో సహా, చైనాలో అదివరకేర్పడ్డ ప్రభుత్వాలన్నీ టిబెట్‌పై ఆధిపత్యాన్ని ఆశించినట్టివే.

అందుచేత టిబెట్‌ను చైనా తన చేతికిందకు తీసుకొనడంలో నేడు కొత్తగా వచ్చిన విశేషం అంతగా లేదు. ఇండియా వంయితం నమరసంగా ఈ వ్యవహారం పరిష్కరించుకొమ్మని చైనాకు సలహా యిస్తూవచ్చిందేగాని, పెకింగ్ కోర్కెలు అక్రమమని వాదించలేదు.

ఒడంబడికలో పొందుపరచబడిన షరతుల కాఠిన్యాన్ని కాదనలేము. ఆంతరంగిక వ్యవహారాలలో తప్ప టిబెట్‌కు మిగల్చబడిన స్వాతంత్ర్యం పూజ్యమేనని కూడా అంగీకరిస్తాము. అయితే, ప్రస్తుత అంతర్జాతీయ రాజకీయ సంఘర్షణ చల్లారి, జాతికి జాతికి మధ్య అవిశ్వాసం అంతరించి, అగ్నికుండంలో నుంచి చైనా బైటపడేవరకు ఈ స్థితి అనివార్యమేమో!

తన ఇరుగుపొరుగు దేశాలన్నిటితో సఖ్యతనూ, సమాన గౌరవ ప్రతిపత్తులనూ ఇండియా వాంఛిస్తుండడం జగద్విదితం. అనేక శతాబ్దాల తరబడి ఇండియా, టిబెట్టుల మధ్య వ్యాపార, వైజ్ఞానిక సంబంధ బాంధవ్యాలు అవిచ్ఛిన్నంగా వర్ధిల్లుతూ వచ్చినవి. "పరస్పర శ్రేయోదాయకంగాను, సమాన గౌరవ ప్రతిపత్తులతోను, ఇరుగుపొరుగు దేశాలతో వాణిజ్యసంబంధాలు పెంపొందించేందుకు నవచైనా సంసిద్ధమే" నని ఒడంబడికలోని 14 వ నిబంధన విశదం చేస్తున్నది.

అందుచేత ఇండియా, టిబెట్టుల మధ్య సంస్కృతీ, వ్యాపార సంబంధాలకు ఇకముందైనా ఏవిధమైన అంతరాయం ఉండదనీ, అట్టి పరస్పరాశ్రయం ఉభయదేశాలకూ లాభకరమనీ ఆశించవచ్చు.

ఇక, ఇండియా టిబెట్టుల సరిహద్దుల విషయంలో కూడా ఇరుగుపొరుగులనున్న దేశాలు ఒకదాని స్వాతంత్ర్యాన్ని, సరిహద్దులను మరొకటి ఆదరించడంవల్ల శాంతియుతంగా వృద్ధిపొందవచ్చునని ఆదేనిబంధన పేర్కొంటున్నది.

ఇండియా - టిబెట్ సరిహద్దులు 1914 లోనే సిమ్లా కన్వెన్షన్ ద్వారా అంగీకరించబడి అమలులో ఉన్నవి. ఈ ఒడంబడికవల్ల వాటికి భంగం కలుగుతుందనుకోడానికి కారణం ఎంతమాత్రం లేదు.

ఇండియా అక్కరకు ధాన్యం సరఫరాచేసి నవచైనా ఇండియాపట్ల సద్భావాన్ని ప్రకటించడం పాఠకులకు సువిదితమే. ఉభయదేశాల మధ్య ప్రవర్తిల్లుతున్న ఈ స్నేహ, సౌభ్రాత్రాలకు చైనా - టిబెట్టుల నూతన సంబంధంగాని, మరే యితర రాజకీయ సంఘటనగాని ప్రతిబంధకం కాబోదని ఆశిస్తున్నాము.

తిరిగి పెట్రోల్ రేషనింగు

పర్షియా నూనెగనులు జాతీయం చేయబడితే తప్పదట

మద్రాసు, మే 29—'ఏ కారణంచేతనైనా ర్షా నూనె మనకు రాకుండా ఆగిపోతే తిరిగి మనం కిరోసినాయిలును పెట్రోలును రేషనింగును మొదలెట్టవలసి వస్తుంది' అని ఆంగ్లో-ఇరానియన్ నూనె కంపెనీని జాతీయం చేయడానికి పర్షియన్ ప్రభుత్వం చేస్తున్న కృషిఫలితాల విషయమై పత్రికా విలేకరులు ప్రశ్నించగా బర్మా షెల్ ఆయిల్ కంపెనీ బ్రాంచి మేనేజరు మిస్టర్ జె యు హెచ్ షార్ప్ అన్నారు.

పాకిస్థానులో అరెస్టులు

లాహోర్, మే 28—పాకిస్థాన్ మొత్తంలో కమ్యూనిస్టుల, తదితర వామపక్షాల సభ్యుల అరెస్టులు జరుగుతున్న సందర్భంగా నేడు "ఇమ్రోజ్" దినపత్రిక ఉపసంపాదకుడు జహీర్ బాబర్ అరెస్టు గావించబడినారు. మియాన్‌వాలీ జిల్లా పాకిస్థాన్ పార్టీ వ్యవస్థాపకుడు నిన్న అరెస్టు గావించబడినారు ఈ విధంగా నేటివరకు 16 మంది అరెస్టు గావించబడినారు.

బొంబాయి రేవు కార్మికుల సమ్మె విరమణ

బొంబాయి, మే 29—నిన్న సాయంత్రం పోలీసు సబ్-ఇన్‌స్పెక్టర్ వైఖరికి నిరసనగా అకస్మాత్తుగా సమ్మె ప్రారంభించిన బొంబాయి రేవు కార్మికులు నేటిమధ్యాహ్నంనుంచి తిరిగి పని ప్రారంభించారు

నిన్నటి సంఘటనను గురించి విచారణ జరుపగలనని పోలీసు కమిషనర్ వాగ్దానమిచ్చిన తరువాతనే నేడు తిరిగి వారు నౌకలనుంచి ధాన్యం దిగుమతి ప్రారంభించారు.

(తొలివార్తలు 3-వ పేజీలో)

(1 వ పెజీ తరువాయి)

తానే ఈ సంస్కరణలను అమలుపరుస్తుంది సంస్కరణలు జరగాలని ప్రజలు కోరినప్పుడు టిబెట్‌లోని ప్రముఖ నాయకులతో సంప్రతింపులు జరపడంద్వారా అవి పరిష్కరించబడాలి.

(12) లోగడ ఇంపీరియలిస్టుల పక్షాన, కోమిన్‌టాంగ్ పక్షాన పనిచేసిన ఉద్యోగులు అపూర్వ సంబంధాలను పూర్తిగా తెంచివేసుకొని, విధ్వంసకార్యకలాపాలకు కాని ప్రతిఘటన చర్యలకు కాని పూనుకోనంతవరకు, వారి పూర్వచరిత్ర ఎలావున్నా తమ పదవులలో వుండిపోవచ్చు.

(13) టిబెట్‌లో ప్రవేశించే ప్రజావిముక్తిసైన్యం పై చెప్పిన విధానాలన్నిటికి కట్టుబడి వుంటుంది క్రయవిక్రయాలకు సంబంధించిన సకల వ్యవహారాలలోను చాలా న్యాయంగా వర్తిస్తుంది. ప్రజలవద్దనుంచి ఒక చిల్లిగవ్వనయినా నిర్బంధంగా తీసుకుపోదు.

(14) టిబెట్ విదేశాంగ వ్యవహారాలను చైనా ప్రభుత్వమే అధ్వర్యం వహించి నిర్వహిస్తుంది, పొరుగు దేశాలతో టిబెట్ సఖ్యతతో మెలగుతుంది, వాటితో న్యాయమైన వాణిజ్య పారిశ్రామిక సంబంధాలను పెట్టుకొంటుంది. సమత్వం ప్రాతిపదికగా, ఒకరి స్వతంత్రాధికారాలను ఒకరు గుర్తిస్తూ, పరస్పర ప్రయోజనంకోసం ఈ సంబంధాలను పెట్టుకోవాలి.

(15) ఈ ఒడంబడికను అమలుపరచే నిమిత్తం చైనా ప్రభుత్వం టిబెట్‌లో పరిపాలక, సైనిక సంఘం, సైనిక ప్రధాన కార్యాలయం నెలకొల్పబడుతవి. వాటిలో పనిచెయ్యడానికి చైనా ప్రభుత్వం పంపేవారుమాత్రమే కాక, స్థానికులను కూడా సాధ్యమైనంత మందిని నియమిస్తారు.

పరిపాలక సైనిక సంఘంలో ఇలా నియమించబడేవారిలో ప్రస్తుతం టిబెట్ ప్రభుత్వంలోను వివిధ మఠాలలోను పనిచేస్తున్న దేశభక్తులుకూడా వుంటారు చైనా ప్రభుత్వ ప్రతినిధులు, వివిధ వర్గాల ప్రతినిధులు సంప్రతింపులు జరిపిన పిమ్మట వీటిలో నియమించబడేవారి పేర్లజాబితా ప్రకటించబడుతుంది.

(16) పరిపాలక, సైనిక సంఘానికి, సైనిక ప్రధాన కార్యాలయానికి, చైనా ప్రజాసైన్యం టిబెట్‌లో ప్రవేశించడానికి కాగల ఖర్చును చైనా ప్రభుత్వమే భరిస్తుంది ప్రజాసైన్యం ఆహారపదార్థాలను, ఎరుగ్రాసాన్ని, ఇతర దైనికావసర వస్తువులను కొనుక్కోడంలో టిబెట్ ప్రభుత్వం ప్రజాసైన్యానికి సహాయపడాలి

(17) సంతకాలుజరిగి, సీళ్ళుపడిన వెంటనే ఈ ఒడంబడిక అమలులోకి వస్తుంది.

కింది చైనా ప్రభుత్వ ప్రతినిధులు పూర్తి అధికారులతో సంతకాలుచేసి సీళ్ళు వేశారు —

ముఖ్యప్రతినిధి, లీ వీహాన్, ప్రతినిధులు-చాంగ్ చిన్ చింగ్-ఫూడాంగ్ కు-యువా, సన్‌చి-యూఆన్

టిబెట్ తరఫున సంతకాలు చేసిన ప్రతినిధులు-ముఖ్య ప్రతినిధి-కలూన్ నాగబీ నవాంగ్ జిగ్మీ; ప్రతినిధులు-జాసక్ కీమోస్ సాంప్ వాంగ్దీ, ఖేన్‌ట్రుంగ్ థూ పెన్ టెంథార్, కెంచన్ థప్ టెన్ లెగ్‌మన్, రిమ్షీ సాంపోసీ టెన్‌జిన్ థన్‌డర్

— పెకింగ్, మే 23/1951

అప్రమత్తులై మెలగండని మావో అభ్యర్థన

టిబెట్, చైనాలు ఒడంబడికపై సంతకం చేసిన సందర్భంలో జరిగినసభలో మావ్ సే-టుంగ్ ఉపన్యసిస్తూ ఇలా అన్నాడని పెకింగ్ రేడియో నేడు ప్రకటించింది -

"పెక్కు వందల సంవత్సరాలుగా చైనాలోని వివిధ జాతులు ఏకం కాలేకపోయినాయి ముఖ్యంగా "హాన్" ప్రజలు, టిబెట్ ప్రజలు చీలికలు వచ్చాయి టిబెట్ ప్రజలలోనే చీలికలు కలిగినాయి అభివృద్ధి నిరోధకమైన మంచూరియా ప్రభుత్వము ఛాంగ్-కై-షేక్ ప్రభుత్వము అవలంబించిన విధానాలు ఇంపీరియలిస్టులు దీనికి కారణం కాని, ఇప్పుడు దక్షిణాపథమునా పంచన్‌లామాపక్షమూ చైనా ప్రజాప్రభుత్వంతో ఏకమైనాయి చైనా ప్రజలు ఇంపీరియలిస్టులను, దేశంలో కల అభివృద్ధి నిరోధకుల నాంనసు ప్రోసాగొట్టిన పిమ్మట ఇది సాధ్యమయింది ఈ సమైక్యత ప్రాతిపదికగా ఇకముందు అన్నిజాతులు అన్నిరంగాలలోను అభివృద్ధి పొందుతాయి చైనా ప్రజలు, ముఖ్యంగా టిబెట్ ప్రజలు అప్రమత్తులై మెలగడం అవసరం, ఇంపీరియలిస్టుల ఈ విజయాన్ని నీరుకారించే పేపలం యిస్తున్నారు "

పెకింగ్ రేడియో నిన్నరాత్రి టిబెట్ గత చరిత్రను విపులంగా సమీక్షించింది కూడా.

తాజావార్తలు

లండన్, మే 28—చైనాను తన సరసన వుంచుకొని పాశ్చాత్యరాజ్యత్రయం మూడింటిని, అనగా బ్రిటన్, అమెరికా, ఫ్రాన్‌లతో కలసి అగ్రరాజ్య సంవరం మధ్య కాంప్రమైజుపడిక చేసుకొనేనాటికి రష్యా ఈ సంవత్సరం యత్నించగలదని రష్యా ఉపగ్రహరాజ్యాలకు చెందిన అగ్రనాయకుల ద్వారా తెలిసింది. (యు పి ఏ)

మిత్రరాజ్యసమితి కార్యాలయం, మే 29 — కొద్దిరోజులలోగా కొరియాయుద్ధ విరమణ సంధికై ప్రతిపాదన జరుగగలదని బయలుదేరిన వదంతులు నేడు అధికారవర్గాలవారిచే ఖండించబడినవి

చెన్నపురిలో చేనేతవారి సత్యాగ్రహం

44 వ రోజు వివరాలు

మద్రాసు, మే 29—నేడు సెక్రటేరియట్ ముందు సత్యాగ్రహం చేయడానికై చాకలిపేట, సైదాపేట, మైలాపూర్, ట్రిప్లికేన్ చేనేత సత్యాగ్రహ శిబిరముల నుంచి 10 దళములుగా బయలుదేరిన 111 మంది చేనేత వారిని నగరంలో పలు ప్రాంతాలలో పోలీసులు అరెస్టు చేశారు.

చాకలిపేట తాలూకు దళాలలో, శ్రీమతి కొంపల కాంతమ్మగారి నాయకత్వాన బయలుదేరిన 12 మంది స్త్రీలు, ముగ్గురు బిడ్డలు కలిసి ఒకటి కలదు. సెక్రటేరియట్ ముందు రెండు దళాలు, ముఖ్యమంత్రి యింటి ముందు ఒక దళం, డైరెక్టర్ ఆఫ్ కంట్రోల్స్ కి మోడిటీసు ఆఫీసుముందు మరొక దళం అరెస్టు చేయబడినవి. మిగిలిన అయిదు దళాలు వేర్వేరుచోట్ల అరెస్టు గావించబడినవి.

నిన్న పుదయం అరెస్టు చేయబడిన మొత్తం 82 మంది చేనేతవారు రాత్రి తొమ్మిది గంటలకు విడుదల చేయబడిరి కొంతమందికి మాత్రం భోజనం క్రింద నాలుగు అణాలు యివ్వబడింది.

జూన్ 16 నుంచి రాష్ట్రవ్యాప్త సత్యాగ్రహం

మద్రాసు మే 29—మే 27 వ తేదీన శ్రీ ఎ పిచ్చయగారి అధ్యక్షతను శ్రీ విల్లిపుత్తూరులో జరిగిన రామనాడ్ జిల్లా చేనేత పారిశ్రామికుల సభలోను, యిలమంచిలిలో శ్రీ వప్పుల బాపునాయుడుగారి అధ్యక్షతన జరిగిన యిలమంచిలి తాలూకా కాంగ్రెసు కమిటీ సర్వసభ్య సమావేశంలోను, చేనేత సత్యాగ్రహాన్ని బలపరుస్తూ, సత్యాగ్రహంపై జరుపుతున్న నిర్బంధ చర్యలను విరసిస్తూ, చేనేత కాంగ్రెసు కోర్కెలను వెంటనే తీర్చవలసిందని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానాలు చేయబడినవి.

నూలు సప్లయి

ఈ నెలకు రాష్ట్రంలోని మిల్లులు లోగడకంటె ఎక్కువ నూలుకోటా యివ్వనున్నట్లు తెలుస్తున్నది ఇందువల్ల నూలుకొరత కొంతవరకు తీరగలదని ఆశించబడుతున్నది ఏప్రెల్‌లో 13,820 బేళ్ళనూలు ప్రత్యేకించినవి. ఈ నెలలో 18,126 బేళ్లు కేటాయించినవట.

"మనసు నిలకడ లేనివారు కాంగ్రెసునుంచి వైదొలగితేనే మంచిది"

శ్రీ గౌతమ్ అభిప్రాయం

కలకత్తా, మే 28—మనసు నిలకడలేనివారు కాంగ్రెస్‌నుంచి వైదొలగితేనే మంచిదనే అభిప్రాయాన్ని అఖిలభారత కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ మోహన్‌లాల్ గౌతమ్ నేడు యిక్కడ ప్రకటించారు అట్టివారు పోయినప్పుడు కాంగ్రెసు సిద్ధాంతాలఎడ్ల అచంచలవిశ్వాసంకలవారు కాంగ్రెసు సంస్థను పునర్నిర్మించవచ్చునన్నారు. కాంగ్రెస్ నాయకులతో సన్నిహిత సంబంధాలు వున్నంతమాత్రంచేత కాంగ్రెసు సంస్థను పట్టుకొని ఊగులాడ నవసరంలేదనికూడా ఆయన వక్కాణించారు

శ్రీ కామరాజనాడార్ అభిప్రాయం

శక్తివంతమైన ప్రతిపక్షం వున్నప్పుడే ప్రజాస్వామిక సూత్రాలు చక్కగా అమలు కాగలవని, అటి ప్రతిపక్షం ఉద్భవించడం వాస్తవంగా హర్షనీయమని, అయితే ఒక పార్టీలో వుండి తమ మాట నెగ్గలేదనే కారణంపై ఇతరఆశయాలు ఎట్టివీ లేకుండా కొత్త పార్టీలు నెలకొల్పడం మాత్రం గర్హణీయమని తమిళనాడు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె కామరాజనాడార్ నేడు యిక్కడ ఎట్టణ రాజకీయ మహాసభకు అధ్యక్షత వహించిన సందర్భంలో వక్కాణించారు.

కొరియాలో త్వరలోనే శాంతి స్థాపన

రూజ్‌వెల్‌సతి ఆశాభావం

న్యూయార్క్, మే 28— మిత్రరాజ్యసమితి అమెరికా ప్రతినిధివర్గసభ్యురాలు ఎలియనార్ రూజ్‌వెల్ట్ నేడు రేడియో ఇంటర్వ్యూలో ప్రసంగిస్తూ త్వరలోనే కొరియాలో శాంతి ఏర్పడగలదన్న ఆశాభావాన్ని వెలిబుచ్చింది

రాయబారాలు తిరిగి ప్రారంభమైతే, పరస్పరం ఆమోదకరం కాగల షరతులు కి[illegible]చబడగలవని కూడా ఆమె అన్నది

కరాచీ, మే 28—నేడిక్కడ ప్రారంభమైన కమ్యూనిస్టులతో సంబంధంలేని స్వతంత్ర ట్రేడ్ యూనియన్ల అంతర్జాతీయ సమాఖ్య తాలూకు ఆసియా ప్రాంతీయ మహాసభకు శ్రీ యస్. యం. జోషీ అధ్యక్షుడుగా ఎన్నుకోబడ్డారు పాకిస్థాన్‌కు చెందిన మిస్టర్ ఫైజ్‌మహ్మద్ నాలుగురోజులపాటు జరగనున్న ఈ మహాసభకు అధ్యక్షుడుగా శ్రీ యస్. యం. జోషీపేరును ప్రతిపాదించగా భారత జాతీయ ట్రేడ్ యూనియన్‌కు చెందిన శ్రీ హరిహరనాథశాస్త్రి బలపరిచారు ఈ మహాసభలో 12 ఆసియా దేశాలనుంచి 31 మంది ప్రతినిధులు హాజరౌతారు

యూత్ కృష్ణాజిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం జూన్ 4 వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు యూత్ కృష్ణాజిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జరుగుతుంది.

పులిచింతల ప్రాజెక్టు నిర్మాణావశ్యకత

చెన్నరాష్ట్ర ప్రభుత్వానికి ఆచార్య రంగా విజ్ఞప్తి

విజయవాడ, మే 25— పార్లమెంటు సభ్యులు ఆచార్య ఎన్. జి. రంగాగారు పులిచింతల ప్రాజెక్టు నిర్మాణావశ్యకతను గురించి కింది విధంగా ఒక ప్రకటన చేశారు:

"కృష్ణా రిజర్వాయర్ ప్రాజెక్టు అనే పులిచింతల ప్రాజెక్టు నిర్మాణం సందర్భంలో వెంటనే చర్య తీసుకోవలసిందిగా ఇండియా ప్రభుత్వాన్ని వొత్తిడి పెట్టాలని చెన్నరాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ ప్రాజెక్టుపట్ల ప్రజానీకం శ్రద్ధవహించే నిమిత్తం పార్లమెంటు సభ్యులు శ్రీ మోటూరి సత్యనారాయణగారు ఇటీవల కృషి చేస్తున్నారు ఈ ప్రాజెక్టు నిర్మాణం మూడు సంవత్సరాలలో పూర్తిచేయడానికి వీలవడం ఒక గొప్పవిశేషం ఇందుకు కోటి నలభై లక్షల ఘనమీటర్ల నిర్మాణపరికరాలు మాత్రం కావలసివుంటాయి ఇవన్ని దేశంలోనే లభ్యంకాగలవుకూడా మొత్తంఖర్చుకూడా 13 కోట్ల రూపాయలతో సరిపోతుంది. దీనివల్ల ఆరులక్షల ఎకరాల భూమి కొత్తగా సాగులోకి రావడమేకాక, కృష్ణా, గుంటూరు జిల్లాలలోని పది లక్షల ఎకరాల పాతమాగాణిలో రెండవపంట వరిధాన్యం పండించడానికి వీలవుతుంది.

"మరొక ముఖ్యవిశేష మేమంటే నీటివసతుల ప్రయోజనాలను గుర్తెరిగిన కృష్ణాడెల్టా రైతుల నుంచి ఈ ప్రాజెక్టుకయ్యే మొత్తం ఖర్చులో సగానికి పైగా అభివృద్ధి పన్నుద్వారాను, అప్పుగాను సేకరించవచ్చు మాచ్‌ఖండ్ ప్రాజెక్టుద్వారా లభించేదానికి తోడు అదనంగా మరికొంత విద్యుచ్ఛక్తి కూడా యిచ్చట ఉత్పత్తి అవుతుంది. త్వరలో తుంగభద్ర ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కానున్నందున అచ్చటి యంత్ర పరికరాలు ఈ ప్రాజెక్టు నిర్మాణంలో ఉపయోగించవచ్చు తుంగభద్ర కాల్వల నిర్మాణం పూర్తిఅయ్యేలోగా అచ్చటి రిజర్వాయరులో నిరుపయోగంగా వుండే పెద్దమొత్తం నీటిని కృష్ణాడెల్టా భూములలో రెండవపంటకు వదలవచ్చు

"ఇందువల్ల ప్రాజెక్టు నిర్మాణానికయ్యే సొమ్ము చాలాభాగం పన్నులద్వారా లభించడమేకాక, కనీసం 15 లక్షల టన్నుల ఆహారధాన్యాలు అదనంగా పండి, మన ఆహార స్వయంసమృద్ధి కృషి సఫలం కావడానికి ఈ ప్రాజెక్టు తోడ్పడుతుంది

"ముప్పై యేళ్ళక్రితం కలనల్ మెకంజీ మున్నగువారిచే దిగువభవానీ ప్రాజెక్టుతోపాటు యిదికూడా పరిశోధింపబడినప్పటికీ, కిసాన్ సమ్మేళనంవారు తమ వార్షిక రైతు యాత్రలలో 1930 నుంచి ఈ ప్రాజెక్టును నిర్మించవలసిందిగా కోరుతున్నప్పటికీ యింతకాలం ప్రభుత్వం శ్రద్ధ తీసుకొనకపోవడం విచారకరం.

"ఈ ప్రాజెక్టు దిగువ భవానీ ప్రాజెక్టు కంటె మించి ఖర్చుకాదని, నిర్మాణ పరికరాలు కూడా అంతకుమించి అవసరంలేదని నేను గట్టిగా హామీ ఇవ్వగలను పైగా దిగువభవానీకంటె ఈ ప్రాజెక్టువల్ల ఎక్కువ ఆహారంకూడా ఉత్పత్తికాగలదు ఇందువల్ల కమ్యూనిస్టు కల్లోలానికి గురియైన హైదరాబాద్ ప్రాంతంలో చాలాభాగం, కృష్ణానదికి దక్షిణాన సత్తెనపల్లి, నర్సారావుపేట, ఒంగోలు, గుంటూరు తాలూకాలు, ఉత్తరాన నందిగామ తాలూకాలోను వర్షాభావంవల్ల క్షామపరిస్థితులు ఏర్పడకుండా రక్షణ లభిస్తుంది.

"ఇప్పటికైనా నేషనల్ ప్లానింగ్ కమిషన్ చేత, కాల్వల నిర్మాణానికి సంబంధించిన నేషనల్ కౌన్సిల్ చేత ఈ ప్రాజెక్టు వివరాలు పరిశీలింపబడడం ముదావహం ఈ సందర్భంలో ఓర్పుతో నిరంతరం కృషిచేస్తున్న మిత్రులు శ్రీ మోటూరి సత్యనారాయణగారికి నా అభినందనలు.

"నేను కూడా ఈ విషయమై యూనియన్ ఆర్థికమంత్రి శ్రీ సి డి దేశముఖ్‌గారితో చర్చిస్తున్నాను కనీసం ఈ ప్రాజెక్టు విషయంలోనైన మద్రాసు మంత్రివర్గంలోని ఆంధ్ర సభ్యులు పట్టుదల వహించి రాష్ట్ర, యూనియన్ ప్రభుత్వాల తరపున ఈ ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభించడానికి భారత ప్రభుత్వం అంగీకరించేటట్టు కృషిచేయగలరని గాఢంగా విశ్వసిస్తున్నాను "

చోడవరంలో అగ్నిప్రమాదం

చోడవరం, మే 24—విశాఖపట్నంజిల్లా చోడవరం గ్రామంలో నేటి సాయంత్రం నౌకువీధిలో అగ్నిప్రమాదం జరిగి, సుమారు 80 యిండ్లు పరశురామప్రీతి అయినవి వర్తక ప్రముఖులు శ్రీ పూసర్ల శ్రీరామమూర్తిశెట్టిగారు, స్థానిక వుద్యోగులు కలిసి యిండ్లుకాలిన బీదలకు అన్నదానం చేశారు

గూడూరు, మే 24—నెల్లూరుజిల్లా ప్రజాపార్టీ యాజమాన్యాన జరిగిన సభలో తాను పాల్గొన్నమాట నిజమే కాని, ఆ పార్టీతో తనకు ఎట్టి సంబంధంలేదని, తాను కాంగ్రెసు సభ్యత్వానికి రాజీనామా యిచ్చినట్లు ప్రకటింపబడ్డవార్త నిజం కాదని, ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు నిర్మాణ కార్యక్రమ సంఘ సభ్యులు శ్రీమతి నక్కా రంగనాయకమ్మగారు తెలియజేస్తున్నారు

వ్యవసాయదారుల అప్పు దరఖాస్తులు

పరిష్కారంలో కాలయాపన

నెల్లూరు, మే 26— 1950 వ సంవత్సరం సెప్టెంబరు 30 వ తేదీతో అంతమైన మూడు మాసాలలో భూముల అభివృద్ధి, ఇతర వ్యవసాయ పనులకోసం అప్పు కావాలని ఎక్కువ గోదావరి మినహా రాష్ట్రం మొత్తంలో రైతులవద్దనుంచి 52,020 దరఖాస్తులు వచ్చినవని ప్రభుత్వ సమీక్షలో పేర్కొనబడినది వీటిలో అంగీకరింపబడినవాటికంటె త్రోసిపుచ్చబడినవే అధికంగా వున్నాయట

ఈ దరఖాస్తులపై ప్రభుత్వాధికారుల విచారణలో చాలా కాలయాపన జరుగుతున్నట్లుకూడా ప్రభుత్వం తన సమీక్షలో పేర్కొన్నది. ఈ కాలంలో మొత్తం 60,091 దరఖాస్తులు విచారణలో వుండగా 16,146 దరఖాస్తులు అంగీకరింపబడి 33,988 నిరాకరించబడినవనీ, మిగిలిన 40,701 దరఖాస్తులు విచారణలోనే వుండిపోయినవనీ పేర్కొనబడినది ఇలా విచారణలోవున్న దరఖాస్తులు విశాఖపట్నం జిల్లాలో 2,866, కృష్ణాలో 1,426 నెల్లూరులో 1,204 శ్రీకాకుళంలో 5,431 తెలుగు జిల్లాలకు సంబంధించినవి కలవట.

2,411 దరఖాస్తులు ఆరు మాసాలకుపైగాను, 342 ఏడాదికిపైగాను విచారణ ముగియలేదట ఇలా ఏడాదికిపైగా విచారింపబడని దరఖాస్తులు శ్రీకాకుళం జిల్లాలో 86, అనగా యితర జిల్లాలకంటె అధికంగా వున్నాయట అదే జిల్లాలో ఆరుమాసాలకు పైగా విచారించబడిన దరఖాస్తులు 207 కలవట.

దరఖాస్తులకు విచారణ కాలపరిమితి రెండు మాసాలు మాత్రమే అయినప్పటికీ, ఈ విధంగా కాలయాపన జరగడం శోచనీయమని ప్రభుత్వ సమీక్షలో పేర్కొనబడినది.

ఇలాంటి అప్పులకింద మొత్తం రు 1,24 69,700 లు కేటాయించబడగా 1950 సెప్టెంబరు ఆఖరుకు రు 77 54,310 లు మాత్రం ఎంచబడ్డాయనీ, దరఖాస్తులు మంజూరైన వెంటనే సొమ్ము చెల్లించేటట్టు జిల్లా కలెక్టర్లు శ్రద్ధవహించాలని కోరబడింది

గజపతినగరం కేంద్ర ఉపాధ్యాయ సంఘం

గజపతినగరం, మే 22— విశాఖపట్టణం ఉత్తర రేంజికి చెందిన గజపతినగర కేంద్ర ప్రాథమికోపాధ్యాయసంఘం ద్వితీయవార్షికోత్సవం ఈ నెలరెండవ వారంలో మెంటాడగ్రామంలో విశాఖజిల్లాబోర్డు అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బుచ్చిఅప్పారావుగారి అధ్యక్షతక్రింద జరిగినది శ్రీ ఏనుమర్తి వీరభద్రస్వామి (ఎం ఎల్ సి)గారు జాతీయపతాకం ఎగురవేశారు. శ్రీ కిళాంబి రంగాచార్యులుగారు విద్యావిషయక వస్తుప్రదర్శనంప్రారంభించారు శ్రీనారాయణంవెంకటచెలమాజీ (యం యల్ సి.)గారు, బోర్డువిద్యాధికారి, విశాఖ రేంజివిద్యాధికారులు, పలువురు జిల్లాబోర్డు సభ్యులు, సుమారు నూరుమంది యితర పెద్దలు సభకు హాజరైనారు.

ఉపాధ్యాయుల జీతాలు, కరువుభత్తెములు హెచ్చుచేయాలనీ, నిర్బంధ విద్య అన్ని ప్రాంతాలలో అమలుపరచాలనీ, మేనేజర్లు ఉపాధ్యాయులకు అదనంగా ఇవ్వవలసిన మూడు రూపాయలు ప్రభుత్వమే భరించాలనీ, ఏ నెలజీతాలు ఆ నెలకే తప్పకుండా యిప్పించాలనీ కోరుతూ జిల్లా బోర్డు అధ్యక్షునికి వినతిపత్రం సమర్పించారు.

గజపతినగరంలో ఒక హైస్కూలు త్వరలో స్థాపించాలనీ, మెంటాడ హాస్పిటల్‌కు ఒక మంత్రసానిని నియమించాలనీ పౌరులతరపున కోరారు.

జిల్లాబోర్డు అధ్యక్షుడు సమాధానంచెబుతూ, ఉపాధ్యాయుల కోరికలు సమంజసంగా వున్నందున వాటినినెరవేర్చడానికి తాముతగినంతసహాయం చేస్తామన్నారు. గజపతినగరంలో హైస్కూలుస్థాపనకు, మెంటాడలో మంత్రసానిని నియమించుటకు వెంటనే ఏర్పాటు చేయగలమన్నారు. ప్రస్తుత క్లిష్ట సమస్యల పరిష్కారంలో అందరూ ప్రభుత్వానికి తోడ్పడాలన్నారు

ఉపాధ్యాయుల నాటక ప్రదర్శనాలు, పోటీల తరువాత శ్రీ నారాయణం వెంకటచెలమాజీ (యం. యల్. సి) గారు బహుమతులు పంచారు.

"యథా వాల్మీకం" గ్రంథకర్తకు గుడివాడ పౌరుల సత్కారం

గుడివాడ, మే 28—యథా వాల్మీకం గ్రంథకర్త శ్రీ మానికొండ సత్యనారాయణశాస్త్రిగారికి 26 వ తేదీని గుడివాడ పౌరులు సన్మానం చేశారు ఈసందర్భంలో గుడివాడమునిసిపల్ హైస్కూలులో శ్రీ కేతవరపు లక్ష్మీనరసింహారావుగారి అధ్యక్షతను సభ జరిగింది. శ్రీ సత్యనారాయణగారు తాను రచించినకావ్యం (యథావాల్మీకం) లోనుంచికొన్ని పద్యాలు చదివారు. ఆయనకు పౌరుల తరపున నాలుగు వందల రూపాయలు చందన తాంబూల సహితంగా సమర్పించబడినవి. కవిగారి దేశసేవను, సారస్వత సేవను శ్రీ గొట్టుముక్కల వెంకటఅప్పారావుగారు ప్రశంసిస్తూ మాట్లాడారు కవిగారి రచనలోని విశిష్టతను తెలియజేస్తూ శ్రీ బొడ్డుపాటి కుటుంబరాయశర్మగారు ప్రసంగించారు. శ్రీ మానికొండ సత్యనారాయణగారు ఉచితరీతిని సమాధానం చెప్పారు వందన సమర్పణతో సభ ముగిసింది

"కాంగ్రెసును నిందించి ప్రయోజనం లేదు"

శ్రీ కాకాని వెంకటరత్నంగారి ప్రసంగం

గన్నవరం, మే 25—గన్నవరం తాలూకా ఉయ్యూరు, కపిలేశ్వరపురం ఫిర్కా కాంగ్రెస్ సేవకుల సమావేశం 24 వ తేదీన పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెస్ సంఘాధ్యక్షులు శ్రీ పేట బాపయ్యగారి అధ్యక్షతన, ఉయ్యూరు సినిమా హాలులో జరిగింది. సుమారు 300 వందలమంది సేవకులు సమావేశానికి హాజరయ్యారు.

శ్రీ పేట బాపయ్యగారు సభలో మాట్లాడుతూ, దేశాన్ని కాంగ్రెస్ ఈక్లిష్టపరిస్థితినుంచి వుద్ధరించలేకపోతే, అదే ఆశయాలతో బయటికిపోయినవారి మరే పార్టీకూడా పరిస్థితులను చక్కపెటజాలదనీ, రంగా, ప్రకాశంగార్లు తిరిగి కాంగ్రెస్‌లోనికి రావడం మంచిదనీ చెప్పారు.

కృష్ణాజిల్లాబోర్డు అధ్యక్షుడు శ్రీ కాకాని వెంకటరత్నంగారు మాట్లాడుతూ, కృష్ణాజిల్లాలో కాంగ్రెస్‌ను కాదని ప్రజాపార్టీలో చేరినవారి ఆశయం కాంగ్రెస్ వారులను తెగనాడడ మొక్కటేనా అని ప్రశ్నించారు.

ప్రజలకు మాకంటె హెచ్చుసేవ చేయగలిగితే ప్రజలే దానిని గుర్తించగలరనీ, అట్లుగాక ప్రతిపక్షాలను నిందించుటే పనిగా ప్రజలను సమీకరించబూనడం వ్యర్థప్రయత్నమనీ చెప్పారు.

శ్రీ సూతల రామస్వామిగారి వందన సమర్పణతో సమావేశం ముగిసినది.

కృష్ణాజిల్లా మెట్టతాలూకా రైతులకు, డెల్టా ప్రాంతంలోని వ్యవసాయ కూలీలకు యిప్పటికప్పుడే తిండిగింజల కరువేర్పడి, ధరలు ఆకాశాన్నంటుతున్నందున ప్రభుత్వంవారు ప్రతిగ్రామానా రిలీఫ్ షాపులను తెరచి సరసమైన ధరలకుఆహారపదార్థాలను అందించాలని సభలో తీర్మానించారు.

పాట్నా సమావేశాన్ని వాయిదా వేయించడానికి జరిగిన కృషి వైఫల్యం

న్యూఢిల్లీ, మే 29—కాంగ్రెసులో చీలికను నివారించడానికై ఆలిండియా కాంగ్రెసు కమిటీ ప్రత్యేక సమావేశాన్ని జరపాలని కోరుతున్న వారు నిన్న రెండుసార్లు ఆచార్య కృపలానీని కలుసుకొని ఆయనతో సంభాషించారు పాట్నాలో జరుగనున్న సమావేశాన్ని వాయిదా వేయించాలన్న తలంపుతోనే వీరు ఆయనను రెండుసార్లు కలుసుకొన్నా లాభంలేకపోయింది.

పాట్నా సమావేశాన్ని మరికొంతకాలం వాయిదా వేసిన పక్షంలో, విభేదాలను పరిష్కరించగలవారికి కొంతెడెలం చేకూరగలదని కృపలానీకివారు చెప్పినారట. పాట్నా సమావేశాన్ని ఇప్పుడు వాయిదా వేయడం అసంభవమని, దానికి సమయం మించిపోయిందని, తాను కాంగ్రెస్ నుంచి రాజీనామా చేసినానని, తనకు సంబంధించినంతవరకు కాంగ్రెసుతో తన కేమీలేదని కృపలానీ సమాధానమిచ్చినట్లు తెలుస్తున్నది.

తాడేపల్లిగూడెంలో మంచినీటికి ఇబ్బంది

తాడేపల్లిగూడెంలోని ప్రజలు మంచినీటికి యిచ్చటి ఏలూరు కాలువపై ఆధారపడుతున్నారు. ఆ కాల్వ కట్టివేసినది మొదలు ఇక్కడ మంచినీటికి ప్రజలు చాల బాధపడుతున్నారు గత్యంతరం లేక నిల్వనీరు త్రాగవలసివస్తున్నది. ఇందువల్ల వ్యాధులు వస్తున్నవి.

* * *

ఇటీవల దొమ్మేరులో జరిగిన ప్రజాపార్టీ సమావేశానికి తాను హాజరైనట్లు ప్రకటింపబడ్డ వార్త నిజంకాదని, ఆ సభకు తనకు సంబంధంలేదనీ శ్రీ మండాల గరటరాజుగారు వ్రాస్తున్నారు.

మద్రాసు రెవిన్యూ, కార్మిక శాఖలు

మద్రాసు, మే 29— అంతర్జాతీయ కార్మిక మహాసభకు హాజరయ్యే నిమిత్తం మే 30 వ తేదీన జెనీవా వెడుతున్న మద్రాసు మంత్రి శ్రీ హెచ్. సీతారామరెడ్డిగారి రెవిన్యూ, కార్మికశాఖలనువారు మద్రాసుకు తిరిగివచ్చేవరకు—జూన్ మాసాంతంవరకు—ముఖ్యమంత్రి శ్రీ పి ఎస్. కుమారస్వామిరాజా నిర్వహించనున్నారు.

చిరుతపులితో చెరలాట

రావిపాడు, మే 17:—నర్సరావుపేట తాలూకా రావిపాడు గ్రామంలోకి 17 వ తేదీ వుదయం ఎక్కడనుంచో ఒక చిరుతపులి ప్రవేశించింది. అది సుమారు అరడుగుల పొడవు, మూడడుగుల ఎత్తుగలది. పాతకమూరి శౌరయ్యగారు, ఆయన కుమారుడు దానిని వధించబోగా అది పారిపోయి ఒక దొడ్డిలో గడ్డిమోస్తున్న 75 సంవత్సరాల వయస్సుగల వృద్ధునిపైబడి గాయపరచింది తరువాత అది ఒక చెట్టుమీద కూర్చున్న ఒక గ్రామస్తుని ఎగిరి పట్టుకొని వ్రేలాడింది ఆ సమయంలో శౌరయ్యగారు ఆయన కుమారుడు దానిని గట్టిగా కొట్టగా పులి నేలవాలింది

బొంబాయి ఓడరేవు కూలీల అలక:

తోటివానిపై పోలీసు అధికారి చెయ్యి చేసుకున్నాడని

ఏడు ఓడలనుంచి ధాన్యం దిగుమతి నిలిపివేత

(మన విలేకరి) బొంబాయి మే 28—

ఒక పోలీసు అధికారి కార్మికులలో ఒకనిని కొట్టడంతో కోపిన కారణంగా నేడు బొంబాయి రేవులో రెండు వేలమంది కార్మికులు ఓదార్పుకోసం ఆహారం తెచ్చిన ఏడు ఓడలనుంచి ధాన్యం దింపడం నిలిపివేశారు

కార్మికులను కొట్టిన పోలీసు ఇన్‌స్పెక్టర్‌పై క్రమశిక్షణ చర్య తీసుకునేవరకు తిరిగి పని ప్రారంభించబోమని కూడా నేటిరాత్రి కార్మికులు ఒక ప్రకటన చేశారు.

ఈ ప్రకటన ననుసరించి సంఘటన వివరాలు కిందివిధంగా వున్నాయి ఇండియా ప్రభుత్వానికి ఆహారధాన్యాల కంట్రాక్టరులైన బచ్‌రాజ్ ఫ్యాక్టరీస్ లిమిటెడ్‌వారి అలెగ్జాండ్రా డాక్సులోని 7 వ నెంబరుగల ఆఫీసుముందు ఆ కంపెనీ తాలూకు యిద్దరు కార్మికులు ఏదో విషయంపై వాగ్వాదం చేస్తుండగా ఇతర రేవు కార్మికులు కూడా అచ్చట చేరేసరికి అల్లరి జరుగుతుందనే భయంతో పోరు ట్రస్టు అసిస్టెంట్ డాక్సు మేనేజరు పోలీసులకు తెలియజేయగా వెంటనే ఒక యిన్‌స్పెక్టర్ నలుగురు కాన్‌స్టేబిల్సుతో అచ్చటికి వచ్చాడట.

ఈ గొడవంతా ఏమిటని యిన్‌స్పెక్టర్ కార్మికులను అడిగాడనీ, ఆ కార్మికులు చెన్నరాష్ట్రానికి చెందిన వారైనందున హిందీభాష తెలియక సమాధానం చెప్పలేదనీ, దానితో యిన్‌స్పెక్టరు లాఠీఛార్జికి ఉత్తరువు చేయడమే కాక, స్వయంగా దారిని పోయే ఎద్దు బండివాని చేతిలోని కొరడా పూడ బెరుక్కొని ఒక కార్మికుని బాదాడనీ ప్రకటనలో పేర్కొనబడింది

ఈ లాఠీఛార్జీలో పదిమంది కార్మికులు గాయపడ్డారట. ఒకనిని చికిత్స నిమిత్తం ఆసుపత్రిలోనే వుంచవలసివచ్చిందట కూడా.

ఈ కబురు వినగానే మొత్తం ఏడు ఓడలలోను ధాన్యం దింపుతున్న కార్మికులందరు నిరసనగా పనివదలి వెళ్ళిపోయారు తర్వాత వారు ఎల్లోగేటు పోలీసుస్టేషన్‌వద్ద వినాదాలుచేస్తూ ప్రదర్శనలుచేసి బొంబాయి రేవు పనివారి సంఘం ఆఫీసువద్దకువెళ్ళి అచ్చట బహిరంగసభ జరిపారు. యూనియన్ జనరల్ సెక్రటరీ మిస్టర్ పి డిమెల్లో సభలో ఉపన్యసించారు.

ఈ సందర్భంలో పోలీసు చర్యను తీవ్రంగా నిరసిస్తూ, యిందుకు బాధ్యుడైన పోలీసు అధికారిని వెంటనే సస్పెండ్ చేయాలని కోరుతూ సభవారు తీర్మానించారు

ఇప్పటికి అరెస్టు లేమీ జరగలేదు కాని పరిస్థితులు ఉద్రిక్తంగా వున్నాయి.

ఆహారంతో నాలుగు ఓడల రాక

బొంబాయి, మే 28 — గతవారం గోధుమలతో మూడు ఓడలు, బియ్యంతో ఒక ఓడ విదేశాలనుంచి బొంబాయి రేవు చేరాయి వీటిలో "నార్త్ బ్రిటన్" అనే ఓడనుంచి 9,000 టన్నుల అమెరికా గోధుమ దిగుమతి నేటి ఉదయం ప్రారంభమైనది. "క్లాతినో" అనే ఓడ మరొక 9,000 టన్నుల అమెరికా గోధుమను, "యూనియన్ పైనీర్" అనే ఓడ 4,934 టన్నుల అర్జెంటీనా గోధుమను తెచ్చాయి ఈ రెండు ఓడలనుంచి సరుకు దిగుమతి రేవు ప్రారంభమౌతుంది

"జలవీర" అనే ఓడ 6,480 టన్నుల పాకిస్తాన్ బియ్యం తెచ్చింది ఈ బియ్యం దిగుమతి జరుగుతున్నది.

ఆలిండియా రేడియో: ఎన్నికల ప్రచారం

వివిధ పార్టీలతరపున ఉపన్యాసాలకు అనుమతించడం సాధ్యంకాదట

న్యూఢిల్లీ, మే 28—రాబోవు జనరల్ ఎన్నికలలో ప్రచారం నిమిత్తం ఏ రాజకీయపార్టీ కూడా ఆలిండియా రేడియోను ఉపయోగించడానికి ప్రభుత్వం అనుమతించక పోవచ్చునని తెలుస్తున్నది.

ఎన్నికలలో పోటీచేసే రాజకీయ పక్షాలు దాదాపు యేభైకి పైగా దేశంలో కలవనీ, ఈ పార్టీలన్నిటికీ, స్వతంత్రంగా నిలిచే యితరులకు రేడియో ఉపన్యాసాలకు అవకాశమిస్తే కాలమంతా ఎన్నికల ప్రచారానికే సరిపోతుందనీ భావించబడుతున్నట్లు కేంద్ర సమాచారశాఖకు సన్నిహిత వర్గాల ద్వారా తెలుస్తున్నది.

కాని వోటర్లు తమ అభ్యర్థులను నిర్ణయించుకొనడానికి వీలుగా వివిధ రాజకీయ పక్షాల ఎన్నికల ప్రణాళికలను సంగ్రహంగా ప్రసారించడానికి ప్రభుత్వం ప్రయత్నించగలదని సూచించబడుతున్నది

కొద్ది వారాలలో ఈ సందర్భంలో మంత్రివర్గం ఒక నిర్ణయం చేయగలదని తెలుస్తున్నది

మలాన్ విధానాల నిరసన ప్రదర్శనంపై లాఠీ చార్జి

51 మందికి గాయాలు

కేప్‌టౌన్, మే 29 — వర్ణజాతుల ప్రత్యేక ప్రాతినిధ్యం బిల్లును ఆమోదింపజేయడంలో మలాన్ ప్రభుత్వం దక్షిణాఫ్రికా రాజ్యాంగాన్ని ఉల్లంఘించినందుకు నిరసన తెలపడానికై గతరాత్రి పార్లమెంట్ భవనంముందు ఏర్పాటు చేయబడిన ప్రదర్శనంపై పోలీసులు పేము బెత్తాలతో మోదగా 51 మందికి గాయాలు తగిలి, ఆసుపత్రిలో చేర్చబడినారు.

టార్చిలైట్‌లతో ప్రదర్శకులు కేప్‌టౌన్ నగరంలో ముఖ్య వీధులలో ఊరేగింపు జరిపి పార్లమెంటు భవనంవద్దకు చేరిన పిమ్మట, పోలీసులపై వర్ణజాతులవారు రాళ్ళురువ్వినారని, అది క్రమేపి పెరిగి కొట్లాటలోనికి దిగగా పోలీసులు పేము బెత్తములతో కొట్టినారని, ప్రదర్శనంవద్దగల పోలీసు దళం చాలక రిజర్వుదళాలు కూడా రప్పించబడినవని, అనేకసార్లు బెత్తములతో పోలీసులు కొట్టిన తరువాత, ఒక పోలీసు తనపై ఎగబడిన గుంపు నుంచి బయటపడడానికి రివాల్వరు లాగగా ఆ గుంపు వెనక్కు తగ్గిందని ప్రకటించబడింది.

ప్రదర్శకులలో దక్షిణాఫ్రికా మాజీ సైనికులు చాలామంది పాల్గొన్నారు.

నేటి సంఘర్షణలో మొత్తం 51 మందికిగాయాలు తగులగా, 30 మంది ఆసుపత్రులలో చికిత్స పొందుతున్నారు.

ఈ ప్రదర్శనం జరుగగలదని నిన్ననే ప్రకటించబడింది. ఈ ప్రదర్శనానికి రావలసిందిగా దక్షిణాఫ్రికా ప్రధాని డేనియల్ మలాన్‌కు ఆహ్వానం రాగా ఆయన నిరాకరించాడు.

భారతీయ నాయకులతో మణిలాల్ సమాలోచనలు

దర్బన్, మే 28 — దక్షిణాఫ్రికా భారతీయ నాయకులతో సంప్రతించే నిమిత్తమై మణిలాల్ గాంధి ఫోనిక్స్ నుంచి బయలుదేరి రేపు జోహాన్స్‌బర్గ్ వెడుతున్నాడు.

దక్షిణాఫ్రికా ప్రభుత్వంవర్ణ విభేద శాసనాలలో ఒక దానిని అధిగమించేందుకు తమ అనుసరించవలసిన కార్యక్రమం గురించి అక్కడ భారతీయ నాయకులతో మణిలాల్ గాంధి చర్చిస్తాడు ఇటీవలనే ఆయన 14 రోజులు నిరశన వ్రతం చేసిన సంగతి పాఠకులకు విదితమే

అజ్ఞాత వాసంలోవున్న శ్రీ ఎస్.ఎ. డాంగే

జూన్ 3వ తేదీన బొంబాయి కార్మికుల సభలో ప్రసంగిస్తాడని వదంతి

బొంబాయి, మే 28— కొన్ని నెలలుగా అజ్ఞాతవాసంలోవున్న కమ్యూనిస్టు (ఎం ఎల్ ఎ) శ్రీ ఎస్.ఎ.డాంగే కామ్‌గార్ మైదానంలో జూన్ 3 వ తేదీన ఉపన్యసించగలడని మిల్లుప్రాంతం వార్తలు తెలుపుతున్నవి గిర్నీకమ్‌గార్ యూనియన్ యాజమాన్యాన అతివాద కార్మికనాయకులు ప్రసంగిస్తారనే కరపత్రంవల్ల ఈ వదంతులు బయలుదేరాయి.

శ్రీ డాంగే ఆ సమావేశంలో ప్రసంగించవచ్చునని గిర్నీకమ్‌గార్ యూనియన్ ప్రతినిధి అన్నాడు ఉపన్యాసకుల జాబితాలో ఆయన పేరువుందనే వార్తను మాత్రం నిరాకరించాడు.

తూర్పు యూరోప్ కార్మిక మహాసభలో పాల్గొనడానికి ప్రభుత్వం పాస్‌పోర్టు నిరాకరించినమీదట శ్రీ డాంగే అజ్ఞాతవాసం చేస్తున్నారు.

"ఇండియా విప్లవంకోసం సహాయం పొందడానికి మాస్కోకు వెళ్ళి వుంటాడని" "అస్సాంలో దాక్కొని వుంటాడని" "హైదరాబాద్‌లో సహాయం లిస్తుంటాడని" ఆయన అజ్ఞాతవాసాన్ని గుర్తించి తలకొక మాటగా చెప్పుకుంటున్నారు.

రేడియో

(గురువారం, మే 31)

విజయవాడ : 357 1 మీటర్లలో ఉదయం 7-0 తెలుగున వార్తలు; 7-15 మద్రాసు రిలే; 7-30 మద్రాసు రిలే; 8-0 ఆంగ్లమున వార్తలు.

మధ్యాహ్నం 1-0 మద్రాసు రిలే; 1-30 ఆంగ్లమున, హిందీలో, తెలుగున వార్తలు. 4-0 (రి)

సాయంత్రం 5-30 పేరి సుబ్బారావు (వ). 6-0 ఆంగ్లమున వార్తలు. 6-10 గ్రామీణ ప్రకటనలు, వాతావరణం, 6-20 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా. 6-30 "గ్రామస్థుల కార్యక్రమం" 7-0 తెలుగున వార్తలు; 7-15 "గ్రామస్థుల కార్యక్రమం" 7-30 సంగీతశిక్షణ, 7-45 అప్పటి నాటిక, రచన: నేమాని సుబ్రహ్మణ్యశాస్త్రి, 8-0 మద్రాసు రిలే, 8-15 పేరి సుబ్బారావు (గా). 9-0 ఆంగ్లమున వార్తలు; 9-15 వి లక్ష్మీకాంతమ్మ (గా). 9-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ) : 211.3, 31 28 మీటర్లలో ఉదయం 7-0 స్వాగతం; 7-30 కె ఎస్. కృష్ణన్ (గా); 8-0 ఆంగ్లమున వార్తలు.

211 3, 31 28 మీటర్లలో మధ్యాహ్నం 12-30 ఎ మాణిక్య ఒడయన్ (గా). 1-0 మహిళా మండలి ప్రసంగము. 1-30 ఆంగ్లమున, హిందీలో వార్తలు 1-50 (రి). 2-30 (రి). 4-30 (రి)

211.3, 49-30 మీటర్లలో సాయంత్రం 5-30 సి. కదిరివేలు పిళ్ళె (నా); 6-0 ఆంగ్లమున వార్తలు, 6-10 స్థానిక ప్రకటనలు, వాతావరణం వాణిజ్య వార్తలు (ఆంగ్లమున): 6-20 శారదా రాజభూషణం (గా). 7-0 పిలయ విద్వాంసుడు (కా): 8-15 (రి); 9-0 ఆంగ్లమున వార్తలు, 10-0 (రి); 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (బి) : 270 3, 41 32 మీటర్లలో ఉదయం 7-0 తెలుగున వార్తలు; 7-15 (రి)

270 3, 41 32 మీటర్లలో మధ్యాహ్నం 12-0 కార్మికుల కార్యక్రమం, 1-0 (రి). 1-40 (రి). 1-50 తెలుగున వార్తలు. 2-0 పిలయ విద్వాంసు (ద్రిబా): 2-10 హిందీపాఠము; 4-0 లక్ష్మీ సూర్యనారాయణన్ (గా).

270 3, 60 98 మీటర్లలో సాయంత్రం 6-20 (రి); 6-30 "గ్రామస్థుల కార్యక్రమం"; 7-0 తెలుగున వార్తలు; 7-15 "గ్రామస్థుల కార్యక్రమం". 7-30 గ్రామసామ విశ్వావసరము ప్రసంగము, 7-45 (రి). 8-0 ఆంధ్ర దేశపు జానపదగేయాలు; 9-30 జి సీత (గా): 10-0 (రి): 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ : 411 0 మీటర్లలో ఉదయం 7-0 తెలుగున వార్తలు; 7-15 నేటి కార్యక్రమ సమీక్ష (హిందీలో), 7-20 డి రత్నమాచారి, 7-50 పద్మ రాజు; 8-0 ఆంగ్లమున వార్తలు, 8-15 ఎమ్ ఎస్ బాలముకుంద్ (ఖ్యాల్). 8-30 సుశీలాకుందే (గీత్ భజ.). 8-45 మామూన్ బేగ్ (దాద్రా ఘజల్); 9-0 ఉర్దూలో వార్తలు.

మధ్యాహ్నం 12-30 (రి), 12-50 మహారాష్ట్రమున వార్తలు, 1-0 శ్రీ సంసారి; 1-30 ఆంగ్లమున వార్తలు; 1-50 తెలుగున వార్తలు

సాయంత్రం 5-30 బాలవినోదం కార్యక్రమము; 6-0 ఆంగ్లమున వార్తలు, 6-10 స్థానిక ప్రకటనలు. 6-20 ఎమ్ ఎస్ బాలముకుంద్ (ఖ్యాల్). 6-35 సుశీలాకుందే (గీత్): 6-40 గ్రామసీమ; 7-0 తెలుగున వార్తలు; 7-15 గ్రామసీమ, 7-45 కన్నడమున, ఉర్దూలో వార్తలు; 8-15 ఖ్యాల్ సేగీత్ తక్: ఫిల్మిగానే-ఉర్దూలో ప్రసంగము. 8-35 (రి); 9-0 ఆంగ్లమున, హిందీలో వార్తలు; 9-30 నఫ్మేకి మౌత్-ఉర్దూలో నాటిక-రచన: సికందర్ తేఫిక్, 10-0 మామూన్‌బేగ్ (ఘ గీ). 10-15 ప్రసార సమాప్తి.

Edited, Printed and Published by NARLA VENKATESWAR RAO at the "Indian Express" Press, Old Madras Club Compound, 'CLUB HOUSE' Mount Road, Madras.

ప్రజా ప్రాతినిధ్యం బిల్లుపై క్లాజువారీ చర్చ ముగింపు

అభ్యర్థుల అనర్హతల విషయమై పార్లమెంటులో డాక్టర్ అంబేడ్కర్ వివరణ

న్యూఢిల్లీ, మే 28 —

నేటి ఉదయం 8-30 గంటలకు ప్రారంభమై, మొత్తం పదకొండున్నర గంటలపాటు సాగిన రాత్రి 9-30 గంటలకు ప్రజాప్రాతినిధ్యం రెండవ బిల్లుపై క్లాజువారీ చర్చను పార్లమెంటు ముగించింది ఇంత పట్టుదలగా నేడు ఈ చర్చను ముగించడానికి కారణం రేపు రాజ్యాంగ సవరణ బిల్లుపై చర్చ ప్రారంభం కానుండడమే.

ప్రజాప్రాతినిధ్యపుబిల్లు నేటి చర్చా సందర్భంలో కూడ, ఏది ఏమైనప్పటికీ వచ్చే నవంబరు డిసెంబరు మాసాల్లో జనరల్ ఎన్నికలు జరిగి తీరుతాయని డాక్టర్ అంబేడ్కర్ పునరుద్ఘాటించారు.

ఎన్నికలలో పోటీ చేయదలచిన సంస్థానాధిపతులు తమకుగల ఇతర సౌకర్యాలన్నిటిని వదలుకోవాలని, ప్రభుత్వ కంట్రాక్టర్లు ఎన్నికలలో పోటీ చెయ్యగూడదని, లైసెన్సుదార్లు అభ్యర్థులుగా నిలబడవచ్చునని సెలక్టుకమిటీ చేసిన సవరణలను పార్లమెంట్ ఆమోదించింది.

అభ్యర్థిత్వానికి అనర్హతలు

సాయంకాలం 4-30 గంటలకు పార్లమెంటు తిరిగి సమావేశమైనప్పుడు (ఉదయం వివరాలు సన్నవే "ఆంధ్రపత్రిక" ప్రకటించింది—సం) అభ్యర్థులుగా నిలబడడానికి అనర్హతలను ప్రతిపాదిస్తున్న క్లాజుపై చర్చ జరిగింది. నైతిక పతనానికి సంబంధించిన మోసం, మానభంగం, బహుభార్యాత్వం, బహుభర్తృత్వం, బ్లాక్‌మార్కెటింగు వన్నులఎగవేత మొదలైన నేరాలు అనర్హతలుగా చేయబడాలని కొందరు సభ్యులు సవరణలు ప్రతిపాదించారు.

మూగ, చెవుడుకూడ అనర్హతలు కావాలన్నారు. పెద్ద కంట్రాక్టర్లు తప్ప చిన్న కంట్రాక్టర్లు అనర్హులుగా చేయబడరాదని కొందరుకోరారు. అవిధేయత కారణ గా డిస్మిస్ చేయబడిన ఉద్యోగి అభ్యర్థిగా నిలబడడానికి ఆటంకంవుండగూడదని కొందరు సూచించారు.

గవర్నమెంటు ప్లీడర్లు అనర్హులుగా చేయబడరాదని ఒకరు. మంత్రులు మొదలైనవారి యెదుట వాదించే ప్లీడరు అనర్హులుగా చేయబడాలని ఒకరు సహకారసంఘాల అధ్యక్ష కార్యదర్శులు, వాటాదార్లు అనర్హులు కారాదని ఒకరు సవరణలు సూచించారు.

చర్చకు సమాధానం చెపుతూ, పార్లమెంటును గ్రుడ్డి, చెవిటి, మూగవాళ్లతో నింపవద్దు, వద్దా అనే సమస్యను వోటర్లకే విడిచిపెడదామని డాక్టర్ అంబేడ్కర్ అన్నారు బ్లాక్ మార్కెటీర్లను అనర్హులుగా చెయ్యడంవంటి విషయాలను గురించి ప్రస్తావిస్తూ, న్యాయశాస్త్రంలో ఆదర్శాన్ని పొందుపరిచి లాభంలేదని, చట్టంలో పేర్కొన్న దానిని ఆచరణలో అనుసరించాలని ఆయన అన్నారు, సహకారసంఘాలకు అనర్హతలు లేవన్నారు.

సవరణలన్నీ ఉపసంహరించుకోబడడమో ఓడించబడడమో జరిగిన తర్వాత క్లాజు ఆమోదించబడింది

తర్వాత, అభ్యర్థులకు సహాయం చెయ్యకూడని ప్రభుత్వోద్యోగులెవరో ప్రకటించే అధికారాన్ని ప్రభుత్వానికిచ్చే తన సవరణను, అట్టి ప్రభుత్వోద్యోగుల జాబితాను డాక్టర్ అంబేడ్కర్ ప్రతిపాదించగా వాటితో పాటు ఎన్నికలలో అవినీతి కార్యాలకు చెందిన క్లాజుపై చర్చ జరిగింది ఎదరు జాబితానుంచి గ్రామమునసబులను తొలగించాలని కొందరు సభ్యులు సూచించారు. సూచన ఆలోచనలో వుంది. క్లాజు ఆమోదించబడింది, అభ్యర్థి తన ఎన్నికలవ్యయంతో తనపై పార్టీ ఖర్చుచేసిన మొత్తాన్ని చూప నక్కరలేదు అనే డాక్టర్ అంబేడ్కర్ సవరణ ఆమోదించబడింది. దీనితో బిల్లుపై క్లాజువారీ చర్చ ముగిసింది ఈ బిలు ననుసరించి తయారుచేయబడగల ఫారాలను పార్లమెంటు యెదుట పెట్టగలనని డాక్టర్ అంబేడ్కర్ అన్నారు.

రావల్పిండి విద్యార్థిసంఘం ఇసామీ జమైత్-ఇ-తులాబా పాకిస్తాన్‌లో బాలుర నైతికవిధానం, శీలం దక్కబడచే దృష్టితో బాల బాలికలకు ఒకేచోట విద్య గరిపేపద్ధతిని రద్దుచేయాలని పాక్ ప్రభుత్వాన్ని కోరింది.

బీహార్‌తో సమానంగా చెన్నరాష్ట్రం

ధాన్యాదుల సరఫరాలో పరిగణించబడాలని అభ్యర్థన

మద్రాసు మే 28 — ధాన్యాదుల సరఫరా విషయంలో బీహార్‌తో సమానంగా చెన్నరాష్ట్రాన్ని పరిగణించాలని కోరుతూ ఇండియా ప్రభుత్వం ఆహారశాఖకు మద్రాసు ప్రభుత్వం వ్రాసినట్లు తెలుస్తున్నది

అరవజిల్లాలలో 15 రోజులు పర్యటనచేసి నేడే మద్రాసుకు తిరిగి వచ్చిన ముఖ్యమంత్రి ఆ జిల్లాలలో వర్షంపడినందున పరిస్థితి కొంచెం మెరుగుగా వున్నదన్నారు

కమ్యూనల్ జి. వో. స్థానంలో కొత్త నియమావళి

ముఖ్యమంత్రి సూచన

మద్రాసు, మే 28 — భారత రాజ్యాంగానికి సవరణలను పార్లమెంట్ ఆమోదించిన వెంటనే కమ్యూనల్ జి వో స్థానాన్ని స్వీకరించగల కొత్త నియమావళిని మద్రాసు ప్రభుత్వం తయారు చేయగలదని ముఖ్యమంత్రి శ్రీ కుమారస్వామిరాజా నేడు "ఆంధ్రపత్రిక" విలేకరితో అన్నారు

జూన్ 11 వ తేదీన మంత్రి వర్గం సమావేశం కాగలదని ఈలోగానే రాజ్యాంగానికి ప్రతిపాదించబడగల సవరణ స్వరూపం పూర్తిగా తెలియ వచ్చునని కూడా ఆయన అన్నారు.

మాజీ మంత్రి శ్రీ వేముల కూర్మయ్యగారు నేడొక ప్రకటన చేస్తూ కమ్యూనల్ జి. వో విషయమై మద్రాసు ప్రభుత్వం అవలంబించిన వైఖరిని ప్రశంసించి, షెడ్యూల్డు కులాలకు, వెనుకబడిన తరగతులవారికి విద్యాసౌకర్యంవిషయమై ప్రభుత్వం పట్టుపట్టినందుకు హర్షం వెలిబుచ్చి, ప్రస్తుతం ఆ కులాలవారి కిస్తున్న స్థానాలు చాలవని, ప్రతి 14 స్థానాలలోను రెండింటికి బదులుగా ఆరింటికైనా పెంచాలని కోరారు.

పశుగణాభివృద్ధిపై అధికారుల చర్చ

మద్రాసు, మే 28 — చెన్నరాష్ట్రంలో పశుగణాభివృద్ధి గురించి పశువైద్యశాఖాధికారులు మూడు రోజులుగా ఇక్కడ చర్చ సాగించారు. వ్యవసాయశాఖామంత్రి శ్రీ ఏ బి. షెట్టి అధ్యక్షత వహించారు

సభలో చర్చకు వచ్చిన విషయాలివి:

కృత్రిమపు పద్ధతి ద్వారా పశుసంపదను వృద్ధి చేయడానికి మరికొన్ని ప్రాంతాలలో కేంద్రాలు నెలకొల్పడం; రాష్ట్రం మొత్తంపై పశుపోషణ, కోళ్ళ పెంపకం కేంద్రాలను నెలకొల్పడం; పశువుల ఆరోగ్య రక్షణ; నాలుగు ఫిర్కా అభివృద్ధి కేంద్రాలలోను పశువైద్యశాలలు నెలకొల్పడం.

సమితికి సహాయంగా అమెరికన్ సేనలు

ఎన్ని కేటాయించబడగలవో త్వరలోనే ప్రకటన

అట్లాంటిక్ సిటీ మే 29 — భవిష్యత్తులో దురాక్రమణను మిత్రరాజ్యసమితి ప్రతిఘటించడంలో వినియోగించుకోడానికిగాను ఏయేరకమైన సైనిక దళాలను ఎన్నింటిని అమెరికా ప్రత్యేకించేదీ త్వరలోనే ప్రకటించబడగలదని, సమితిలోని అమెరికా ప్రతినిధివర్గ నాయకుడు ఆస్టిన్ నేడిక్కడ జరిగిన రోటరీక్లబ్ సమావేశంలో ఉపన్యసిస్తూ వెల్లడించారు

ఖట్మండూకు పండిట్ నెహ్రూ పయనం

జూన్ 16 వ తేదీన

న్యూఢిల్లీ, మే 27 — భారత ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ జూన్ 16 వ తేదీన నేపాల్ రాజధాని ఖట్మండూకు బయలుదేరుతారని తెలుస్తున్నది.

వియత్‌మిన్ సేనల ధాన్యపు గిడ్డంగుల ధ్వంసం

హెనాయ్, మే 28 — హెనాయ్‌కు ఆగ్నేయంగా 60 కిలో మీటర దూరంలో గల ఫాటడియా ప్రాంతంపై సౌకాదళాల సహాయంతో ఫ్రెంచివిమానాలు దాడిచేసి వియత్‌మిన్ సేనల ధాన్యముల గిడ్డంగులను చాలా వరకు ధ్వంసంచేసినవని నేడు ఫ్రెంచి సైనికకార్యాలయం ప్రకటించింది

బర్మీస్ గస్తీదళాధిపతి చైనీస్‌చే అపహరణ

రంగూన్ మే 28 — [illegible]

[illegible]

మద్రాసు కార్పొరేషన్ వాటర్ వర్క్సుడిపార్టుమెంటు

కీల్పాకులోని వాటర్ వెర్క్సుకు 500 యూనిట్ల చక్రపుది నది ఇనుమును సప్లయి చేయుటకు కార్పొరేషన్ కమీషనర్‌గారిచే తమ ఆఫీసులో లక్ష్మివారం ది 7-6-1951 న సాయంత్రం 3 గంటల వరకు సీలు కవర్లులో టెండర్లు పుచ్చుకోబడును.

టెండరు నకళ్లు స్పెసిఫికేషన్లు, కంట్రాక్టు షరతులు వగైరాలను వాటర్ వర్క్సు ఇంజనీరు గారి ఆఫీసులో రు 2/- చెల్లించి పుచ్చుకోవలెను ఇలాంటి ఫారములలో దాఖలు చేసిన టెండర్లే ఆలోచించబడును

ప్రతి టెండరుదారుడును రు 250/- కార్పొరేషన్ ఖజానాలో చెల్లించి, రసీదు జతపర్చి టెండరు దాఖలా చేయవలెను. టెండర్లు తెరచు సమయమందుచెక్కులు వగైరా ఆమోదించబడవు

రిప్పన్ బిల్డింగ్సు, మద్రాసు, 25-5-51 (సం) సి నరసింహం, కమిషనరు

ప్రొఫ ఇ యస్ జోషి — జ్యోతిశ్శాస్త్రంలో ప్రవీణులు, మద్రాసు హోటల్ ఎవరెస్టులో సి రూము నెం 15 లో ది 18-5-51 న వెంచేసి యున్నారు వీరు జ్యోతిశ్శాస్త్రములోని జాతక, ముహూర్త, ప్రాసన, మార్కెటు వ్యవహారములు తదితర అనేక విషయములు పరిశీలించుదురు. హస్తరేఖాశాస్త్రం, సంఖ్యా శాస్త్రం, వీనికి సంబంధించిన తదితర శాస్త్రములలో వారికిగల అపూర్వానుభవాన్ని ప్రవీణాన్ని [illegible] ఉదయం 8 మొదలు 11 వరకు, సాయంత్రం 3 మొదలు 6 వరకు సంప్రదించవచ్చును పై అడ్రసుకు ప్లెయింట్లు ఇంగ్లీషులోనే వ్రాయవలెను.

విపణి వీధి

నవరసు రేటు

మద్రాసు, మే 29 —

అమ్మకం ఎన్ను	రు.	అ.	పై
నవరం చిల్లరధర	80	10	0
పాట్లా బంగారం	118	4	0
మూసా బంగారం	116	8	0
వెండి వందతులాలు	205	0	0
వెండి చిల్లర ధర	2	1	0

వేరుసెనగ గింజలు

(531 పౌనులు) మిషన్ సరకు "కోరమాండల్"	226- 0-0	229- 0-0
వేరుశెనగ నూనె బజారు ధర 3% ఎస్. ఎఫ్ ఎ, రెడి		460-0 -0
కొబ్బరినూనె "కోయిలాన్" 37½ పౌనుగల డబ్బా 1 కి		40- 0-0
"కాలికట్"		39-12-0
పంచదార (2 అందర్) ఇన్‌పోర్ట్ ఇడ్		99- 5-0
ఆముదం "తిరువత్తూరు"		530- 0-0
(500 పౌన్లు) నరసారావుపేట		545- 0-0

ఢిల్లీ మార్కెట్ ధరలు

[బన్సీధర్ కురిమాసల్, గడోడియా మార్కెట్]

ఢిల్లి, మే 28 —

మిర్యాలు (84½ పౌనుల) మణుగు 1 కి రు 560 — లవంగాలు 290 — దాల్చినిచెక్క 148 — శొంఠి 175 — యాలకులు 180 — వక్కలు 85 — 118 పసుపు (ఈరోడ్) 45 — 48 (నిజామాబాద్) 40 — 42 (దుగిరాల) 43-8 — తిప్టూరు కొబ్బరి 99 — 106 వసబియ్యం 46 — 47 మిర్చి 80 — 100 జీలకర్ర 65 — 85 ధనియాలు 85 — 100 వాము (కర్నూలు) 45 — 50 సోంపు 55 — 65 మెంతులు 30 — 32 మామిడివరుగు 35 — 60 గసగసాలు — బాదం 150 — కిస్మిస్ 116 — జీడిపప్పు 190 —

న్యూయార్కు ప్రత్తి (అక్టోబర్)

న్యూయార్కు, మే 28 —

నేటి ఓపెనింగ్	....	37 90
నేటి క్లోజింగ్	....	37 63

సదరన్ రైల్వే

1 మాంసాహార రిఫ్రెష్మెంటు రూములను నడుపుటకు ఆమోదించబడిన కాంట్రాక్టరులనుండి క్రింద సుదహరించబడిన స్టేషన్లకు దరఖాస్తులు కోరబడుచున్నవి:

జోన్ 1. రేణిగుంట. పాకాల. ధర్మావరం అండ్ హిందూపురం.

జోన్ 2 దొనకొండ, కంభం, నంద్యాల అండ్ గుంటూరు.

2 జోనులోని నాలుగు స్టేషన్లను నడుపుటకు వేరుగాను, ఒక్కొక్క జోనును నడుపుటకు వేరుగాను దరఖాస్తు చేయవలెను.

3. దరఖాస్తుదారులు తమ తమ పూర్తి అనుభవమును. ప్రతి జోనుకు వారు చెల్లించగల సంవత్సర లైసెన్సు ఫీజు మొత్తమును తెలియజేస్తూ దరఖాస్తు చేయవలెను రైల్వే అధికారులచే నియమించబడు రిఫ్రెష్మెంటు రూము బాడుగ, ఎలెక్ట్రిసిటీ చార్జీలు, నీటి చార్జీల మొత్తంగాక యీ లైసెన్సు ఫీజు అదనంగా వసూలు చేయబడును.

4 దరఖాస్తులను 25 జూన్ 1951 లోగా చీఫ్ కమర్షియల్ మేనేజర్, సదరన్ రైల్వే, మద్రాసుకు వ్రాయవలెను

మద్రాసు, ది 23 5-1951 — కె యల్ క్రాపోత్, చీఫ్ కమర్షియల్ మేనేజరు

నిత్య జీవము

"పాపమువలన వచ్చు జీతము మరణము. అయితే దేవుని కృప వరము మన ప్రభువైన క్రీస్తు యేసునందు నిత్యజీవము" (రోమా 6. 23) అని బైబిలు చెప్పుచున్నది. నిత్య జీవము అంతము లేని జీవము మాత్రమేకాదు గాని, "నా మాట వినినన్ను పంపినవానియందు విశ్వాసముంచువాడు నిత్య జీవము గలవాడై యున్నాడని యేసుచెప్పెను." (యోహాను 5: 24) దీనిని నమ్మిన మాత్రమున ఇది నిజ జీవము, నిత్య జీవమును అగును. పాపముయొక్క శక్తినుండియు మరణము నుండియు విడుదల నొందినవానికి తన ప్రేమనుబట్టి యియ్యదలచిన దివ్యసంపత్తు తన తోడి సహవాసుల [illegible] హించుటకు సిద్ధపరచబడెను ఇది నిరీక్షణతోకూడినదియు ననుభవింపవలసినదై యున్నది. ఇది పైనుండి కల్గు జన్మము వలననే లభించును "నేనే పునరుత్థానమును జీవమునై యున్నానని" చెప్పిన యేసుని అంగీకరించుట ద్వారానే [illegible] నిత్య జీవము కలుగును. క్రీస్తు యేసు ద్వారా దేవునియందు దాచబడిన జీవము పతు అంతములేదు. క్రీస్తుని ఒప్పుకొనిన యెడల నీకు జీవము కలుగును.

ప్రశ్నలు "రెవరెండ్ హెన్రీ మోయర్, భీమవరం, ప॥ గో॥ జిల్లా"కు పంపించండి

Regd. No. M. 3938. ANDHRA PRABHA, MADRAS THE LARGEST CIRCULATED TELUGU DAILY

సంపుటి 14 సంచిక 128
4 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు: గురువారం
31-5-1951

★ ★ ★ ★
ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు 206977

గ్రీక్, బల్గేరియన్ సరిహద్దు దళాల మధ్య సాయుధ సంఘర్షణ

సెలోనికా, మే 29 — తూర్పు మాసిడోనియా లోని ఒక చోట గల గ్రీక్, బల్గేరియన్ సరిహద్దు రక్షకదళాలు నేడు పరస్పరం కాల్పులు జరుపుకొన్నట్లు తెలుస్తున్నది.

మిత్రరాజ్యసమితి నియమించిన బాల్కన్ పరిస్థితి విచారణ సంఘ పరిశీలకులు సంఘర్షణ జరిగిన చోటికి అప్పుడే తనిఖీ నిమిత్తం వెళ్ళినట్లు తెలుస్తున్నది కూడా.



భారత నౌకాదళానికి ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్ భారత రిపబ్లిక్ అధ్యక్ష పతాకాన్ని బహూకరించినప్పటి చిత్రం

లండన్, టెహరాన్ వైఖరులలో మార్పులు

పెట్రోలు వివాదంపై చర్చకు పర్షియా ప్రభుత్వం సంసిద్ధత

సమస్యపై కంపెనీ డైరెక్టర్లతో మాట్లాడడానికి అభ్యంతరం లేదని షవాని ప్రకటన

టెహరాన్, మే 29 — ప్రధాని మొసాదిక్ పెట్రోల్ పరిశ్రమను జాతీయపరం గావించే కార్యక్రమాన్ని కొనసాగించడానికి కృతనిశ్చయుడై వున్నప్పటికి, ప్రస్తుత పరిస్థితినిగురించి ఆంగ్లో-ఇరానియన్ ఆయిల్ కంపెనీకి చెందిన ఇద్దరు బ్రిటిష్ డైరెక్టర్లతో చర్చించడానికి సంసిద్ధంగా వున్నాడని నేడిక్కడి విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తున్నది.

కంపెనీకి బ్రిటిష్ ప్రభుత్వంచే నియమింపబడిన 12 గురు డైరెక్టర్ల బోర్డు సభ్యులు లార్డ్ అలన్ బ్రూక్, సర్ థామస్ గార్డినర్ టెహరాన్‌కు వచ్చి నట్లయితే వారితో చర్చించడానికి డాక్టర్ మొసాదిక్ సంసిద్ధంగా వున్నట్లు ఆ వర్గాలవారు వివరిస్తున్నారు.

ఆంగ్లో-ఇరానియన్ ఆయిల్ కంపెనీ షేర్లలో అత్యధిక భాగం బ్రిటిష్ ప్రభుత్వానిదే.

కంపెనీపై ఆర్థిక అంశాలను సమర్థంగా ప్రయోగించగల వనే ధీమాతోవున్నందున దానిని బలప్రయోగంద్వారా స్వాధీనం చేసుకోవడం ప్రధాని అభిమతం కాదని వీరు పేర్కొంటున్నారుకూడా.

తమ కంపెనీ స్వాధీనం చేసుకోవడం విషయమై కంపెనీకి పర్షియాప్రభుత్వం జారీచేసిన అల్టిమేటం గడువు రేపు అర్ధరాత్రితో పూర్తిఅవుతుంది. తమ సంస్థను ప్రభుత్వపరం గావించే కార్యక్రమంతో కంపెనీ అధికారులు సహకరించగల మార్గాలు ఇంతవరకు ఏమీలేవు.

ఇటీవల బ్రిటిష్ విదేశాంగ మంత్రి మిస్టర్ మారిసన్ చేసిన సూచన ప్రకారం ప్రస్తుతం టెహరాన్‌కు వచ్చివున్న బ్రిటిష్‌ప్రతినిధివర్గంతో చర్చలు జరపడానికి పర్షియాచేత అంగీకరింప చేసేనిమిత్తం అమెరికా రాయబారి డాక్టర్ హెన్రీ గ్రేడీ బ్రిటిష్ రాయబారి సర్ ఫ్రాన్సిస్ షెపర్డ్ను, పర్షియా ప్రధాని డాక్టర్ మొసాదిక్‌ను నేటిమధ్యాహ్నం విందుకు ఆహ్వానించారు.

సైనిక శాసనం పొడిగింపు

పెట్రోల్ పరిశ్రమకు ప్రధానకేంద్రమైన ఖుజిస్తాన్ రాష్ట్రంలో సైనికశాసనం అమలులో ఉండే కాల పరిమితి మరి రెండునెలలవరకు పొడిగింపబడింది. పెట్రోల్ పరిశ్రమను జాతిపరం గావించడానికి ప్రభుత్వంచేసిన నిర్ణయాన్ని బలపరుస్తూ టెహరాన్‌లో పెద్ద ప్రదర్శనాలు ప్రారంభం కావడానికి కొద్దిగంటలముందుగా పర్షియన్ పార్లమెంటు పై చర్యను తీసుకొన్నది.

రష్యన్ జెట్ విమానాలు అమెరికా వాటికంటె శ్రేష్ఠతరమైనవట

వాషింగ్టన్, మే 28 — కొరియా యుద్ధరంగంలో [illegible] ఉపయోగిస్తున్న కొత్తరకం రష్యన్ జెట్ [illegible] గల ఇంజన్లు అమెరికా విమానాల ఇంజన్లకంటే శ్రేష్ఠతరమైనవని అమెరికా యుద్ధ శాఖ కార్యాలయం వైమానిక దళాధ్యక్షుడు జనరల్ వాండెన్‌బర్గ్ నేడు వెల్లడించారు.

జనరల్ మెకార్థర్ బర్తరఫ్‌నుగురించి విచారణ జరుపుతున్న సెనేట్‌సంఘంలో సాక్ష్యమిస్తూ పైవిషయాన్ని వెల్లడించిన అమెరికన్ వైమానిక దళ సేనాని, అమెరికాలో వైమానికుల కివ్వబడుతున్న శిక్షణ ఉత్కృష్టమైనదని, అందు వల్లనే రష్యన్ జెట్ విమానాలను కొరియాలో అమెరికన్లు ప్రతిఘటించ గలుగుతున్నారని అన్నారు.

రష్యన్ జెట్ విమానాలను గురించి ఇంతవరకు తెలిసిన లోగుట్టు అమెరికన్ విమానాల ఉత్పత్తి దారులకు తెలియ జేయబడిందని వివరిస్తూ రష్యన్ జెట్ విమానాలతో అమెరికన్ విమానాలు పోరాడినపుడల్లా ఒక అమెరికన్ విమానం నష్టమైతే నాలుగునుంచి అయిదువరకు రష్యన్ విమానాలు నష్టమౌతున్నవని, అయితే, అమెరికన్ విమానాలకు నష్టమేమీ సంభవించనే లేదని కూడా ప్రకటిస్తూ వస్తున్నామని అన్నారు.

యాలూనది ఉత్తరాన గల మంచూరియా ప్రాంతంపై బాంబులు వేయవలెనని జనరల్ మెకార్థర్ పంపబడిన ఉత్తరువులతో తాను ఏకీభవించిన మాట నిజమేనని, అయితే, సర్వదా అదే తన అభిప్రాయం కాకపోవచ్చునని అన్నారు.

[illegible] నేటివరకు జాగానే కనుపిస్తున్నవనికూడా అన్నారు.

కొరియా యుద్ధం:
మిత్రరాజ్య సైన్యాల పురోగతిలో మాంద్యం

చైనీస్ దళాల ప్రచండ ప్రతిఘటన ఫలితంగా

టోకియో, మే 30 — ఒక అమెరికా సేనకాలు తెయ్యదంతంలో, నిలబడ్డచోట ప్రాణాలు వదలడానికే సిద్ధపడ్డ చైనీస్‌దళాలు జరిపిన ప్రచండమైన ఎదురు ముట్టడుల ఫలితంగా ఉత్తరకొరియాలో మిత్రరాజ్యసైన్యాల పురోగమనం నేడు మందగించింది.

మిత్రరాజ్య సైన్యాలమధ్య, తూర్పు రంగాలలో విస్తవల్లా ధారాపాతంగా కురుస్తున్న వర్షంలో తడుస్తూనే పోరాడారు.

ముఖ్యంగా హ్వాచన్ రిజర్వాయర్ తూర్పు కొనవున్న యాంగ్గూకు ఆగ్నేయంగా అతి భీషణమైన పోరు కొనసాగింది.

[illegible]

కొరియాలో ఉత్తరాది దళాలు 149 విమానాలను మాత్రమే నష్టపడగా మిత్రరాజ్య సైన్యాలు 212 విమానాలను నష్టపడ్డవని సెనెటర్ [illegible] నిన్న వాషింగ్టన్‌లో అన్నారు.

పెట్రోలు పరిశ్రమ పర్షియన్ జాతిపరం “కావడానికి బ్రిటన్ అనుకూల్యం
— ఏర్పాటు అన్యవిధాల సంతృప్తికరమైతే

లండన్, మే 29 — పర్షియన్ పెట్రోల్ సమస్యా పరిష్కారమార్గం “తక్కినవిషయాలలో సంతృప్తికరంగా వుండగలవంతంలో” ఆ పరిశ్రమ జాతీయం చేయబడడానికి బ్రిటన్ కొంతవరకు ఆమోదించ వచ్చునని బ్రిటిష్ విదేశాంగమంత్రి మిస్టర్ హెర్బర్ట్ మారిసన్ నేడు కామన్సుసభలో ప్రకటించారు.

“తక్కిన విషయాలలో సంతృప్తికరంగావుండా” అనే అంశాన్ని నొక్కి వక్కాణిస్తూ బ్రిటన్ దానికి విశేష ప్రాముఖ్యమిస్తున్నదని ఆయన పేర్కొన్నారు.

పర్షియాతో సంప్రతింపులు జరపడానికి బ్రిటన్ సంసిద్ధంగా వున్నదని పునరుద్ఘాటిస్తూ కాంట్రాక్టులను రద్దుచేసివేసివేయడానికి పర్షియాకు హక్కులేదనే వాదాన్ని మాత్రం బ్రిటన్ అంగీకరించజాలదని ఆయన స్పష్టంచేశారు.

[illegible]

కంపెనీ ఉద్యోగుల కుటుంబాలకు ప్రయాణ సౌకర్యాలు

టెహరాన్, మే 29 — [illegible] ఆంగ్లో-ఇరానియన్ ఆయిల్ కంపెనీ అధికారులు తమ ఇండియన్, పాకిస్తానీ, బ్రిటిష్ ఉద్యోగులకు తెలియపరచారు.

ఖర్రమ్‌లో ప్రస్తుతం మూడు వేలకుపైగా బ్రిటిష్ ఉద్యోగులు, కొన్ని వందలమంది ఇండియన్ పాకిస్తానీ ఉద్యోగులు పని చేస్తున్నారు.

జనాభానుబట్టి రాష్ట్రాలకు బట్టల కోటా

మిల్లుల స్వేచ్ఛా వ్యాపార పరిమితిని తగ్గిస్తూ ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, మే 29-1951 జనాభా అంకెలను అనుసరించి రాష్ట్రాలకు బట్టల కోటాను కేటాయించడానికి, బట్టల మిల్లుల స్వేచ్ఛావ్యాపార పరిమితిని నూటికి 33 1/3 వంతులనుంచి 20 వంతులకు తగ్గించడానికి ఇండియా ప్రభుత్వం నిర్ణయించినట్లు అధికారికంగా తెలుస్తున్నది.

[illegible]

(4) మరమగ్గాలు తయారుచేసే బటకాలపై కంట్రోలు వుండడం. మరమగ్గాలు ఆపేక్షిస్తున్న నూలు కాలపడలను నిర్ణయించడం. ఈ నిర్ణయాలు కూడా ప్రభుత్వం తీసుకొన్నది.

వచ్చే అర్థసంవత్సరానికి (జులై నుంచి డిసెంబరు వరకు) కావలసిన బట్ట కవియంలో తమ ఇండెంట్లను ఈ మే నెలాఖరుకే టెక్స్‌టైల్ కమిషనర్ కు పంపవలసిందిగా వివిధరాష్ట్రాలు కోరబడ్డాయి.

ప్రతిరాష్ట్రానికి ఆ రాష్ట్రజనాభానుబట్టి మనిషికి ఇన్ని గజాలు అనే లెక్కనుబట్టి కేటాయింపబడుతుంది. కొన్ని పట్టణ ప్రాంతాలకు మాత్రం అదనపు సౌకర్యాలు చెయ్యబడతాయి. ఈ ఏర్పాటు జరిగేవరకు 1948 నాటి పద్ధతినే పద్దులు జరుగుతుంది.

నూలు కోటాలు

మరమగ్గాలు, చేనేతమగ్గాలు, లేసు, మత్స్య పరిశ్రమలు వగైరాలకు రాష్ట్ర ప్రభుత్వాల సలహాల ననుసరించి నూలు సరఫరా చెయ్యబడుతుంది నూలు కోటాలు పొందడానికి ప్రతిమగ్గము రిజిస్టరు చెయ్యబడాలి.

జపాన్‌తో శాంతిసంధి

జూలైలో సంతకాలు జరగవచ్చునట

కాన్‌బెర్రా, మే 29 — జపాన్‌తో శాంతిసంధిపై వచ్చే జూలైలో సంతకాలు జరగవచ్చునని ఆస్ట్రేలియన్ మంత్రివర్గానికి తెలియజేయబడింది.

శాంతిసంధినిగురించి చర్చించడానికై బ్రిటన్ ప్రాన్సులకుబయల్దేరి వెళుతున్న మిస్టర్ జాన్ ఫాస్టర్ డల్లెస్‌కు నిన్న వాషింగ్టన్‌లో ప్రెసిడెంట్ ట్రూమన్, విదేశాంగమంత్రి మిస్టర్ అచిసన్ అగు సలహాలిచ్చినట్లు తెలుస్తున్నది. మిస్టర్ డల్లెస్ జూన్ రెండవతేదీని ఇక్కడినుంచి లండన్ మీదుగా పారిస్‌కుబయలుదేరి వెళుతున్నారు.

తూర్పుపంజాబ్ పరిస్థితి

న్యూఢిల్లీ, మే 29 — తూర్పుపంజాబ్‌లో బలమైన ప్రభుత్వంలేక పరిపాలన దెబ్బతింటున్నందున దాని పరిపాలనను కేంద్రం స్వీకరించాలని సుప్రసిద్ధ కార్మికనాయకుడు లాలా సోహన్‌లాల్ నాయకత్వంకింద ఒక రాయబారం ఇండియా ప్రధానిని అర్థించింది.

[illegible]

భారత రాజ్యాంగ సవరణల తీవ్రత — పార్లమెంట్‌లో తిరిగి తీవ్ర విమర్శ

న్యూఢిల్లీ, మే 28 — సెలెక్ట్ కమిటీ సూచించిన మార్పులతో రాజ్యాంగం సవరణబిల్లును పరిశీలించవలసిందని నేడు జరిగిన ఇండియా పార్లమెంటు సమావేశంలో ప్రధాని నెహ్రూ చేసిన ప్రతిపాదనపై ప్రొఫెసర్ కె. టి. షా చర్చ ప్రారంభిస్తూ, రాజ్యాంగానికి ప్రతిపాదించబడ్డ సవరణలు చాలా తీవ్రంగా వున్నవని, ప్రభుత్వ వైఖరీ నిర్వాచక సూత్రాలలో ఉల్లేఖించబడ్డ ఆదర్శాలను ప్రభుత్వం ఈ షష్ట్యాత్రింగా నైనా సాధించలేదని విమర్శించారు.

[illegible]

కాశ్మీర్ రాజ్యాంగ పరిషత్తు నిర్మాణం — భద్రతా సంఘం ఆందోళన

ఫ్లషింగ్ మెడో, మే 28 — కాశ్మీర్‌లో రాజ్యాంగ పరిషత్తును సమావేశపరచడానికి జరుగుతున్న ప్రయత్నాలపట్ల తమ ఆందోళనను ఇండియా - పాకిస్తాన్ ప్రభుత్వాలకు తెలియపరచవలసిందని భద్రతాసంఘం నేడు అధ్యక్షునికి అధికారమిస్తూ తీర్మానించింది.

ఇండో-పాక్ ఆర్థిక చర్చలలో ఒడంబడిక శూన్యం
— ఒక్క విషయంలోనైనా ఏకాభిప్రాయంలేదట

న్యూఢిల్లీ, మే 29 — ఐదు రోజులుగా ఇక్కడ జరుగుతున్న ఇండియా — పాకిస్తాన్ ఆర్థికమంత్రుల సమావేశం నేడు ఏవిషయంలోను ఎటు అంగీకారము కుదరకుండానే ముగిసింది.

ఈ విషయంలో వెలువడిన సంయుక్త ప్రకటనలో కొన్నిసమస్యల పరిష్కారంకోసం కొంతలోగట్టా అవసరమైన కారణంగా ఈ సంభాషణలు నిలుపుచెయ్యబడ్డాయని, వచ్చే ఆగష్టులో తిరిగి జరుగగలవని పేర్కొనబడింది.

ఏయే విషయాలపై అభిప్రాయభేదాలు కలిగాయో వివరిస్తూ, ఇండియా ఆర్థికశాఖామంత్రి శ్రీ దేశముఖ్ పార్లమెంటుకు ఒక నివేదికను అందచేయగలరట.

ఉభయదేశాల ఆర్థికమంత్రులు ఈ నెల 25 వ తేదీను౦చి 29 వ తేదీ వరకు సమావేశమైనారు ఉభయదేశాల కేంద్ర బాంకుల గవర్నర్లు, ఇతర అధికారులు సమావేశంలో పాల్గొన్నారు, ఇంతవరకు పరిష్కృతం కాని ఆర్థిక సమస్యలను గురించి చర్చలు జరిగాయి. నిర్ణయమూ తేలకుండానే సమావేశం ముగిసింది.

[illegible]

పాకిస్తాన్ ఆర్థికమంత్రి మిస్టర్ గులాం మహమద్ నేటి సాయంత్రం ప్రెసిడెంట్ ప్రసాద్‌ను కలుసుకొన్నారు. తర్వాత కరాచీకి బైలుదేరి వెళ్లారు.

బెల్‌ఫాస్ట్‌లో బాంబుప్రేలుడు

రాజదంపతుల ఆగమనంపట్ల రిపబ్లికన్‌ల నిరసన ప్రదర్శనం?

బెల్‌ఫాస్ట్ (ఉత్తర ఐర్లెండ్), మే 28 — నేడిక్కడ ఒక పోలీసుస్టేషన్ వెలుపల ఐరిష్ రిపబ్లికన్ విప్లవకారులు ఒక నాటుబాంబును ప్రయోగించారు. అయితే, దాని ప్రేలుడువల్ల ఎటువంటి నష్టం సంభవించలేదు.

జార్జిరాజు, ఎలిజబెత్ రాణితో కలిసి శుక్రవారంనాడు ఇక్కడకు రానున్నారు. రాజదంపతులు ఇక్కడ నాలుగు రోజులు గడుపుతారు. ఈ సందర్భంలో ఐర్లెండ్ విభజనకు ప్రతికూలురైన ఐరిష్ రిపబ్లికన్ విప్లవకారులు గుంపులుగా నిరసన ప్రదర్శనం జరుపడానికి ఏర్పాట్లు చేసుకొంటున్నారు.

క్రిందటి గురువారంనాడు డబ్లిన్‌లోని బ్రిటిష్ రాయబారి కార్యాలయంపై ఇలాగే ఒక బాంబు విసరబడిందిగాని, ఎవరికి ప్రమాదం సంభవించలేదు.

[illegible] దని హెచ్చరిస్తూ ఒక చీటి అక్కడ వుంచబడింది కూడా.

నేటి బాంబుప్రేలుడుతో బెల్‌ఫాస్టులో అన్ని పోలీసుస్టేషన్లవద్ద, ప్రభుత్వ భవనాలవద్ద రక్షణ బందోబస్తు అధికతరం చేయబడింది.

ఇండియాకు ప్రపంచ బ్యాంకి పెట్టె అప్పు

వదంతుల ఖండన

బొంబాయి, మే 29 — బంజరుభూముల సాగునిమిత్తమై ఇండియాకు ఇవ్వబడిన ఒకకోటిడాలర్ల అప్పులో మిగిలివున్న వాయిదాలు నిలిపబడినవని, ఇక అప్పు ఇవ్వబడదని బయలుదేరిన వదంతులు కేవలం నిరాధారమైనవని అంతర్జాతీయ బ్యాంకి కార్యనిర్వాహకవర్గంలోని ఇండియా ప్రతినిధి శ్రీ బి. కె. నెహ్రూ నేడు స్పష్టంచేశారు.

కలకత్తాలో తుపాను

[illegible]

కలకత్తాలో రష్యన్‌కు జైలుశిక్ష

కలకత్తా, మే 28 — విదేశీయుల రిజిస్ట్రేషన్ చట్టాన్ని ఉల్లంఘించినందుకు మిస్టర్ డి. ఎం. కోవలీ అనే రష్యన్‌కు ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు 100 రూపాయల జరిమానా, అది చెల్లించకపోతే మూడు నెలల జైలు విధించాడు.

మిస్టర్ కోవలీ తన చిరునామా మార్పును విదేశీ రిజిస్ట్రేషన్ ఆఫీసుకు తెలుపకనే మూడునెలలపాటు కలకత్తా వెలుపల నివసించాడట.

[illegible]

యుద్ధం ఆగిన అయిదేళ్ళకు లొంగిపోయిన నాజీసైనికం

లండన్, మే 29 — 1950 సంవత్సరం ఆగస్టు నెలవరకు గ్రీన్‌లాండ్‌లో అంతుపొంతు [illegible]

[illegible] వారికి ప్రపంచంలోని వార్తలన్నీ తెలుస్తున్నప్పటికీ, అవి తమకు అనుకూలంగా లేవని అలాగే [illegible] వుండిపోయారు. [illegible] 1950 ఆగస్టులో రష్యన్ హార్బర్లో ఒకటి వారి జాడ కనిపెట్టి వారిని బందీలుగా పట్టుకొని 8 నెలల తరువాత వదిలివేసింది. ద్వితీయ ప్రపంచ సంగ్రామం లో అందరికంటె ఆలస్యంగా లొంగిపోయిన నాజీ దళం ఇదే. (గ్లోబ్)

యూరప్‌లో కామన్‌వెల్త్ ఆర్థిక సహకారసమస్య

లండన్, మే 28 — యూరపియన్ దేశాలకు [illegible]

తూర్పు నేపాల్‌లో కరువు

ఖాట్మండూ, మే 27 — తూర్పు నేపాళంలోని పెరహీశలలో కరువు కొంత తీవ్రంగా వున్నదని తెలుస్తున్నది. [illegible] కాంగ్రెస్‌వర్గాలు ప్రకటించాయి కాని నేపాళ ప్రభుత్వం ఆ వార్తను ధ్రువపరచలేదు.

సింధు హైదరాబాద్ పోలీసు ప్రధాన కార్యాలయంలో ఒక పోలీసు జమేదారును ఈ నెల 28 వ తేదీన ఎవరో కాల్చి చంపారు. హంతకుడు తప్పించుకున్నాడు.

[illegible]

1951 మె 31 గురువారం

ఖరనామ సంవత్సర

వైశాఖ బహుళ ఏదశికా

ఏకాదశి రా॥ 4-8 గంటలవరకు

రేవతి నక్షత్రం రా॥ 8.1 గంటలవరకు

వర్జ్యం ఉ॥ 7-42 నుంచి 9-20 గంటలవరకు

ఆంధ్రప్రభ

1951 మే 31 గురువారం

పత్రికా స్వాతంత్ర్యం

రాజ్యాంగ చట్టానికి సెలెక్ట్ కమిటీ అమోదించిన సవరణలను పార్లమెంటులో ప్రవేశపెట్టుతూ భారత ప్రధాని పండిట్ నెహ్రూ పత్రికా స్వాతంత్ర్యాన్ని గురించి తా విదివరకు చెప్పిన ప్రతిమాటకు ఇకముందు కూడా బద్ధుడై ఉంటానని, అది కారం తన చేతిలో ఉండేంతవరకు పత్రికా స్వాతంత్ర్యానికి భంగం రానీయనని నొక్కి నొక్కి ఉద్ఘాటించాడు.

భారత ప్రధాని చిత్తశుద్ధిని మేమెన్నడు శంకించలేదు. పౌర స్వాతంత్ర్యాలకై అనేక సంవత్సరాలు అంత దీక్షగా పాటుబడిన శ్రీ జవాహర్‌లాల్ నెహ్రూ తన అధికారాన్ని దుర్వినియోగం చేస్తారన్న అనుమానం మాకులేదు. కాని కేంద్రంలోను, వివిధ రాష్ట్రాలలోను అధికారంలో ఇప్పుడున్నవారు గాని, ఇక ముందు రాగలవారు గాని, అందరూ నెహ్రూలు కారు. అందుచేత పత్రికా స్వాతంత్ర్యాన్ని భంగపచ్చగల అధికారాన్ని రాజ్యాంగం సవరణద్వారా వివిధ రాష్ట్ర ప్రభుత్వాలచేతబెట్టి "నేనున్నానుకదా, మీకువచ్చిన పరవాఏమీ లేదు" అని పండిట్ నెహ్రూ హామీ ఇచ్చినంతమాత్రాన లాభం లేదు.

వ్యక్తిగతంగా పండిట్ నెహ్రూ పత్రికా స్వాతంత్ర్యాన్ని ఎంత అమూల్యంగా భావిస్తున్నాడో చట్టం కూడా దాని నంత అమూల్యంగా పరిగణించి కట్టుదిట్టం చేసినప్పుడే దానికి రక్షణ ఉంటుంది కాని, ఎంత మహోన్నతుడైనా, వ్యక్తుల అభిప్రాయానికి అసలు ముఖ్యస్థానం ఉండదు.

రైల్వే గ్రెయిన్ షాపులకు సామగ్రి సప్లయి చేయుటకు

టెండర్లు

స్థానిక సంస్థల భవనాలలో

నాయకుల పటాలు

అదిల ఆత్మహత్య

కాపలేసు

టిబెట్ చరిత్ర

టిబెట్ మధ్య ఆసియాలోని ఒకపెద్ద పీఠభూమి. దీని వైశాల్యం సుమారు ఐదు లక్షల చదరపుమైళ్ళు. సముద్రమట్టమునకంటె సగటున 10 వేల అడుగుల ఎత్తున వున్నదిది. ఉత్తర ప్రాంతంలోని కొన్ని భూములు 16 వేల అడుగుల ఎత్తున కూడా వుంటవి. ఈ పీఠభూమికి ఉత్తరమున టర్కీస్థానము, దక్షిణమున నేపాలు, భూటాను, సిక్కిములు, పడమట కాశ్మీర్, తూర్పున చైనా కలవు.

పడమటనుంచి తూర్పునకు లెక్కకు మించిన పర్వతపంక్తులు వ్యాపించి వున్నవి. తంగ్ల పర్వత పంక్తి యిందు ముఖ్యమైనది.

నైసర్గిక స్వరూపాన్నిబట్టి టిబెట్ పీఠభూమిని మూడుభాగములు చేయవచ్చు ఒకటి ఉత్తరప్రాంతం, ఈ భాగం లోయలతోను, మిట్టలతోను నిండి అతి శీతలముగా వుండుటచే చెట్లు చేమలు బ్రతుకవు. జనని వాసం తక్కువ. రెండవది దక్షిణ ప్రాంతం. ఈ భాగం బ్రహ్మపుత్ర, సింధు, సట్లెజ్ నదీ లోయలకు చుట్టునూవుంటుంది ఇదే మనము చెప్పుకొనే టిబెట్టు. ఇది జన వాస యోగ్యమైనది. రాజధాని లాసా నగరం, మరి తర ప్రధానపట్టణము లిందు గలవు మూడవది పడమటి భాగమందలి మూడుజిల్లాలుగల ప్రాంతము. ఇందే "జలంగు" బంగారు గనులు కలవు.

ఈ పీఠభూమి శీతోష్ణస్థితిని పరిశీలించుదాము శీతకాలంలో భరింపనలవిగాని చలివేస్తుంది. దీనికి తోడు అకాలమున ఉదయమునుంచి సాయంత్రమువరకు భయంకరమైన శీతగాలి వీస్తుంది. రాత్రింబవళ్ళ శీతోష్ణ పరిమాణములు తారతమ్యము హెచ్చుగా వుంటుంది. వేసవిలో శీతోష్ణ పరిమాణ గరిష్ఠత 105° పా వుండగా, శీతకాలము కనిష్ఠత ఐదు° పా మాత్రమే వుండును. ఇంక వర్షము చాలా తక్కువ. సంవత్సరము మొత్తముమీద 12 అంగుళములకు మించిన వర్షం పడదు.

పీఠభూమి మొత్తంలో బార్లీ, గోదుమ, ధాన్యములు, ఆపిల్సు, పియర్సు మొదలైన కొన్నిపండ్లు పండుతవి.

నదులు, సరస్సులు ఎక్కువగా కలవు సింధు, సట్లెజ్, బ్రహ్మపుత్ర నదులు దక్షిణ టిబెట్టులోనే పుట్టినాయి. ఆగ్నేయ ఆసియాలో ప్రముఖనదులైన యాంగ్‌ట్సీ, మెకాంగ్, సాల్వీన్‌నదులు తూర్పు టిబెటులోనే బయలుదేరినాయి ఇచ్చటి సరస్సులు ప్రపంచంలోకెల్ల పెద్దవని చెప్పవచ్చు దేశానికి మధ్య వెయ్యి చదరపుమైళ్ళ వైశాల్యంగల "టెంగ్రినార్" అనే సరస్సు కలదు మానసరోవరము, రక్షస్థలము అను రెండు పవిత్రసరస్సులు సట్లెజ్‌నదీ జన్మస్థానమున కలవు 100 చ॥ మైళ్ళకు

గవర్నర్ జనరల్‌గా నున్న కర్జన్ ప్రభువు కర్నల్ "యంగ్ హస్బెండ్" నాయకత్వం క్రింద సైన్యాన్ని టిబెట్టు పైకి పంపారు. ప్రతిఘటన జరిగింది. దలైలామా మంగోలియాకు పారిపోయాడు. బ్రిటిష్‌వారు వ్యాపారాని కనువైన సంధిచేసుకొని కొంత కాలము తరువాత సైన్యాన్ని ఉపసంహరించుకొన్నారు. అయినా 1909 వరకు దలైలామా తిరిగి రాలేదు.

1910లో చైనావారు టిబెట్టులో తమ ప్రాబల్యం వృద్ధిపొందించుకోడానికి మళ్ళీ సైన్యాన్ని దింపారు. తిరిగి దలైలామా పారిపోవలసివచ్చింది. ఈసారి ఇండియాలోని డార్జిలింగ్‌లో తలదాచుకొన్నాడు. ఇంతలో 1911 లో చైనాలో విప్లవం వచ్చింది. టిబెట్టుదేశస్థులు చైనా సైనికులను త్రోసివేయగలిగినారు. దలైలామా తిరిగి 1912లో రాజ్యానికి వచ్చారు. క్రమంగా చైనా వారికి, టిబెట్టు వారికి సంబంధ బాంధవ్యాలు పెరిగినాయి. లాసాలో చైనా ప్రతినిధి వుంటూ వచ్చాడు. చైనా చెప్పు చేతల్లోనే, టిబెట్టు మెలగేది.

క్రీ. శ. 1923 లో 12వ దలైలామా చనిపోగానే "దలైలామా" స్థానము అతని నిజమైన వారసుడు "పంచన్‌లామా"కు దక్కలేదు. పూజారులంతా కలిసి వేరొకని తెచ్చి అతనిని 13వ దలైలామా చేశారు. ఇతడు క్రీ. శ. 1933 లో చనిపోగా, మళ్ళీ "పంచన్‌లామా"ను తిరస్కరించి పంచవర్ష ప్రాయుడైన ఒక బాలుని 1940లో 14వ దలైలామాను చేశారు. అతనికి సంరక్షకుడుగా ఒక పెద్ద ధనిక భూస్వామి వున్నాడు. అతనికి సహాయం చేయడానికి నలుగురు పెద్దపెద్ద జమీందారులు మంత్రులుగా నియమింపబడ్డారు. ప్రజలమీద యావత్తు పెత్తనం యీ అయిదు కుటుంబాలవారే చేస్తున్నారు. వీరికి ప్రజలనుబంతో అంతగా పనిలేదు. ఈ ప్రముఖులంతా సిక్కిమ్ రాజవంశీకులతో వివాహసంబంధాలు కలవారు టిబెటు కోశాగారములోని ధనకనకాలు క్రమంగా సిక్కిమ్‌లో దాచుకొంటున్నారు.

ప్రజలు వ్యవసాయదారులై మిక్కిలి బాధపడుతున్నారు ధనికభూస్వాముల చేతుల్లో భూమివుంది. పంటలో ప్రభుత్వం, భూస్వామి, శిస్తు, మఠాధికారి, వారివారి భాగాలు తీసుకొన్న తర్వాత మిగిలినది మాత్రమే రైతుకు దక్కుతుంది. పలితంగా పెక్కు రైతులు ఎప్పుడు పొట్టమాడ్చుకుంటూనే వుంటారు.

అక్కడ వెట్టిచాకిరి సాధారణంగా జరిగే విషయం. తుంటరిలకు దెబ్బలు, తిట్లు మామూలే అర్ధాకలు మాత్రమే దొరుకుతుంది. ఈ బాధ తప్పించుకోడానికే చాలామంది బౌద్ధభిక్షులుగా మారుతారు.

వైద్యాలయాలు బొత్తిగాలేవు. ఒక్క లాసాలో మాత్రం ఒక్క వైద్యాలయముంది ఇంక పాఠశాలలు చాలా తక్కువ. ప్రజలలో విద్యావ్యాప్తి బొత్తిగా లేకపోవడంతో యింకనూ అనేక మూఢమ్మకాలు, ఆచారాలు కలిగియున్నారు. రైళ్ళు, రోడ్డు, విద్యుచ్ఛక్తి మొదలైన ఆధునిక సౌకర్యాలు ...

శ్రీ

కొడాలి దామోదరయ్య

చరిత్ర

భారత విదేశాంగ నీతి

ఉద్యోగులు

మద్రాసు, మే 28—తూర్పు గోదావరి డి. ఇ. ఓ. శ్రీ జి. రంగారావునాయుడుగారు విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టరుగా, శ్రీ ఎస్. డి. సుందరవరదేలు స్థానే నియమించబడినారు.

రాజమండ్రిలో డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ డాక్టర్ ఏ. జి. కాంతయ్యగారు మద్రాసు ఎగ్జిక్యూటివ్ ఇంజనీయరుగా బదిలీ చేయబడినారు వారి స్థానంలో (రాజమండ్రిలో) శ్రీ టి. నారాయణరావుగారు నియమించబడినారు.

తుంగభద్ర ప్రాజెక్టు క్రింద మునిగిపోయే గ్రామాలు

పునరావాసం విషయమై

మద్రాసు మంత్రులచర్చ

మద్రాసు మే 29—తుంగభద్ర ప్రాజెక్టు క్రింద మునిగిపోయే 40 గ్రామాలలో నివసిస్తున్న 4,000 కుటుంబాలవారికి పునరావాసం కల్పించే విషయమై నేడు సెక్రటేరియట్‌లో జరిగిన మంత్రుల సమావేశంలో చర్చించబడింది

పబ్లిక్‌వర్క్సు, రెవెన్యూ, ఆర్థిక మంత్రులు, రాయలసీమ డెవలప్‌మెంట్ కమీషనర్, గ్రామీణాల పక్షన శ్రీ నాగనగౌడ మున్నగువారు సమావేశంలో పాల్గొన్నారు

బళ్లారిజిల్లా కాంగ్రెస్ సంఘం ఈ గ్రామీణుల పునరావాసం విషయమై పరిశీలించడానికి ఒక ఉపసంఘాన్ని నియమించింది. ఈ ఉపసంఘం సభ్యుల శ్రీ నాగనగౌడ ప్రభుత్వానికి కొక మెమొరాండం అందజేశారు.

టెక్స్టైల్ కమిటీలో హరిజన నేతపనివారికి ప్రాతినిధ్యం

ఆత్మకూరు తాలూకా కమిటీ విజ్ఞప్తి

నెల్లూరు, మే 27—ఆత్మకూరుతాలూకా హరిజన చేనేత పారిశ్రామిక మహాసభ హరిజన కాపన సభ్యులు శ్రీ కమతం షణ్ముగంగారి అధ్యక్షతను 20వ తేదీ సాయంత్రం 6 గంటలకు పాతాసిపల్లె హరిజనవాడలో జరిగింది తాలూకాలోని హరిజన చేనేత పారిశ్రామికులు సుమారు 500 మంది సభకు హాజరైనారు. హరిజన చేనేత పరిశ్రమను గూర్చి అధ్యక్షుడు మాట్లాడారు

ఖాదీ ఉత్పత్తిని పెంపొందించవలసిన ఆవశ్యకతను గురించికూడా ఆయన చెప్పారు.

తర్వాత శ్రీ పినగ పట్టాభి రామిరెడ్డిగారు హరిజనులు, వెనుకబడ్డ జాతులు, వారి విపక్షత్తును గూర్చి చెప్పారు. శ్రీ వి పి వరసింహం, శ్రీ యస్కే చెంచయ్య, శ్రీ దుక్కా కోటిలింగము, శ్రీ దొరసిరిషి కామాక్షయ్యగార్లు నూలు కోటా, సరిపరాను గురించి ముచ్చటించారు తర్వాత ఏర్పాటుగా తాలూకా హరిజన చేనేత పారిశ్రామిక కమిటీ ఏర్పాటు చేయబడింది ...

నాగాయితిప్ప కమ్యూనిస్టులకు

తమకు సంబంధంలేదేలేదని

శ్రీ ఆంజనేయులుగారి ప్రకటన

గుంటూరు జిల్లాలో వెనుకబడిన జాతుల విద్యార్థినివన గృహాలు

"రైతు కూలి ప్రజారాజ్య స్థాపనమే ప్రజా పార్టీ లక్ష్యం"

ఆచార్య రంగా వివరణ

గుడివాడ, మే 26— ప్రజాపార్టీ నాయకులు ఆచార్య రంగా కృష్ణాజిల్లా పర్యటనచేస్తూ ఇక్కడికి వచ్చిన సందర్భంలో నిన్న సాయంకాలం గాంధీ చౌక్‌లో శ్రీ తాడినాడ రామమోహనరావుగారి అధ్యక్షతను పెద్ద బహిరంగసభ జరిగింది.

సభలో శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్యగారు నేటి ప్రభుత్వం ప్రజోద్యమాలను నాశనంచేస్తున్నదని చెప్పారు. శ్రీ దుగ్గిరాల బలరామకృష్ణయ్యగారు ఉపన్యసిస్తూ కాంగ్రెసునుంచి తాను రాజీనామా ఇవ్వలేదని కొందరిలోగల అపోహను ఖండించారు. తాను ఏప్రిల్ 12వ తేదీ రాత్రి రాజీనామా యిచ్చానని, కాని, తాను ఇంకా కాంగ్రెసులోనే ఉంటాననే దుర్బుద్ధితో యింకా తన రాజీనామాను ఆమోదించలేదని తెలియజేశారు ఏప్రిల్ 11వ తేదీ తరువాత ఏర్పడ్డ పరిస్థితులను పమీక్షించారు.

పిమ్మట ఆయుక్తియుత్వానాలమధ్య ఆచార్య రంగా ఉపన్యసిస్తూ ఒకటి రెండు సంవత్సరాలనుంచి కాంగ్రెసులో చీలికలు ఎందుకు ఏర్పడ్డదీ వివరించారు. మంత్రులపై ప్రకాశంగారు చేసిన ఆరోపణలను గురించి ప్రస్తావిస్తూ ఇంగ్లండు దేశవాసుల ప్రవర్తనలను ఆధారంచేసి కొన్ని మన వారు పాటిపలెనే రాజీనామాచేసి విచారణకు ఎందుకు నిలబడకూడదన్నారు నేడు కాంగ్రెసు వర్కింగ్ కమిటీకి నైతికబలం లేదని గాంధీజీ పోయిన పిదప మంత్రివర్గీయుల అధ్వాన్నం పండిందని చెప్పారు.

ప్రజలకోసం కాంగ్రెసా? కాంగ్రెసుకోసం ప్రజలా? అన్న విషయం నేడు తేల్చవలసివున్నదన్నారు.

పిమ్మట ప్రజాపార్టీని ఏప్రిల్ 11వ తేదీకి ముందు స్థాపించకపోవడానికిగల కారణాలను తెలియజేశారు. రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులందరి ఎన్నికలలో గెలిస్తే అందుండి ప్రభుత్వాన్ని ఎదిరించి ప్రజల మంచిచెడ్డలను తెలిసికొనుటకు అవకాశ ముండేదన్నారు. ఎన్నికలలో పాలొనక పోయినచో ప్రజలు తాము అసమర్థులమని భావింద ఎప్పటికి ఉద్దేశ్యంతో కూడా పాల్గొన్నారు ఎన్నికలలో 78 మంది పాల్గొనకుండా చెయ్యడం కంటె అన్యాయంపేరే ఉంటుందా అని ప్రశ్నించారు.

తాము ప్రజాపార్టీని ఏపనుల కోసమై స్థాపించామన్న ప్రిచారాన్ని ఖండించారు ప్రజలంతా పార్టీలో చేరి ప్రజాభ్యున్నతికై పాటుబడవలసిందిగా ప్రబోధించారు. ప్రజలు వెంటనే మేలుకొన్న పక్షమున తమకుకూడా చైనాకు పట్టిన గతి పడుతుందని హెచ్చరించారు.

పిమ్మట ఆచార రంగా ప్రజాపార్టీనిధికై విరాళాలకై విజ్ఞప్తి చేశారు కొందరు మాటాడుకోరు ఇచ్చారు. అనేకమంది ఎదుల ఇదులు ఇచ్చారు ఆచార్య రంగాగారికి తూర్పు కృష్ణాజిల్లా ప్రజాపార్టీ తరఫున, గుడివాడ తాలూకా ప్రజల తరఫున ...

ఆంధ్రరాష్ట్ర వినాయి సంఘం కార్యవర్గం తీర్మానాలు

వెనకబడిన జాతుల రాజకీయ పాఠశాల

బరంపురం చేనేతవారి సభ

వార్తావాహిని

గడచిన తొమ్మిది నెలలలోను 141 ఆటవేళ్ళు, పిసంగులు చంపబడ్డాయని. వీటిని చంపినందుకు 8,505 రూపాయల బహుమతు లివ్వబడినవని, ఈ క్రూరమృగాలు గడచిన మార్చివరకు 87 మంది ప్రాణాలు తీశాయని అకోలవార్త.

లండన్‌లో ఇండియాకు ప్రత్యేకంగా శాశ్వత ప్రదర్శన కేంద్రం నెలకొల్పబడగలదని, ఇండియన్ హైకమీషనర్ కార్యాలయమైన ఇండియా హౌస్‌లో ప్రతిసారి ప్రదర్శనాన్ని ఏర్పాటుచేయడం చిక్కుగా వుండడమే దీనికి కారణమని తెలుస్తున్నది.

జూన్ 11వ తేదీన ఆల్‌ఇండియా కాంగ్రెసు కమిటీ కార్యాలయంలో సర్దార్ పటేల్ స్మారకనిధి సంఘం సమావేశం శ్రీ పురుషోత్తమదాస్ టాండన్ అధ్యక్షతన జరుగుతుంది.

కలకత్తా ఆంధ్ర హరిజన మహాసభ

కలకత్తా, మే 22—బర్మాకు స్వాతంత్ర్యం వచ్చిన పిమ్మట అచ్చటి ఆంధ్ర కార్మికులు, ముఖ్యంగా శ్రీకాకుళం, విశాఖ, తూర్పు గోదావరి జిల్లా హరిజనుల ఎకస్థితి అతి దీనావస్థకు దిగజారిపోయిందనీ, జాతీయ ప్రభుత్వం ఇంతవరకు బర్మానుంచి శరణార్థులుగా వచ్చి నిరుద్యోగంతో అనేక కష్టాలకు లోనవుతున్న హరిజనులకు తీవ్ర సాధారం కలిగించడానికి ఏమాత్రం శ్రద్ధ తీసుకొనకపోవడం శోచనీయమనీ, ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజి ఆఫీసులవల్ల హరిజనులకు ఏమీ ప్రయోజనం కలగడం లేదనీ నిన్న, నేడు ఇచ్చట జరిగిన ఆంధ్ర హరిజన మహాసభలలో శ్రీకాకుళం జిల్లా హరిజన నాయకుడు శ్రీ కొత్తపల్లి పున్నయ్యగారు చెప్పారు.

దేశంలో సదేశ్వరం ఆర్థిక, సాంఘిక సమానత్వాలు నెలకొనగలవనీ, ...పాతం తప్పదు కాబట్టి, అలాంటిపరిస్థితి రాకుండా అభ్యుదయ శక్తులన్నీ సంఘటితమై చేయను కృషితో అంతా సహకరించాలనీ ఆయన కోరారు.

రెండురోజులుగా జరిగిన బహిరంగసభల సుమారు వెయ్యికి తక్కువలేకుండా ఇక్కడ ఉద్యోగాలు చేస్తున్న ఆంధ్రహరిజనులు హాజరయ్యారు. నిన్నటిసభకు శ్రీ నాగభూషణంగారు, నేటిసభకు శ్రీ బుర్ర లక్ష్మయ్య (సోంపేటతాలూకా హరిజనసంఘ ప్రధాన కార్యదర్శి)గారు అధ్యక్షత వహించారు

శ్రీయుతులు యం. వీరాస్వామి, జె. కృష్ణ, టి తుంబినాదం, ఎ వి. స్వామి, జె కృష్ణ, పెద్ద వెంకటస్వామి, వందూరు గోపాలస్వామి, మోటూరు అప్పలస్వామి, గువ్వాడ వెంకటస్వామి, (ఆహ్వాన సంఘ కార్యదర్శి), కలకత్తా ఆంధ్ర హరిజన సంఘ కార్యదర్శి) గార్లు ప్రసంగించారు

ఆంధ్ర గ్రామసేవక విద్యాలయం

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసులో హరిజనులకు ప్రాతినిధ్యం

వైజ్ఞానిక ప్రచారసమితి కార్యాలయం

హిందూస్తానీ సంగీత పరిషత్

ఉత్తరాలపై చిరునామాలు

తపాలాశాఖాధికారి విజ్ఞప్తి

మద్రాసు, మే 27—మద్రాసు పోస్టు మాస్టర్ జనరల్ క్రింది విజ్ఞప్తి చేస్తున్నారు:

"చిరునామా సరిగా వ్రాయని కారణంగా పెద్దపెద్ద పట్టణాలకు వెళ్ళవలసిన ఉత్తరాలు మున్నగునవి 15 000 లకు పైగా ప్రతిదినం ఆలస్యంగా బట్వాడా అగుతున్నవి. పెద్దపెద్ద నగరాలకు వాటిని పోస్టుద్వారా పంపేటప్పుడు క్రింది విషయాలను గుర్తుపెట్టుకొనవలసిందిగా కోరుతున్నాను

మద్రాసు, బెంగుళూరు, మంగుళూరు, కాలికట్టు నగరాలకువంటి వాటిపై బట్వాడా జరిగే పోస్టు ఆఫీసు, సర్కిల్ నంబరు తప్పక వ్రాయాలి ఉదాహరణకు మద్రాసు 6, బెంగుళూరు 3, మంగుళూరు 1, కలకత్తా 4, అని వ్రాయాలి.

"మిగతా పెద్దపెద్ద నగరాలకూ, పట్టణాలకూ సర్కిల్ నెంబర్లు కాక, బట్వాడా చేసే పోస్టు ఆఫీసులు అనేకములు వున్నవి అటువంటప్పుడు బట్వాడా చేయవలసిన పోస్టాఫీసు పేరేచిరునామాలో ఉదహరించాలి ఉదాహరణకు విజయవాడలో బకింగ్‌హాంపేట సబ్ ఆఫీసుకు వెళ్ళవలసిన వస్తువులు బకింగ్‌హాంపేట పి. ఓ. (పోస్టు ఆఫీసు) అంటే సరిపోతుంది. విజయవాడ పి. ఓ. మాత్రం వ్రాయకూడదు.

"చిరునామాదారు పోస్టు బాక్సు వుంచుకొనిన యెడల పోస్టుబాక్సు నంబరు కూడా వ్రాయాలి.

"బట్వాడా కాని వస్తువులు తిరిగి పంపబడేందుకు వీలుగా, వస్తువుల ఎడమవైపు క్రిందుగా పంపుచున్న వారి పేరు వ్రాయటం మంచిది.

...

"పోస్టు ఆఫీసుకు చిరునామా ... తప్పకుండా ... పైభాగం ..."

ప్రెజర్‌పేట అభివృద్ధి కార్యక్రమం

విజయవాడ పోషలినులలే

విజయవాడ, మే 24—...

బారువ ప్రజాపార్టీ సభ

రెండువేల రూపాయల దొంగనోట్లు స్వాధీనం

శ్రీ భారతీ తీర్థ సమావేశం

గుడ్డల వ్యాపారంలో అక్రమాలు

లేఖలు

జనుము పంటకు నీటిపన్ను

పార్వతీపురం తాలూకాలో తోటపల్లివద్ద నాగావళి నదిపై నిర్మింపబడిన ఆనకట్ట సహాయంతో పార్వతీపురం, పాలకొండ తాలూకాలలో ముప్పదివేల ఎకరాల భూములకు మొదటి పంటకు నీరు సప్లయి చేయబడుతుందేది అధికాహారోత్పత్తిని సాధించడానికి ప్రభుత్వం ఈ సంవత్సరం ఫిబ్రవరినెలలో ఒక్క నెలరోజులు రెండవ పంటకు నీరు సప్లయి చేశారు. ఫిబ్రవరి నెలలో నీరు సప్లయి చెయ్యబడుతుందని ప్రభుత్వం రైతులకు తెలియపరచలేదు. కాలువలో నీరు చూచి రైతులు సాగు కార్యక్రమాలు ప్రారంభించారు. అప్పుడైనా చోడి, దాళ్వావరితప్ప జనుము పంట పండించినచో అపరాధపు నీటి పన్ను వసూలు చేయబడునని ప్రభుత్వాధికారులు గ్రామాలలో ప్రకటించియుండలేదు.

ఒక్క నెల రోజుల నీటి సప్లయితో ఏ ఆహారపంట పండించడం ఎవరికీ సాధ్యపడదని మన ప్రభుత్వాధికారులకు తెలిసింది కాదు. రైతులు చెరువు ఆయుకట్టు భూములలో మాత్రం కాలువ నీరు చెరువులలో నింపుకొని దాగి, దాళ్వావరి మున్నగు ఆహారపంటలు పండించారు. నీరు ఎలవ చెయ్యడానికి చెరువుల ఆధారంలేని భూములలో నెల రోజుల నీటి సప్లయితోనే పైరు చెయ్యబడి నీరుప నీటి ఎద్దడికి ఆగగల జనుముపంట వేశారు.

పైరుచోడి, పైరుమూపు దాళా వరి సాగుచేసిన భూములకు యకరం 2-7 ల మాత్రం నీటి పన్ను వసూలు చేశారు. జనుము పైరు చేసిన రైతుల వద్ద నుంచి రెట్టింపు నీటి పన్ను అనగా యకరం రు. 4-14/ల చొప్పున వసూలుచేశారు ప్రభుత్వం ఈ విధంగా జనుము పంటకు రెట్టింపు నీటి శిస్తు వసూలు చెయ్యడం అక్రమం. ప్రజల ... ఆహారాల ... ప్రభుత్వం జనుము పంటకు విధించిన ఈ అపరాధ శిస్తు ... ఆహారపంటలు పండించుకొని ... తిరిగి ... బాధపడుతున్నారు. రాజనుండి, ఓలమునగరం చిట్టిగూడూరులలో ప్రాచ్యకళాశాలలు ఉన్నాయి వీటిలో ఒకదానిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని నిర్వహించడంగాని, మరొక కళాశాలను నిర్మించడంగాని చేయవలసిందిగా కోరుతున్నాను అనాదిగావున్న ప్రాచ్యవిద్యాలయాలను నిర్వహించకపోవడం శోచనీయం. ఇకమీదైనా నిర్వహిస్తారని ఆశిస్తున్నాను.

—వి. గోపాలకృష్ణయ్య. (కపులరం.)

పర్లాకిమిడి లైట్ రైల్వే

బెంగాల్ నాగపూర్ రైల్వే బ్రాంచి నౌపడా-గుణుపూరు సెక్షన్‌లో గుణుపురంనుంచి బయలుదేరే రైళ్ళు నౌపడా జంక్షనుకు బ్రాడ్‌గేజిపై దాకపోకల జరుపు రైళ్ళకు సకాలంలో అందిస్తున్నా నౌపడానుంచి గుణుపురం పోవు రైళ్ళు అట్టి కాలనిర్ణయం ముఖ్యగా నియమాలను. పాటించకపోవుట శోచనీయం. ఈ బండిలో రాత్రివేళ తరచు దీపాలుకూడా వుండవు. దీనికి తోడు మెరియపుటి నౌపడారోడ్డుకు వంతెనలు చెడిపోయి బస్సులుకూడా నిలిచిపోవడంతో రైళ్ళలో ప్రయాణీకుల వాత్తిడి హెచ్చింది దూరప్రయాణీకుల యిబ్బందులు గమనించి రైల్వే అధికారులు గుణుపురం సెక్షన్ బండ్లలో తగిన వసతులు చేయగోరుతున్నాను

—రత్నాల రామచంద్రరావు, (టెక్కలి)

కందుకూరు తాలూకా ప్రజాపార్టీ

కందుకూరు, మే 25—కందుకూరు తాలూకా ప్రజాపార్టీ అభిమానులు శ్రీ ... వెంకయ్యనాయుడు ... అధ్యక్షతన ...

ఉపాధ్యాయులకు తిండిగింజలు

టెక్నలాజికల్ పరీక్ష

బందరుకు టపా సౌకర్యం

"బెయిలిఫ్"

తమకు కొత్తపేరు కావాలని

'ప్రాసెస్ సర్వర్ల' విజ్ఞప్తి

తణుకు, మే 24—24 వ మద్రాస్ రాష్ట్రసివిల్ కోర్టుల ప్రాసెస్ సర్వర్ల మహాసభ తణుకు బోర్డు హైస్కూలులో ఈ నెల 21, 22 తేదీలలో మద్రాస్ సిటీ సివిల్ కోర్టు జడ్జి శ్రీ శాస్త్రి పాండురంగారావుగారి అధ్యక్షతను జరిగింది. మద్రాస్ ప్రభుత్వం చీఫ్ విప్ శ్రీ మాగంటి బాపినీడు (యమ్. యల్. ఎ) గారు ప్రారంభోత్సవం జరిపారు.

ప్రాసెస్ సర్వర్లు అనే పేరుకు బదులుగా "బెయిలిఫ్" అనిగాని "సివిల్ కోర్టు వారంట్ ఆఫీసర్" అనిగాని మార్చవలసిందిగా కోరుతూ తీర్మానం చేశారు. జీతాలు స్కేలు రు/30-1-50/- వరకు ఇవ్వవలసినదిగాను, రు 5/-, యింటి అద్దెకుగాను, రు 35/-లు కరువుభత్యముగాను, గ్రామాలు తిరిగివచ్చేందుకు బేటా, పిల్లలకు హైస్కూలు ఫైనల్ వరకు ఉచిత విద్యా సౌకర్యం కల్పించవలసిందిగాను, హఠాత్తుగా మరణించినచో రెండు సంవత్సరాల జీతం, పిల్లలకు ఆ ఉద్యోగం యివ్వవలసినదిగాను హైకోర్టువారిని, ప్రభుత్వాన్ని కోరారు

సభకు రాష్ట్రం మొత్తంనుంచి 400 మంది ప్రాసెస్ సర్వర్లు హాజరైనారు.

వచ్చే సంవత్సరానికి ... అధ్యక్షులుగాను, ... వెంకన్న ఉపాధ్యక్షులు, యమ్ వీరరాజు కార్యదర్శిగాను, మరి పదిమంది సభ్యులతో కేంద్ర సంఘాన్ని ఏర్పాటు చేశారు ... సాహెబ్ అభివందనలతో సభ ముగిసింది.

నందిగామ తాలూకా కాంగ్రెసు వ్యవహారాలు

పెనుగంచిప్రోలు ఫిర్కా కాంగ్రెస్ నేతల తీర్మానం

హిందీ పరీక్షాకేంద్రాలు

శ్రీకాకుళం జిల్లా కాంగ్రెస్ కమిటీ

రికార్డులు స్వాధీనపరచుకొనడానికి ఉపాధ్యక్షునికి అధికారం

వివాహ మహోత్సవాలు

సత్తెనపల్లి తాలూకాలో మశూచి, విషూచి

ఆంధ్రరాష్ట్ర నిర్మాణం

కాంగ్రెసుకు భాషారాష్ట్రసమితి హెచ్చరిక

వినిమయ వీధి

పవరను రేటు

మద్రాసు, మే 30—

	అమ్మకం ఎన్ను	రు	అ	పై
పవరం చిల్లర ధర	....	80	8	0
బొట్లా బంగారం	....	117	14	0
మూసా బంగారం	....	116	0	0
వెండి పందిరులాలు	....	205	8	0
వెండి చిల్లర ధర	....	2	1	6

వేరుసెనగ గింజలు

(531 పౌనులు) మిషన్ పరకు "కొంమాండి"	227-0-0	228-0-0
వేరుసెనగ నూనె బజారు ధర 8% ఎవ్. ఎఫ్ ఎ. రెడి		460-0-0
కొబ్బరినూనె "కోయలాన్" 37½ పౌన్లుగల డబ్బా 1 కి		40-0-0
"కాలికట్"		39-12-0
పంచదార (2 అందర్) ఇన్‌పోర్ట డెడ్		99-8-0
ఆముదం "తిరువత్తూరు"		630-0-0
(500 పౌన్లు) నరసారావుపేట		645-0-0

తాడేపల్లి గూడెం ఇటీవల ఈ పట్టణంలో స్థాపించబడిన "రిపబ్లిక్ ప్రజాలసంఘం" అధ్వర్యాన జిల్లాబోర్డు లైబ్రరీ ఆవరణలో డాక్టరు యస్. ఆర్. అత్తిలిగిరి అధ్యక్షతను బహిరంగ సభ జరిగింది. ఈ సంఘానికి అనుబంధ సంస్థగా "డెమోక్రాటిక్ నాటకసంఘం" కూడా స్థాపించబడింది సంఘాన్ని స్థాపించిన శ్రీ పాలం నారాయణరావుగారు, ప్రారంభ ...

కావలెను

గుంటూరుజిల్లాబోర్డు క్రింద గల ఉన్నత పాఠశాలలలోని ఈక్రింది ఉద్యోగములలో పనిచేయుటకు అర్హతగల, ఉపాధ్యాయులు, 15-6-51 తేదీలోగా గుంటూరు జిల్లాబోర్డు అధ్యక్షులకు దరఖాస్తులు పంపుకొనవలెను. దరఖాస్తులలో వయస్సు, కులము, అర్హతలు వ్యగ్రాహము, చిరునామా వివరముగా తెలుపవలెను. జీతము, కరువుభత్యాలు గవర్నమెంటు నిర్ణయించిన స్కేలు ప్రకారం ఇవ్వబడును (గ్రాజ్యుయేట్లు సహితం దరఖాస్తులు పెట్టవచ్చును.)

(1) బి. యు. టి. పోస్టులు
(2) సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు.
(3) డ్రాయింగు మాస్టరులు.
(4) ఫిజికల్ ట్రెయినింగ్ యిన్‌స్ట్రక్టర్లు. (డ్రిల్లు మాస్టరులు).
(5) తెలుగు పండితులు.
(6) వీవింగు, కొయ్యపని, వ్యవసాయపు క్రాఫ్టు యిన్‌స్ట్రక్టర్లు
(7) హిందూస్థానీ టీచర్లు.
(8) అగ్రికల్చరు యిన్‌స్ట్రక్టర్లు, బి. యస్ సి అర్హత. స్కేలు 100-5-140 ఇ. బి. 10-220.
(9) ఇంజనీరింగు యిన్‌స్ట్రక్టర్లు, ఎల్ ఎం.ఇ. లేక ఎల్. ఇ. ఇ అర్హత కల్గి మూడు సంవత్సరములు వర్క్ షాపు లేక ఉపాధ్యాయ అనుభవము గలవారు. స్కేలు 75-5-145 లో రు. 90/- ల మీద నియమింపబడుదురు.

(సం) మ్రరెడ్డి గురవారెడ్డి
ఉపాధ్యక్షులు, గుంటూరు జిల్లాబోర్డు.

జిల్లాబోర్డు ఆఫీసు, గుంటూరు
ది 16-5-51

సెంట్రల్ ట్యుటోరియల్ కాలేజి
స్థాపితము 1940

పోష్టుబాక్సు 93 కొత్తపేట గుంటూరు
ఆంధ్ర మెట్రిక్, ఎస్ ఎస్ ఎల్ సి ఇంటర్, బి ఏ, బి ఎస్ సి పరీక్షలకు తర్ఫీదు చేయుదురు. ఉత్తమ బోధనావిధానము, ప్రశస్త ఫలితములు. క్లాసులు ప్రారంభము 11-6-51 అడ్మిషనులు 21-5-51 నుండి ప్రారంభము
వివరములకు.—
కిం. వ భైరవమూర్తి,
బి. ఏ., బి ఎల్, అడ్వొకేటు,
మేనేజింగు ప్రిన్సిపాల్
గుంటూరు 21-5-51

శ్రీ రాఘవా ట్యుటోరియల్ కాలేజి
కొత్తపేట, గుంటూరు
(హాస్టల్ వసతి)

ఆంధ్ర మెట్రిక్యులేషన్, స్కూలుఫైనల్
విద్యార్థులకు ఉత్తమ పద్ధతులపై శిక్షణ
అనుభవజ్ఞులగు ఉపాధ్యాయులు
పూర్తి వివరములు ప్రిన్సిపాల్ గారి నుండి రెండణాల పోష్టుస్టేజి పంపిగాని, స్వయముగాగాని తెలిసికొనవచ్చును.
ప్రిన్సిపాల్ శ్రీ కె. వి. రాఘవయ్య,
(...)

కావలెను

ఏలూరు సెంటు జేవియర్ బాలికోన్నత పాఠశాలలో నూతనముగ జూలై 1951 సంవత్సరమున ప్రారంభింపబడనున్న సెకండరీగ్రేడు ట్రెయినింగు తరగతులకు స్కూలు సేవలు. మెట్రిక్యులేషను పరీక్షలలో ఉత్తీర్ణులైన విద్యార్థినులనుండి దరఖాస్తులు కావలెను దరఖాస్తులు 28-6-1951 లోగా కరస్పాండెంటుగారికి చేరవలెను

ప్రకటన

విజయవాడ తాలూకా మద్దూరుకివారు కానరనేని కొరిపాలెంలో, కానరనేని వెంకటసుబ్బారావుగారి తాలూకు, జతపడు ల్యాటరీ 29-6-1951 తేదీన స్వేచ్ఛముమునందు మధ్యవర్తుల యెదుట జరుపబడును
కానరనేనివారిపాలెం కానరనేని వెంకటసుబ్బారావు

తెలుగునాడు

ఆలమూరు తరుణ సాహితీ సమితి నూతన కార్యవర్గం సౌందర్య మహాలీలో అధ్యక్షులు శ్రీ పి యస్. పి. దీక్షితులుగారి అధ్యక్షతను సమావేశమైంది. భావి కార్యక్రమాన్నిగూర్చి చర్చించారు వచ్చే దసరానుంచి "వీణ"అనే ద్వైమాసిక సాహిత్య పత్రికను ప్రచురించాలని తీర్మానం చేశారు తరువాత నూతన సభ్యుల రచనలు వినిపింపబడినవి.

పాచిపెంట విజయనగర ప్రేమసమాజ సభ్యులు శ్రీ అకాశపు గవరయ్యగారు ఇచ్చట అనాధ సేవాసమితిని వీక్షించి 18 వ తేదీన పి. సూర్యనారాయణగారి అధ్యక్షను సభ జరిపారు. 19 వ తేదీని సమితివారు 100 మంది బీదలకు అన్న సంతర్పణచేశారు. 19, 20 తేదీలలో గ్రామంలో విరాళాలు సేకరించారు.

ఏలూరు పశ్చిమ గోదావరి జిల్లాలోని వెటర్నరీ సర్జన్‌ల సంఘ సమావేశం 18 వ తేదీని ఏలూరు పశువుల ఆసుపత్రిలో జరిగింది. ఏలూరులోని జిల్లా వెటరినరీ ఆఫీసర్ డాక్టర్ జె. కామేశ్వరరావుగారికి వీడ్కోలు యివ్వడానికి ఈ సమావేశం ఏర్పాటు చెయ్యబడింది. విజయవాడలోని జిల్లా వెటరినరీ ఆఫీసర్ డాక్టర్ వి. రామయ్యగారు సభకు అధ్యక్షత వహించారు. వెటరినరీ సర్జన్‌ల సంఘం తరపున, ఏలూరు తాలూకా రైతుల తరపున, వెటరినరీ రిక్రియేషన్ క్లబ్ తరపున కామేశ్వరరావుగారికి వీడ్కోలు పత్రాలు సమర్పించబడినవి. పలువురు కామేశ్వరరావుగారి సౌజన్యాన్ని సేవాపరాయణతను తను ప్రశంసిస్తూ మాట్లాడారు. కామేశ్వరరావుగారికిచేతికర్ర, కొన్ని పుస్తకాలు బహూకరింప బడినవి.

ఈ నెల 21 వ తేదీన శక్తిపువీధిలో హరిజన నాయకులు, శ్రీ మాతంగి లక్ష్మయ్యగారి అధ్యక్షతను జరిగిన సభలో శ్రీ వరాలశెట్టి శాస్త్రి, శ్రీ నక్కా చినవెంకయ్యగార్లు మొదలగు హరిజన నాయకులు, శ్రీ మంగిపూడి వెంకటశర్మగారి దేశభక్తిని, సంఘ సంస్కరణాభిలాషను ప్రశంసిస్తూ ఉపన్యసించారు. శ్రీ శర్మగారి మృతికి హరిజనుల సంతాపాన్ని వెల్లడిస్తూ సభలో తీర్మానించారు.

బందరు రిజర్వుబాంకి ఆఫ్ ఇండియాలో డైరెక్టర్ శ్రీ పి. ఎస్. నారాయణప్రసాద్ 18 వ తేదీని స్థానిక రోటరీక్లబ్ సమావేశంలో "కొలంబోప్లాను" అంతర్యాన్నిగూర్చి ఉపన్యసించారు. క్లబ్ ఉపాధ్యక్షుడు శ్రీ తాడేపల్లి శ్రీ రాములుగారు సభకు అధ్యక్షతవహించారు.

20 వ తేదీ సాయంకాలం స్థానిక పురమందిరంలో సారస్వతమండలి యాజమాన్యాన సాహిత్య విజయ కవి సభ జరిగింది. శ్రీ రాయప్రోలు సుబ్బారావుగారు ఆంధ్ర సారస్వతరంగంలో కలుగుతూ వచ్చిన క్రమపరిణామాలను తెలియజేస్తూ ఆధునిక కవుల పోకడలు ఆ పరిణామపరంపరలోని భాగమేనని, కాలానుగుణంగా అవి ఆదరణ యోగ్యమని ఉదాహరణ పూర్వకంగా చెప్పారు. సభకు శ్రీ కోలవెన్ను రామకోటేశ్వరరావుగారు అధ్యక్షత వహించారు. శ్రీ ఎ.ఎస్ అవధానిగారు (కార్యదర్శి) వందన సమర్పణతో సభ ముగిసింది.

గుంటూరు ఈ నెల 21 వ తేదీన గుంటూరులో శ్రీ పాములపాటి వెంకటకృష్ణయ్యగారి భవనంలో ప్రభుత్వ వయోజన విద్యాశిక్షణ కేంద్ర ప్రారంభోత్సవం జరుపబడింది. అల్పాహార విందు జరిగింది. ప్రభుత్వ వయోజన విద్య గౌరవ అర్గనైజరు శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారి అధ్యక్షతను సభ జరిగెను. సభను గౌరవ లెఫ్టినెంటు శ్రీ పాములపాటి వెంకటకృష్ణయ్యచౌదరిగారు ప్రారంభించారు శ్రీ పాములపాటి కృష్ణయ్యచౌదరీ భవనం యిచ్చుటకు అంగీకరించుటచేతను, జిల్లా విద్యాశాఖాధికారి కృషి ఫలితంగాను, ఈ గుంటూరుకు రెండవసారిగా ఈ కేంద్రం లభించినదని అధ్యక్షులు శ్రీ హరిసర్వోత్తమరావుగారు చెప్పారు ఉపన్యాసాల అనంతరం శ్రీ యస్. వి సుబ్బారావుగారి వందనలతో సభ ముగిసింది.

ఒంగోలు స్థానిక దివ్యజ్ఞాన సమాజం ఆధ్వర్యాన ఈ నెల 12 వ తేదీన పుర ప్రముఖులు బహిరంగసభ జరిపి, గౌతమ బుద్ధుని 2496వ జన్మదినోత్సవం చేశారు శ్రీ టి బాలాజీరావుగారు సభకు అధ్యక్షత వహించారు బుద్ధుని జీవిత చరిత్రను గురించి, బౌద్ధ సిద్ధాంతాలను గురించి సమాజ కార్యదర్శి శ్రీ భీమరాజు శ్రీనివాసరావుగారు, యితరులును ప్రసంగించారు శ్రీ యం వి పున్నయ్యగారు వక్తలకు అధ్యక్షునికి ధన్యవాదాలర్పించారు

బిక్కవోలు ఈ నెల 20 వ తేదీన బిక్కవోలులో యువజన గ్రంథాలయ ప్రారంభోత్సవం జరుపబడింది సభకు డాక్టర్ కృష్ణారావుగారు అధ్యక్షతవహించారు ఈ గ్రంథాలయానికి శ్రీ ముళ్లపూడి వీరరాఘవరెడ్డిగారు అధ్యక్షులుగాను శ్రీ తోటకూర సుందరరెడ్డిగారు కార్యదర్శి మరియు కోశాధికారి ఏకగ్రీవంగా ఎన్నుకొనబడారు సభకు హాజరైన పురజనులందరు వారి వారికితోచిన విరాళాలు యిచ్చారు. అల్పాహార విందుతో సభముగిసింది

వంతరాం ఈ నెల 22 వ తేదీన వంతరాం గ్రామ వాసిధులు, కాంగ్రెస్ పెద్దలు శ్రీ గోనా సీతారామస్వామి (యం ఎల్ ఎ) గారి అధ్యక్షతను సమావేశమై వంతరాం గ్రామంలోని బోర్డు పాఠశాల బిల్డింగును వెంటనే మరమ్మత్తు చేయించాలని శ్రీకాకుళం జిల్లాబోర్డును కోరుతూ తీర్మానించారు ఈ పాఠశాలలను హయ్యర్ ఎలిమెంటరీ పాఠశాలలుగా మార్చాలని విద్యాశాఖాధికారులను కోరారు. ఒలిక పేట-వంతరాం రోడ్డును వెడల్పుచేయించి, కొల్లివలస కొంటాం, అమిటీమీదుగా రాజాంరోడ్డును పెదమాళీగ్గవరకు వేయాలని కోరారు గ్రామంలో ఒక వైద్యశాలను కూడా పెట్టించాలని జిల్లాబోర్డును అర్థించారు.

రేపాల మునగాలపరగణా రేపాల గ్రామస్థులు కృష్ణాజిల్లా పోలీసు సూపరింటెండెంటు సి జె. పి వింటో పేరుతో ఒక రీడింగ్‌రూము స్థాపించాలని నిర్ణయించారు మునగాలపరగణాలో ... ఉత్సవం ... పోలీసులు ... శ్రీమతి వింటో ఆ రీడింగ్ రూమును ... వెదలకోలది గ్రామస్థులు ...

నిడదవోలు ఈ నెల 16 వ తేదీని నిడదవోలు వర్తకులు హస్తిమల్ తారాసేట్ దాకలి సోడాను బ్లాకుమార్కెట్టులో అమ్మినాదనే ఆరోపణపై బ్లాకు మార్కెట్టు నిర్మూలన శాఖ ఇన్‌స్పెక్టర్ తారాసేట్‌ను అరెస్టు చేశారు తారాసేట్ ప్రస్తుతం కొవ్వూరు సబ్‌జైలులో రిమాండునందుంచబడ్డట్లు తెలుస్తున్నది.

నిడదవోలు పోలీసు పడిపారం సంఘంవారు శ్రీ కందికొండ హనుమూర్తిగారి అధ్యక్షతను సోషలిస్టుపార్టీ ఆఫీసులో సమావేశమై నూతన సంవత్సరానికి కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

అట్లపాడు నిడదవోలు శివారు అట్లపాడు గ్రామంలో కొందరు కొవ్వూరు తాలూకా సోషలిస్టు పార్టీ సహాయ కార్యదర్శి ఇందుపల్లి శ్యామసుదర్శనంగారి అధ్యక్షతను సమావేశమై, గ్రామ సోషలిస్టు పార్టీని స్థాపించారు. తాలూకా సోషలిస్టుపార్టీ ఆదేశానుసారం త్వరలో రైతుయాత్రను జరపడానికి తీర్మానించారు.

అశ్వారావుపేట సుమారు నెల రోజులనుంచి అశ్వారావుపేటకు వెళ్ళే బస్సులు అక్కడికి మూడు మైళ్ళదూరంలో వున్న జీలుగుమిల్లి గ్రామంవద్ద ఆగిపోతున్నవి. ప్యాసింజర్లు ఆడవారు, పిల్లలు, వృద్ధులు అశ్వారావుపేటకు ఎండలో నడవలేక బాధపడుతున్నారు.

ప్రతి" పాఠకులు పత్రికలు అందక కటకటలాడుతున్నారు. తగపును తీర్మానం చేసి బస్సులు యధాప్రకారం నడచుటకు బస్సు ప్రయాణీకులు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తున్నది.

విజయవాడ తొమ్మిదవ తేదీని విజయవాడ, తాలూకా, తహసీల్దార్ శ్రీ కె వెంకటేశ్వరరావుగారి అధ్యక్షతను పోల్డర్ల బోర్డు సమావేశం జరిగింది. విజయవాడ నగరంలో మిలిటరీ వారికి ఒక విశ్రాంతి భవనం నిర్మించాలని, మిలిటరీ వారు స్వాధ్యం చేసుకుంటున్న బంజరు భూములను రాజకీయ బాధితులు ఆశించరాదని, మిలిటరీ వారు స్వాధ్యంచేసే బంజరు భూములకు పెనాల్టీలు, శిస్తులు విధించరాదని బీదలు, నిరుద్యోగులైన మిలిటరీ వారికి ప్రస్తుత జమిందారీరద్దు బిల్లు శాసనబంజరు భూములలో నుంచి కేటాయించి యివ్వాలనికోరుతూ ఏకగ్రీవంగా తీర్మానాలు చేశారు. జిల్లా కలెక్టర్‌కు తీర్మానాల నకళ్ళు అందజెయ్యబడినవి.

తాడేపల్లిగూడెం తాడేపల్లి గూడెంలో శ్రీ పాళంనారాయణరావుగారిచే రిపబ్లిక్ ప్రజల సంఘానికి అనుబంధంగా డెమోక్రాట్సు నాటక సంఘం స్థాపించారు. ఈ సందర్భంలో 15 వ తేదీ సాయంత్రం 5 గంటలకు లైబ్రరీ వద్ద బహిరంగ సభ జరిగినది. సభకు డాక్టర్ ఎస్. ఆర్. అత్తిలిగారు అధ్యక్షత వహించారు శ్రీ మెండు నరసింహారావుగారు ఈ సంస్థకు ప్రారంభోత్సవం చేశారు. పిమ్మట సంఘ స్థాపకులైన శ్రీ పాళంనారాయణరావుగారు మాట్లాడారు. తరువాత శ్రీ ధర్మశాస్త్రిగారు మాట్లాడారు. శ్రీ వరదా బ్రహ్మానందంగారి వందన సమర్పణతో సభ ముగిసింది. సంఘానికి కార్యవర్గం ఎన్నుకోబడింది.

గూడూరు తాలూకా ఆఫీసు ఆవరణలో జరిగిన గ్రామాధికార్ల, రైతు మహాజనుల సభలో అధ్యక్షుడు సబ్-కలెక్టర్ శ్రీ వి. కార్తికేయన్ మాట్లాడుతూ దొంగతనంగా రవాణా చెయ్యబడుతున్న ఆహారధాన్యాలను పట్టుకొనేశంలో ప్రజలు, గ్రామాధికార్లు ఎక్కువగా ప్రభుత్వాధికార్లకుసాయపడాలని కోరారు. శ్రీ పెనుబోలు వెంకట్రామిరెడ్డిగారు మాట్లాడుతూ (గూడూరు తాలూకాలో వరిపంట పోటీలో ద్వితీయ పాత్రను పొందినవారు) రైతులకు కలుగుతున్న యిబ్బందులను నివారిస్తూ, సకాలంలో వ్యవసాయ పనిముట్లు సరఫరా చేస్తూ, ప్రభుత్వం ఎక్కువగా రైతులకు సహాయపడాలన్నారు. మరికొందరు అధికారులు కూడా సభలో ఉపన్యసించారు.

పులిపాడు పల్నాడు తాలూకా పులిపాడు గ్రామంలో ఇటీవల బియ్యం కొనం కిక ప్రజలు చాలా ఇబ్బందులుపడి, అలాడి గిడెదు బియ్యం దొరకక తాలూకా కాంగ్రెస్ అధ్యక్షుతో మొరపెట్టుకొన్నారు. తక్షణం కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ బొజ్జా ఆదినారాయణరావు, శ్రీ గాటు వెంకట్రామయ్యగార్లు సాసిక రెవిన్యూ ఇన్‌స్పెక్టర్‌తో కలిసి ఆ గ్రామం వెళ్ళి అక్కడివున్న బియ్యం పట్టుకొని అక్కడి డీలరు చేసిన అన్యాయాన్ని ఖండించామి డీలర్లను తొలగించి ప్రజాక్షేమం కోరువారిని తిరిగి నియమించేదిమ్మని తాలూకా తహసీల్దారు ఈ సందర్భంలో హామీ యిచ్చారు.

ముక్కామల తణుకు తాలూకా ముక్కామల గ్రామంలో గ్రామ ప్రజాపార్టీ స్థాపించబడింది తణుకు తాలూకా ప్రజాపార్టీ కార్యకర్త రామారావుగారు ప్రజాపార్టీ స్థాపనావశ్యకతనుగురించి ప్రసంగించారు. సభకు ఇనుగంటి అప్పారావుగారు అధ్యక్షత వహించారు శ్రీయుతులు నెక్కంటి వెంకట్రామయ్య, ములగిపాటి నారాయణరావుగారు మరికొందరు మాట్లాడారు.

పెదాపురం ఈ నెల 20 వ తేదీని సానిక హిందీ గ్రంథాలయ సహాయార్థం ఆనూరు జైభారత్ నాట్యమండలివారు శ్రీ ద్వా నరసింహాచార్యులుగారిచే రచించబడిన "అపర్ణం" అనే నాటకాన్ని ప్రదర్శించారు ... ప్రేక్షకులు ... సహాయ నిరాకరణోద్యమం ... ఈ నాటకానికి వచ్చిన టికెట్టునాయమును నిర్వాహకులైన శ్రీ ఆడిదాం ధర్మారావుగారు హిందీ గ్రంథాలయానికి సమర్పించారు

ఏటిమొగ 24 వ దివి తాలూకా అగ్నికుల క్షత్రియ మహాసభ 23 వ తేదీన ఏటిమొగ గ్రామంలో జరిగింది ఉదయం 8 గంటలనుంచి 12 గంటల వరకు వేసుకబడిన జాతుల రాష్ట్ర సంయాధ్యక్షులు శ్రీ తులాబందుల నాగేశ్వరరావుగారి అధ్యక్షతను విషయనిర్ణయ సభ జరిగింది అగ్నికులక్షత్రియులకు కూడా ప్రభుత్వంలో స్థానం లభించేయ్య వలెనని కోరుతూ తీర్మానం చేశారు మహాసభ మధ్యాహ్నం 2 గంటలకు శ్రీ కొల్లి వెంకటరమణయ్య నాయుడుగారి అధ్యక్షతను జరిగింది ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ ఆరాధ్య నారాయణరాజుగారిచే పతాకారోహణము జరిగినది. ఆహ్వానసంఘాధ్యక్ష ...

జిల్లాబోర్డుల పునర్నిర్మాణ సమస్య
ముఖ్యమంత్రిచే వివరణ

ఉదకమండలం, మే 27—పరిపాలనా విధులలో ప్రజలకు శిక్షణ కేంద్రాలుగా స్థానిక సంస్థలు ఎంతో ఉపకరించాయని మే 22 న యిచ్చట నీలగిరి జిల్లాబోర్డు నూతనభవనానికి నామకరణమహోత్సవం సందర్భంలో ప్రసంగిస్తూ మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ పి యస్ కుమారస్వామి రాజా పేర్కొన్నారు కొత్తగా నిర్మించబడిన ఈ కార్యాలయ భవనానికి "పటేల్ భవనం" అని ముఖ్యమంత్రిచే నామకరణం చేయబడింది.

కొత్త పంచాయితీ చట్టం ఫలితంగా జిల్లాబోర్డుల అధికారాలు కొన్నితగ్గిపోయే అవకాశం వున్నందున వాటిని పునర్నిర్మించ వలసిన అగత్యం ఏర్పడుతున్న దన్నారు.

ఈ సందర్భంలో జిల్లాబోర్డులను పూర్తిగా రద్దు చేసి వాటి అధికారాలను కూడా ప్రభుత్వమే నిర్వహించాలని కొందరు, ఇప్పటి జిల్లా బోర్డులను తాలూకా, డివిజనల్ బోర్డులుగా విభజించాలని మరికొందరు భావిస్తున్నారని, ఇందుకు భిన్నంగా ఈ జిల్లాబోర్డులను యథాతథంగా వుంచుతూ ఇతోధిక బాధ్యతలను, అధికారాలను వాటికి సంక్రమింప జేయాలని వాదించే మూడవవర్గం కూడా ఒకటి కలదని నూతన పంచాయితీచట్టం దృష్ట్యా ఏ పద్ధతులలో జిల్లాబోర్డులను పునర్నిర్మించడం ఉచితమో సూచించే నిమిత్తం ప్రభుత్వం ఒక కమిటీని నియమించిందని ముఖ్యమంత్రి వివరించారు.

పబ్లిక్‌వర్కుల మంత్రి శ్రీ భక్తవత్సలంగారు సర్దార్ పటేల్ చిత్రపటాన్ని ఆవిష్కరించారు.

ఇండియా ప్రెసిడెంటు డాక్టర్ రాజేంద్రప్రసాద్ చిత్రాన్ని విద్యామంత్రి శ్రీ కె. మాధవమీనన్ ఆవిష్కరించారు. జిల్లాబోర్డుగాని, జిల్లాప్రజలుగాని తగిన భవనాన్ని యిప్పించగలపక్షంలో నీలగిరి జిల్లాలో ఒక కాలేజి స్థాపించడానికి ప్రభుత్వానికి ఎటి అభ్యంతరం లేదని శ్రీ మాధవమీనన్ వాగ్దానం చేశారు.

మండపేటకు శ్రీ ప్రకాశంగారి రాక

మండపేట, మే 17—శ్రీ టంగుటూరి ప్రకాశంగారు తూర్పు గోదావరిజిల్లా ప్రజాపార్టీ కార్యకర్త శ్రీ సి శ్రీ బుల్లిస్వామి, క్రొవ్విడి లింగరాజుగారు, శ్రీ వీరుకొండ రామారావుగారు మున్నగు అనుచరులతో అంగర, పామర్రు మొదలైన గ్రామాలు సందర్శించి విన్న ఉదయం 11-30 గంటలకు యిక్కడికి వచ్చారు. ఆ సందర్భంలో శ్రీ కృష్ణా టాకీసులో జరిగిన బహిరంగసభలో శ్రీ ప్రకాశంగారు ఉపన్యసిస్తూ, ప్రస్తుతం కాంగ్రెసులో ఉన్న వ్యక్తులు చేసే అన్యాయాలను విమర్శించారు. వీటిని పోగొట్టడానికి సాధనం ఒకటే అని, అది ప్రజలు రాబోయే ఎన్నికలలో తగిన అర్హతగల మంచి సభ్యులను శాసన సభల కెన్నుకోడమేననీ చెప్పారు. సుమారు రెండు గంటలసేపు ఉపన్యసించారు. శ్రీ పంతులుగారికి మండపేట ప్రజలు పార్టీనిధిగా రు 528 లు బహూకరించారు.

ద్రాక్షారామంలో సభ

ద్రాక్షారామం, మే 19— శ్రీ టంగుటూరి ప్రకాశంపంతులుగారు తూర్పుగోదావరి జిల్లా పర్యటన సందర్భంలో 18 వ తేదీ సాయంత్రం ఆరుగంటలకు ద్రాక్షారామం వచ్చారు. శ్రీ ముద్రగెడ వెంకటస్వామినాయుడుగారి యాజమాన్యాన శ్రీ పైడా వారి సత్రం వద్ద బహిరంగసభ జరిగింది. పురజనుల తరపున శ్రీ గింపల సర్వేశ్వరరావుగారు ప్రకాశంగారికి సన్మానపత్రం సమర్పించారు. సభలో శ్రీ ప్రకాశంగారు ప్రజాపార్టీ స్థాపనావశ్యకతను గూర్చి మాట్లాడారు శ్రీ పైండా సత్యనారాయణమూర్తిగారు రు 58/- లు జగన్నాయకులపాలెం సిపర్సు సొసైటీ తరపున శ్రీ అనిశెట్టి బ్రహ్మానందంగారు రు 116/- లు శ్రీ సమయమంత్రుల శాస్త్రులుగారి ద్వారా ద్రాక్షారామపురవాసులు రు 300/- లు శ్రీ ప్రకాశంగారికి విరాళమిచ్చారు

తూర్పు గోదావరిజిల్లా ప్రజాపార్టీ కార్యకర్తల సమావేశం జూన్ రెండవ తేదీన రాజమండ్రి దానవాయిపేటలో జరుగుతుందని శ్రీ యన్ రామభద్రరాజా (యం. యల్ ఏ) గారు తెలుపుతున్నారు

తులు శ్రీ పెనుమెంగు నాగేశ్వరరావు గారు. సదస్యులకు స్వాగతం చెప్పారు శ్రీయుతులు అల్లూరి సత్యనారాయణరాజు, కొల్లిపర వెంకటరమణయ్య నాయుడు, గొట్టిపాటి బ్రహ్మయ్య, తులాబందుల నాగేశ్వరరావు దేవరకొండ హనుమంతరావు అవనిగడ్డ శేషయ్యగార్లు వెనుకబడ్డ జాతుల స్థితిగతులగురించి ఉపన్యసించారు శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజుగారికి, అగ్నికుల క్షత్రియుల తరపున వినతిపత్రం సమర్పించబడింది

గజపతినగరం వీరవిల్లి తాలూకా యువజన కాంగ్రెసు కార్యవర్గ సమావేశం గజపతినగరం రహదారి బంగళాలో 17 వ తేదీ మధ్యాహ్నం సంఘ అధ్యక్షులు శ్రీ బెన్నల చిన్నప్పలనాయుడుగారి అధ్యక్షతను జరిగింది ఆంధ్రరాష్ట్ర యువజన కాంగ్రెస్ కాంగ్రెసుకు అనుబంధంగా వుండడానికి అనుమతి తెలియజేశారు ఈ సంఘ అధ్యక్ష కార్యదర్శులు వారికి కాంగ్రెసులోగల ప్రాథమిక సభ్యత్వంతోపాటు అన్ని పదవులకు రాజీనామా యిచ్చినందుకు ప్రజాపార్టీలో చేర నిశ్చయించినందుకు అభినందించారు ఈ తాలూకా యువకులను ఆంధ్రలో శ్రీ ఆంధ్రకేసరి ప్రకాశం పంతులుగారి ... ప్రజాపార్టీలోనికి ... అనుసరించుటకు తాలూకా యువజన సమితి అనే పేరుతో అడ్‌హాక్ కమిటీని ఏర్పాటుచేయడానికి నిర్ణయించారు

తీగలవంచ నరసాపురం ఏలూరు నుంచి జంగారెడ్డిగూడెం వెళ్ళే రోడ్డు గరసంచి ... సీసుగా చింతలపూడికి రోడ్డువేయడానికి, 1940 లో మొదలుపెట్టి నర్సాపురంవరకు వేసి ఆపుచేశారు ఇ తరువాత దానిని పూర్తి చేయలేదు వేసినరోడ్డు కూడా పాడైపోయింది. వర్షాకాలమందు, నాతిపోతలకు నర్సాపురం, ... పేట వెళ్లాలంటే ... గ్రాములల ప్రజలు చాలా యిబ్బంది పడుతున్నారు ఈ గ్రామ ప్రజలు చింతలపూడికి అటు జంగారెడ్డిగూడెం వెళ్ళుటకు చాలా కష్టపడుతున్నారు. ఈ రోడ్డును పూర్తిచేయుట చాలా అవసరమని పరిసర గ్రామాలవారు కోరుచున్నారు.

Edited Printed and Published by ... at the "Indian Express" Press, Old Madras Club Compound, CLUB HOUSE Mount Road, Madras